ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM
విశాఖపట్నం fb.com/vaartha

PUBLISHED FROM VISAKHAPATNAM, VIJAYAWADA, HYDERABAD, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM, SRIKAKULAM

10-1-2023 మంగళవారం సంపుటి : 28 సంచిక : 341, పేజీలు : 10+6 వెల : 6.50

లూథియానా పేలుడులో ఐదుగురిపై ఛార్జిషీటు

రూ. 32 వేల కోట్లతో అయోధ్య సమగ్రాభివృద్ధి

5లో




## ప్రవాస భారతీయులే బ్రాండ్ అంబాసిడర్లు - ప్రధాని మోడీ

**ఇండోర్, జనవరి 9:** విదేశాల్లో ఉండే ప్రవాస భారతీయులు మన దేశ 'బ్రాండ్ అంబాసిడర్లు' అని ప్రధానమంత్రి నరేంద్రమోడీ సోమవారం అభివర్ణించారు. వచ్చే 25 యేళ్లలో మన దేశం 'అమృత కాల్'లోకి ప్రవేశించే తరుణంలో వారు దేశ ప్రయాణంలో ముఖ్య భూమిక పోషిస్తారని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. మధ్యప్రదేశ్‌లోని ఇండోర్ నగరంలో 17వ ప్రవాసీ భారతీయ దివస్ సదస్సును ప్రారంభించిన తర్వాత ప్రధాని వారినుద్దేశించి మాట్లాడారు. విదేశీ గడ్డపై ఉన్న తమతమ ప్రాధాన్యాలను అనుసరించి ఉద్యోగ, వ్యాపార తదితర రంగాల్లో సేవలందిస్తున్న ప్రవాస భారతీయులందరూ భారతదేశ బ్రాండ్ అంబాసిడర్లుగానే తాను పరిగణిస్తానని, దేశాభివృద్ధిలో వారి పాత్ర వైవిధ్యభరితమైందని ప్రధాని మోడీ అన్నారు. ప్రవాస భారతీయులు ఆయుర్వేదం, యోగా, కుటీర పరిశ్రమ, హస్తకళలు, చిరుధాన్యాల విషయంలో వారి వినియోగం, ప్రచారంలో బ్రాండ్ అంబాసిడర్లుగా తమ పాత్ర విదేశాల్లో పోషిస్తారని ఆయన అన్నారు. తమ తల్లిదండ్రుల మూలాలున్న దేశం గురించి ఎంతో ఆసక్తిగా ముందుతరం ప్రవాసీలు తెలుసుకుంటారని ప్రధాని అన్నారు. ఆయా దేశాల్లోని ప్రవాసీలు చేసిన రచనలను విద్యార్థుల ఉపయోగార్థం గ్రంథస్థం చేయాలని భారత్‌లోని విశ్వవిద్యాలయాలకు ప్రధాని మోడీసూచించారు. మధ్యప్రదేశ్‌లో నర్మదా ≫2

## జాతీయ రహదారులపై సంక్రాంతి సందడి

### కీసరవద్ద 4 కి.మీ. మేర నిలిచిన ట్రాఫిక్



**విజయవాడ,జనవరి9,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రా ప్రాంత జాతీయరహదారులపై పండుగ సందడి కొట్టొచ్చినట్లు కన్పడుతుంది. దారులన్ని కార్లతో రద్దీరద్దీగా ఉన్నాయి. ఫాస్ట్‌ట్యాగ్‌లున్నా ఈ పరిస్థితి తప్పడం లేదు. ఒక్కో ప్లాజాదగ్గర మాములు సమయాల్లో ఫాస్ట్‌ట్యాగ్ ఉంటే సెకన్లలో వాహనాలను ముందుకు అనుమతించే వారు. ఇప్పుడా సమయం ఎక్కువగా తీసుకుంటుంది. పైగా విఐపీలు, ఎంఎల్‌ఏ, ఎంఎల్‌సీ, ఎంపీల స్టికర్లులతో వాహనాలురావడంతో వాటిని పరిశీలించడం, అనుమతి లేదని పక్కకు పంపిం ≫2

## ప్రత్యామ్నాయ పంటలకు చేయూత

### ● చిరుధాన్యాలకోసం ప్రత్యేక బోర్డు, కొనుగోళ్లకు సదుపాయం ● 10,750 కమ్యూనిటీ హైరింగ్ సెంటర్లు ● రూ. 14,562 కోట్లతో మల్టీపర్పస్ సెంటర్లు: సిఎం జగన్



**విజయవాడ, జనవరి9 ప్రభాతవార్తప్రతినిధి:** చిరుధాన్యాలకు మార్కెటింగ్ వ్యవస్థను కల్పిస్తామని సిఎం జగన్మోహనరెడ్డి తెలిపారు. మాగాణి. వాణిజ్య పంటలకు తోడుగా ఈ పంటలకు అన్ని విధాలుగా అండగా ఉంటామన్నారు. రాష్ట్రంలో వ్యవసాయ రంగంలో ప్రత్యామ్నాయ పంటల సాగుకు అత్యంత ప్రాధ్యానతను ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం కల్పిస్తోంది. వరి, వాణిజ్య పంటల సాగుతో పాటుగా చిరు ధాన్యాల ఉత్పత్తికి ఊతంగా నిలస్తోంది. ప్రత్యేక చిరు ధాన్యాల(మిల్లెట్స్)బోర్డు ద్వారా కొనుగోళ్లను వేగవంతం చేస్తోంది. వ్యవసాయంలో తక్కువ పెట్టుబడితో సేంద్రీయ సాగుపద్ధతుల్లో ఎక్కువ ఉత్పత్తులను సాధించే దిశగా రైతులకు ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందన్నారు. రైతుల అభ్యున్నతికి రాష్ట్రప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతను ఇస్తోందని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి తెలిపారు.

రైతులకు పంటపెట్టుబడి సాయంతో పాటు, వ్యవసాయ ఉత్పత్తుల నిల్వ, మార్కెటింగ్ సదుపాయాలను కల్పిస్తోందన్నారు. సన్న, చిన్నకారు రైతులకు, కౌలుదారులకు ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. చిరుధాన్యాలను ప్రోత్సహించే దిశలో సీడ్ కమ్ మిలెట్ ప్రోసెసింగ్ యూనిట్లు అందుబాటులోకి వస్తాయన్నారు. నియోజకవర్గాల వారిగా తొలివిడుతలో 3250 కమ్యూనిటీ హైరింగ్ సెంటర్లు, మలి విడుతలో అదే సంఖ్యలో ఏర్పాటు చేస్తామన్నారు. వీటిలో హార్వేస్టర్లు, 85హబ్స్ ఏర్పాటు చేస్తారు. మూడవ దశలో ఈ ఏడాది డిసెంబరునాటికి 4250 సెంటర్లు.535 హార్వేస్టర్లు, 85 హబ్స్ ఏర్పాటు చేస్తారు. రాష్ట్రంలో నిర్దిష్ట వ్యవధిలో మొత్తంగా 10750 కమ్యూనిటి కేంద్రాలు అందుబాటులోకి వస్తాయన్నారు. మల్టీ పర్పస్ ఫెసిలిటీ సెంటర్లుల్లో సదుపాయాల కోసం రూ.14,562 కోట్లు వ్యయం చేస్తున్నట్లు వివరించారు. అరటి, చీనీ, టమోటా, ఉల్లి, నిమ్మ, పసుపు, మిర్చి తదితర పంటలకు మార్కెట్ లేక, కనీస గిట్టుబాటు ధరలు లభించక ఆందోళన చెందుతున్నారన్నారు.

పంటలు అమ్ముకునేందుకు ఏ రైతు ఇబ్బంది పడకూడదన్నారు. ఆయా పంటల విషయంలో ఫుడ్ ప్రాసెసింగ్‌ను ప్రోత్సహించాలన్నారు. పంటల అమ్మకాల కోసం రైతులు రోడ్డు ఎక్కే పరిస్థితి రావొద్దన్నారు. మళ్లీ అలాంటి పరిస్థితులు ఎక్కడా కన్పించలేదన్నారు. రైతుల ప్రయోజనాలు కాపాడాలంటే ఏ పంట, ఎంత వరకు కొనుగోలు చేయాలి, ఎంత ఫుడ్ ప్రాసెసింగ్‌కు తరలించాలన్న దానిపై అధికారులు దృష్టిపెట్టాలన్నారు. రైతుల కష్టాలను తీర్చడానికి వ్యవస్థీకృతంగా సిద్ధం కావాలన్నారు. ఫుడ్ ప్రాసెసింగ్‌తో పాటుగా, మిల్లెట్ ప్రాసెసింగ్‌పైన దృష్టి పెట్టాలన్నారు. ఉద్యాన పంటలను సాగు చేసే రైతులను దృష్టిలో ఉంచుకుని వారికి ప్రయోజనం కలిగించేందుకు రాష్ట్రంలో పార్లమెంటు నియోజకవర్గానికి ఒక్కటి తగ్గకుండా 25 ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాట్లు చేయాలని సిఎం జగన్ ఆదేశించారు. సరిగ్గా మార్కెటింగ్ జరుగక, గిట్టుబాటు ధర లభించక ఇబ్బందులు కలిగిస్తున్న ఏడు, ఎనిమిది రకాల పంటను గుర్తించి, వాటి ప్రాసెసింగ్‌తో పాటు, వాల్యు ఎడిషన్ ఏం చేయగలమో ఆలోచించాలన్నారు. ఫుడ్ ప్రాసెసింగ్‌పై ప్రఖ్యాత కంపెనీలతో ఒప్పందం చేపుకోవాలన్నారు. పంటలు అమ్ముడు పోవడం లేదని, రైతులు ఆందోళన పడకూడదన్నారు.

వీటన్నింటికి సంబంధించి ఎక్కడెక్కడ ఏమీ చేస్తున్నారో దానిపై నెల రోజుల్లో నివేదిక సిద్ధం చేయాలన్నారు. అదే విధంగా రైతు భరోసా కేంద్రాల స్థాయి నుంచి ఎక్కడెక్కడ ఫుడ్ ప్రాసెసింగ్ చేయగలమనే ఆలోచన చేయాలన్నారు. ఎప్పటిలోగా వాటిని ఏర్పాటు చేయగలం, ఇందుకు ఎంత ఖర్చు అవుతుందనే వాటిపై సమగ్ర నివేదికను రూపొందించాలన్నారు. తదనుగుణంగా ఒక కార్యచరణ ప్రణాళికతో ముందుకు వెళ్దామన్నారు. ప్రాథమిక స్థాయిలో ఫుడ్ ప్రాసెసింగ్, మండల, నియోజక వర్గాల స్థాయిల్లో తదుపరి ప్రాసెసింగ్‌కు సంబంధించి అంచనాలు తయారు చేయాలన్నారు. టమోటో ఉత్పత్తులు మన రాష్ట్రంలో అత్యధిక స్థాయిలో ఉంటాయన్నారు. టమోటోను నిత్యావసర వినియోగంతో పాటుగా, ప్రాసెసింగ్ వీలుగా కుడా వినియోగంలోకి తీసుకునే విధంగా వంగడాలను ఎంపిక చేసి సాగు చేయాలన్నారు. పంటల ఉత్పత్తులకు ఖచ్చితంగా డిమాండ్ ఉంటుందని, మార్కెటింగ్‌లో దళారుల ధరలను మందగింప చేయడం వలన ఇబ్బందులు తలెత్తున్నాయన్నారు., ఈ పరిస్థితిని నియంత్రించడానికే మనం రైతులకు మార్కెటింగ్ కల్పిస్తున్నామన్నారు. అరటి, చీనీ., టమోటా, బత్తాయి, నిమ్మ ఇతర పంటల సాగుదారులు లాభాల్లో ఉండాలన్నారు. రాయలసీమ, ప్రకాశం వంటి ప్రాంతాల్లో 10 ఎకరాల్లోపు, మిగిలిన చోట్ల అయిదు ఎకరాల్లోపు రైతులకు డ్రిప్, స్ప్రింక్లరు సదుపాయాల్లో ప్రాముఖ్యతను ఇవ్వాలన్నారు. దీనిపై పూర్తి స్థాయిలో ఆలోచనలు చేసి, ఒక కచ్చితమైన కార్యచరణ ప్రణాళికను రూపొందించాల న్నారు. రైతు భరోసా కింద ప్రభుత్వం వీరికి మూడు పర్యాయాలుగా ప్రతి ఏడాది పంటల సీజనుల్లో పెట్టుబడి సాయాన్ని అందిస్తుందన్నారు. అయినప్పటికి సాగు పద్ధతుల్లోను, విత్తనాలు, ఇతరత్రా వారికి అండగా నిలిచివుండాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేన్నారు. ఆదిశలోనేవారికి రైతు భరోసా కేంద్రాల ద్వారా పరిపూర్ణ సహకారాన్ని అందిస్తోందన్నారు. రైతు భరోసా కేంద్రా ≫2



## వచ్చేనెల పోలవరంపై ఐదుగురు సిఎంల సమావేశం

### ముంపు జలాలపై చర్చలు

**విజయవాడ,జనవరి9,ప్రభాతవార్త ప్రతినిధి:** పోలవరం ప్రాజెక్ట్‌పై ఫిబ్రవరిలో కేంద్ర జలశక్తి మంత్రిత్వశాఖ ఎపి, తెలంగాణా, ఒడిశా, ఛత్తీస్‌గఢ్, మధ్య ప్రదేశ్ రాష్ట్రాల ముఖ్యమంత్రులతో సమావేశం ఏర్పాటు చేయనున్నది. పోలవరం ప్రాజెక్టు నుంచి వెనక్కు తన్నే ముంపు జలాల అంశంపై తెలంగాణా, ఒడిశా, ఛత్తీస్‌గఢ్, మధ్య ప్రదేశ్‌లు కీలక అభ్యంతరాలు తెలుపుతున్నాయి. సాంకేతికంగా కుడా పోలవరం వలన ఈ రాష్ట్రాలకు ముంపు సమస్య తలెత్తదని ఏపీ చెప్పినా వినని పరిస్థితి. ఇటీవల హైదారాబాద్‌లో జరిగిన గోదావరి నదిజలాల యాజమాన్య బోర్డు సమావేశంలో తెలంగాణా ఎపి ఇచ్చిన వివరణకు సంతృప్తి చేందినట్లు ఏపీ ఈఎన్‌సి వెల్లడించారు. అయినప్పటికి ఈ పరిణామాలపై ఓ స్పష్టత కోసం ఈ నెల 13న ఢిల్లీలో కేంద్ర జలసంఘం (సీడబ్ల్యుసీ) ఆధ్వర్యంలో సాంకేతిక సమావేశం జరుగుతుంది. తదనంతర కార్యక్రమంగా ఈ సమావేశంలో పరిశీలించిన. చర్చించినంశాలపై ఏర్పాట్లు చేస్తారు. అది పూర్తి కాగానే ప్రాజెక్టు జలాలల్లో వెనక్కు వెళ్లే వాటి ముంపు నియంత్రణ, మళ్లింపుపై ≫2

## విభజన ఆస్తుల పంపిణీపై విచారణ 6 వారాలు వాయిదా

2లో

## బిజెపి అంటే బాబు, జగన్, పవన్

### జిఒ నంబర్-1 రద్దుచేయాలి
### 26 నుండి కాంగ్రెస్ పోరుబాట
### పిసిసి అధ్యక్షుడు రుద్రరాజు



సోమవారం మీడియాతో మాట్లాడుతున్న పిసిసి అధ్యక్షుడు గిడుగు రుద్రరాజు

**హిందూపురం, జనవరి 9 ప్రభాతవార్త :** ఎపిలో బిజెపి నీడన చంద్రబాబు, జగన్, పవన్‌కల్యాణ్ పనిచేస్తున్నారని అందుకు బిజెపి అంటే బాబు, జగన్, పవన్ అనే అర్థం ప్రజల్లో వస్తోందని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గిడుగు రుద్రరాజు అభివర్ణించారు. రాయలసీమ జిల్లాల్లో పర్యటన నిమిత్తం పిసిసి అధ్యక్షుడు తొలుత శ్రీసత్యసాయి జిల్లా హిందూపురంలో ఏర్పాటు చేసిన పార్టీ కార్యకర్తల సమావేశానికి సోమవారం హాజరయ్యారు. ఈ సందర్భంగా స్థానిక ప్రెస్‌క్లబ్‌లో విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. కేంద్రంలో, రాష్ట్రంలో ప్రజావ్యతిరేక విధానాలను బిజెపి, వైఎస్సార్సీ ప్రభుత్వాలు అవలంభిస్తున్నాయని విమర్శించారు. విభజన హామీలపై కేంద్రాన్ని నిలదీసే దమ్ము అధికార, విపక్షాలకు లేకుండా పోయిందన్నారు. బిజెపి నీడన బాబు, జగన్, పవన్ పనిచేస్తున్నారని ఎద్దేవా చేశారు. ఇటీవల జగన్ సర్కార్ జిఒనెంబర్-1 జారీ చేయడాన్ని తప్పుబడుతూ వెంటనే దానిని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. జగన్ అభద్రతాభావంలో వున్నారని అందుకే ప్రతిపక్షాలను అణిచివేసేందుకు ఈ జిఒ తెచ్చారన్నారు. ఇలాంటి జిఒలు గతంలో తెచ్చి వుంటే జగన్ పాదయాత్ర చేసి వుండేవాడా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ చేపట్టిన భారత్ జోడోయాత్ర ఈ నెల 26 నుండి 30లోపు ముగియనుందన్నారు.

ఇందుకు కొనసాగింపుగా ఆలిండియా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లికార్జునఖర్గే ఇచ్చిన పిలుపు మేరకు జనవరి 26 నుండి మార్చి 26వరకు దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల్లో పాదయాత్రలు జరగనున్నాయన్నారు.

ఇందులో భాగంగా ఏపిలో కూడా అన్ని జిల్లాలు, మండలాలు, గ్రామాల్లో కాంగ్రెస్ శ్రేణులు ఇంటింటా తిరుగుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తప్పుడు విధానాలపై పోరుబాటపడుతుందన్నారు. జనవరి 30న మహాత్మాగాంధీ వర్థంతి కాగా 75 ఏళ్లు అవుతుందని ఈ సందర్భంగా గాంధీ టు గాంధీ పేరుతో కాంగ్రెస్ కార్యక్రమాన్ని చేపడుతూ మహాత్మాగాంధీ నుండి రాహుల్‌గాంధీ వరకు కాంగ్రెస్ దేశానికి చేసిన త్యాగాలు, సేవలను విస్తృతంగా ప్రచారం చేయడం జరుగుతుందన్నారు. రాష్ట్రంలో విభజన అనంతరం పార్టీ పూర్తిగా బలహీనపడిందని పూర్వవైభవం తెచ్చేందుకు ప్రజల్లోకి వెళ్లి వారి సమస్యల పరిష్కారానికి ఉద్యమాలు చేస్తామన్నారు.

ఏపిలో విశాఖ కర్మాగారం విక్రయం, కడప ఉక్కు ఫ్యాక్టరీ ఏర్పాటు, పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణంలో అలసత్వంతో పాటు ఇటీవల పెన్షన్లు నిర్ధాక్షిణ్యంగా పెద్దసంఖ్యలో రద్దు చేయడం వల్ల లబ్ధిదారులను సిఎం జగన్ మోసం చేశారని వీరికి అండగా నిలబడతామని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో ఆ పార్టీ రాష్ట్ర వర్కింగ్ కమిటీ అధ్యక్షులుతో పాటు ఉమ్మడి అనంతపురం జిల్లా పార్టీ అధ్యక్షులు కోటా సత్యం, మాజీ ఎమ్మెల్యే సుధాకర్, బాలాజీమనోహర్, కెటి శ్రీధర్, ఆదిమూర్తి, కాలవ హరిత, పలువురు మాజీ కౌన్సిలర్లు, నాయకులు పాల్గొన్నారు. అనంతరం ఓ ప్రైవేటు ఫంక్షన్‌హాల్‌లో కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు.

## కందుకూరు దుర్ఘటనపై న్యాయవిచారణ

**కందుకూరు(నెల్లూరు), జనవరి 9, ప్రభాతవార్త:** శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా కందుకూరు ఘటనకు సంబంధించి ప్రభుత్వం రిటైర్ జడ్జితో విచారణకు పూనుకుంది. గత నెల 28న టిడిపి అధినేత నారా చంద్రబాబునాయుడు పర్యటన కోసం ఆ పార్టీ నేతలు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన తొక్కిసలాటలో 8మంది ప్రాణాలు కోల్పోయారు. వారందరికీ తెలుగుదేశం నేతలు వెనువెంటనే ఆర్థిక సహాయం చేశారు. చాలామంది గాయాలతో బయటపడి ఇంటికి చేరుకున్నారు. ఇది దేశ వ్యాప్తంగా సంచలనం కలిగించింది. ప్రభుత్వం కూడా 2లక్షల రూపాయల ఆర్థికసహాయం అందజేయడం జరిగింది. ఇదే సందర్భంలో రాజకీయ అంశాలు తోడై టిడిపి, వైఎస్సార్సీ నేతలు ఆరోపణలు, ప్రత్యారోపణలతో వివాదంగా మార్చారు. ఇది జరిగి మూడు రోజులు తిరగక మునుపే గుంటూరులో ఓ ఎన్ఆర్ఐ సంక్రాంతి కానుకల పేరుతో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కూడా తొక్కిసలాట జరిగి ముగ్గురు చనిపోవడం ≫2



## ఇంటినుంచే గోవిందుని దర్శనం!

### వర్చువల్ ఆర్జితసేవా టిక్కెట్లు నేడు విడుదల

**తిరుమల,జనవరి 9ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగ ప్రత్యక్షదైవం తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనాలకు అనుకున్న రోజు హాజరుకాలేని భక్తులు ఇంటి వద్దనుంచే పలు సేవల్లో పాల్గొని ఆ తరువాత తీరికసమయంలో ఏడుకొండలకు చేరుకుని దివ్యమంగళరూపాన్ని దర్శించుకునే అవకాశం తిరుమల తిరుపతిదేవస్థానం కల్పించింది. ఇందుకు గత రెండేళ్లనుంచి వర్చువల్ విధానంలో సేవాటిక్కెట్లు ఆన్‌లైన్‌లో ముందుగానే భక్తులకు విడుదలచేసి బుక్‌చేసుకునేలా చూస్తున్నారు. దీంతో చాలావరకు దేశ నలుమూలల ఉన్న భక్తులేగాక విదేశాలలో ఉన్న భక్తులు కూడా వర్చువల్‌గా టిక్కెట్లు బుక్‌చేసుకుని ఆయా రోజుల్లో తిరుమల ఆలయంలో ఆర్జిత సేవలు జరిగే సమయంలో భక్తులు ఇంటివద్దనే కూర్చుని వీక్షించేభాగ్యం కల్పించడం అదృష్టంగా భావిస్తున్నారు. రెండున్నరేళ్ల క్రిందట ప్రపంచంలో కరోనా వైరస్ తీవ్రరూపం దాల్చిన తరువాత తిరుమలకు రాలేని భక్తులు ఇంటివద్దనేఉండి వెంకన్నను దర్శించుకునేలా వర్చువల్ విధానంలో ఆర్జిత సేవలు పాల్గొనే అవకాశంకల్పించారు. ఆతరువాత గృహస్థ ≫2

## మన్యంలో చలి పంజా

### తట్టుకోలేకపోతున్న గిరిజనం
### మరింతగా పడిపోతున్న ఉష్ణోగ్రత



పొగమంచులో లైట్లు వేసుకుని వస్తున్న ఆర్టీసి బస్సు

**పాడేరు, జనవరి 9, ప్రభాతవార్త :** అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు మన్యంలో ఎన్నడులేని విధంగా చలి తీవ్రత పెరగడంతో ఒక్కసారిగా కనీష్ట ఉష్ణోగ్రత పడిపోయింది. దీంతో మన్యవాసులు చలి పంజాకు తట్టుకోలేక విలవిలలాడుతున్నారు. పాడేరు మన్యంలో గత వారం రోజులుగా ఉష్ణోగ్రత పూర్తిస్థాయిలో పడిపోవడంతో మన్యంలో వృద్ధులు, చిన్నారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. జిల్లా కేంద్రం పాడేరులో 10 డిగ్రీలకు, లంబసింగి, చింతపల్లి 2 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదయింది. ఏజెన్సీలో మధ్యాహ్నం ఎండకాస్తున్నా తీవ్రంగా చలిగాలులు వీస్తు ఎముకలు కొరికే చలి వేస్తుంది. దీంతో ఇళ్ల నుంచి బయటకు వచ్చే ప్రజలు స్వెట్టర్లు, జర్కినీలు, మంకీ టోపీలు, గ్లౌజ్‌లు, శాలువాలు కప్పుకుంటూ వారి దినచర్యలు పాల్గొంటున్నారు. మన్యంలో ఇదే పరిస్థితి మరో వారం రోజులు వరకు ఉంటుందని అధికారులు అంచనా వేస్తున్నారు. మన్యంలో ఒక్కసారిగా ఉష్ణోగ్రత తగ్గటంతో చలిని తట్టుకోలేక మన్యప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారు. దీంతో రోజువారి పనులు సకాలంలో జరగకపోవడంతో పలు సమస్యలు ఎదురవుతున్నాయి. ఏజెన్సీలో ఎన్నడు లేని విధంగా కనీష్ట ఉష్ణోగ్రత 2 డిగ్రీలకు పడిపోయింది.

ఏజెన్సీలో ఉన్న పలు ప్రాంతాల్లో ఉష్ణోగ్రత మైనస్ పాయింట్‌కు చేరుకుంది. ఇదిలాఉండగా సంక్రాంతి పండుగలో కూడా చలితీవ్రత ఉక్కువగా ఉంటుందని శాస్త్రవేత్తలు తెలియజేస్తున్నారు. చలిమంచు ఉదయం 10 గంటల వరకు వీడకపోవడంతో వాహన చోదకులు రహదారి క్లీయరెన్స్ లేక నానా ఇబ్బందులు పడుతున్నారు. మహిళలు ఉదయాన్నే సమీపంలో ఉన్న గెడ్డల వద్దకు, బావుల వద్దకు స్వెట్టర్లు, శాలువాలు కప్పుకుని నీటికోసం చలిలో వెళ్లి తెచ్చుకుంటున్నారు. మన్యంలో ఉన్న నిరుపేదలకు రగ్గులు సౌకర్యాలు లేకపోవడంతో గత్యంతరంలేని పరిస్థితిలో వారికి అందుబాటులో ఉన్న దుప్పట్లను కప్పుకుంటూ చలిమంటలు వేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. చలి తీవ్రత ఎక్కువ కావడంతో ఎముకలు కొరికే చలితో మన్యవాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇదే చలి మన్యంలో కొనసాగితే చలిపంజాకు గిరిజనం బలికాక తప్పదని పలువురు అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు. పాడేరులో 10డిగ్రీల ఉష్ణోగ్రత నమోదు కాగా, మినుములూరు 8 డిగ్రీల ఉష్ణోగ్రత, చింతపల్లి, లమ్మసింగి ప్రాంతాల్లో 2 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదు అయింది.

10-01Pg2exHMNWJQE:Layout 1 1/10/23 12:47 AM Page 1



# గంగావిలాస్ క్రూయిజ్.. 13న ప్రారంభించనున్న ప్రధాని



**న్యూఢిల్లీ, జనవరి 9:** గంగానదిపై నిర్వహించతలపెట్టిన సుదూర జలవనరుల యాత్రను ప్రధానిమోడీ ఈనెల 13వ తేదీ వారణాశిలోప్రారంబించనున్నారు. ఇందుకోసం సిద్దంచేసిన పర్యాటకనౌకను సుందరంగా తీర్చిదిద్దారు. మొత్తం దేశంలోని ఐదుర్రాష్టాల్లో ఉన్న 27 నదీ జలాలపరిధిలో 3200 కిలోమీటర్లు ప్రయాణిస్తుంది. భారత్ బంగ్లాదేశ్మధ్య జలనవరుల్లోనే ఈనౌక పర్యాటక రంగానికి అత్యంత కీలకంగా మారుతోంది. కేంద్ర మంత్రి శరబానంద సోనోవాల్మాట్లాడుతూ దేశ పర్యాటకరంగానికి ఈరివర్క్రూయిజ్ అత్యంత ప్రయోజనకారి అవుతుందని వివరించారు. ఎంవి గంగావిలాస్ క్రూయిజ్ మొట్ట మొదటి నౌకగా సేవల్లోకి వస్తోంది. ఇన్లాండ్ వాటర్వేస్ అతారిటీ, షిప్పింగ్ ఓడరేవులు, జలవనరులశాఖలసంయుక్త సహకారంతో ఈనౌకను ప్రవేశపెట్టారు. మొత్తం 62 మీటర్ల పొడవు, 12 మీటర్ల వెడల్పుతో ఈ నౌక ఉంటుంది. మూడు డెక్లున్నాయి. 18 స్యూట్లు 36 మంది పర్యాటకులు బసచేసే వీలుంటుంది. కాలుష్యరహిత యంత్రాంగంతో శబ్దకాలుష్యంలేనివిధంగా టెక్నాలజీ అమలు చేసారు.

వారణాశినుంచి ద్రిబూఘర్కు వచ్చే ఈనౌకలో స్విట్జర్లాండ్ నుంచే 32 మంది పర్యాటకులు ప్రయాణిస్తున్నారు. మార్చి ఒకటవ తేదీనాటికి ఈ గంగావిలాస్ ద్రిబూఘర్ చేరుకుంటుంది. మొత్తం 51రోజులపాటు ఈ నౌక ప్రయాణిస్తుంది. ప్రపంచ వారసత్వ సంపదగా ఉన్న స్థలాలు, నేషనల్ పార్కులు, నదీఘాట్లు, పాట్నా, సాహిబ్గంజ్, కోల్కత్తా, అస్సాంలోని గువాహతి, బంగ్లాదేశ్లోని ఢాకా వంటివాటిని కూడా కలుపుకుని వెళుతుంది. వారణాశిలోని గంగా ఆర్తి ప్రాంతంనుంచి బీహార్లోని సార్నాథ్ బౌద్ధప్రాంతం, అస్సాంలోని మాజులి ద్వీపం, మేయోంగ్ వంటిప్రాంతాలమీదుగా వెళుతుంది.

# సంక్రాంతి సందడి

చడంలో జాప్యం ఎక్కువగానే ఉంటుంది. 65వ,16వ జాతీయరహదారులను గమనిస్తే కార్లు బారులుతీరి మారథాన్ పరుగు తరహాలో ముందుకు సాగుతున్నాయి. ఆదివారం జాతీయరహదారులపై టోల్ప్లాజాల వద్ద ట్రాఫిక్ రద్దీ ఎక్కువగా కన్పించింది. వాహనాల తాకిడితో రోడ్డుపై సాధారణ ట్రాఫిక్ ఇబ్బందికరంగానే ఉంది. తెలంగాణా నుంచి భారీగా అక్కడి ఆంధ్ర ప్రాంతం నుంచి వెళ్ళి స్ధిరనివాశితులుగా వున్నవారు తమతమ సొంత ఊర్లకు కార్లలో, ఆపై స్థాయివాహనాల్లో సంక్రాంతి వేడుకల్లో పాల్గొనే నిమిత్తం భారీగా తరలివెళ్ళటంతో 65వ జాతీయరహదారిపై నందిగామ, గట్టు భీమవరం టోల్ప్లాజాల వద్ద ట్రాఫిక్ నిలిచివుంటుంది. కీసర టోల్ప్లాజా వద్దనాలుగుకిలో మీటర్లు మేరకు ట్రాఫిక్ నిలిచిపోయింది. భారీగా తరలివెళ్ళుతున్న కార్లతో రహదారి సందడిగా ఉంది.

ఆదివారం ఈ వాతావరణ స్పష్టంగా కన్పించింది. రెండవ శనివారం, ఆదివారం కలసిరావడంతో మధ్యరోజుల్లో ఓహెచ్లు, సీఎల్స్ తీసుకుని ఉద్యోగులు, పిల్లలకు సెలవులు కలిసిరావడంతో ఇతర రంగాలకు చెందిన వారు సొంత వాహనాల్లో తూర్పు కృష్ణా, ఉభయగోదావరి జిల్లాలకు బయలు దేరారు, దాంతో వాహనాల రద్దీ రోడ్లపై భారీగా కన్పడుతుంది. సం క్రాంతి పండుగ తెలుగువారి సాంస్కృతిక ఆచారాల్లో ప్రధానమయిన పండుగయినప్పటికి, ఆంధ్రా ప్రాంతంలో ప్రత్యేకంగా నిర్వహిస్తారు. బోగినుంచి ముక్కనుమవరకు దాదాపు నాలుగురోజులు పాటుసాగే ఈ పర్వదినం కోసం ఉభయగోదావరి, గుంటూరు, కృష్ణాజిల్లాలకు హైదారాబాద్, వరంగల్, ఇతర తెలంగాణా నగరాలు, పట్టణాలనుంచి తరలివెళ్ళే ఆంధ్ర ప్రాంతస్థిర నివాశితులు ఎక్కువగా విజయవాడ –హైదారాబాద్ రహదారినే ఎన్నుకుంటారు. దాంతో ఈ దారిపై కార్ల సందడి అధికంగా ఉంది. వీటితోడు ఆర్టీసి, ప్రత్యేక సర్వీసు బస్సులు అధికంగానే ఇటువస్తున్నాయి. చిల్లకల్లు వద్ద వున్నటోల్ప్లాజా వద్ద ఆరుకుపైగా గేట్లు, కీసరటోల్ప్లాజా వద్ద నాలుగు గేట్లు వాహనాలు వేగంగా వెళ్ళేందు వీలుగా నిర్వహిస్తున్నా ట్రాఫిక్ నిలిచిపోతుంది. కీసరనుంచి ఇంచుమించు నందిగామ శివారు వరకు వాహనాలు నిలిచివుంటున్నాయి. పోలీసులు ఎక్కడి కక్కడ దృష్టి కేంద్రికరించి ట్రాఫిక్ను క్లియర్ చేస్తున్నారు. సంక్రాంతి పండుగకు వారాంతపు సెలవులు కలిసిరావటంతో హైదరాబాద్తో పాటు తెలంగాణాలోని పలు ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున ప్రజలు శనివారం తమ సొంతూళ్లకు బయల్దేరారు. దీంతో రైళ్లు, బస్సులు కిటకిటలాడుతున్నాయి. రైల్వేస్టేషన్లు, బస్టాండ్లయితే ఇసుకేస్తే రాలనంతగా ప్రయాణీకులతో క్రిక్కిరిసి పోతున్నాయి. సొంత వాహనాల్లో బయల్దేరే వారితో జాతీయ రహదారుల్లోను ట్రాఫిక్ ఎక్కువగా ఉంటోంది. దీంతో వివిధ టోల్ ప్లాజాల వద్ద వాహనాలు కిలోమీటర్ మేర బారులుతీరుతూ కనిపిస్తున్నాయి. ఫాస్టాగ్ వ్యవస్థ వల్ల టోల్ ప్లాజాలో వాహనాల వద్ద కొంతవరకు తగ్గినప్పటికి ఇంకా అనేకచోట్ల సాంకేతిక సమస్యలు తలెత్తుతున్నాయి. ఈ ప్రాంతాల్లో ట్రాఫిక్ జామ్ కాకుండా టోల్ప్లాజాల వద్ద పోలీసులను నియమించారు. కొన్నిచోట్ల అదనపు గేట్లను ఏర్పాటు చేశారు. ప్లాజాల నిర్వాహకులు కూడా అదనపు సిబ్బందిని రంగంలోకి దించారు. ఆది, సోమవారాల్లో వాహనాల సంఖ్య మరింతగా పెరిగే అవకాశం ఉంది. మునుపెన్నడూ లేని విధంగా ఆర్టీసి తొలిసారిగా ప్రయాణీకులకు కోసం ప్రత్యేక సర్వీసులు పెంచింది. సంక్రాంతి సీజన్లో హైదరాబాద్నుంచి విజయవాడకు ఉన్నంత రద్దీ విజయవాడ నుంచి హైదరాబాద్కు వెళ్లే బస్సుల్లో ఉండదు.. ఈ సంక్రాంతి పండుగను దృష్టిలో పెట్టుకుని ఎపిఎస్ఆర్టీసి భారీగా ప్రత్యేక బస్సులను నడుపుతోంది. గతేడాది కంటే రెట్టింపు బస్సులను సిద్దం చేశారు. హైదరాబాద్ నుంచి విజయవాడకు వందల సంఖ్యలో స్పెషల్ బస్సులు నడుపుతున్నారు.

## విభజన ఆస్తుల పంపిణీపై విచారణ

# 6 వారాలు వాయిదా

**విజయవాడ,డిసెంబరు9,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర విభజన తరువాత ఆస్తుల పంపిణీపై ఏపీ ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్పై సుప్రీంకోర్టులో విచారణ జరిగింది. ఈ విచారణకు తెలంగాణా, కేంద్ర ప్రభుత్వ న్యాయవాదులు హాజరు కాలేదు. ఇరువురికి నోటీసులు జారీ చేసిన అత్యున్నత న్యాయస్థానం,. కౌంటన్ దాఖలు చేయాలని ఆదేశించింది. అనంతరం తదుపరి విచారణను ఆరువారాలు వాయిదా వేస్తున్నట్లు తెలిపింది. రెండు రాష్ట్రాల మధ్య ఆస్తుల విభజన సరిగ్గా లేకపోవడం వలన ఆర్దికంగా నష్టపోయామని సుప్రీం కోర్టులో దాఖలు చేసిన పిటిషన్లో ఏపీ ప్రభుత్వ పేర్కొంది. ఆస్తుల విభజన న్యాయబద్దంగా జరిపేలా తగిన ఆదేశాలు ఇవ్వాలని ఏపీ ప్రభుత్వ సుప్రీంను ఆశ్రయించారు.

8 ఏళ్లగా తమ ఆస్తుల పంపిణీ విషయంలో జరుగుతున్న జాప్యం కారణంగా ఎదురవుతున్న సమస్యలను పిటిషన్లో ప్రస్తావించారు. సోమవారం ఈ పిటిషన్పై సుప్రీంకోర్టు విచారణ జరిపింది. ఆస్తుల విభజన న్యాయబద్దంగా జరిపేలా తగిన ఆదేశాలు ఇవ్వాలని విన్నవించింది. విచారణను ఆరువారాలు వాయిదా వేస్తున్నట్లు తెలిపింది.

# ప్రత్యామ్నాయ పంటలకు చేయూత

లకు అనుసంధానంగా ఏర్పాటు చేస్తున్న బహుళార్థక ప్రయోజన (మల్టీ పర్పస్ పెసిలిటీ సెంటర్లు)పై అధికార యంత్రాంగం ప్రత్యేక శ్రద ్ధను చేపట్టాల్సివుందన్నారు. ఈ కేంద్రాల్లో దాదాపు 14 రకాల సదుపాయాలు అందుబాటులోకి తీసుకుని వస్తున్నామన్నారు. డ్రైస్టోరేజీ, డ్రైయింగ్ ఫ్లాట్ ఫాం, గౌడౌన్లు, హార్టికల్చర్ ఇన్ఫ్రాస్టక్చర్, ప్రైమరీ ప్రాసెసింగ్ సెంటర్లు, యంత్రపరికరాలు, ప్రోక్యూర్మెంట్ సెంటర్లు, ఈ– మార్కెటింగ్, జనతా బజార్లు, ప్రైమరీ ప్రాసెసింగ్ యూనిట్లు తదితర సదుపాయాలు అందుబాటులో ఉంటాయన్నారు. ప్రతి రైతు భరోసా కేంద్ర పరిధిలోను సేంద్రీయ, సహజ వ్యవసాయ పద్ధతులను ప్రమోట్ చేయాలని ఈ సందర్భంగా సీఎం జగన్ కీలకాదేశాలు జారీ చేసారు. మల్బరీ(పట్టుసాగు)ని సాగుచేస్తున్న రైతులకు ఉన్న సమస్యలను పరిష్కారించాలన్నారు. సీఎం జగన్మోహనరెడ్డి అధికారులకు మార్గదర్శకాలు జారీచేస్తూ రాష్ట్ర ఆర్దిక వ్యవస్థలో అత్యంత ప్రాధాన్యతతో కూడిన వ్యవసాయం రంగంలో ఉద్యాన పంటల సాగు కుడా కీలకమైందన్నారు. ఈ పంటల సాగులో అత్యధికంగా సన్న, చిన్నకారు రైతాంగమే ఎక్కువగా ఉన్నారు. కుంటలు, అరకుంటలపై ఆధారపడి సాగుచేసుకునే చిన్నపాటి రైతాంగం ఉన్నవారున్నారు. ఎన్ని అటుపోట్లు ఎదురైన వారు ఈ రంగాన్నే నమ్ముకుని ముందుకు సాగుతున్నారన్నారు. వారికి ప్రభుత్వం పూర్తి స్థాయిలో అండగా ఉండాలన్నారు. వారితో పాటుగా కౌలు రైతులకు మనం అన్ని విధాలుగా సహకరించాలన్నారు. సూక్ష్మసేద్యం సదుపాయాలను రివర్స్ టెండరింగ్ ద్వారా కొనుగోలు చేయడం ద్వారా రేటు తగ్గుతుందన్నారు. దీని వలన ఎక్కువ మంది రైతులకు అందుబాటులోకి తీసుకుని వచ్చే అవకాశం ఉంటుందన్నారు. కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం రాయితీలను పరిగణలోకి తీసుకుని లెక్కిస్తే, ఎంత రేటులో డ్రిప్, స్ప్రింక్లరు వ్యవస్థలు అందుబాటులోకి వస్తాయన్న దానిపై ఒక అవగాహన వస్తుందన్నారు. ప్రతి ఆర్ బికెలోను సేంద్రీయ, సహజ వ్యవసాయ పద్ధతులను పెంపొందించే దిశలో రైతులకు అవగాహన కల్పించాలన్నారు. అందుకు అనుగుణంగా వ్యవసాయ పరికరాలను ప్రతి కస్టమ్ హైరింగ్ సెంటరు(సీహెచ్సీ)లో ఉంచాలన్నారు. రాష్ట్రంలో సన్న, చిన్నకారు రైతాంగానికి పూర్తి స్థాయిలో ప్రయోజనాన్ని కల్పించే దిశలో ప్రభుత్వం వ్యవసాయం, ఉద్యానపంటల సాగులో విప్లవాత్మక మార్పులను తీసుకుని వస్తోందని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి తెలిపారు.



సోమవారం ఇండోర్లో జరిగిన ప్రవాసీ భారతీయ దివస్లో స్టాంపులు విడుదల చేస్తున్న ప్రధాని మోడీ

# దుర్ఘటనపై న్యాయవిచారణ

జరిగింది. దీంతో రాష్ట్ర ప్రభుత్వం జివో నెం1 తీసుకుని వచ్చింది. ర్యాలీలు, బహిరంగ సభలు నిర్వహించరాదని, ఉన్నతాధికారుల అనుమతి మేరకే ప్రత్యేక ప్రాంతాల్లో రాజకీయ పక్షాలు ఈ సమావేశాలు జరుపుకోవాలంటూ ఆ జీవోను జనవరి 1నుంచి అమలు చేస్తున్నారు. ఇందులో భాగంగా ప్రభుత్వం తొలుత కందుకూరు ఘటనకు సంబంధించి పోలీసు విచారణకు ఆదేశించడం జరిగింది. టిడిపి నేతలు ఇంటూరి నాగేశ్వరరావు, రాజేష్తో పాటు మరో 13మందిపై కేసు నమోదు చేశారు. ఇందులో ఎస్సీ, ఎస్టీ ఎట్రాసిటీ కేసుగా నమోదు చేసి అరెస్టు చేయడం కూడా జరిగింది. కందుకూరు కోర్టు వారికి వెనువెంటనే బెయిల్ మంజూరు చేశారు. ఇదే సందర్భంగా నెల్లూరు జేసీ, కందుకూరు సబ్కలెక్టర్ ఆధ్వర్యంలో మెజిస్టేట్ విచారణకు ప్రభుత్వం అనుమతినిచ్చింది. అయితే ఈలోగా అది నిలిపివేసి రిటైర్ హైకోర్టు జడ్జీ జస్టిస్ శేషసాయిరెడ్డితో న్యాయవిచారణ జరిపేందుకు ప్రభుత్వం ప్రకటించింది. ఆయనతో సంక్రాంతి తర్వాత ఈ విచారణ జరిపిస్తారు. ఈ ఘటనలో ఎవరి పాత్ర ఎలా ఉందో తేలుస్తారని ప్రభుత్వ వర్గాలు వెల్లడిస్తున్నాయి. ఒక వైపు టిడిపి నేతలు ప్రభుత్వం, పోలీసుల వైఫల్యం వల్లే జరిగిందని విమర్శిస్తున్నారు. తమపై తప్పుడు కేసులు పెట్టారని ఆరోపిస్తున్నారు. అనుమతించిన పోలీసులే నిర్లక్ష్యం వహించారని, అలాగే అధికారుల వైఫల్యం కూడా ఉందంటూ టిడిపి నేతలు చెబుతున్నారు. ఇదే అంశంపై అటు ప్రభుత్వంతో పాటు వైసీపి రాష్ట్ర అదిష్టాన వర్గం కూడా చంద్రబాబునాయుడిని టార్గెట్ చేస్తూ వచ్చారు. ఘటన జరిగిన మరుసటిరోజు ఉందయానికి ప్రభుత్వ ఆదేశం మేరకు గుంటూర్ ఐజి త్రివిక్రమ్వర్మ, నెల్లూరు ఎస్పీ విజయరావు, ఇతర రెవెన్యూ, పోలీసులు ఆ ప్రాంతాన్ని పరిశీలించి టిడిపి నేతల వైఖరి, నిర్లక్ష్యం, వచ్చిన వారిని అదుపులో ఉంచలేకపోవడం, ఎడాపెడగా ఫ్లెక్సీల ఏర్పాటు మూలంగా ఈ దుర్ఘటన జరిగిందని ప్రకటించారు. వెనువెంటనే ఇందుకు బాధ్యులను చేస్తూ 13మంది తెలుగుదేశం నేతలపై కేసు నమోదు చేశారు. వారం తర్వాత ఇన్చార్జి ఇంటూరి నాగేశ్వరరావు, ఆ పార్టీ ఉపాధ్యక్షులు ఇంటూరి రాజేష్ను హైదరాబాద్లో అరెస్టు చేసి కోర్టులో ప్రవేశపెట్టడం, వారికి బెయిల్ రావడం జరిగింది. ప్రభుత్వం అధికా రుల ద్వారా హైకోర్టును ఆశ్రయించడం జరిగింది. ఈలోగా న్యాయవిచారణ చేపట్టేందుకు ఆదేశాలు ఇచ్చింది. జస్టిస్ శేషసాయిరెడ్డి ఈ సంఘటనకు సంబంధించి టిడిపి నేతలు, అటు పోలీస్, మున్సిపల్, రెవెన్యూ, ప్రభుత్వ అధికారుల తో పాటు ఇతరులను కూడా కలిపి విచారించనున్నారు. పూర్వాపరాలను విచారించి ప్రభుత్వానికి సమగ్ర నివేదిక ఇవ్వనున్నారు.

# గోవిందుని దర్శనం!

భక్తులు తమకు ఇష్టమైన రోజు ఏడాదిలోపు తిరుమలకు వచ్చి 300 రూపాయలు ప్రత్యేక ప్రవేశ దర్శన టిక్కెట్లు కొనుగోలుచేసి ఇష్టదైవమ్ దర్శనం చేసుకునే వెసలుబాటు కల్పించారు.

**ఏడకొండలవాడికి నిత్యం ఎన్నో సేవలు:**

కలియుగప్రత్యక్షదైవమ్ ఏడుకొండల వెంకన్నకు ప్రతిరోజూ తిరుమలలో పలు రకాల సేవలు వైఖానస ఆగమోక్తంగా నిర్వహిస్తున్నారు. వీటిల్లో తెల్లవారుజామున సుప్రభాతసేవ నుంచి అర్ధరాత్రి ఏకాంతసేవ వరకు వేదోక్తంగా జరిపిస్తున్నారు. నిత్య ఆర్జిత సేవలుగా తోమాల సేవ, అర్చన తోబాటు కల్యాణోత్సవం, ఊంజల్సేవ, ఆర్జితబ్రహ్మోత్సవం, సహస్రదీపాలంకార సేవలు ముఖ్యమైనవి, ఈ సేవలను కరోనా వ్యాప్తి నుంచి ప్రత్యక్షంగా ఆలయంలో నిర్వహించమేగాక వర్చువల్గా కూడా జరిపిస్తూ భక్తులు పాల్గొనేలా టిటిడి చూస్తోంది. ఇలా రోజువారీ సేవల్లో వెంకన్న ఆలయంలో సంపంగిప్రాకారంలో ఉభయనాంచారులతో మలయప్పస్వామిని యాగశాలలో ఉంచి సంకల్పం, హోమం, విశేషపూజలు జరిపిస్తారు. గృహస్థభక్తుల గోత్రనామాలను చెప్పి మహాసంకల్పంతో కన్యాదానం నిర్వహిస్తారు. ఇక ఆలయంలోపల అయనమహాల్ అద్దాలమండపంలో స్వామివారిని కొలువుదీర్చి వేదమంత్రాలతో, చక్కని నాదస్వరంతోనూ స్వామిని ఆనందపరుస్తారు. చుట్టూ అద్దాలు అమర్చిన మధ్యలో మలయప్పను ఉంచి ఉయ్యాలలో ఊగిస్తారు. శ్రీదేవిభూదేవులతో మలయప్పస్వామి వయ్యారంగా ఊగుతూ తన స్వరూపాన్నిఅద్దంలో ఊంజల్సేవలో చూసుకుంటారు. ఇక ఆర్జితబ్రహ్మోత్సవం, సాయంత్రం వేళ జరిపించే సహస్రదీపాలంకరణ సేవలు కూడా వర్చువల్ సేవలుగానే అందుబాటులోకి తీసుకువచ్చారు. ఈ సేవా టిక్కెట్లు జనవరి 12వతేదీ నుంచి ఫిబ్రవరి మాసానికి సంబంధించి విడుదల చేస్తున్నారు. మంగళవారం ఉదయం 9గంటలకు ఈ సేవా టిక్కెట్లు ఆన్లైన్లో విడుదల చేస్తున్నా, రానున్న ఫిబ్రవరి 22వతేదీ నుంచి బాలాలయం జరగనున్నందున 28వరకు సేవలను టిటిడి రద్దుచేసింది. ఆరోజుల్లో భక్తులకు ఈ సేవలు అందుబాటులో ఉండవు.

# సిఎంల సమావేశం

నివేదికను సుప్రీం కోర్టు ఆదేశాలకనుగుణంగా నివేదికను రూపొందిస్తారు. ఇదే క్రమంలో సీడబ్ల్యూసీ నేతృత్వంలో ఆయా రాష్ట్రాల ఇంజినీర్ ఇన్ చీఫ్లతో సాంకేతిక కమిటీ ఏర్పాటు చేసారు. ఇప్పటికే ఒక పర్యాయం ఈ కమిటీ సమావేశం జరిగింది. సీడబ్ల్యూసీ సూచనల ప్రకారం గత డిసెంబరులో అన్ని రాష్ట్రాల అభ్యంతరాలతో కూడిన నివేదికలు అందజేసారు. వాటిని పరిశీలించిన సీడబ్ల్యూసీ తిరిగి ఆయా రాష్ట్రాలకు ప్రత్యుత్తరాలు పంపింది. వాటిపై చర్చించడానికి ఈ నెల 13న మరో సాంకేతిక కమిటీ సమావేశం అవుతుంది. గత ఏడాది జూలైలో గోదావరికి వచ్చిన వరదల సమయంలో ముంపు భారీగా ఏర్పడిందని, ప్రాజెక్టులో 150 అడుగుల మేరకు నీటిని నిల్వ చేస్తే భద్రాచలంతో పాటు, 100 గ్రామాలు, సాగుభూములు, ముంపునకు గురయ్యే ప్రమాదముంటుందని తెలంగాణా తన నివేదికలో సీడబ్ల్యూసీకి రాసిన లేఖలో వివరించింది. 13వ తేది సమావేశం తరువాత ఫిబ్రవరిలో ఆయా జిల్లాల ముఖ్యమంత్రులతో సమావేశం నిర్వహిస్తారు.

# బ్రాండ్ అంబాసిడర్లు

నది తదితర ప్రకృతి రమణీయ స్థలాలతో పాటు, ఇటీవలే అభివృద్ధి పరిచిన ఉజ్జయిని లోని ప్రఖ్యాత మహాకాళేశ్వర మందిరం వంటి వాటిని ప్రవాసీలు దర్శించాలని ప్రధాని మోడీ అన్నారు. 17వ ప్రవాసీ భారతీయ దివస్ సదస్సుకు ఆతిథ్యం ఇచ్చిన ఇండోర్ నగరాన్ని ప్రధాని ఎంతగానో ప్రశంసించారు. కాగా, ఈ కార్యక్రమానికి ప్రత్యేక గౌరవ అతిథిగాహాజరైన సూరినామ్ దేశఅధ్యక్షుడు చంద్రికా ప్రసాద్ సంతోకీ మాట్లాడుతూ.. ప్రాంతీయ, అంతర్జాతీయంగా విశ్వసనీయ భాగస్వామిగా భారత్ నిరూపణ చేసుకున్నదన్నారు. గయానా అధ్యక్షుడు మహ్మద్ ఇర్ఫాన్ అలి మాట్లాడుతూ.. కరోనా మహమ్మారి విలయం తాండవం చేసిన తరుణంలో ప్రపంచీకరణ విఫలమైన తరుణంలో ప్రధాని మోడీ దానిఉనికిని చూపగలిగాలరని అన్నారు.

## వారం - వర్జ్యం

**10-1-2023 మంగళవారం**

శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం

పుష్య మాసం, కృష్ణ పక్షం, కార్తి ఉత్తరాషాఢ

తదియ ఉ.09-27; ఆశ్లేష ఉ.07-09

వర్జ్యం సా.05-20 ల 07-29

రా.కా. మ.3-00 ల 4-30 వ

యమగండం ఉ.9-00 ల 10-30 వ

దుర్మహూర్తం ఉ.8-24 ల 9-12 వ

రా.10-48 - 11-36

## వార్తాఫలం

**మేషం:** ఉద్యోగంలో ఒడుదుడుకులుంటాయి. ఆకస్మిక ప్రయాణం చేస్తారు.

**వృషభం:** ధార్మిక కార్యక్రమాల్లో పాల్గొంటారు. ప్రముఖులతో పరిచయం.

**మిథునం:** క్రయ-విక్రయాలు సామాన్యం. చిన్ననాటి మిత్రులను కలుసుకుంటారు.

**కర్కాటకం:** ప్రారంభించిన పనులు పూర్తి. ఊహించని వార్తలు వింటారు.

**సింహం:** దూర ప్రాంత ప్రయాణ సూచనలున్నాయి. శుభ వార్తలు వింటారు.

**కన్య:** సేవా కార్యక్రమాలు నిర్వహిస్తారు. విద్యార్థులకు ఉన్నత విద్యావకాశాలు లభ్యం.

**తుల:** శ్రమకు తగిన ప్రతిఫలం లభించకపోవచ్చు, ఓర్పుతో ఉండండి.

**వృశ్చికం:** అన్ని వ్యవహారాల్లో మీదే పై చేయి. నూతన వ్యక్తులతో పరిచయం.


**ధనుస్సు:** విశేష వస్తువులు లభిస్తాయి. దేవాలయాలు సందర్శిస్తారు.

**మకరం:** ఆరోగ్యం కుదుట పడుతుంది. వృద్ధుల ఆరోగ్యం మెరుగవుతుంది.

**కుంభం:** వృధా ఖర్చులుంటాయి. అకారణంగా మానసిక వేదన చెందుతారు.

**మీనం:** భూ వివాదాలు తీరి లబ్ధి పొందుతారు. ముఖ్యమైన పనులు వాయిదా.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్



## కరోనా సమాచారం

**ప్రపంచంలో**

మొత్తం బాధితులు 66.88 కోట్లు

మరణాలు-67.14 లక్షలు

**దేశంలో**

తాజా కేసులు - 170

మరణాలు - 1

**తెలంగాణలో**

తాజా కేసులు- 15

మృతులు -0

SINGAM KUIL YELLOW MONDAY
DrawDate on:09/01/23

DAY - SINGAM SERIES Dr No:169
1st Prize Rs.100000/- 478453
2nd Prize Rs.7000/- 22888
3rd Prize Rs.3500/-
24171 27885 29979 34912 52258
56846 64838 68139 70553 72726
4th Prize Rs.200/-
1280 1447 2003 4376 4691 4874 7046
7998 8290 9563
5th Prize Rs.100/-
2779 3245 3524 4164 4801 4888 7374
7692 8969 9592
6th Prize Rs.50/-
0080 1675 3434 4574 6241 7676 9185
0523 1688 3477 4588 6282 7689 9217
0571 1782 3582 4597 6297 7741 9384
0657 1945 3586 4815 6617 7748 9490
0784 2616 3650 4903 6705 7868 9553
0795 2771 3854 4973 6755 7930 9576
1020 2839 4037 5130 6757 8008 9597
1021 3015 4120 5236 6782 8216 9614
1137 3102 4257 5292 6804 8277 9885
1185 3109 4304 5501 7001 8386 9905
1201 3144 4332 5670 7313 8578
1239 3171 4335 6089 7328 8782
1405 3328 4358 6205 7346 8886
1662 3354 4432 6214 7428 8963
1665 3424 4564 6221 7600 9168

DAY - KUIL SERIES Dr No:169
1st Prize Rs.100000/- 756942
2nd Prize Rs.7000/- 91427
3rd Prize Rs.3500/-
04339 28379 34359 36957 40709
43807 50441 77411 80908 84497
4th Prize Rs.200/-
0920 2078 2276 3228 5790 6944 7502
9087 9513 9720
5th Prize Rs.100/-
1251 1553 1881 3660 4080 4336 6611
8218 8684 8836
6th Prize Rs.50/-
0037 1682 2986 4634 6076 7013 8846
0202 1699 3139 4757 6118 7123 9122
0243 1732 3287 4800 6242 7157 9249
0248 1766 3314 5029 6398 7512 9455
0508 1835 3340 5316 6458 7531 9509
0564 1878 3341 5445 6483 7584 9569
0732 1922 3400 5510 6497 7615 9639
0919 1964 3589 5525 6678 7704 9666
0990 2073 3647 5557 6682 7784 9683
1034 2392 3845 5606 6717 8014 9888
1270 2471 4135 5715 6731 8052
1338 2643 4267 5770 6738 8145
1499 2797 4319 5810 6809 8283
1602 2875 4346 6018 6920 8585
1638 2944 4347 6075 6976 8639

ROSA DEER ROYAL MONDAY
DrawDate on:09/01/23

DAY - ROSA SERIES Dr No:169
1st Prize Rs.100000/- 193328
2nd Prize Rs.7000/- 41933
3rd Prize Rs.3500/-
01922 15421 50727 63021 67572
70716 80562 82266 84157 86485
4th Prize Rs.200/-
1381 1792 1987 2054 2524 3910 6434
6901 7791 8683
5th Prize Rs.100/-
0348 0971 1966 2662 3153 4251 5850
8859 9391 9426
6th Prize Rs.50/-
0032 1423 3041 4297 5395 7447 8951
0061 1497 3104 4537 5462 7554 9076
0244 1582 3129 4615 5626 7804 9188
0261 1641 3170 4642 5645 7871 9330
0398 1796 3483 4662 5779 7890 9438
0515 1989 3490 4781 5927 8029 9604
0666 2077 3633 4782 6061 8032 9792
0668 2092 3712 4857 6089 8216 9871
0686 2138 3754 4989 6345 8279 9914
0742 2210 3846 5131 6412 8383 9931
0769 2531 4013 5264 6975 8452
0813 2567 4039 5267 7095 8604
0951 2613 4178 5305 7153 8623
0976 2716 4238 5360 7297 8697
1342 2740 4254 5370 7401 8945

DAY - DEER SERIES Dr No:169
1st Prize Rs.100000/- 967835
2nd Prize Rs.7000/- 97947
3rd Prize Rs.3500/-
04996 24900 51482 51575 56972
57684 62586 65635 82349 98353
4th Prize Rs.200/-
0067 2595 2714 3064 4375 4666 4964
5815 6324 7268
5th Prize Rs.100/-
0692 0702 2703 3124 3961 3987 6619
7705 7761 9820
6th Prize Rs.50/-
0147 1882 3221 4653 6364 7812 8920
0149 1920 3408 4784 6591 7969 9202
0247 1921 3536 4847 6705 8041 9290
0274 2041 3635 4979 6814 8130 9337
0353 2119 3715 5230 6963 8132 9453
0376 2150 3744 5250 7113 8147 9480
0561 2176 3853 5269 7375 8157 9509
1054 2195 3854 5410 7395 8215 9516
1080 2269 3881 5417 7401 8298 9524
1127 2451 3967 5591 7725 8358 9606
1168 2512 4070 5886 7726 8490
1317 2621 4103 5976 7728 8565
1437 2636 4319 5993 7732 8706
1451 3002 4457 6117 7746 8746
1490 3105 4469 6291 7751 8912

THANGAM VAIRAM LUCK MONDAY
DrawDate on:09/01/23

DAY - THANGAM SERIES Dr No:169
1st Prize Rs.100000/- 635681
2nd Prize Rs.7000/- 32102
3rd Prize Rs.3500/-
00223 11081 39226 47890 53781
65057 72364 73367 73619 79523
4th Prize Rs.200/-
0153 1084 2525 4442 5735 6545 7620
8324 9030 9669
5th Prize Rs.100/-
0000 0480 3660 5087 5586 5756 6013
6644 9321 9724
6th Prize Rs.50/-
0149 1628 2756 4412 5774 7602 8598
0151 1703 3169 4454 5987 7617 8828
0281 1805 3248 4466 6035 7663 8837
0299 1825 3518 4541 6044 7688 9019
0622 1839 3537 4594 6210 7690 9043
0950 2009 3783 4630 6374 7785 9323
0989 2127 3805 4766 6468 7865 9373
1006 2133 3831 4860 6507 8071 9784
1139 2258 4063 5166 6606 8115 9856
1159 2499 4142 5173 6898 8143 9932
1188 2563 4172 5193 7086 8266
1197 2566 4183 5237 7149 8275
1325 2609 4266 5460 7369 8362
1609 2649 4347 5715 7385 8367
1625 2707 4377 5728 7441 8471

DAY - VAIRAM SERIES Dr No:28
1st Prize Rs.50000/- 531769
2nd Prize Rs.7000/- 28989
3rd Prize Rs.3500/-
18826 24371 30008 49558 58028
61235 62735 69233 71517 71625
4th Prize Rs.200/-
1960 2345 4413 4535 4852 4864 6255
7207 7507 9200
5th Prize Rs.100/-
0256 0501 2335 3587 6958 7623 8205
8386 8476 8835
6th Prize Rs.50/-
0305 1992 3791 5145 5903 7145 9178
0469 2191 3863 5220 5905 7272 9192
0631 2341 3868 5331 5992 7375 9265
0701 2629 4076 5451 6097 7389 9379
1107 2808 4364 5483 6128 7809 9532
1162 3048 4502 5484 6170 8019 9533
1189 3063 4515 5507 6220 8184 9616
1325 3185 4595 5586 6258 8208 9714
1359 3354 4644 5642 6297 8450 9750
1450 3375 4694 5645 6412 8475 9799
1452 3439 4698 5647 6458 8936
1506 3488 4780 5659 6863 8949
1558 3532 4804 5660 6927 9050
1765 3541 4809 5671 7048 9108
1790 3652 5092 5745 7056 9144

NALLANERAM MANI LUCK MONDAY
DrawDate on:09/01/23

DAY - NALLANERAM SERIES Dr No:169
1st Prize Rs.50000/- 226715
2nd Prize Rs.7000/- 50516
3rd Prize Rs.3500/-
09011 16114 17029 20110 41482
41672 47568 59804 74130 98441
4th Prize Rs.200/-
0090 1950 2983 3541 4156 4561 5100
7826 9496 9716
5th Prize Rs.100/-
2894 2898 4060 4305 6556 6576 6763
7980 8006 8206
6th Prize Rs.50/-
0056 2110 3417 4930 6415 7969 8983
0188 2140 3750 5033 6507 7987 9017
0244 2204 3828 5298 6552 8013 9102
0590 2330 4085 5449 6889 8033 9141
0759 2335 4120 5573 7065 8112 9200
0773 2371 4322 5593 7173 8249 9321
0903 2489 4351 5638 7281 8430 9355
1046 2575 4379 5741 7488 8576 9386
1210 2706 4408 5864 7550 8660 9412
1315 2757 4582 5888 7577 8732 9738
1478 2802 4621 5900 7696 8767
1715 2975 4637 6128 7717 8779
1722 3362 4788 6360 7822 8790
1728 3369 4871 6363 7864 8817
1801 3377 4875 6390 7929 8891

DAY - MANI SERIES Dr No:28
1st Prize Rs.50000/- 439479
2nd Prize Rs.7000/- 54277
3rd Prize Rs.3500/-
01652 06818 08383 16403 42679
48614 54567 59417 60118 67926
4th Prize Rs.200/-
0068 0919 2487 2814 4070 5829 6302
8456 9433 9556
5th Prize Rs.100/-
1354 2452 2707 3125 6294 6365 7054
7379 7841 8687
6th Prize Rs.50/-
0109 1202 3179 4213 5735 7506 8716
0180 1205 3258 4218 5775 7523 8780
0242 1215 3302 4298 5798 7557 8800
0408 1290 3369 4323 5981 7567 8923
0591 1331 3386 4520 5983 7596 9119
0709 1620 3580 4667 6283 7692 9355
0730 1852 3604 4690 6591 7701 9528
0771 2364 3727 4750 6859 7810 9712
0778 2509 3805 4776 6928 7815 9795
0783 2611 3826 4856 6953 7938 9924
0828 2683 3892 4910 6959 8191
0842 2967 3962 5285 6975 8360
0929 3000 4127 5370 7069 8496
0955 3049 4138 5500 7203 8570
1197 3148 4141 5626 7474 8714

KUMARAN VISHNU SUN MONDAY
DrawDate on:09/01/23

DAY - KUMARAN SERIES Dr No:169
1st Prize Rs.50000/- 245648
2nd Prize Rs.7000/- 27363
3rd Prize Rs.3500/-
08759 23875 46352 49062 55355
61137 65654 67328 77787 80489
4th Prize Rs.200/-
0282 1311 1605 1910 3141 3287 3588
6331 8143 9801
5th Prize Rs.100/-
0043 0727 0924 1521 2777 3842 6050
6097 6281 8787
6th Prize Rs.50/-
0035 2368 3840 5089 6096 7556 9505
0041 2396 3869 5121 6203 7757 9584
0080 2444 4103 5161 6234 7886 9627
0199 2470 4121 5273 6268 8065 9635
0526 2649 4229 5345 6346 8069 9856
0623 2872 4279 5495 6387 8139 9935
0799 2956 4406 5505 6727 8207 9949
1082 2994 4532 5572 6810 8475 9969
1396 3044 4575 5617 6833 8611 9978
1452 3195 4605 5635 6882 8764 9988
1616 3244 4619 5810 6955 9000
1625 3254 4790 5991 7128 9004
1876 3578 4791 5999 7146 9063
2215 3679 4813 6027 7403 9167
2256 3798 4967 6094 7453 9392

DAY - VISHNU SERIES Dr No:169
1st Prize Rs.50000/- 734113
2nd Prize Rs.7000/- 57696
3rd Prize Rs.3500/-
12297 18943 41063 58804 64425
68540 72153 76781 81902 97654
4th Prize Rs.200/-
0292 1423 1703 2594 6026 7735 8761
8909 9473 9947
5th Prize Rs.100/-
0382 1849 2075 3402 5787 7090 8289
9110 9384 9985
6th Prize Rs.50/-
0088 1607 3241 4648 6181 7279 8149
0430 1640 3262 4821 6190 7386 8192
0517 1665 3334 4900 6203 7463 8259
0526 2013 3344 5075 6332 7494 8368
0629 2076 3584 5196 6476 7502 8462
0635 2155 3690 5213 6617 7558 9035
0689 2166 3773 5345 6667 7578 9253
1043 2214 3888 5365 6717 7590 9449
1116 2262 3930 5393 6746 7629 9560
1133 2318 4023 5405 6938 7750 9970
1219 2366 4276 5561 6971 7780
1231 2458 4333 5677 7051 7807
1334 2708 4496 6036 7095 7895
1341 2736 4551 6074 7162 8008
1424 3159 4640 6076 7239 8063

SWARNALAXMI LION PEARL MONDAY
DrawDate on:09/01/23

DAY - SWARNALAXMI SERIES Dr No:169
1st Prize Rs.50000/- 913103
2nd Prize Rs.7000/- 68934
3rd Prize Rs.3500/-
13779 24854 35530 46134 46600
57831 68516 79555 81210 92702
4th Prize Rs.200/-
0021 0486 3404 4297 4395 5152 5423
9221 9310 9417
5th Prize Rs.100/-
0054 1676 2159 4099 4897 5659 6354
6631 7011 9758
6th Prize Rs.50/-
0203 1683 3237 4497 6020 7984 9472
0218 1749 3554 4499 6068 8079 9545
0270 1896 3692 4665 6156 8207 9610
0327 2028 3746 4668 6174 8360 9690
0526 2135 3769 4681 6195 8584 9692
0794 2298 3833 4951 6334 8812 9763
0884 2341 3850 5041 6624 8844 9810
0886 2352 3954 5222 6674 8871 9837
0952 2766 4199 5283 6760 8930 9873
1216 2799 4274 5521 7416 8951 9876
1434 2874 4342 5562 7594 9044
1506 3087 4432 5607 7665 9130
1529 3114 4433 5699 7694 9155
1542 3130 4451 5907 7927 9290
1604 3204 4488 5981 7979 9364

DAY - LION SERIES Dr No:28
1st Prize Rs.50000/- 434744
2nd Prize Rs.7000/- 56211
3rd Prize Rs.3500/-
12343 12953 23202 34161 45849
67617 78747 89410 89928 91688
4th Prize Rs.200/-
0808 1525 2815 3579 7137 7444 7713
8538 8716 9266
5th Prize Rs.100/-
1520 1561 2649 3502 4920 5208 6135
8711 9278 9995
6th Prize Rs.50/-
0115 1163 2689 4188 5648 6871 9056
0117 1384 2898 4242 5679 7021 9134
0266 1476 2910 4255 6045 7090 9411
0336 1528 2913 4422 6053 7109 9466
0374 1668 2988 4523 6162 7265 9513
0429 1765 3204 4647 6199 7314 9562
0441 1822 3488 4902 6247 7405 9594
0454 1868 3657 4937 6303 7649 9663
0506 1937 3808 4938 6313 8045 9686
0515 1939 3826 5046 6506 8309 9909
0671 1954 3847 5333 6616 8319
0780 2035 3936 5342 6628 8453
0969 2201 3993 5387 6771 8487
0971 2216 4060 5448 6797 8801
1050 2615 4149 5490 6860 9004

# మహా ప్రజా సంకల్పయాత్ర పూర్తయి నాలుగేళ్లు: ఎమ్మెల్యే కొండేటి

**అంబాజీపేట,జనవరి 09,ప్రభాతవార్త** వ్యవసాయాన్ని లాభసాటిగా చేసి రైతుల కళ్ళల్లో వెలుగులు నింపాలని అపర భగీరథుడుగా కృషి చేయడమే కాకుండా,సంక్షేమ,అభివృద్ధి పథకాలకు ఆధ్యుడుగా పేరుగాంచిన దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్.రాజశేఖర్‌రెడ్డి పాలనను మైమరిపించేలా పాలనందిస్తున్న జగన్మోహన్‌రెడ్డి తండ్రిని మించిన తనయుడుగా పేరుగాంచారని పి.గన్నవరం ఎమ్మెల్యే కొండేటి చిట్టిబాబు అన్నారు.జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రంలో ప్రతిపక్షనాయుకుడిగా ఉన్న సమయంలో ప్రజా సమస్యలను నేరుగా తెలుసుకునేందుకు రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన మహా ప్రజా సంకల్పయాత్రకు నాలుగేళ్ళు పూర్తైన సందర్భంగా కేకును కట్ చేసి కార్యకర్తలకు పంచిపెట్టారు.ఈ సందర్భంగా డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా అంబాజీపేట మండలం పుల్లేటికుర్రుల్లో విలేకరుల సమావేశాన్ని సోమవారం నిర్వహించారు.వైసీపీ ప్రభుత్వ మానస పుత్రికో 'నవరత్నాలు' పథకాల ద్వారా అన్ని వర్గాలకు లబ్ది చేకూరేలా పాలన సాగిస్తున్నారన్నారు.దేశంలో ఏ ముఖ్యమంత్రి చేయని సాహసోపేతమైన నిర్ణయాలు తీసుకుంటూ రాష్ట్ర ప్రజల హృదయాల్లో నిలిసిపోయారన్నారు.సంస్కరణలు చేపట్టి సంక్షేమ,అభివృద్ధి పథకాలను అం దిస్తున్న ఏకైక ప్రభుత్వం మనదేనన్నారు.నాడు-నేడు పథకంలో బాగంగా విద్యాలయాలు,ప్రభుత్వ ఆసుపత్రులు,గ్రామ సచివాలయాలు, వెల్‌నెస్ సెంటర్లు,రైతు బరోసా శాశ్వత భవనాలను నిర్మిస్తున్నామని ఎమ్మెల్యే కొండేటి తెలిపారు.అమ్మఒడి,జగనన్న విద్యాకానుక పథకాల ద్వారా విద్యార్థుల హాజరుశాతాన్ని పెంచడమే కాకుండా,పలు రకాల వస్తువులతో కూడిన కిట్ బ్యాగ్‌ను అందిస్తున్నామన్నారు.అలాగే ఎనిమిదవ తరగతి విద్యార్థులకు ఈ ఏడాది ట్యాబ్‌లను అందించామన్నారు.గ్రామ పరిపాలనలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చామని,వలంటరీ వ్యవస్థ ద్వారా ప్రతీ నెలా 1వ తేదీన ఉదయాన్నే ఇంటింటికీ తిరిగి అందిస్తున్న ఫించన్ల పంపిణీ కార్యక్రమంను దేశంలోని పలు రాష్ట్రాలు ఆదర్శంగా తీసుకుంటున్నాయని తెలిపారు.జగనన్న చేయూత,నేతన్న నేస్తం,కాపు నేస్తం,ఈబీసీ నేస్తంవంటి పథకాలతో అన్ని వర్గాలకు న్యాయం జరుగుతుందన్నారు.గత ప్రభుత్వంలో కొత్తవారికి ఫించను మంజూరు కావాలంటే పాతవారు మరణిస్తే వారి స్థానంలో ఒకరికి ఇచ్చేవారన్నారు.అభివృద్ధి చేయడంలేదని కళ్ళు మూసుకున్న ప్రతిపక్ష పార్టీలు విమర్శలు చేస్తున్నాయని జిల్లాకు మెడికల్ కాలేజీ, స్కిల్ డవలప్‌మెంట్ సెంటర్లు ఏర్పాటు చేసి ఎంతో మందికి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నామన్నారు.నియోజక అభివృద్ధికి ఎంతో వెచ్చించామని, జలజీవన్ మిషన్ ద్వారా ఇంటింటికీ త్రాగునీరు,రూ.110 కోట్లతో అర్ అండ్‌బీ రోడ్లను అభివృద్ధి చేస్తున్నామన్నారు.వలంటరీకి ఇద్దరు చొప్పున నూతనంగా గృహసారధులను నియమించామని,వారి ద్వారా సంక్షేమ ఫలాలు అందరివారిని గుర్తించి న్యాయం చేస్తామన్నారు.మూడున్నరేళ్ళ జగన్మోహన్‌రెడ్డి పాలనలో ఇప్పటి వరకు ప్రతీ ఇంటికీ సుమారు.రూ.5 లక్షలు వరకు లబ్ది చేంకూరిందని చిట్టిబాబు తెలిపారు. అనంతరం గడప గడపకూ-మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ దొమ్మేటి వెంకటేశ్వరరావు, జెడ్పీటీసీలు బూడిద వరలక్ష్మి,గన్నవరపు శ్రీనివాసరావు,ఏఎంసీ ఛైర్మన్ వేటుకూరి వెంకట్రాజు,వైస్ ఛైర్మన్ నాగవరపు నాగరాజు,పీఏసీఎస్ ఛైర్మన్ నీతిపూడి వెంకటరమణ,వైస్ ఎంపీపీ నేతల నాగరాజు,ఎంపీటీసీ సమాఖ్య అధ్యక్షుడు ముత్తాబత్తుల ప్రశాంత్,చిట్టూరి రాధాబాయి తదితరులు పాల్గొన్నారు.


పుల్లేటికుర్రులో జరిగిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే చిట్టిబాబు

# గిరి ప్రదక్షిణకు ప్రత్యేక ఏర్పాట్లు



## కొత్త రోడ్డును పరిశీలించిన ఇఒ

### పరిశుభ్రతకు ప్రాధాన్యత
### అంజూరు వారి మండపం వద్దే వంటలు

**శ్రీకాళహస్తి,జనవరి 9 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో ఏడాదిలో రెండు సార్లు నిర్వహించే గిరి ప్రదక్షిణలో సంక్రాంతి కనుమ పండుగ రోజు,మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల ముగింపు సందర్భంగా మరో సారి గిరి ప్రదక్షిణ నిర్వహించటం ఆనవాయితి. ఈ నేపథ్యంలో ఈ సారి కొత్తగా నిర్మించిన రోడ్డు మీద గిరిప్రదక్షిణ జరగనున్న దృష్ట్యా సోమవారం ఆలయ కార్యనిర్వహణాధికారి వి కె సాగర్‌బాబు ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఆలయ ఇంజనీరింగ్ విభాగంతో కలసి పరిశీలించారు. సుమారు 21కిలో మీటర్ల రోడ్డును ఏర్పాట్లను పరిశీలించారు. రూ.18కోట్లతో శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి చొరవతో కొత్తగా రోడ్డు నిర్మించారు.ఈ రోడ్డు పక్కన చక్కగా పర్యావరణ పరిరక్షణకు ఇటీవల చక్కగా చెట్టునాటించారు. తిరువణ్ణామలైకి మించి రూపుదిద్దాలని శాసనసభ్యుడు లక్ష్యంగా నిర్ణయం తీసుకున్నారు.ఈ మేరకు రెండు సంవత్సరాలు పట్టుబట్టి కొత్త రోడ్డునునిర్మించారు. కైలాసగిరుల్లోని పలు పురాతన దేవాలయాలకు మహర్ధశ కల్పించుటకు చర్యలు తీసుకున్నారు.కొత్త రోడ్డుపై మొదటి సారి గిరిప్రదక్షిణ నిర్వహించనున్నారు. ఈ మేరకు ఆలయ ఇఒ వికె సాగర్‌బాబు ఇంజనీరింగ్ అధికారులతో కలసి పర్యవేక్షించారు.

**గిరిప్రదక్షిణ ముక్కోటి దేవతలకు శివరాత్రి ఆహ్వానం**

శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహించే గిరిప్రదక్షిణకు ఎంతో ప్రాశస్త్యం ఉంది. సంక్రాంతి కనుమసందర్భంగా నిర్వహించే గిరి ప్రదక్షిణకు సంబంధించి ఇక్కడ జరిగే మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు కైలాసగిరుల్లోని ముక్కోటి దేవతలకు ఆహ్వానమని అలాగే స్వామి అమ్మవార్ల కళ్యాణానికి ఆహ్వానమని చెబుతారు. అలాగే శివరాత్రి సందర్భంగా నిర్వహించే గిరి ప్రదక్షిణకు స్వామి అమ్మవార్ల కళ్యాణోత్సవం సందర్భంగా వచ్చిన బంధుగణానికి వీడ్కోలుగా చెబుతారు. వచ్చేనెల 13నుంచిమహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు ప్రారంభం కానున్నాయి.ఆయన పరిశీలనలో కైలాసగిరి కాలనీ వద్ద ఇళ్ళ వాళ్ళు రోడ్డు మీద మురికి నీటి తో అస్తవ్యస్తంగా ఉందని గుర్తించారు.దీనిని పరిశుభ్రం చేయాలని ఆదేశించారు. ఇక కొత్తరోడ్డు పక్కన చెట్టు నాటిన సందర్భంగా రోడ్డుపై మట్టి పోసి గందరగోళంగామారింది. కాగా తుఫాన్ సెంటర్ దక్షిణ కాళి మాత ఆలయం మధ్య గిరిప్రదక్షిణకు వచ్చే వారు మరుగుదొడ్లు లేక ఇబ్బంది పడుతున్నారు. ఈ సమస్యలను గుర్తించిన ఇఒ వెంటనే అక్కడ రెండు మరుగుదొడ్లను నిర్మించాలని ఆదేశించారు.

**అంజూరు మండపం వద్దనే వంటలు**

శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహించే గిరి ప్రదక్షిణకు సంబంధించి మోత కూలీలు, కొందరు భక్తులు, ఆలయ సిబ్బందికి దేవస్థానం నుంచి మధ్యాహ్నం భోజనం సరఫరా చేసే వారు.అయితే కొన్ని సమయాల్లో ట్రాఫిక్ సమస్యతో భోజనం సరఫరా ఆలస్యం అవుతుంది కాబట్టి ఇక మీదట గిరిప్రదక్షిణ సందర్భంగా అంజూరు మండపం వద్దనే భోజనాలు తయారు చేయాలని సూచించారు. ఈ పరిశీలనలో ఇఇ మురళీధర్‌రెడ్డి, సహాయ కమిషనర్ మల్లికార్జున్ ప్రసాద్, ఎఇఒ సతీష్‌మాలిక్, ఎఇఇలు వేణుగోపాల్‌రెడ్డి,వర్క్ ఇన్స్పెక్టర్ మునిప్రతాప్, ఆలయ పురోహితులు ఏవివిఎస్‌డివి ప్రసాద్‌శర్మ, పౌరోహితులు అర్ధగిరిలు పాల్గొన్నారు.



## జగన్ జీవితం తెరిచిన పుస్తకం:సజ్జల

### పాదయాత్రకు నాలుగేళ్లు రాష్ట్ర కార్యాలయంలో సంబరాలు

**విజయవాడ,జనవరి9,ప్రభాతవార్త ప్రతినిధి:** ఏపీ సీఎం జగన్మోహనరెడ్డి వైకాంగ్రెస్ పార్టీ అధ్యక్షుని హోదాలో నిర్వహించిన ప్రజా సంకల్ప యాత్ర(పాదయాత్ర) సోమవారం నాటికి నాలుగేళ్ళు పూర్తి చేసుకుంది.ఈ సందర్భంగా వైఎస్సార్ పార్టీ కేంద్ర కార్యాలయం(తాడేపల్లి)లో ఆ పార్టీ శ్రేణులు విజయోత్సవాలు నిర్వహించారు.కార్యాలయంలో భారీ కేక్‌ను పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సజ్జల రామకృష్ణారెడ్డి,శాసనమండలి విప్ ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు, కారా ్యలయ ఇన్‌చారి లేళ్ళ అప్పిరెడ్డి.ఎంపి నందిగం సురేష్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర ్భంగా సజ్జల మాట్లాడుతూ ప్రజలతో మమైకమయి పనిచేయడమే సీఎం జగన్‌కు ఇష్టమన్నారు.అదే రాజకీయమని ఆయన విశ్వసించారన్నారు.ఇప్పటికి ఎంత బిజీగా రాష్ట్రాభివృద్ది కార్యక్రమాల పర్యవేక్షణలో బీజీగా ఉన్న ప్రజలకు ఇబ్బంది వచ్చినా,వారికి సంక్షేమ ఫలాలు ఇవ్వాలన్నా జగన్ నేరుగా జనం మధ్యకు వస్తారన్నారు.ప్రజలకు మంచి చేసారుగనుకే ధైర్యంగా ఇళ్ళకు పంపుతున్నారన్నారు.పాదయాత్రలో ఇచ్చిన హామీల్లోను,98శాతం ఎన్నికల మ్యానిఫెస్టోలో ఇచ్చినట్లు 96శాతం వాగ్దానాలు నేరవేర్చారన్నారు. ప్రజలకు ఏమీ కావాలో అది చేసిన ఐకైక నాయకుడు సీఎం జగన్ అన్నారు.ప్రజలకు మంచి చేసారు కనుకనే ధైర్యంగా ఎంఎల్‌ఏలు సీఎం జగన్ ఆదేశాలను అనుసరించి ఇంటింటికి వెళ్తున్నారన్నారు.జగన్ జీవితం తెరచిన పుస్తకం అన్నారు.పాదయాత్రలో వేల సమస్యలు జగన్ దృష్టికి వచ్చాయన్నారు.ప్రజలు నమ్మకంతో అయిదేళ్ళు పాలించమని అవకాశం ఇచ్చారు.2024లో షేడ్యూల్ ప్రకారం జరిగే ఎన్నికల్లో పార్టీ ఘన విజయం సాధిస్తోందన్నారు.వచ్చే ఎన్నికల్లో గెలిచే దమ్ము టీడీపీ,జనసేనకు లేదు.కార్యకర్తల్లో నిరుత్సాహం పోయిందన్నారు.వారిలో హుషారు కల్పించడానికి ముందస్తు ఎన్నికలంటూ ప్రచారం మొదలు పెట్టారన్నారు.తమ పార్టీ ఆంధ్రాకే పరిమితమై పని చేస్తోందన్నారు.రాష్ట్ర సంక్షేమ తమకు ముఖ్యమన్నారు.

# శివరాత్రిని మరిపించినశ్రీకాళహస్తి ఒకే రోజు 20 వేల మంది దర్శనం

**శ్రీకాళహస్తి,జనవరి 9 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయం సోమవారం భక్త జనంతో నిండింది. శివనామస్మరణతో దద్దరిల్లింది. ఆలయం శివరాత్రిని మరపించింది.20 వేల మంది దర్శనం చేసుకున్నట్లు సమాచారం.రికార్డు స్థాయిలో అభిషేకాలు జరిగాయి. అలాగే రికార్డు స్థాయిలో రాహు కేతుదోష నివారణ పూజలు జరిగాయి. పంచభూత లింగాల్లో వాయు లింగేశ్వరుడు స్వయం భువుగా వెలసి భక్తుల కొంగు బంగారంగా వరాలిస్తున్న దివ్యక్షేత్రం శ్రీకాళహస్తీశ్వరాలయానికి భక్తు తాకిడి అధికంగా చోటు చేసుకుంది. సాధారణంగానే శ్రీకాళ హస్తీశ్వ రాయలంలో సోమ వారం గుక్క



తిప్పుకునే వీలు లేని విధంగా ఉంటుంది,ఏ సమస్య అయినా పరిష్కారం అవుతుందనే నమ్మకంతో శ్రీకాళ హస్తీశ్వరుని అభిషేకాలు జరిపించుకొనుటకు వస్తుంటారు. అలాగే ఈ ఏడాది కూడా భక్తులు తండోప తండాలుగా కదలి వచ్చారు.దాంతో భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకున్న అధికారులు ముందు చూపుతో తోసులాట తొక్కిసలాటకు అవకాశం లేకుండా చర్యలు తీసుకున్నారు.. భక్తుల రద్దీని దృష్టిలో పెట్టుకున్న ఇఒ వికె సాగర్‌బాబు సమయస్ఫూర్తితో ముందు చూపుతో ఇన్‌అవుట్ అంటూ చర్యలు తీసుకున్నారు.దాంతో భక్తులు ప్రశాంతతో దర్శనాలు చేసుకున్నారు.

**ఎటు చూసినా శివనామస్మరణే:**

సోమవారం శ్రీకాళహస్తి పట్టణం, ఆలయ పరిసరాల్లోని నాలుగుమాడావీధులు, సన్నిధివీధి, సువర్ణముఃః నది పరిసరాలు ఓంకార నాదం,శివనామస్మరణతో దద్దరిల్లాయి. వేకువ జామునుంచి కర్నాటక, తమిళనాడు నుంచి తరలి వచ్చిన భక్త జనం జీవనది సువర్ణముఃలో స్నానమాచరించి స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు. నాలుగు గంటలకే ఇఒ వికె సాగర్‌బాబు ఆలయంలో గోపూజను పర్యవేక్షించారు. సిబ్బందికి బాధ్యతల్ని అప్పగించారు.

గోపూజ అనంతరం భక్తుల్ని సర్వదర్శనానికి అనుమతించారు. కాగా ఐదుగంటల నుంచి స్వామిఅమ్మవార్లకు ఆలయం తరపున అభిషేకాలు ప్రారంభించారు. ఆయన ఆలయంలోని తిష్టవేసి భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కల్గకుండా పర్యవేక్షించారు. ఇక ప్రసాదాల తయారి కేంద్రంలో సిబ్బందికి ముచ్చెమటలు పట్టాయి. అంచనాలకు మించి భక్తులు రావటంతో భారీ ఎత్తున ప్రసాదాల అమ్మకాలు జరిగాయి.

**రికార్డు స్థాయిలో దర్శనాలు:**

శ్రీకాళహస్తీశ్వరాలయానికి సోమవారం రికార్డు స్థాయిలో దర్శనాలు జరిగాయి.రూ.200 దర్శనం టిక్కెట్లు 929, రాహుకేతుదోష నివారణ పూజలు 2600, అభిషేకాలు 70, మహాన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకాలు 20 జరిగినట్లు ప్రకటించారు.

వచ్చిన భక్తులు ఇబ్బందులు పడకుండా ఏర్పాట్లు చేసారు.

## నెల్లూరు జిల్లాలో వెంకయ్యనాయుడుకు ఘన స్వాగతం



**వెంకటాచలం(నెల్లూరు), జనవరి 9, ప్రభాతవార్త:** భారత మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్యనాయుడు శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా పర్యటనలో భాగంగా సోమవారం వెంకటాచలంలోని స్వర్ణభారత్ ట్రస్టుకు చేరుకున్నారు. స్వర్ణభారత్ ట్రస్టు వద్ద నెల్లూరు ఆర్డీవో మలోల, వెంకటాచలం తహసీల్దారు నాగరాజులు పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు. వెంకయ్యనాయుడు 5రోజుల జిల్లా పర్యటనలో భాగంగా వివిధ కార్యక్రమాల్లో పాల్గొంటారు.

## 2019 ఎన్నికల్లోనే తెలుగుదేశం భూస్థాపితం అయింది 2024లో ముఖ్యమంత్రి జగనే

### - జగ్గయ్యపేట ఎమ్మెల్యే సామినేని ఉదయభాను



**జగ్గయ్యపేట, జనవరి 9, ప్రభాతవార్త** :2019 సార్వత్రిక ఎన్నికల్లోనే తెలుగుదేశం పార్టీ భూస్థాపితం అయ్యిందని, చంద్రబాబు ఎన్ని కుట్రలు పన్నినా ప్రజలు మాత్రం 2024లో తిరిగి వైఎస్ జగన్మోహనరెడ్డినే ముఖ్యమంత్రి చేస్తారని ప్రభుత్వవిప్, ఎంఎల్ఏ సామినేని ఉదయభాను అన్నారు. వైఎస్ఆర్‌సిపి అధ్యక్షులు, ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి ఎన్నికల ముందు చేపట్టిన ప్రజా సంకల్ప పాదయాత్ర పూర్తయి నాలుగేండ్లు పూర్తయిన సందర్భంగా సోమవారం ప్రభుత్వవిప్ ఉదయభాను ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేటలోని కోదాడ రోడ్‌లో దివంగత సిఎం వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు అలంకరించి కేక్‌కట్‌చేసి పంచిపెట్టారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ చరిత్రలో జగన్మోహనరెడ్డి నిర్వహించిన ప్రజాసంకల్ప యాత్ర చారిత్రాత్మకమైన దన్నారు. తిరిగి రాజన్న రాజ్యం తీసుకురావాలనే సంకల్పంతో 3,648 కిలోమీటర్ల పాదయాత్రను జగన్మోహనరెడ్డి నిర్వహించారన్నారు. అధికారం లోకి వచ్చిన తర్వాత ఇచ్చిన హామీలే కాకుండా మేనిఫెస్టోలో పొందు పర్చని అనేక అంశాలకు సంబంధించిన సంక్షే మ, అభివృద్ధి పనులు కూడా పూర్తి చేసిన ఘనత జగన్మోహనరెడ్డికే దక్కు తుందన్నారు. చంద్రబాబు, పవన్ కళ్యాణ్ పగటి కలలు కంటున్నారని, అవి నెరవేరేవి కాదని ఆయన అన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ రాఘవేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## వైకుంఠద్వార దర్శనంతో మనసు ఆనందం

### అందరూ క్షేమంగా ఉండాలని ప్రార్థించా
### తెలంగాణ చీఫ్‌విప్ వినయ్‌భాస్కర్



**తిరుమల,జనవరి 9ప్రభాతవార్తప్రతినిధి:** పవిత్రమైన వైకుంఠద్వార దర్శనంతో మనసు ఆనందంగా ఉందని, దేవదేవుడు వెంకటేశ్వరస్వామి ఆశీస్సులతో ప్రజలందరూ క్షేమంగాఉండాలని ప్రార్థించినట్లు తెలంగాణా ప్రభుత్వ చీఫ్‌విప్ వినయ్‌భాస్కర్‌తెలిపారు. వైకుంఠద్వార దర్శనంలో సోమవారం ఉదయం శ్రీవారిని దర్శించుకున్నారు. తెలుగురాష్ట్రాలు అన్ని విధాలా అభివృద్ధిచెందాలని ఆకాంక్షించారు. టిటిడి అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## ఎస్వీ అన్నప్రసాదం,గోసంరక్షణ ట్రస్టులకు విరాళం

**తిరుమల, జనవరి 9ప్రభాత వార్తప్రతినిధి:** టిటిడి నిర్వహి స్తున్న ఎస్వీ గోసంరక్షణ ట్రస్టు, ఎస్వీఅన్నప్రసాదం ట్రస్టులకు దాత విరాళాలందించారు. ఒక్కో ట్రస్ట్‌కు 10లక్షలు రూపాయలు డిడిల రూపంలో ఈవిరాళాలను దాత ఒరిస్సాకు చెందిన శివమ్ కాండేవ్ ప్రైవేట్ లిమిటెడ్ తరపున తిరుపతికి చెందిన ప్రతినిధి రాఘవేంద్ర టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డికి అందజేశారు.



# ప్రజాస్వామ్య విలువలను కాలరాస్తున్న వైఎస్సార్సీ



### కాలవ పాదయాత్రను భగ్నం చేసిన పోలీసులు
### - తెలుగు తమ్ముళ్లతో రోడ్లపై బైఠాయించిన మాజీ మంత్రి

**రాయదుర్గం, జనవరి 9 ప్రభాతవార్త:** చీకటి జీవో ద్వారా ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పౌర హక్కులను ప్రజాస్వామ్య విలువలను కాలరాస్తున్నాడని సోమవారం మాజీ మంత్రి టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు కాలవ శ్రీనివాసులు ధ్వజమెత్తారు. శాంతియుతంగా నిర్వహించుకునే పాదయాత్రలకు సైతం అనుమతులివ్వకపోవడాన్ని ఆయన తీవ్రంగా తప్పుపట్టారు. పాదయాత్ర కొనసాగించాలని పిలుపు నిచ్చారు. సోమవారం పాదయాత్ర ప్రారంభించక ముందే ఆయన్ని పోలీసులు మాజీ మంత్రిని బయటకు రాకుండా నిలువరించి ప్రయత్నం చేయడం పాదయాత్ర భగ్నం చేయంతో పోలీసులపై మండిపాటు ప్రదర్శించారు. అనంతపురం జిల్లా రాయదుర్గం నియోజకవర్గ ంలో జోరుగా సాగుతున్న అక్రమ ఇసుక దందాకు నిరసనగా చేపట్టిన పాదయాత్రను పోలీసులు భగ్నం చేయడంపై ఆయన టిడిపి నాయకులతో కలిసి రోడ్డుపై బైఠాయించారు. అక్కడ విలేకర్లతో మాట్లాడారు. ప్రజాస్వామ్యంలో రాజ్యాంగ విరుద్ధంగా రాజకీయ పార్టీలు స్వేచ్ఛగా కొనసాగించాల్సిన కార్యక్రమాలను పోలీసులు అడ్డుకోవడంపై ఆయన మండిపడ్డారు. రాయదుర్గం ఎమ్మెల్యే ప్రభుత్వ విఫ్ కాపు రామచంద్రారెడ్డి సాగిస్తున్న ఇసుక దందాతో వేలాది మంది రైతులు ఆవేదన, ఆగ్రహంతోఉన్నారన్నారు.. రైతుల అభ్యర్థన మేరకు బొమ్మనహల్ మండలం ఉద్దేహల్ గ్రామం నుండి డి. హిరేహల్ మండలం తిమ్మలాపురం వరకు ఐదు కిలో మీటర్ల మేర పాదయాత్ర చేపడుతున్నామని మూడు రోజుల క్రితమే పోలీసులకు సమాచారం అందించామన్నారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా , ట్రాఫిక్‌కు అంతరాయం లేకుండా మారుమూల రహదారిని పాదయాత్రకు ఎంచుకున్నామనా న్నారు. అయినా కళ్యాణదుర్గం డిఎస్పీ ఆధ్వర్యంలో వందలాది మంది పోలీసులతో అప్రజాస్వామికంగా పాదయాత్రను అడ్డుకోవడం ఏంటని ఆయన ప్రశ్నించారు. పౌరుల కదలికలపై ఆంక్షలువిధించే హక్కు పోలీసులకు ఎవరిచారని ఆయన నిలదీశారు. ఇసుకాసురుడు కాపు రామచంద్రారెడ్డిని కాపాడానికి వందల మంది పోలీసులు రాయదుర్గ ం చుట్టూ మోహరించారంటే జగన్ పాలన ఎఎత దుర్మార్గంగా ఉందో తెలుగుదేశం పార్టీ అంటే వైసీపీ ప్రభుత్వం ఎంతగా వణికిపోతుందో స్పష్టంగా అర్థమవుతోందన్నారు.


**పెయిడ్ ఇంటర్న్‌షిప్స్**

పని ఆధారిత అభ్యాస కార్యక్రమం (ఫిజికల్ మోడ్)
C-DAC, CERT-IN, CMET, ERNET, NIELIT, SAMEER, & STQC (PAN India)

**సాంకేతిక ఏరియాలు**
AI, ML, BDA మెషీన్ విజన్, RPA, AR/VR బ్లాక్ చెయిన్, CPU డిజైన్, వైర్‌లెస్ నెట్‌వర్క్ IoT, ఎడ్జ్ కంప్యూటింగ్ మరియు క్లౌడ్ కంప్యూటింగ్, సైబర్ సెక్యూరిటీ మరియు సైబర్ ఫోరెన్సిక్స్, ఆరోగ్యం, ఇన్‌ఫార్మటిక్స్, సాఫ్ట్‌వేర్, డిఫైన్డ్ రేడియో, సిలికాన్ ఫొటోనిక్స్, స్మార్ట్‌సిటీ, క్వాంటమ్ కంప్యూటింగ్, మెటీరియల్స్, ఎలక్ట్రానిక్ ప్యాకేజింగ్, బ్యాటరీలు, అడిటివ్ ఉత్పత్తులు, పునరుత్పాదన ఇంధనం మరియు ఇతర సాంకేతిక ఏరియాలు.

**Meity చే నిధి సమకూర్చబడినది**
భారత ప్రభుత్వ Meity యొక్క ముఖ్యమైన సంస్థలలో అనువైన వృత్తి సాంకేతికత కేంద్రీకరింపబడిన వాస్తవ-ప్రపంచ కటింగ్ ఎడ్జ్ జాతీయ ప్రాజెక్టులపై పని చేయబడానికి, ప్రయోగాత్మక అనుభవం, సాంకేతిక జ్ఞానం, విశ్లేషణాత్మక ఆలోచనలు, రియల్ టైమ్ పని సాధన, సమస్యల పరిష్కారం, రీజనింగ్, సిద్ధాంత విధాన నైపుణ్యాలు వగైరా హస్తగతం చేసుకొనే సాధనకు, వృత్తిపరమైన నైపుణ్యాభివృద్ధికి ఇక్కడ ఒక సదవకాశం కల్పించబడుతోంది.

పాల్గొనే సంస్థలు
सी डैक CDAC, CMET, certin, ERNET, NIELIT, SAMEER, STQC

జనవరి 2023 బ్యాచ్ కొరకు రిజిస్ట్రేషన్
కాలపరిమితి - 6 నెలలు
స్టైపెండ్ - నెలకు/రూ.10,000/-
చివరి తేది - 15 జనవరి 2023

**అర్హత**
- 7వ లేదా 8వ సెమిస్టర్ యొక్క ఇంజనీరింగ్ విద్యార్థులు
- B.Tech./B.E./MCA/M.Sc. ఉత్తీర్ణత (సంబంధిత విద్యా విభాగాలు)
- SC, ST మరియు EWS కేటగిరీ విద్యార్థులు
- మహిళా విద్యార్థినులు

wblp@cdac.in
8360392076
ఇప్పుడే దరఖాస్తు చేసుకోండి - https://internship.aicte-india.org/ernet.php

PMU सी डैक CDAC
సెంటర్ ఫర్ డెవలప్‌మెంట్ ఆఫ్ అడ్వాన్స్‌డ్ కంప్యూటింగ్, మొహాలీ
భారత ప్రభుత్వ ఎలక్ట్రానిక్స్ మరియు ఇన్‌ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రిత్వ శాఖ యొక్క సైంటిఫిక్ సొసైటీ ఎ-34, ఇండ్ ఏరియా ఫేజ్ 8, మొహాలీ, పంజాబ్ ఇండియా | ఫ్యాక్స్ +91-172-2237050-51 | www.cdac.in
CBC 06134/12/0003/2223

వార్త

కాగితం మీద రాసింది చెరపగలం కాని మాటలను వెనక్కి తీసుకోలేం.

-హేర్స్

# రాజకీయాల్లో పెరుగుతున్న నేరచరితులు

పేదరికం, వ్యాధులు, ధనం, వస్తుంటాయి, పోతుంటాయి. కానీ కీర్తి, జ్ఞానం, విద్య వస్తేపోవు. అలాగే యవ్వనం, పరువు పోతేరావు. ఇక పాపం, పుణ్యం నీడలా వెంట వస్తాయని పెద్దలు అంటారు. అందుకే ప్రజాసేవ చేయాలనుకునేవారు గతంలో ఎంతో నీతినియమబద్ధంగా తమ ప్రవర్తన, వ్యవహారశైలి, నడవడిక ప్రతినిత్యం వెయ్యికళ్లు గమనిస్తుంటాయనే భయం, జంకు వారిలో ఉండేది. అందుకే రాజకీయాల్లో ప్రవేశించి మరింత ఎత్తుకు ఎదగాలనుకునేవారు ప్రతి అడుగు ఎంతో ఆచితూచి వేసేవారు. అవినీతి, ఆశ్రిత పక్షపాతం వీటన్నింటిని మించి ప్రవర్తన పట్ల ఎంతో జాగ్రత్తలు తీసుకునేవారు. గ్రామ సర్పంచులు, రాజకీయ ప్రవేశం చేసినవారు అంచెలంచెలుగా సమితి అధ్యక్షులుగా, శాసనసభ్యులుగా, పార్లమెంట్ సభ్యులుగా రాష్ట్రమంత్రులు, ముఖ్యమంత్రులు, కేంద్ర మంత్రుల స్థాయికి ఎదిగినవారెందరో ఉన్నారు. కానీ ఇప్పుడు మారిన, మారుతున్న పరిస్థితుల్లో అన్ని రంగాల తోపాటు రాజకీయ రంగం కూడా కలుషితమైపోయింది. రాజకీయాల్లో నేరచరితులు అంతకంతకు పెరిగిపోతుండడం పట్ల ప్రజాస్వామ్యవాదులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఒక్కమాటలో చెప్పాలంటే ముందు పెట్టుబడి, తర్వాత రాబడి, తిరిగి పెట్టుబడి మళ్లీ రాబడి ఇలా రాజకీయం ఒక విషవలయంగా మారిపోయింది. పార్టీలు కూడా ప్రజాసేవ, వ్యక్తిగత ప్రవర్తన, గత చరిత్ర వంటివి పక్కన పెట్టి ఎంత ఖర్చుపెట్టుకుంటారు? పార్టీకి ఎంత ఇస్తారు? కుల బలం ఏమిటి? తదితర అంశాలు పరిగణనలోకి తీసుకొని టిక్కెట్లు కేటాయిస్తున్నారు. ఈ పార్టీ, ఆ పార్టీ అనికాదు. దాదాపు అన్ని పార్టీలూ ఇదే బాటలో నడుస్తున్నాయి. తమ పార్టీ అభ్యర్థులను ఏమిచేసి అయినా గెలిపించుకొని అధికారాన్ని కైవసం చేసుకోవాలనే ఆరాటంలో నైతిక విలువలకు తిలోదకాలు ఇస్తున్నారు. ఈ ఆరాటపోరాటంలో చేయకూడని, చేయరాని పనులుకూడా చేస్తున్నారు. రాజ్యం వీరభోజ్యం అన్న రాజులనాటి సూక్తిని అమలు చేస్తూ అనేకమంది నేరస్తులను బరిలోకి దించుతున్నారు. అందుకే ఎన్ని చట్టాలు చేసినా, మరెంత పకడ్బందీగా ఏర్పాట్లు చేసినా కొన్ని ప్రాంతాల్లో పోలింగ్ సమయాల్లో దౌర్జన్యాన్ని నిలువరించలేకపోతున్నారు. రాజకీయ అవినీతిని నిర్మూలించకుండా దేశంలో అవినీతిని పారద్రోలడం సాధ్యంకాదనే విషయం పాలకులతోపాటు అందరికి తెలిసిందే. ఎన్నికల్లో విచ్చలవిడిగా డబ్బులు వెదజల్లుతున్నారు. చట్టంలోని లొసుగులను అడ్డంపెట్టుకుని కొన్ని పార్టీలు ఈ ధనసేకరణకు పాల్పడుతున్నాయి. విరాళాల కోసమే ఏర్పడుతున్న పార్టీలు కూడా లేకపోలేదు. ఇది ఇప్పటికిప్పుడు కొత్తగా పుట్టింది కాకపోయినా ఎప్పటి నుంచో ఉందికానీ రానురాను పెరిగిపోతుండడం ఆందోళన కలిగించే అంశం. ఫలితంగా ఎంత ప్రజాసేవా చేసినా, మరెంత ఆదర్శణీయంగా, అనుకరణీయంగా నడవడిక ఉన్నా డబ్బులేకపోతే ఎన్నికల వైపు కన్నెత్తిచూసే పరిస్థితిలేదు. ఇదిక్రమేపీ ప్రజాస్వామ్య ఉనికినే ప్రశ్నించేస్థాయికి ఎగబాకుతున్నది. కొన్ని రాజకీయ పార్టీలు విరాళాల రూపేణ నల్లధనాన్ని మార్చుకునేందుకు ఉద్భవించాయనే ఆరోపణలను తోసిపుచ్చలేం. గ్రామస్థాయి నుండి శాసనసభ, లోక్‌సభ, ఒక్కటేమిటి ఏ ఎన్నికలు అయినా కోట్లాది ధనం నీరులా ప్రవహింప చేయాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయి. మొన్న తెలంగాణలో మునుగోడు శాసనసభ నియోజకవర్గానికి జరిగిన ఉపఎన్నికలకు అందరూ వందలాది కోట్లు గుమ్మరించారు. ఏ ఎన్నికలు జరిగినా కోట్లాది రూపాయలు వెచ్చించాల్సిందే. అయితే వీటిని నియంత్రించేందుకు ఎన్నోచట్టాలున్నాయి. మరెన్నో నిబంధనలు ఉన్నాయి. కానీ వాటిని అమలు చేయాల్సిన అధికారుల్లో చిత్తశుద్ధి లేదేమోననిపిస్తున్నది. దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు కూడా నేరచరితుల విషయంలో రాజకీయ పార్టీలకు ఎన్నో మార్గదర్శకాలను సూచించింది. రాజకీయ పార్టీలు తమ వెబ్‌సైట్‌లో నేరచరిత్ర ఉన్నవారి వివరాలను నమోదు చేయాలని ఆదేశించాయి. అలాగే పెండింగ్‌లో ఉన్నక్రిమినల్ కేసులవివరాలు కూడా తెలియ చేయాలని స్పష్టం చేసింది. నేరచరిత్ర ఉన్న వ్యక్తులను పోటీకి నామినేట్ చేస్తే అందుకు రాజకీయ పార్టీలు సరైన కారణాలు చూపగలగాలని, అలాగే నేరారోపణలు లేవనే అభ్యర్థిని ఎందుకు నిలబెట్టలేకపోయాయో కారణాలను వివరించాలనికూడా కోరింది. పార్టీలు ఇచ్చిన సమాచారాన్ని సామాజిక మాధ్యమ వేదికలతోపాటు ఒక స్థానిక భాష, ఒక జాతీయ వార్తాపత్రికలో ప్రచురించాలనే నిబంధనలు కూడా పొందుపరిచారు. అంతేకాదు వీటిని రాజకీయ పార్టీలు పాటించకపోతే కోర్టు ఆదేశాలు ధిక్కరించినట్లుగా భావించి ఎన్నికల కమిషన్‌నోటీసు జారీచేయాలని కూడా ఆదేశించారు. ఇన్ని చట్టాలు, నిబంధనలు స్పష్టంగా ఉన్నా నేరచరితులను రాజకీయాల్లో ప్రవేశించకుండా నిరోధించలేకపోతున్నారు. దీంతో ఎన్నికల ప్రక్రియ ఒక ప్రహసనంగా మారుతున్నది. ప్రజాస్వామ్య మనుగడకు ఎన్నికలుప్రాణం వంటివి అనేది కాదనలేని వాస్తవం. ఆ ఎన్నికలకు ఎన్నికల కమిషనే ఊపిరి. ఎందుకోఏమోకానీ ఎన్నికల కమిషన్ కూడా అంత సమర్థవంతంగా వ్యవహరించలేకపోతున్నదనే విమర్శలు మూటకట్టుకుంటున్నది. ఎన్నిచట్టాలు చేసినా, మరెన్ని సవరణలు చేసినా, ఇంకెన్ని నిబంధనలు విధించినా అమలుచేసే అధికారులదే కీలక పాత్ర. అందులో విఫలమైతే చేయగలిగింది ఏమీఉండదు. ఏదిఏమైనా రాజకీయాలు సంపన్నుల గుత్తసొత్తుగా మారిపోతున్నాయి. నిజాయితీపరులు, సామాన్య కార్యకర్తలు ఎన్నికలకు దూరమైపోతున్నారు. పరిస్థితి ఇలాగే కొనసాగితే ప్రజాస్వామ్య ఉనికే ప్రశ్నార్థకంగా మారక తప్పదు.

> మాట్లాడటం కంటే అధికంగా వినాలని, అధికంగా చూడాలని భగవంతుడు మనకు రెండు కళ్లు, రెండు చెవులు ఇచ్చి నోరు మాత్రం ఒక్కటే ఇచ్చాడు.



సోక్రటీస్

> నీ తప్పులను, నీ తెలివి తక్కువ పనులను నీ ముందు నిదానంగా నివేదించేవాడే నిజమైన స్నేహితుడు.



జాన్ రస్కిన్

# విద్యాసంక్షోభానికి బాధ్యులెవరు?

*ప్రభుత్వవిద్యారంగ పరిరక్షణ బాధ్యతను పాలకులు ఒకరిపై ఒకరు ఆ నెపాన్ని తోసేసే విధానాలు విడనాడాలి. ఉమ్మడి బాధ్యతను విస్మరించకండి. జీవితాంతం గుర్తుండేలా ప్రాథమిక అంశాలపై లోతైన అవగాహన కల్పించే, సొంతకాళ్లపై నిలబడే శక్తినికలిగించే విధంగా పాఠ్యప్రణాళికలు రూపొందించాలి. ఆ విధానాలు విద్యకు సార్థకత చేకూర్చాలి. పాఠశాల విద్యకు పరిపుష్టి నింపకుండా ఏఒక్క ప్రయత్నం చేయకుండా ఆర్భాటంగా ఎన్ని పథకాలు ఎన్నివిధానాలు వచ్చినా కనీసఫలితాలు ఇవ్వలేవని గ్రహించి పాలకులు ప్రాథమిక విద్య ప్రాముఖ్యతను గ్రహించి, రాబోవు 50 ఏళ్లలో అవసరాలను శాస్త్రీయంగా మదింపు చేసి ఆయా రంగాల్లో విద్యార్థులను తయారు చేయాలి.*



**మేకిరి దామోదర్**

మానవ సమాజ వికాసానికి మనదేశ సర్వతోముఖాభివృద్ధికి మూలాధారం విద్య. ఇలాంటి విద్యావ్యవస్థలోని తొలి అడుగైన పాఠశాల విద్యకు సర్వహంగులతో పరిపుష్టి నింపి, రేపటి తరం మేలైన భవిష్యత్తుకు పాలకులు బాటలు వేయాల్సి ఉంది. కాని 1991లో వచ్చిన నూతన ఆర్థిక సంస్కరణల మూలంగా ప్రపంచీకరణ, సరళీకరణ, ప్రైవేటీకరణ లాంటి పాలకుల విధానాలతో విద్యావ్యవస్థలోకి వ్యాపార ధోరణులు ప్రవేశించాయి. దీనితో ప్రభుత్వఆధీనంలో ఉండవలసిన విద్యను అంగడి సరుకును చేశారు. ఇలా ప్రైవేటీకరణ, కార్పొరేటీకరణతో నేడు 'చదువుకుంటే రావడం కాస్త, చదువును కొనుక్కుంటేనే' వస్తుందనే పరిస్థితి దాపురించింది. గతంలో 1964లోని 'కొఠారి కమిషన్' మనదేశవ్యాప్తంగా విద్యావ్యవస్థ పరిస్థితులను అధ్యయనం చేసి, విద్యాభివృద్ధికి కొన్ని అతివిలువైన, ఆచరణాత్మక సూచనలు చేసింది. వీటిని అమలు చేయకపోవడంతోపాటు మారిన పాలకుల పాలనా విధానాలవలన విద్యావ్యాపార ధోరణులు పెరిగి లాభార్జనే ధ్యేయంగా కొనసాగుతుంది. విద్యావ్యవస్థపూర్తిగా ప్రభుత్వ ఆధీనంలో ఉండాలని, ఉచితంగా నిర్బంధంగా నాణ్యమైన విద్యను అందించాలని రాజ్యాంగంలో పొందుపరుచుకున్న విధానాలు నేడు అమలు జరగడం లేదు. గత కొన్నాళ్లుగా ప్రభుత్వాలలో ప్రభుత్వ విద్యారంగాన్ని బతికించుకోవాలనే స్ఫూర్తి చిత్తశుద్ధి లోపించడం వలన సర్కారీ విద్య అష్టకష్టాలు, అరకొర వసతులతో కూనరిల్లుతుంది. ఒకవైపు ప్రభుత్వాలు విద్యను వ్యాపార వస్తువుగా చేసి మరోవైపు సమాజంలో విలువలు సామాజికస్పృహ నైతికత ఆశించడం వృధా ప్రయత్నమే. ఇది సరిపోదు అన్నట్టు ప్రభుత్వాలు అరకొర మౌలికవసతుల తోడుగా కనీస అవసరాలు తీర్చకుండా నిధులు, నియామకాలు జరపకుండా దశాబ్దాలుగా కాలం వెళ్లదీస్తున్నారు. ఎన్నో పథకాలు, ఎన్నో ఆర్భాట ప్రకటనలు జోరు ప్రచార హోరు చేస్తూ సంవత్సరానికో కొత్త బోధన విధానాలు ప్రభుత్వవిద్యలో ప్రవేశపెడుతూ ప్రయోగశాలగా మార్చారు. నూతన విద్యావిధానం 1986లో ఓబిబి (ఆపరేషన్ బ్లాక్ బోర్డు) ఆ తరువాత గుణాత్మకవిద్య పేరుతో క్యూఐపి క్వాలిటీ ఇంప్రూవ్మెంట్ ప్రోగ్రాం, 2005-06లో సిఎల్ఐపి చిల్డ్రన్ లాంగ్వేజ్ ఇంప్రూవ్మెంట్ ప్రోగ్రాం, 2008-09లో సిఎల్ఎపి చిల్డ్రన్ లెర్నింగ్ ఎన్‌హాన్స్‌మెంట్ ప్రోగ్రాం, వీటిలో భాగంగా 'ఎబిసిప్రోగ్రాం, ఎల్ఈపి, 3ఆర్‌సి 2020లో రీడ్ ఎంజాయ్ డెవలప్మెంట్. నేడు తొలిమెట్టు ఎఫ్ఎల్ఎన్ పునాదిస్థాయి అక్షరాస్యత, గణిత సామర్థ్యాలు, భాషా సామర్థ్యాలు పిల్లలు సాధించాలని ఏర్పాటు చేసినట్లుగా చెబుతున్నారు. వీటితోపాటు పిల్లలు తాము చదువుతున్న తరగతుల సామర్థ్యాలను అన్నింటిని కూడా కొనసాగింపుగా సాధించాలంటున్నారు. గతం నుండి ఈ విధానాలు తెస్తూ, ప్రతిసారి ప్రారంభంలో బోధన విధానాలు అద్భుతంగా అనిపిస్తూ, క్షేత్రస్థాయిలో విఫలం అవుతున్నాయి. ఇవి గత అనుభవాలు నిజమే కదా! ఆ తర్వాత మళ్లీ కొత్తప్రయోగం, పాత విధాన లోపాలను ఏకరువు పెడుతున్నారు. ఇలా 75ఏళ్లలో విద్యారంగం ఎక్కడ వేసిన గొంగళిఅక్కడే అన్న చందంగా మారినది. ప్రభుత్వాలు చెప్పుతున్నట్లు ఇవి మంచి విధానాలే అయినప్పుడు వీటిని ప్రైవేట్, కార్పొరేట్ విద్యారంగాల్లో ఎందుకు అమలు చేయలేకపోతున్నారు. వారికేమో బోధనలో స్వేచ్ఛ, వారి బోధన విధానాలపై గాని పర్యవేక్షణపైగాని ఎలాంటి ఆంక్షలు లేవు. ప్రభుత్వాలు చూసిచూడనట్లు వ్యవహరించడం నిజంకాదా! ప్రభుత్వరంగంలో విఫల ప్రయత్నాలు, ప్రయోగాలు ఫలితం లేని వాటిని ప్రయోగించి పిల్లల భవిష్యత్తును అంధకారం చేయడం భావ్యమా! మరి నేడు పాఠశాల విద్య నుంచి మన సమాజం ఏం ఆశిస్తున్నది? నేటి చిన్నారులు రేపటి బాధ్యతగల పౌరులుగా ఎదిగేందుకు నైతిక విలువలు ఉగ్గుపాలతో ప్రాథమిక స్థాయి నుండి పట్టించడం, విద్యార్థుల ఆసక్తులు, అంత



ర్గత నైపుణ్యాలను గుర్తించి ప్రోత్సహించడం, పేజీలకొద్దీ అనవసర విషయాలను పిల్లల మెదళ్లోకి నెట్టకుండా ఉండడం, సమకాలీన పోటీ ప్రపంచంలో ఎలానెగ్గుకు రావాలో నేర్పడం, విమర్శనాత్మక ఆలోచన. సమస్య పరిష్కార సామర్థ్యాలను పెంపొందించడం, పిల్లల భావోద్వేగ వైఖరులను మెరుగుపరచడం, అలాగే క్రమం తప్పని వ్యాయామం, క్రీడలు, ఆరోగ్యస్పృహ కల్పించడం వంటివి మొదలగు వాటికి పాఠశాలలు వాస్తవంగా వేదికలు కావలసి ఉంది. మరి పాలకులు మారినప్పుడల్లా వారి ఆలోచనలకు అనుగుణంగా పాఠ్యప్రణాళికలు మార్చుతున్నారు. ఉపాధ్యాయుల చేతిలో కొన్ని పుస్తకాలు పెట్టి ప్రయోజనంలేని విఫల ప్రయోగాలు చేస్తూ, బోధించమడం చూస్తున్నాం. కానీ ప్రపంచంలో కొన్ని దేశాలు విద్యారంగంలో పిల్లల సృజనాత్మకతను, వినూత్నను వెలికితీసే కార్యశాలగా బడులను నిలయంగా మార్చుకొని దక్షిణ కొరియా, ఫిన్లాండ్, సింగపూర్, జపాన్, కెనడా, డెన్మార్క్, పోలాండ్, స్విట్జర్లాండ్ దేశాలు ప్రపంచంలోనే విద్యలో అత్యున్నత స్థానాల్లో నిలిచి ఆచరణాత్మక విద్యకు నిదర్శనంగా మారాయి. చక్కటి చదువులతో పిల్లల సమగ్ర ఎదుగుదలకు బాటలు పరుస్తున్నాయి. అణు విస్ఫోటనం నుంచి తేరుకొని అద్భుత భూతల స్వర్గాన్ని సృష్టిస్తున్నాయి. వాటి నుంచి స్ఫూర్తి పొందాల్సిన మన పాలకులు ఏం చేస్తున్నారు? ఏ మేరకు బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ఇది పాలకుల లోపం కాదా! మన దేశంలో మొన్న 75 ఏళ్ల స్వాతంత్ర్యం అమృత ఉత్సవాలు జరుపుకున్నాం. కానీ విద్యారంగం నేటికీ ఏడాదికో కొత్త పథకం కొత్త విధానాలతో విఫల ప్రయత్నాల ప్రయోగశాలగా ప్రభుత్వ విద్యారంగాన్ని మార్చుతున్నారు. విద్యారంగంలో ప్రైవేట్, కార్పొరేట్ సంస్థలు వ్యాపార ధోరణితో లాభాలు ఆర్జిస్తూ మూడుపువ్వులు 36కాయలుగా వర్ధిల్లుతున్నాయి. కానీ ప్రభుత్వ విద్యారంగం అభ్యసన సంక్షోభం, మౌలిక వసతుల లేమి, నిధులు, నియామకాలు కనీస అవసరాలు తీర్చలేని దుర్భరస్థితిలో గందరగోళంలో కొట్టుమిట్టాడుతోంది. ఒకవైపు వసతుల లేమి బోధనేతర పనుల్లో ఉపాధ్యాయులను వాడుకొని విలువైన విద్యార్థులకాలాన్ని వృధా చేస్తున్నారు. గత 75ఏళ్లుగా అభ్యసన సంక్షోభాన్ని పాలకుల నిర్లక్ష్యం మూలంగా కొనసాగిస్తూ, నేడు అభ్యసన సంక్షోభం నుండి బయట పడడానికి తారక మంత్రం తొలిమెట్టని 'ఎఫ్ఎల్ఎన్' కార్యక్రమాన్ని ప్రాథమికస్థాయిలో 15ఆగస్టు 2022నుంచి ప్రారంభించారు. ఎన్ఈపి-2020 నుండి సంగ్రహించి ఆ తర్వాత క్రమేణా పై స్థాయికి విస్తరించనున్నారని తెలుస్తుంది. ప్రారంభంలో గత అన్ని విధానాల వల్లే బాగా అనిపించినా ఇదికూడా విఫలప్రయత్నమేనని విద్యానిపుణులు, విశ్లేషకులు భావిస్తున్నారు. ఇది కార్పొరేట్ విద్యనుప్రోత్సహించడానికి సర్కారు విద్యను బలహీనపరచడానికేనని విశ్లేషకులు అంటున్నారు. క్షేత్రస్థాయిలో ప్రభుత్వవిద్యారంగంలో మౌలికవసతులు, నియామకాలు, నిధులు, పారిశుధ్యం, కార్యాలయ నిర్వహణకు అవసరమైన స్వీపర్లు, అటెండర్లు, వాచ్మెన్లు, జూనియర్ అసిస్టెంట్ పోస్టులు, లైబ్రరియన్ పోస్టులు, పర్యవేక్షణ అధికారులు, హెడ్మాస్టర్లు, ఎఈఓ, డిప్యూటీ డిఓలు, డిఇఓ పోస్టులు ఇలా అనేక ఖాళీలతో ఉన్నప్పటికీ నేడు విధుల్లో ఉన్న ఉద్యోగులు ఒత్తిడితో విధులు నిర్వహిస్తున్నారు. ఉపాధ్యాయులు, తదితర సిబ్బంది బోధనేతరపనులతో అభ్యసన ప్రక్రియలో నిరంతర అంతరాయం ఏర్పడుతున్నప్పటికీ అరకొరవసతులతో అష్టకష్టాలతో నెట్టుకొస్తున్నారు. అనేకఒత్తిళ్ల మధ్యపాఠశాల విద్య కూనరిల్లుతున్న సర్కార్ విద్యను ఎన్నిసంక్షోభాలు చుట్టుముట్టినా పరిష్కరించకుండా పాలకులు చూసిచూడనట్లు ఉదాసీనంగా వ్యవహరిస్తున్నారు. వారి బాధ్యతలనువిస్మరించి ఉపాధ్యాయులను బలిపశువులనుచేయడం భావ్యమా! అరకొర వసతుల నడుమ తొలిమెట్టు ఎఫ్ఎల్ఎన్ విధానం కూడా చివరికి విఫలప్రయత్నమే అవుతుందని మేధావులు, విద్యానిపుణులు భావిస్తున్నారు. ప్రభుత్వ పాఠశాల విద్యలో విఫల ప్రయోగశాలను ఆపాలి. ప్రభుత్వాలు ఇన్నాళ్ల నిర్లక్ష్యాన్ని వీడితక్షణమే ప్రభుత్వవిద్యా పరిరక్షణకు పూనుకోవాలి. టైంబాండ్ ప్రోగ్రాంతో ముందుకెళ్లాలి. ఉపాధ్యాయులు వృత్తినిబద్ధతతో విధులు నిర్వహించాలి. తల్లిదండ్రులు, సమాజం విద్యను వ్యాపారంగా మారుస్తుంటే చూస్తూ ఉండి, ఆ తర్వాత విలువలు సామాజికస్పృహ, నైతికతలను పిల్లల నుండి ఆశించడం అంటే? ఇసుక నుండి తైలం తీయడం లాంటిదే అని గమనించండి. ప్రభుత్వవిద్యారంగ పరిరక్షణ బాధ్యతను పాలకులు ఒకరిపై ఒకరు ఆ నెపాన్ని తోసేసే విధానాలు విడనాడాలి. ఉమ్మడి బాధ్యతను విస్మరించకండి. జీవితాంతం గుర్తుండేలా ప్రాథమిక అంశాలపై లోతైన అవగాహన కల్పించే, సొంత కాళ్లపై నిలబడే శక్తినికలిగించే విధంగా పాఠ్యప్రణాళికలు రూపొందించాలి. ఆ విధానాలు విద్యకు సార్థకత చేకూర్చాలి. పాఠశాల విద్యకు పరిపుష్టి నింపకుండా ఏఒక్క ప్రయత్నం చేయకుండా ఆర్భాటంగా ఎన్ని పథకాలు ఎన్ని విధానాలు వచ్చినా కనీసఫలితాలు ఇవ్వలేవని గ్రహించి పాలకులు ప్రాథమిక విద్య ప్రాముఖ్యతను గ్రహించి, రాబోవు 50 ఏళ్లలో అవసరాలను శాస్త్రీయంగా మదింపు చేసి ఆయా రంగాల్లో విద్యార్థులను తయారు చేయాలి. ●

# ప్రజావాక్కు



## నాయకత్వం అంటే..

**ఇతరుల** బాధ్యతను తనమీద వేసుకుని నడిపించే వాడే నాయకుడు. అటువంటి నాయకుడు ఎందరికో మార్గదర్శకుడవుతాడు. నేడు నాయకత్వ లక్షణాలు ఏ మాత్రం లేని చాలా మంది నాయకులుగా చెలామణి అవుతున్నారు. సమస్యలు ఎదురవగానే ఆవేశంతో ఊగిపోయేవారు నాయకులు కాలేరు. నాయకుడికి ఆత్మనిగ్రహం అవసరం. పదవి, హోదా కావాలి. బరువు, బాధ్యతలు వద్దు అనేవారు నాయకులు కాలేరు. ఇది దిగజారుడు నాయకత్వానికి నిదర్శనం అని చెప్పవచ్చు. ఇలాంటి నాయకులు కాదు మనకి కావాల్సింది. భిన్నంగా ఆలోచిస్తూ, మంచి ప్రవర్తన కలిగి హుందాగా ప్రదర్శించగలిగిన నాయకత్వం అవసరం. ఆలోచనల్లోదార్శనికత మాటల్లో సూటిదనం, నిర్ణయాల్లో పరిపక్వత, చర్చల్లో మేధావితనం వంటి లక్షణాలు ఉన్నవ్యక్తి విలక్షణ నాయకుడవుతాడు. నిస్వార్థసేవతో అసమాన ప్రతిభ కనబరిచి మంచి నాయకునిగా గుర్తింపు పొందుతాడు.

-కాయల నాగేంద్ర, హైదరాబాద్

## పనులు పూర్తి చేయాలి

**తెలంగాణ** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన మన ఊరు- మనబడి కార్యక్రమంలో చాలా పాఠశాలలను ఎంపిక చేసినిధులు మంజూరు చేసింది. స్కూళ్లలోచేపట్టాల్సిన పనులు మాత్రం అక్కడక్కడ పూర్తిగా ఇప్పటివరకూ ప్రారంభించలేదు. కొన్నిచోట్ల మొదలు పెట్టినా త్వరితగతిన పూర్తిచేయడం లేదు. ఈపనుల్లో జాప్యం జరగకుండా వచ్చేవేసవి కల్లా రాష్ట్రవ్యాప్తంగా పూర్తయ్యేలా విద్యాశాఖ చర్యలుతీసుకోవాలి. అదే విధంగా ప్రతి పాఠశాలలో విద్యార్థులకోసం డైనింగ్ హాల్‌ను నిర్మించడం మంచిదే. అయితే చాలా పాఠశాలల్లో బాలికలకు సరైన మరుగుదొడ్లు లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అధునాతనటాయిలెట్లు నిర్మించాలి. పారిశుధ్యానికి పెద్దపీట వేయాలి.

-తలారి గణేష్, వెల్లంకి, యాదాద్రిజిల్లా

## దీనజనోద్ధరణకు ఎన్నో మార్గాలు

ఒకప్పటి రోజుల్లో ప్రజలు సినిమా హీరోల పట్ల వీరాభిమానం చూపేవారు. సినిమాల్లో దేవుడి వేషాలు వేసి రాజకీయాల్లోకి వచ్చిన హీరోలకి అడుగడుగునా నీరాజనాలు కల్పిస్తూ బ్రహ్మరథం పట్టేవారు. హీరోలు ఎన్నికలసమయంలో తమ సినిమాలను విడుదల చేయిస్తూ ప్రజలఅభిమానాన్ని క్యాష్ చేసుకునేవారు. ఎన్నికలలో ఘన విజయం సాధించేవారు. అయితే అభిమానుల ఆలోచనాసరళిలో మార్పు వచ్చింది. వారు రాజకీయాలను, సినిమాలను వేర్వేరుగా చూస్తున్నారు. అందువల్లనే నేటితరం హీరోలు రాజకీయాల్లో రాణించలేకపోతున్నారు.

-జి.భారతీదేవి, కర్నూలు

## తీవ్రంగా పరిగణించాలి!

**న్యాయస్థానం** తీర్పు అమలుచేయకపోగా, అదే న్యాయస్థానానికి మంచం దిగలేనిఅనారోగ్యంతో ఉన్నానని తప్పుడు సమాచారం ఇచ్చిన అధికారి ఆ పదవిలో కొనసాగడానికి అనర్హుడు. ఇప్పటం గ్రామరైతులుకోర్టులకు తప్పుసమాచారం ఇచ్చినకేసులో న్యాయస్థానం వారికి భారీజరిమానా విధించింది. మరి బాధ్యతాయుతమైన పదవిలో ఉండి, లక్షలరూపాయల వేతనాలు పొందుతున్న అధికారులు కోర్టు ఆదేశాలను పాటించకపోగా కోర్టుకు తప్పుడుసమాచారం ఇవ్వడం తీవ్రంగా పరిగణించాలి. ఇటీవల కాలంలో ప్రభుత్వాధికారులు న్యాయస్థానం ఆదేశాలను ఏ మాత్రం గౌరవించడం లేదు. ఇందువలన అటు ప్రభుత్వానికి, ఇటు న్యాయస్థానాలకు సమాజానికి కూడా పలు విధాల నష్టం జరుగుతున్నది. రైతులకోన్యాయం, అధికారులకు మరో న్యాయం తగదు. న్యాయమూర్తులు ఈ వాస్తవాలను పరిగణనలోకి తీసుకొనిఆదేశాలు అమలుచేయని వారిపైకఠినచర్యలకు ఆదేశించాలి.

-గరిమెళ్ల రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

## ద్వంద్వ ప్రమాణాలు తగదు!

**రాష్ట్రంలో** రోడ్లపై ర్యాలీలు, బహిరంగసభలు జరపకూడదని రాష్ట్ర ప్రభుత్వం జి.ఓ జారీ చేసింది. ఈ నిబంధన వైకాపాకు కూడా వర్తిస్తుందని ప్రభుత్వ సలహాదారు మీడియా ముందుకు వచ్చి చిలకపలుకులు పలికారు. యథావిధిగా ప్రతిపక్ష నేతను ఆయననియోజకవర్గంలో కూడార్యాలీలు, సభలు జరుపుకోనీయకుండా అడ్డుకున్నారు. ఆపైన కేసులు బనాయించారు. అసలు ఆ జి.ఓ.కు చట్టబద్ధత లేదు. మరోవైపు మంత్రులు, వైకాపా నేతలు జాతీయ రహదారులపై సైతం ఊరేగింపులు, సభలు జరుపుతూ తమకు ఎటువంటి చట్టాలు, జి.ఓ.లు వర్తించవని తమ చేతులతో నిరూపిస్తున్నారు. రాష్ట్రం నడిబొడ్డున ఉంటున్న గవర్నర్ గారికి వేమీపట్టవు. వైకాపాకు కూడా వర్తిస్తుందన్న సజ్జల తేలు కుట్టిన దొంగలా మొహం చాటేశారు.

-కంభంపాటి కోటేశ్వరరావు, విశాఖపట్నం

## పదవుల గౌరవం పోతుంది!

**రాష్ట్రంలో** మంత్రులు మాట్లాడుతున్న భాష రాయడానికి, ఉచ్ఛరించడానికి కూడా అనువుగా లేదు. వీరికి సభ్యసమాజం మన గురించి ఏమనుకుంటారో అన్న ఇంగితజ్ఞానం పూర్తిగా లోపించింది. టివిలు వీక్షించాలన్నా, ప్రతికలుచదవాలన్నా ఒకటికి రెండుసార్లు ఆలోచించవలసిన దుస్థితి నెలకొంది. భావితరాలు ఇలాంటివారికి ఎలాఅధికారం ఇచ్చారు అని నవ్వుకుంటారేమో? విద్యావంతులు సంకుచిత ఆలోచనలు పక్కనపెట్టి కుసంస్కారులు ప్రజాప్రతినిధులు కాకుండా అప్రమత్తం చేయాలి.

-జి.భారతీదేవి, కర్నూలు

# భారత విదేశాంగ విధానంలో చైనా కీలకం

**డాక్టర్ కె. ఆసయ్య, ఐఐఎస్**

భారతదేశ విదేశాంగ విధానం పలు సమస్యలతో కొనసాగుతుంది. విదేశాంగ విధానాన్ని అన్ని పార్టీలు సమర్థించుతాయి. కాని ఇటీవల పలు విమర్శలను ఎదుర్కొంటూ అందులో చైనా మన సరిహద్దులను ఉల్లంఘించి మన భూభాగంలో చొచ్చుకురావడం. ఒకవైపు అరుణాచల్‌ప్రదేశ్ సరిహద్దులో నిర్మాణాలు చేపట్టడం, ఇంకొకవైపు కాశ్మీర్, తూర్పు లడక్‌లో తూర్పు భాగంలో చొచ్చుకురావడం ఇలా మనదేశ సరిహద్దుల అరక్షణకు గురిఅగుట సహించరాని విషయం. ఈ స్థితిలో ప్రధానిమోడీ చైనా ప్రధాని జిన్‌పింగ్‌తో మాట్లాడి అరుణాచల్ అవలవైపు కట్టడాలను నిలిపివేయడం జరిగింది. ఇండియాను అడకత్తెరలో పెట్టి చైనాకు పోటీగా రాకుండా చూస్తుంది. ఈ విషయంలో అమెరికా సంతృప్తిగా లేదు. అమెరికా చెప్పినట్లు ఇండియా అంతర్జాతీయ అంశాలపై నిర్ణయాలు గైకొనకుండా స్వతంత్ర, దౌత్యవిధానాన్ని అవలంబించుతుంది. అది అమెరికాకు నచ్చక పాకిస్థాన్‌కు నిలిపివేసిన రక్షణ సహాయం 450 మిలియన్ డాలర్లు ఇచ్చేందుకు నిర్ణయించింది. ఎందుకంటే అమెరికా నియంత్రణలో ఇండియా పనిచేయ కుండా తన దౌత్యంతో స్వతంత్ర విధానాలు అవలంబించుట నచ్చలేదు. ముందుముందు చైనా విస్తరణ విధానాన్ని అమెరికా ఆపాలంటే పాకిస్థాన్ లాంటి దేశాలు అవసరం. అందుకే ఊహాత్మకంగా అమెరికా పాకిస్థాన్‌కు సహాయాన్ని పునరుద్ధరిం చింది. ఇండియా మాత్రం అమెరికా చెప్పినట్లు ఇండియా, రష్యా ఉక్రెయిన్‌పై దాడి చేయడాన్ని ఖండించలేదు. చివరకు అమెరికా పదేపదే ఇండియాకు చెబుతున్నరష్యా ఉక్రెయిన్‌పై యుద్ధాన్ని ఖండించడం లేదు. అమెరికా భద్రతామండలిలో ప్రతిపాదించిన ప్రతిపాదనలకు తటస్థ వైఖరి ఇండియా అవలంబించుతుంది. కానీ ఇటీవల భద్రతామండలిలో అమెరికా, రష్యాపై ఆంక్షలను విధిస్తూ చేసిన ప్రతిపాదనను ఇండియా సమర్థించింది. అంటే అమెరికా ప్రతిపాదనకు ఇండియా గుర్తించినట్లేకాక రష్యా అన్యాయంగా ఉక్రెయిన్‌పై దాడిచేస్తుందనే దాన్ని ఖండించినట్లే. అమెరికా, అఫ్ఘానిస్థాన్‌ను వదలి తాలిబన్ ఉగ్రవాదులకు అఫ్ఘాన్‌ని వదలి వేసింది. అదేసమయంలో ఇండియాకు అఫ్ఘానిస్థాన్ పునరుద్ధరణ కార్యక్రమాలను అప్పగించింది. కానీ అభివృద్ధి కార్యక్రమాలు అఫ్ఘాన్‌లో కొనసాగని పరిస్థితులు ఉన్నాయి. అందుకు అమెరికా మద్దతు ఉన్న ఉగ్రవాద తాలిబన్ ప్రభుత్వం అభివృద్ధి పనులు పూర్తిచేయలేనిస్థితి ఉండుటవలన ఇండియా ముందుకు సాగలేకపోతుంది. శ్రీలంక, చైనాతో అప్పులో ఇరుక్కున్నఇండియా, శ్రీలంకను ఆదుకొంటుంది. ఇది చైనాకు గిట్టుటలేదు. చైనా శ్రీలంకలో చైనా స్థావరాన్ని ఏర్పర్చకుండా ఇండియా చైనాను ఆపలేకపోతుంది. ఇది భారత ప్రయోజనాలకు విరుద్ధం. ఇవి అన్నీ ఇండియాను విదేశీ విధానంలో ఒడిదుడుకుల్లో నెట్టి తన ఆధిపత్యాన్ని నిలబెట్టుకొనేందుకు చైనా పనిచేస్తుంది. ఒకవైపు చైనా, మరోపక్క అమెరికాలు ఇండియా విదేశాంగ విధానాన్ని ప్రభావితం చేస్తున్నాయి. ఇండియా విదేశాంగ విధానంలో స్వతంత్రను కోల్పోకుండా చూసేందుకు మనపాలకులు ప్రయత్నిస్తుంటారు. ఒకవేళ చైనా తూర్పులడఖ్ ప్రాంతంలో దురాక్రమణకు తలపడితే ఇండియాను ఎవరు ఆదుకుంటారు అనేది మీమాంస. మన విదేశాంగ విధానానికి ఎప్పుడూ ఒక అగ్రరాజ్యం అండ ఉంటుంది. 1990 వరకు సోవియెట్ రష్యా ఇండియాకు అండగా ఉండేది. 1998 తరువాత వాజ్‌పేయికాలంలో ఇండియా అమెరికా పంచన చేరింది. అందుకు విరుద్ధంగా నేటి పరిస్థితులు ఉన్నాయి. ఇలాంటి సమయంలో అమెరికాకు మద్దతు తెలుపకుండా రష్యా నుండి ఆయిల్‌ను అమెరికా ఆంక్షలకు విరుద్ధంగా పొందడం రేపు అమెరికా మద్దతునిస్తుందా? అన్నది ప్రశ్న? దీన్ని గమనించిన అమెరికా, పాకిస్థాన్‌ను చైనాను నియంత్రించడానికి వాడుకోవాలనే ఎత్తుగడతో రక్షకసహాయాన్ని పునరుద్ధరించింది. నేటిఅంతర్జాతీయ క్లిష్టపరిస్థితులలో మనవిదేశాంగ విధానం విమర్శలకు గురికాకుండా సమతౌల్య దౌత్యంతోముందుకు సాగాలి. ఇండియా మెలుకువుగా స్వతంత్ర విదేశాంగ విధానంసాగాలి. ●

# బిసిలను విభజించి పాలిస్తున్న పార్టీలు



**అన్నవరపు బ్రహ్మయ్య**
**సీనియర్ పాత్రికేయులు**

బిసిల విషయంలో రాష్ట్రంలోని ప్రధాన రాజకీయ పార్టీలు విభజించు పాలించు అనే ధోరణి అవలంభిస్తున్నాయి. దేశ జనాభాలో దాదాపు 52శాతం ఉన్న బిసిలను కులాల పేరుతో చిన్నాభిన్నం చేస్తున్నారు. బిసిలు కులాలకు అతీతంగా ఐక్యమవుతున్న తరుణంలో వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ ప్రభుత్వం కులానికో కార్పొరేషన్ ఏర్పాటు చేయడం ద్వారా బిసిలు రాజకీయంగా ఎదగకుండా కుట్ర చేసింది. వైఎస్ఆర్ కాంగ్రెస్‌తరహాలోనే తెలుగుదేశం పార్టీ కూడా కులానికో సాధికారిక కమిటీ ఏర్పాటు చేస్తోంది. గతంలో రాజకీయపార్టీల్లో బిసి విభాగాలు ఉండేవి. అన్ని బిసి కులాలు ఈ విభాగంలోనే పనిచేసేవి. కాని ప్రస్తుతం బిసి విభాగాలను బలహీనపర్చుతూ ఒక్కొక్క కులాన్ని ఒక్కొక్క కార్పొరేషన్ లేదా సాధికారిక కమిటీలు ఏర్పాటు చేస్తున్నాయి. బిసిలు ఓట్లు మావి సీట్లు మీవా? మేమెంతో మాకన్ని....వంటి నినాదాల పేరుతో రాజకీయంగా బలపడాలన్ని భావిస్తున్న తరుణంలో రాజకీయ పార్టీలు తమ దుర్మార్గ విధానాలు పాటిస్తున్నాయి. జనాభా గణాంకాల సేకరణలో భాగంగా బిసి కులాల వివరాలు సేకరించాలని బిసి కులాల డిమాండ్‌కు మాత్రం మద్దతు ప్రకటించడం లేదు. కానీ ఎన్నికల సమయంలో మాత్రం బిసి గర్జన బిసిల మహాసభలంటూ సభలు ఏర్పాటు చేసి బిసిలకు ప్రత్యేక బడ్జెట్ కేటాయింపులు చేస్తాం. బిసిలకు రాజకీయ ప్రాధాన్యత అంటూ మాది బిసిల పార్టీ అంటూ ప్రకటనలు చేస్తున్నారు. రాజకీయపార్టీ కుట్రకారణంగా బిసి కులాలలో ఐక్యత లేకుండాపోవడమే కాకుండా వారికి చెందవలసిన అనేక ప్రయోజనాలను పొందలేకపోతున్నారు. కులాల కమిటీల కారణంగా ఈ కింద తెలిపిన అంశాలలో బిసిల అభివృద్ధికి తీవ్ర విఘాతం ఏర్పడుతోంది. సాంఘికంగా, విద్యాపరంగా, ఆర్థికంగా వెనుకబడిన కులాలను అభివృద్ధి చేయాలనే ఉన్నత లక్ష్యంతో స్వాతంత్ర్యం వచ్చిన కొత్తలోనే రాష్ట్రస్థాయిలో ఆంధ్రప్రదేశ్‌లో ఏర్పడిన బిసి కార్పొరేషన్‌ను ప్రస్తుత ప్రభుత్వం నిర్వీర్యం చేసింది. జిల్లాస్థాయిలో ఉండే ఈ కార్పొరేషన్ విభాగాల ద్వారా స్వయం ఉపాధి పథకాలు బిసికులాలకు చెందిన యువత ఆర్థికంగా బలపడటానికి సబ్సిడీ, మార్జిన మనిసదుపాయం కల్పించేవారు. ప్రస్తుతం బిసి కార్పొరేషన్ జాడలేకుండా చేశారు. ప్రతిజిల్లా కేంద్రంలో సాంఘిక సంక్షేమశాఖ ఆధ్వర్యంలో బిసిసంక్షేమశాఖా కార్యాలయాలుఉండేవి. ఈ శాఖ ద్వారానే బిసి విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు మంజూరు చేయడంతోపాటు విద్యార్థి వసతి గృహాలను నిర్వహించేవారు. అమ్మఒడి, విద్యాదీవెన వంటి పథకాలపేరు చెప్పి ప్రస్తుతం స్కాలర్‌షిప్‌లు విధానం రద్దుచేశారు. ప్రధానంగా ఉన్నత చదువుల కోసం విదేశాలకు వెళ్లే విద్యార్థులకు విదేశీ విద్యాపథకం కింద పది లక్షల రూపాయల మేరకు ఆర్థిక సహాయం అందించేవారు. ఈ పథకం వల్ల ఎన్నో వందల కుటుంబాలు అభివృద్ధి చెందాయి. ప్రస్తుతం ఈ పథకం గత మూడుసంవత్సరాలుగా నిలిపివేశారు. ఈ పథకం పునరుద్ధరిస్తున్నట్లు ప్రకటించినప్పటికీ వాస్తవంలో అనవసరమైన నిబంధనలతో ఆచరణలో ఉపయోగం లేకుండా చేస్తున్నారు. కులానికో కార్పొరేషన్ ఏర్పాటుచేయడం రాజకీయపరమైన కుట్ర. బడుగు వర్గాలకు చెందిన ఎస్సీ, ఎస్టీ, బిసివర్గాలకు చెందినవారికే కాకుండా చివరకు సమాజంలో పాలక వర్గాలుగా, అగ్రకులాలుగా గుర్తింపు పొందిన వారికి కూడా కార్పొరేషన్లు ఏర్పాటు చేశారు. వాస్తవానికి సమాజంలో వెనుకబడిన కుమ్మరి, కమ్మరి, రజక, నాయీబ్రాహ్మణ, విశ్వబ్రాహ్మణ, మేదర, మత్స్యకార వంటి కులాలను వారిని చైతన్యపరచడం కోసం సంఘాలు అవసరం. కాని సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా అన్ని రంగాలలో అభివృద్ధి చెందిన కొన్ని అగ్రకులాలకు కూడా కార్పొరేషన్‌లు ఏర్పాటు చేయడం వెనుక రాజకీయ దుర్దేశ్యం ఉంది. కుల కార్పొరేషన్లతో పాలక వర్గాలుగా ఉన్న అగ్రకులాలకు చెందినవారు శాసనసభ్యులుగా, మంత్రులుగా, ముఖ్యమంత్రులుగా అధికారం చెలాయించడమే కాకుండా కుల కార్పొరేషన్ల పేరుతో మరింత అధికారం చెలాయిస్తున్నారు. అన్ని బిసి కులాలకు కార్పొరేషన్లు ఏర్పాటుచేసినట్టు గొప్పగా చెప్పుకొంటున్న రాష్ట్ర ప్రభుత్వం, ఆయా కార్పొరేషన్లకు ఎటువంటి నిధులు కేటాయించకపోవడమే కాకుండా ఆయా కార్పొరేషన్లకు కనీసం అధికారాలు కూడా లేవు. కార్పొరేషన్ల డైరెక్టర్లు, ఛైర్మన్లను ఆయా కులాలకు చెందిన ఓటర్లను పార్టీవైపు తిప్పుకొనే పార్టీ వలంటీర్లగా ఉపయోగించుకొంటుంది. కుల కార్పొరేషన్ల వల్ల ఎటువంటి ప్రయోజనం లేకపోగా, కులానికో కార్పొరేషన్ ఏర్పాటు వల్ల బిసిలలో ఐక్యత రాకుండా చేయడమే కాకుండా, ఎవరికి వారు తమ కులం గొప్పదంటే తమ కులం గొప్పదనే రీతిలో వైషమ్యాలకు బాట వేశారు. అంతేకాకుండా బిసికులాల మధ్య ఐక్యత లేకుండా చేయడమే కాకుండా చివరకు ఒకే సామాజిక వర్గంగా ఉండే కులాలను సబ్ కులాలుగా విడగొడుతున్నారు. ఉదాహరణకి రాష్ట్రంలో శ్రీశైన, యాత, శెట్టి, బలిజవర్గాలకు చెందిన వారు గౌడ కులంగా చెలామణి అవుతారు. అనేక ప్రాంతాలలో వివాహాలలో ఇచ్చి పుచ్చుకోవడం కూడా ఉంది. కాని ప్రస్తుత ప్రభుత్వం గౌడ, శ్రీశైన, యాత, శెట్టి బలిజ కులాలకు వేర్వేరు కార్పొరేషన్లు ఏర్పాటు చేసింది. అదే విధంగా యాదవులుగా ఒకేవర్గంగా ఉండే గొల్ల, కురుమ కులాలను కూడా విడకొట్టింది. బిసిల పట్ల రాజకీయ పార్టీలు అవలంభిస్తున్న తీరు ఇటువంటి అనేక విధానాలు, చర్యలను తీవ్రంగా ప్రతిఘటించడానికి బిసి కులాలు సంఘటితం కావాలి. అగ్రవర్ణ రాజకీయ పార్టీల విభజించు పాలించు విధానాల గురించి బిసిలను చైతన్యపర్చడానికి తెలుగు రాష్ట్రాలలోని బిసి సంఘాలు ఒక కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలి. ఆ ప్రణాళిక ద్వారా రాజకీయ పార్టీల మోసపూరిత విధానాలను తెలియచెప్పడం ద్వారా బిసిలను మోసం చేసే రాజకీయ పార్టీలకు రానున్న ఎన్నికల్లో బుద్ధి చెప్పడానికి సిద్ధం చేయాలి. ●

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

10-1Pg5:Layout 1 1/10/23 12:52 AM Page 1



# కర్ణాటకలో పెరుగుతున్న ఎన్నికల వేడి

## కొత్త నియోజకవర్గాన్ని ఎంచుకున్న మాజీ సిఎం సిద్దరామయ్య



**బెంగళూరు, జనవరి9:** దేశంలో అసెంబ్లీ ఎన్నికల కోలాహలం మొదలైంది. ఈ యేడాది ఏకంగా ఎనిమిది రాష్ట్రాల్లో అసెంబ్లీ ఎన్నికల పోరు జరుగనుంది. తెలంగాణ సహా కీలక రాష్ట్రాలు ఎన్నికలను ఎదుర్కొనబోతున్నాయి. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సారథ్యంలో కేంద్రంలో అధికారంలో ఉన్న ఎన్డీఏ సంకీర్ణ కూటమి ప్రభుత్వానికి, ప్రతిపక్ష యుపిఎకు ఇది అత్యంత కీలకమైన సంవత్సరం. 2024లో జరిగే సార్వత్రిక ఎన్నికలకు సెమీఫైనల్స్‌గా భావించే ఈ పోరులో పైచేయి సాధించడానికి కసరత్తు షురు చేశాయి ఆయా పార్టీలన్నీ. కర్ణాటక, తెలంగాణ, మధ్యప్రదేశ్, రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్‌తో పాటు ఈశాన్య రాష్ట్రాలైన నాగాలాండ్, త్రిపుర, మేఘాలయాల్లో అసెంబ్లీ ఎన్నికలు జరుగనున్నాయి. ఈ యేడాది ప్రథమార్థంలో ఐదు, ద్వితీయార్థంలో మూడు రాష్ట్రాలకు ఎన్నికలు షెడ్యూల్ కానున్నాయి. ఫిబ్రవరి, మార్చి నెలల్లో తొలి ఐదింటికీ ఎన్నికల నోటిఫికేషన్ వెలువడటం ఖాయంగా కనిపిస్తోంది. ఇది మినీ సార్వత్రిక ఎన్నికలను తలపిస్తున్నాయి. పొరుగునే ఉన్న కర్ణాటకలో ఈ యేడాది మార్చి, ఏప్రిల్‌లో పోలింగ్ షెడ్యూల్ అయ్యే అవకాశం ఉంది. మే నాటికి కొత్త ప్రభుత్వం ఏర్పాటు కావడం దాదాపు ఖాయమే. ఎప్పట్లాగే ఈ దఫా కూడా ముఖ్యమంత్రి బసవరాజ్ బొమ్మై సారథ్యంలో అధికారంలో ఉన్న బిజెపి, ప్రతిపక్ష కాంగ్రెస్, జనతాదళ్ మధ్య ముక్కోణపు పోటీ ఏర్పడుతుందనే అంచనాలు ఉన్నాయి. అదే సమయంలో తెలంగాణ సిఎం కెసిఆర్ సారథ్యంలోని భారత్ రాష్ట్ర సమితి కూడా ఈ ఎన్నికల్లో పోటీ చేస్తుందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఈ ఎన్నికల్లో పోటీ చేయడానికి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, ప్రతిపక్ష నేత సిద్ధరామయ్య కొత్త నియోజవర్గాన్ని ఎంచుకున్నారు. ఎపి సరిహద్దులకు ఆనుకుని ఉండే కోలార్ నుంచి ఆయన బరిలో దిగనున్నారు. కొద్దిసేపటి కిందట ఆయనే ఈ విషయాన్ని స్వయంగా ప్రకటించారు. వచ్చే ఎన్నికల్లో తాను కోలార్ నుంచి పోటీ చేయనున్నట్లు వెల్లడించారు. కోలార్ స్థానాన్ని ఆయన ప్రకటించారు గానీ అక్కడే ఓ చిన్న మెలిక కూడా పెట్టారు సిద్ధరామయ్య. తాను పోటీ చేయదలుచుకున్నప్పటికీ పార్టీ అధిష్టానం ఇందుకు అంగీకరించాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. కోలార్‌లో జరిగిన బహిరంగసభలో మాట్లాడారు. ఈ ప్రాంతంనుంచి పోటీ చేయడం వల్ల బిజెపి ప్రభావాన్ని గణనీయంగా తగ్గించినట్లవుతుందని వ్యాఖ్యానించారాయన. 2018 నాటి ఎన్నికల్లో జెడిఎస్‌తో కలిసి తామే అధికారంలోకి వచ్చామని, బిజెపి అప్రజాస్వామికంగా తమ ప్రభుత్వాన్ని కుప్పకూల్చిందని ధ్వజమెత్తారు. 2018 నాటి అసెంబ్లీ ఎన్నికల్లో సిద్ధరామయ్య బాగల్‌కోట్ జిల్లాలోని బాదామి స్థానం నుంచి ఘన విజయం సాధించారు. అంతకుముందు ఆయన మైసూర్‌లోని వరుణ నియోజకవర్గం నుంచి పోటీ చేశారు. ఇప్పుడు ముచ్చటగా మూడోసారి కూడా నియోజకవర్గాన్ని మార్చుకున్నారు. ఇప్పుడు కోలార్ నుంచి బరిలో దిగనున్నట్లు ప్రకటించారు. దీనికి కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఆమోద ముద్ర వేయాల్సి ఉంది.

# అంజలి ప్రమాదం కేసులో ఆరుగురు నిందితులకు 14రోజులు జ్యుడీషియల్ కస్టడీ



**న్యూఢిల్లీ, జనవరి 9:** దేశరాజధానిలో సంచలనం సృష్టించిన అంజలి కారుప్రమాదం కేసులో ఆరుగురు నిందితులకు 14రోజులపాటు జ్యుడిషియల్‌కస్టడీ విధించారు. 20 ఏళ్ల యువతిని 13 కిలోమీటర్లపాటు కారులో ఈడ్చుకువెళ్లిన నిందితులను పోలీసులు అరెస్టుచేసారు. వీరందరినీ రోహిణి కోర్టులో హాజరుపరిచారు. విడియోకాన్ఫరెన్సింగ్‌ద్వారా విచారణ జరిపిన న్యాయమూర్తి వీరికి జ్యుడిషియల్ కస్టడీ విధించారు. మరో నిందితుడు అశుతోష్ బెయిల్‌కోసం దరఖాస్తుచేసారు. ఈకుట్రవెనుక మొత్తంకూపీ లాగేందుకు పోలీసులు దర్యాప్తు ముమ్మరంచేసారు. అశుతోష్ పాత్ర ఎంతమేర ఉందన్న అంశంపై విచారణచేస్తున్నారు. మొత్తం 20 మంది సాక్షుల వాంగ్మూలాలను రికార్డుచేసారు. వారికి తదుపరి రిమాండ్‌లేకుండా జ్యుడిషియల్‌కస్టడీకి ఆదేశించాలని పోలీసులు కోరారు. అశుతోష్ పాత్ర భిన్నంగా ఉందని, డ్రైవింగ్‌లైసెన్స్‌లేని మనిషిని వెంటబెట్టుకుని వచ్చాడన్నారు. అంతేకాకుండా ఈరూటు సుదూరంగా ఉందని తమవద్ద ఆరు సిసిటివి ఫుటేజిలున్నాయని, వాటిలో ఒకటి ఇద్దరు నిందితులు కిందికి దిగిపోయారని, ప్రమాదం తర్వాత వీరు అక్కడినుంచి దిగివెళ్లిపోయినట్లు తేలింది. అంతేకాకుండా కారుకింద ఎవరో ఉన్నట్లు కూడా గుర్తించారన్నారు. ప్రతి ఒక్క నిందితుడిని ముఖాముఖి విచారణచేసామని దీనితో మరో సాక్ష్యం లభించిందన్నారు. ఇపుడు వారంతా సిసిటివి ఫుటేజ్‌లతో ముఖాలను గుర్తిస్తున్నామని, ఫేస్‌రికగ్నిషన్ టెక్నాలజీ వినియోగించి గుర్తిస్తున్నట్లు తెలిపారు. కారుకింద ఒక మహిళ పడిందన్న విషయమే నిందితులకు తెలియదని కారులో బిగ్గరగా మ్యూజిక్ వేసుకోవడం వల్లనే ఇలా జరిగిందని నిందితులు వివరించారు. పోలీసులు విచారణలో నిందితులు చివరకు తమ కారుకింద ఒక మహిళ చిక్కుకుని ఉన్నట్లు ఒప్పుకున్నట్లు కోర్టుకు తెలిపారు. తాము ఈకేసులో నిందితులకు వినికిడిపరీక్షలుకూడా చేస్తున్నట్లు తెలిపారు. ఇక అశుతోష్ బెయిల్ విజ్ఞప్తిని మంగళవారం విచారించనున్నారు. 20 ఏళ్ల అంజలిసింగ్ తన స్నేహితురాలితోకలిసి ఇంటికి తిరిగి వస్తుండగా ఆమెను ఒక కారు ఢీకొట్టింది. రాత్రిసుమారు రెండు గంటలప్రాంతంలో ఈసంఘటన జరిగింది. ఆమె కాలు ఒకటి కారు ముందుచక్రంలో ఇరుక్కునిపోయింది. దీనితో ఆమెను 13 కిలోమీటర్ల దూరం కారు ఈడ్చుకుని వెళ్లింది. సుల్తాన్‌పురినుంచి ఖంజ్‌వాలావరకూ కారు ప్రయాణించింది. అయితే ఆమె స్నేహితురాలు ఆవలివైపు పడిపోయి స్వల్పగాయాలతో ఇంటికి పరుగులుపెట్టింది. నిందితులు ఆ సమయంలో మద్యం సేవించి ఉన్నారని హత్యకు ఉద్దేశ్యపూర్వకంగా ప్రయత్నించినట్లు కేసు నమోదు చేసారు. నిర్లక్ష్యంతో వేగంగా కారునడిపి హత్యకు కారకులయ్యారని మరో కేసుం నమోదుచేసారు. రాత్రివేళల్లో డ్యూటీల్లో ఉన్న ఇన్‌స్పెక్టర్లు ఇకపై తమ లైవ్ లొకేషన్లు షేర్‌చేయాలని పోలీస్ ఉన్నతాధికారులు ఆదేశించారు. ఎస్‌హెచ్‌ఒలు, యాంటి టెర్రరిస్టు అధికారులు, బ్రేవో అధికారులుకూడా లైవ్‌లొకేషన్లు షేర్‌చేయాలని డిసిపి ఆదేశించారు. రాత్రి 12నుంచి ఉదయం నాలుగు గంటలవరకూ వారి పొజిషన్లను పంపించాలన్నారు. పోలీసు స్టేషన్‌ను డిసిపి అనుమతిలేకుండా ఎవ్వరూ విడిచి వెళ్లవద్దన్నారు. ఇక కారుప్రమాదంలో అంజలి సింగ్‌కు 40బాహ్యగాయాలున్నట్లు తేలింది. చర్మం చీరుకు పోవడంతో ఆమె ఎముకలన్నీ బయటికి కనిపించాయని ఆటోప్సీలో వైద్యులు తెలిపారు.

# కాన్పూర్‌లో 5 రోజుల్లోనే 98మంది అకాల మరణం

## గుండెపోటు, మెదడుపోటు వల్లేనని తేల్చిన వైద్య నిపుణులు



**కాన్పూర్, జనవరి 9:** ఉత్తర్‌ప్రదేశ్‌లోని కాన్పూర్‌లో గుండెపోటు, మెదడుపోటు మరణాలు అనూహ్యంగా పెరగడంతో ఆందోళన వ్యక్తమవుతోంది. ఐదు రోజుల్లోనే గుండెపోటు, మెదడుపోటుతో బాధపడ్తూ 98మంది చనిపోయారు. వారిలో 44మంది ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందగా, మరో 54మంది చికిత్స కోసం ఆస్పత్రుల్లో చేరకముందే ప్రాణాలిడిచారు. ఈ వివరాలను కాన్పూర్‌లోని లక్ష్మీపత్ సింఘానియా ఇనిస్టిట్యూట్ ఆఫ్ కార్డియాలజీ వెల్లడించింది. అతిశీతల వాతావరణమే ఈ అనూహ్య మరణాలకు కారణమని వైద్య నిపుణులు చెబుతున్నారు.

గత వారం రోజుల్లో 723మంది హృద్రోగులు తమ ఆస్పత్రికి వచ్చారని ఆ సంస్థ పేర్కొంది. ఒక్క శనివారం రోజే 14మంది గుండెపోటుతో మరణించారని తెలిపింది. ఆరుగురు చికిత్స పొందుతూ మృతి చెందగా, ఎనిమిది మంది ఆస్పత్రికి చేరుకునేలోగానే ప్రాణాలు విడిచారని ఆ సంస్థ తెలిపింది. ఎస్‌పిఎస్ హార్ట్ ఇనిస్టిట్యూట్‌లో 24 గంటల్లోనే మరో 14మంది చనిపోయారు. ఈ ఇనిస్టిట్యూట్‌లో 604మంది చికిత్స పొందుతున్నారు. వీరిలో 54మంది కొత్త పేషెంట్లు అని ఈ సంస్థ పేర్కొంది. లక్నోలోని కింగ్‌జార్జి మెడికల్ యూనివర్సిటీకి చెందిన కార్డియాలజీ స్పెషలిస్ట్ ఒకరు ఈ మరణాలపై స్పందించారు. చలికాలంలో అతిశీతల వాతావరణం ఏర్పడినపుడు గుండెపోటు ప్రమాదం ఉంటుందని తెలిపారు. ఇది వృద్ధులకు మాత్రమే కాదని, టీనేజర్లకు కూడా ప్రమాదమేనని ఆయన హెచ్చరించారు. వయసుతో సంబంధం లేకుండా ప్రతి ఒక్కరూ వెచ్చని వాతావరణంలో ఉండాలని ఆయన సూచించారు. సాధ్యమైనంత వరకు బయట తిరగకుండా ఇళ్లల్లోనే ఉండాలని సూచించారు. ఉత్తర భారత్‌లో ఇటీవల సగటు ఉష్ణోగ్రతలు భారీగా పడిపోవడం వల్లే ఇలాంటి అనూహ్య మరణాలు సంభవిస్తున్నాయని నిపుణులు విశ్లేషిస్తున్నారు.

# రూ.32వేలకోట్లతో అయోధ్య నగరం సమగ్రాభివృద్ధి

## అయోధ్య రామమందిరం కోసం మౌలికవసరుల ఏర్పాట్లు



**అయోధ్య,జనవరి 9:** అయోధ్యరామమందిరనిర్మాణాన్ని వచ్చే సార్వత్రిక ఎన్నికలలోపు పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తెచ్చేందుకు అటు కేంద్రం, ఇటు యూపి ప్రభుత్వాలు భారీ ఎత్తున కృషిచేస్తున్నాయి. ఇప్పటికే అయోధ్యరామమందిరాన్ని వచ్చే ఏడాదిజనవరి ఒకటవ తేదీ ప్రారంభిస్తామని కేంద్ర హోంమంత్రి అమిత్‌షా ప్రకటించిన నేపథ్యంలో ఆలయం అభివృద్ధికి మొత్తం అయోధ్యనే 32వేల కోట్లతో అభివృద్ధిచేసేందుకు చర్యలుచేపట్టింది. 2047 నాటికి ఏటా పదికోట్లకుపైగా భక్తులు అయోధ్యను సందర్శించేవీలుగా ఈప్రాజెక్టు అమలవుతోంది. అయోధ్యను ప్రపంచ పర్యాటక ఆధ్యాత్మిక గమ్యస్థానంగా మార్చడానికి 37 ఏజెన్సీలు అమలుచేసిన 264 ప్రాజెక్టులు వీటిలోఉన్నాయి. ఆలయ నిర్మాణానికి సుమారు రూ.1800 కోట్లు ఖర్చుచేయగా ఈ మొత్తం విరాళాలద్వారా స్వీకరిస్తున్నారు. 2024లోభారత రాజకీయాలపై ఆలయ ప్రభావం అంచనావేసేముందు డిసెంబరు 30 నాటికి బ్రహ్మాండమైన రామజన్మభూమి ఆలయగ్రౌండ్‌ఫ్లోర్‌మాత్రమే సిద్ధంఅవుతుంది. అందులో రాంలాలా విగ్రహాలను ఏర్పాటుచేసి వచ్చే ఏడాది జనవరిలోనే భక్తుల సందర్శనార్థం తెరస్తారు. ఆలయట్రస్ట్‌ప్రజల సందర్శనకోసం తెరవడానికి ముందు మొత్తం ఆలయాన్ని సిద్ధంచేయడానికి వేచి ఉండదు. 2024 డిసెంబరు 30 నాటికి ఆలయం మొదటి, రెండవ అంతస్తులుపూర్తికావడానికి మరో ఏడాదిపడుతుంది. 71 ఎకరాలకు మించిన విస్తీర్ణంలో ఉన్న ఈ మొత్తంసముదాయం 2025లో సిద్ధం అవుతుందని నిర్మాణకమిటీ ఛైర్మన్ నృపేంద్రమిశ్రా తెలిపారు. కొత్త ఆలయంలో రాంలాలా విగ్రహాలుప్రతిష్టిస్తారని వెల్లడి అయింది. అదేక్రమంలో కొత్త రాముడి విగ్రహాన్ని సుమారు మూడు అడుగుల ఎత్తు ఉంటుంది. తద్వారా విగ్రహాలు 19 మీటర్లదూరంనుంచి భక్తులకు దర్శనమిస్తాయి. ఈ ఆలయ జీవితకాలం వెయ్యిసంవత్సరాలకుపైగా ఉంటుందని ట్రస్ట్ వెల్లడించింది. ఇందుకోసం అయోధ్యనగర అభివృద్ధి మొత్తం 32 వేలకోట్ల విలువైన 264 ప్రాజెక్టులు నడుస్తాయి. హైవేలు, రోడ్లు, మౌలికసదుపాయాలు, టౌన్‌షిప్‌లు గ్రాండ్ ఎంట్రన్స్, మల్టీస్టాండర్డ్ పార్కింగ్ సౌకర్యాలు, కొత్తవిమానాశ్రయాలు రాబోతున్నాయి. వాటిలో రూ.22,500 కోట్లవిలువైన 143 ప్రాజెక్టులు ప్రాధాన్యప్రాజెక్టులుగా గుర్తించారు. 2024నాటికి ఆలయాన్ని ప్రజలకోసం తెరిచేనాటికిపూర్తిచేస్తారు. విజన్2047 పేరుతో అయోధ్యపై ప్రత్యేకంగా దృష్టిపెడుతున్నారు. ఇందులోగ్రీన్‌ఫీల్డ్ వేద టౌన్‌షిప్ కొత్త అంతర్జాతీయ విమానాశ్రయం రైల్వే స్టేషన్, కొత్త ప్రధాన రహదారుల నిర్మాణం సరయూనది అభివృద్ధిపథకం, హిస్టారిక్‌సిటీ సర్క్యూట్ హెరిటేజ్‌వాక్ వంటివి ఉన్నాయి.

# 75 యేళ్ల తర్వాత గ్రామానికి విద్యుత్ కనెక్షన్

## సంతోషం వ్యక్తం చేస్తున్న అనంతనాగ్ కొండప్రాంతంలోని టెథాన్ గ్రామస్తులు



**శ్రీనగర్, జనవరి9:** భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 ఏళ్లు పూర్తవుతున్నా ఇంకా చాలా గ్రామాలు కనీస సౌకర్యాలకు ఆమడ దూరంలోనే ఉన్నాయి. ఇప్పుడిప్పుడే మారుమూల ప్రాంతాలు వెలుగులోకి వస్తున్నాయి. అదే కోవకు చెందుతుంది జమ్ముకశ్మీర్‌లోని అనంతనాగ్ జిల్లా దూర్ బ్లాక్ పరిధిలోని టెథాన్ గ్రామం. కేంద్ర ప్రభుత్వం కొత్తగా తీసుకొచ్చిన పథకంలో భాగంగా ఆ ఊరికి విద్యుత్ సరఫరా ఏర్పాటు చేశారు అధికారులు. అనంతనాగ్ నగరానికి 45 కిలోమీటర్ల దూరంలోని గ్రామానికి 75ఏళ్ల తర్వాత కరెంట్ సరఫరా జరుగుతోంది. అనంతనాగ్ కొండ ప్రాంతంలోని మారుమూల గిరిజన గ్రామం టెథాన్‌లో సుమారు 200 మంది ప్రజలు నివసిస్తున్నారు. మారు మూల ప్రాంతాలకు మౌలికవసతుల కల్పన కోసం కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన పిఎం డెవలప్‌మెంట్ ప్యాకేజీ స్కీమ్‌లో విద్యుత్ సరఫరాను అందించారు అధికారులు. గ్రామంలో 75 ఏళ్ల తరువాత తొలి విద్యుత్ దీపం వెలిగింది. తమ ఇళ్లలో విద్యుత్ కాంతులు చూసి అక్కడి ప్రజలు మురిసిపోతున్నారు. ఇప్పటివరకు తమ అవసరాల కోసం సాంప్రదాయ కలప, దీపాలను వాడేవారు. ఈ రోజు తొలిసారి విద్యుత్ కాంతులను చూస్తున్నాం. ఇకపై మా పిల్లలు విద్యుత్‌దీపాల కింద చదువుకుంటారు. వారు చాలా సంతోషంగా ఉంటారు. కరెంట్ లేకపోవడంతో చాలా కష్టాలు పడ్డాము. ఇప్పటి వరకు మా అవసరాల కోసం సంప్రదాయ కలపను ఉపయోగించాం. ఇప్పుడు మా సమస్యలకు ఓ పరిష్కారం లభించింది. ప్రభుత్వానికి, విద్యుత్ విభాగానికి కృతజ్ఞతలు తెలుపుతున్నాం అని ఫాజుల్ ఉదిన్‌ఖాన్ అనే గ్రామస్తుడు సంతోషం వ్యక్తం చేశారు. గ్రామంలో విద్యుత్ కాంతులను చూసి నృత్యాలు చేస్తున్నారని చెప్పారు.

# ఉద్యోగులకు ఎవర్‌గ్రీన్ 50నెలల జీతం భారీ బోనస్

## షిప్పింగ్ కంపెనీల చరిత్రలోనే రికార్డు





**తైపేయి,జనవరి 9:** తైవాన్‌కు చెందిన ఎవర్‌గ్రీన్‌మెరైన్‌కార్పొరేషన్ పనితీరు అద్భుతంగా ఉండటంతో కంపెనీ తమవద్ద పనిచేస్తున్న సిబ్బందికి భారీ ఎత్తున బోనస్ ప్రకటించింది. సుమారు 50 నెలల సమాన వేతనం బోనస్‌గా ఇస్తోంది. కనీసం నాలుగేళ్లకుపై బడిన బోనస్‌ప్యాకేజిని ప్రకటిం చింది. ఉద్యోగి గ్రేడ్, పనివిధానం వంటవాటిని మూల ప్రామాణికాలుగా ఎంచుకుని గరిష్టంగా 50 నెలల జీతం బోనస్‌గా వర్తింపచేసింది. తైవాన్‌కేంద్రంగా ఉన్న కాంట్రాక్టుల్లోపనిచేసే సిబ్బందికే వర్తిస్తుందని కంపెనీ స్పష్టంచేసింది. కంపెనీ పనితీరు ఆధారంగా ఏడాదిచివరిలో ప్రతి కంపెనీ బోనస్‌లుప్రకటిస్తుంది. అలాగే ఉద్యోగుల పనితీరు ఆధారంగా ఎవర్‌గ్రీన్‌మెరైన్‌కంపెనీ ఈ భారీ బోనస్‌లను ప్రకటించింది. గడచిన రెండేళ్లుగా అనూహ్యరీతిలో షిప్పింగ్ వాణిజ్యం జరిగింది. కరోనా కావడంతోను, ఇంధనవనరుల డిమాండ్ భారీగాపెరగడంతోను, వినియోగరంగ ఉత్పత్తులురవాణాకు ఛార్జీలు కూడా పెరగడంతో కంపెనీ ఈ బోనస్‌ను ప్రకటించింది. కంపెనీ 2022 రాబడులు 20.7 బిలియన్ డాలర్లుగా ఉన్నట్లు అంచనా. 2020 విక్రయాలకంటే మూడురెట్లుపెరి గింది. 2021లో ఎవర్‌గ్రీన్‌మెరైన్ అన్నీ తప్పుడు విధానాలు అనుసరిస్తోందని వార్తల్లోకూడా నిలిచింది. సూయజ్‌కెనాల్‌లో కంపెనీ నౌక ఒకటి అడ్డంతిరిగి చిక్కుకుపోవడంతో పతాకస్థాయి వార్తలకెక్కింది. వీటన్నింటినీ అధిగమించి భారీ రాబడులుసాధించింది. ఒక ఉద్యోగికి అయితే 65వేల డాలర్లకుపైగా బోనస్‌లభించిందని తైపేయా ఎకనమిక్‌డైలీ ప్రకటించింది. అయితే షిప్పింగ్‌కంపెనీలు రానున్న కాలంలో ప్రపంచ ఆర్థికవృద్ధిమందగిస్తున్న కారణంగా రవాణాఛార్జీలుకూడా పడిపోయే ప్రమా దం ఉందని, దీనివల్ల కంపెనీల లాభదాయకతపై ప్రభావం పడుతుందని చెపుతున్నారు. ఎవరగ్రీన్ మెరైన్ కంపెనీ స్టాక్‌గత ఏడాది 54శాతం పతనం చెందింది. గత ఏడాది ఒకదశలో 250శాతం లాభాల్లో దూకిన కంపెనీ షేర్లు ఒక్కసారిగా పతనం చెందాయి.

# లూథియానా పేలుడు కేసులో ఎన్‌ఐఎ ఐదుగురిపై ఛార్జిషీట్!

**న్యూఢిల్లీ:జనవరి 9:** లూథియానా కోర్టుకాంప్లెక్స్‌లో జరిగిన బాంబుపేలుడు కేసులో ఎన్‌ఐఎ ఐదుగురిపై ఛార్జిషీటు దాఖలుచేసింది. మొహాలిలోని ఎన్‌ఐఎ ప్రత్యేకకోర్టులో దాఖలుచేసిన ఛార్జిషీటులో ఒక పాకిస్తానీ పేరు కూడా ఉంది. గత 2021 సంవత్సరండిసెంబరు 23వ తేదీ లూథియానా కోర్టుకాంప్లెక్స్‌లో పేలుడు సంభవించి ఒకరుచనిపోగా మరోఆరుగురు తీవ్రగాయాలపాల య్యారు. కేసును ప్రాథమికంగా రిజిస్టరుచేసారు. లూథియానా కమిషనరేట్ డివిజన్5 లోని పోలీస్‌స్టేషన్‌లో నమోదయింది. ఆ తర్వాత ఎన్‌ఐఎ కు అప్పగించడంతో మరోసారి కేసును గత ఏడాది 13వ తేదీ రిజిస్టరుచేసారు. తర్వాత జరిగిన దర్యాప్తులో పాకిస్థాన్‌కేంద్రంగా ఉన్న ఐస్‌వైఎఫ్, కెఎల్‌ఎఫ్ ఉగ్రవాది లఖబీర్ సింగ్ రోబడ్ ఈ ప్రమాదకర పేలుడుసామగ్రిని అమర్చి పేల్చివేసే కుట్రచేసినట్లు తేలింది. ఈ ప్లాన్ అమలుచేసేందుకు పాకిస్థాన్‌కేంద్రంగాఉన్న స్మగ్లర్లు, భారతీయ మూలాలున్న ఉగ్రవాద సానుభూతిపరులను వినియోగించి పేలుడు సామగ్రిని స్మగ్లింగ్‌ద్వారా రాబట్టాడు. బహిరంగప్రదేశాల్లో అత్యధిక సంఖ్యలో ప్రజలను చంపివేసే కుట్రలు అమలుచేసినట్లు ఎన్‌ఐఎ వెల్లడించింది. పంజాబ్‌లో ఈ పేలుడు కొనసాగించేందుకు రోడ్ ఆతనితోపాటు జుల్ఫికర్ అలియాస్ పెహల్వాన్‌అనే పాకిస్థానీ స్మగ్లర్‌ను ఎంచుకున్నాడు,. వారితోపాటు హర్‌ప్రీత్‌సింగ్ అలియాస్ హ్యాపి మలేసియా, సురుముఖ్‌సింగ్ అలియాస్ సమ్ము, దిల్‌బాగ్‌సింగ్ రాజన్‌ప్రీత్‌సింగ్‌లతోకలిసి ఒక ఉగ్రముఠాగా ఏర్పడి పేలుళ్లకు పాల్పడటం, ఆయుధాలను భారత్‌కు స్మగ్లింగ్‌చేయడం వంటివి కొనసాగించినట్లు ఎన్‌ఐఎ ఛార్జిషీటులో వెల్లడించింది. పాకిస్థాన్ కేంద్రంగా ఉన్న స్మగ్లర్ జుల్ఫికర్ ఆతని సహచరులు సురుముఖ్‌సింగ్, హర్‌ప్రీత్‌సింగ్‌లతోకలిసి పేలుడుసామగ్రిని గగన్‌దీప్‌సింగ్‌కు చేరవేసేవారు. ఆతడే లూథియానాకోర్టు కాంప్లెక్స్‌లో ఈపేలుడు సామగ్రిని ఉంచాడని ఈప్రక్రియలోనే ప్రాణాలు పోగొట్టుకున్నట్లు ఎన్‌ఐఎ ఆరోపించింది. ఐపిసి, నేరపూరిత కుట్ర, హత్య వంటి సెక్షన్లతోపాటు మాదకద్రవ్యాలు, పేలుడుసాగ్రి నిరోధకచట్టం చట్టవ్యతిరేక కార్యకలాపాల నిరోధక చట్టం, ప్రభుత్వ ఆస్తుల విధ్వంసకనిరోధక చట్టం కింద కేసులునమోదుచేసారు. ఈపేలుడులో గగన్‌దీప్‌సింగ్ అలియాస్ గాగి చని పోయాడు. సుర్ముఖ్‌సింగ్ అలియాస్ సమ్ము, దిల్బాగ్‌సింగ్ అలియాస్ బగ్గో, రజన్‌ప్రీత్‌సింగ్; జుల్ఫికర్ అలియాస్ పహల్వాన్‌లను అరెస్టుచేసి కోర్టుకు హాజరు పరిచిన సంగతి తెలిసిందే.

# నిద్రలో ఉలికిపాటు: గుండెపోటుతో చిన్నారి మృతి

## కర్ణాటకలో చోటు చేసుకున్న విషాదం

**బెంగళూరు, జనవరి 9:** చిన్నాపెద్ద తేడా లేదు. ఎలాంటి అనారోగ్యమూ ఉన్నట్లు కనిపించదు. కానీ ఉన్నట్లుండి గుండె ఆగిపోయి ప్రాణాలు పోతున్నాయి. నిత్యం దేశంలో ఏదో ఒక మూల ఇలాంటి ఘటనలు చోటు చేసుకుంటున్నాయి. ఉన్నట్లుండి కుప్పకూలి మరణిస్తున్నారని వినడం పరిపాటిగా మారింది. దీనికి కారణాలపై రకరకాల చర్చలు జరుగుతున్నా సకాలంలో సమస్యను గుర్తించకపోవడమే అసలైన కారణమని అంటున్నారు వైద్య నిపుణులు. తాజాగా కర్ణాటకలో పన్నెండేళ్ల చిన్నారి కార్డియాక్ అరెస్ట్‌తో కన్నుమూశాడు. కుశాల్‌నగర్‌లో కూడుమంగళూరు గ్రామంలో ఈ విషాద ఘటన చోటు చేసుకుంది. నిద్రలోనే ఉలిక్కిపడి లేచి విలవిలలాడిన చిన్నారి ఆసుపత్రికి తీసుకెళుతుండగా మార్గమధ్యలోనే కన్నుమూశాడు. బాధితుడిని కొప్పాలో ఓ ప్రైవేట్ స్కూల్లో ఆరో తరగతి చదువుతున్న కీర్తన్‌గా గుర్తించారు. ఆడుకుని ఇంటికి వచ్చిన చిన్నారి భోజనం చేసి పడుకున్నాడు. అయితే నిద్రలో ఉలిక్కిపడి లేచి ఏడవడం మొదలుపెట్టాడు. ఛాతీలో నొప్పిగా ఉందని చెప్పడంతో ఆందోళన చెందిన తల్లిదండ్రులు ఆసుపత్రికి తీసుకెళ్లారు. అయితే మార్గం మధ్యంలోనే ఆ చిన్నారి కన్నుమూశాడు.





కీర్తన్ తండ్రి మంజాచారి కొడుకు చదివే స్కూల్‌లోనే వ్యాన్ డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. పన్నెండేళ్లకే ఆ చిన్నారి నూరేళ్లు నిండడంతో స్థానికంగా విషాదం అలుముకుంది.

# ఒక్కరోజులో కరోనా కేసులు 170, మృతి ఒకరు

## దేశంలో మొత్తం బాధితులు 4,46,80,094

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,జనవరి9:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది. గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 170 కేసులు నమోదయ్యాయి. ఒక్కరు మృతి చెందారు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,46,80,094 కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,41,47,002మంది కోలుకోగా 2371మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,30,721కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.81 శాతంగా ఉంది.దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19శాతంగాఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,36,811కి చేరగా,79,88,268 మంది వరకు కోలుకున్నారు. 1,48,418మంది ప్రాణాలు కోల్పోయారు.కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 68,28,903కి చేరింది.అందులో 67,55,967మంది కోలుకున్నారు.71,567మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,72,298 చేరింది.అందులో 40,31,767మంది కోలుకున్నారు.40,308మంది మరణించారు.తమిళనాడులో కరోనాబాధితుల సంఖ్య35,94,509కి చేరింది. అందులో 35,56.395మంది కోలుకున్నారు. 38,049మంది మరణించారు.

# మహమ్మారి వేరియంట్లతో ప్రపంచం విలవిల

## 66.88 కోట్లకుపెరిగిన కరోనా బాధితులు 67.14 లక్షలకు చేరుకున్న మృతులు

**జెనీవా, జనవరి 9:** ప్రపంచదేశాల్లో కరోనా బాధితులు రోజురోజుకూ పెరుగుతున్నారు. కొత్తకొత్త వేరియంట్లు ఉపవేరియంట్లు బయటపడుతుండటంతోప్రజల్లో మరింత భయాందోళనలు పెరిగాయి. ప్రపంచవ్యాప్తంగా సోమవారం నాటికి 66.88 కోట్లమందికికరోనాసోకి 67.14 లక్షలమందిచనిపోయారు. మరో 48,643 మంది పరిస్థితి విషమించింది.రికవరీలు 64కోట్ల వరకూ ఉన్నాయి. వీరుకాకుండామరో 2.20 కోట్లమందికిపైగా ఇప్పటికీ ఆసుపత్రుల్లో కొనసాగుతున్నారు. యూరోప్‌దేశాల్లో మొత్తం కరోనా కేసులు 24.36 కోట్లకుపైగా నమోదుకాగా వారిలో 19.89లక్షలమందిచనిపోయారు. మరో 7419మందిపరిస్థితి ఆందోళనగాఉంది. రికవరీలు 23.83కోట్లకుపైగా ఉన్నాయి. మరో 33.54 లక్షల మంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం కరోనా బాధితులు 12.20 కోట్లకుపైగా నమోదుకాగా మరో 15.82 లక్షల మంది చనిపోయారు. మరో 10,177మందిపరిస్థితి ఆం దోళనగా ఉంది. రికవరీలు 11.67 కోట్లకుపైగా నమో దుకాగా మరో 36.61లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో పోరాటం చేస్తున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం కరోనా కేసులు 20.94 కోట్లకుపైగా నమోదుకాగా వారిలో 15.17 లక్షలమంది చనిపోయారు. మరో 19,754 మంది పరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 19.46 కోట్లకుపైగా ఉన్నాయి. మరో 1.32కోట్లమంది ఇప్పటికీ మృత్యువుతో పోరాడుతున్నట్లు సమాచారం. దక్షిణ అమె రికా దేశాల్లో మొత్తం 6.72కోట్లకుపైగా కరోనా కేసులునమోదుకాగా మరో 13.43లక్షలమంది చనిపోయారు. మరో 10,322 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 6.47 కోట్లకుపైగా నమోదుకాగా మరో 10.72 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తోపోరాటం చేస్తున్నారు. ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.27 కోట్లమందికి కరోనాసోకి వారిలో 2,58,374 మంది చనిపోయారు. రికవరీలు 1.20 కోట్లకుపైగా ఉంటేమరో 4,44,011 మంది ఆసుప్రతుల్లోనే వైరస్‌తో పోరాతూ చికిత్సల్లో ఉన్నారు. ఇక 19ద్వీపకల్పదేశాల్లో మొత్తం 1.37కోట్లమందికి కరోనాసోకి వారిలో 23,770 మందిచనిపోయారు. రికవరీలు 1.34కోట్లకుపైగా నమోదుకాగామరో2,58,639మంది ఇప్పటికీమృత్యువుతో పోరాడుతున్నట్లు ప్రపంచ ఆరోగ్యసంస్థకు నివేదికలందాయి.



## ఎస్‌విఎల్‌ఎంఎస్ కళాశాలలో సంక్రాంతి సంబరాలు



భీమునిపట్నం, జనవరి 9, ప్రభాతవార్త

స్థానిక ఎస్‌విఎల్‌ఎంఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సంక్రాంతి సంబరాలు మిన్నంటాయి. విద్యార్థులకు రంగోలి, పతంగులు ఎగరవేయటం నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు సంప్రదాయ వస్త్రధానంలో వచ్చి ప్రిన్సిపల్ డా.ఆర్ మంజుల ఆధ్వర్యంలో భోగి పండుగ వేసి ముందుగానే సంక్రాంతి శుభాకాంక్షలు తెలుపుకున్నారు. తర్వాత సీనియర్ విద్యార్థులు ప్రథమ సంవత్సరం విద్యార్థులకు ఆహ్వానం పలుకుతూ ఫ్రెషర్స్ డే కూడా జరుపుకున్నారు. ఈ సందర్భంగా వివిధ సాంస్కృతిక కార్యక్రమాలలో విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రతిష్టాత్మకంగా ప్రజా సంకల్పయాత్ర



భీమునిపట్నం, జనవరి 9, ప్రభాతవార్త

ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ప్రతిపక్ష నాయకుడిగా ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన ప్రజా సంకల్ప యాత్రను ఇడుపులపాయ నుండి ఇచ్ఛాపురం వరకు తన పాదయాత్రలో ప్రజల స్థితిగతులను తెలుసుకొని వారి సాధక బాధలు విని ఎండకు వానకు చలికి వెరవక వెనకడుగు వేయక ముందుకు సాగుతూ 3648 కిలోమీటర్లు పూర్తి చేసుకుని నేటికీ నాలుగు సం.లు పూర్తయిన శుభ సందర్భంగా ఉదయం 11గం.కు భీమిలి శాసనసభ్యులు అవంతి శ్రీనివాసరావు ఆదేశాలు మేరకు భీమిలి క్యాంపు కార్యాలయంలో 1,2,3 వార్డుల ఆధ్వర్యంలో కేక్ కటింగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. తను పాదయాత్రలో ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం జగన్ ముఖ్యమంత్రి అయిన తర్వాత ఇచ్చిన హామీలు అన్నీ కూడా నేటికి 95% అమలు చేయడం జరిగిందని నాయకులందరూ కూడా జై జగన్ అంటూ నినాదాలతో హర్షం వ్యక్తం చేశారు. 1వ వార్డు కార్పొరేటర్ అక్కరమాని రామునాయుడు, 2వ వార్డ్ ఇన్‌చార్జి చిల్లా కరుణాకర్ రెడ్డి, 3వ వార్డు అధ్యక్షులు అల్లిపిల్లి నర్సింగరావు, 1వ వార్డు అధ్యక్షులు జగ్గుపిల్ల ప్రసాద్, భీమిలి నూకాలమ్మ ట్రస్ట్ చైర్మన్ వాసుపల్లి కొండబాబు, 3వ వార్డు ప్రధాన కార్యదర్శి పిన్నింటి ఎర్రయ్య రెడ్డి, భాగం గోపాల్, వాసుపల్లి ఎల్లాజీరావు, బాకీ రమణారెడ్డి, చిల్లా వంశి రెడ్డి, చిప్పాడ వెంకటేష్, గోరపల్లి సన్యాసిరావు, డింగి దుర్గారెడ్డి, గేదెల సత్యనారాయణ, సి.హెచ్.అప్పలరాజు, పీతల శంకర్రావు, వాసుపల్లి ఎల్లాజీ, వాసుపల్లి హరిబాబు, 1,2,3 వార్డుల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలి


### -భీమిలి జోనల్ కమీషనర్‌కి గంటా నూకరాజు వినతి



భీమునిపట్నం, జనవరి 9, ప్రభాతవార్త

భీమిలి జోన్‌లో ఎన్నో ఏళ్లుగా తాండవిస్తున్న సమస్యల పరిష్కారం కోసం ఒక ప్రణాళికతో ముందుకు వెళ్లాలని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి, కురుపాం నియోజకవర్గం పరిశీలకులు గంటా నూకరాజు నూతనంగా బాధ్యతలు చేపట్టిన జోనల్ కమీషనర్ బొడ్డేపల్లి రాముని కోరారు. సోమవారం భీమిలి జోనల్ కమీషనర్ కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ నాయకులతో కలసి వెళ్లి ఆయన్ని కలిశారు. బాధ్యతలు చేపట్టిన సందర్భంగా గంటా నూకరాజు, జనరల్ సెక్రటరీ గొలగాని నరేంద్రకుమార్‌లు సంయుక్తంగా దుశ్శాలువ కప్పి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పలు సమస్యలను జోనల్ కమీషనర్ దృష్టికి తీసుకొని వెళ్లారు. ముఖ్యంగా కొత్తగా వచ్చిన ఎ.ఎమ్.హెచ్.ఓ. శంకర్ రావు ప్రవర్తన బాగోలేదని, చిరు వ్యాపారులపై కక్ష సాధింపులకు వెళ్లి విపరీతమైన జరిమానాలు వేస్తున్నారని, వారు చేసిన వ్యాపారులకు ఈ అధికారి వేసిన జరిమానాలకు పొంతన లేదని అన్నారు. అదేవిధంగా భీమిలిలో ఉన్న ఏకైక ఎన్టీఆర్ మినీ స్టేడియంలో మౌళిక వసతుల లోపం కారణంగా క్రీడాకారులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని, గతంలో ఎన్నిసార్లు చెప్పినా ఫలితం లేదని తమరైనా పరిష్కారం కోసం కృషి చేయాలని కోరారు. మూడేళ్ల క్రితం భీమిలిలో ఓపెన్ జిమ్ ఏర్పాటు చేశారని, ప్రస్తుతం జిమ్ పరికరాలు పూర్తిగా దెబ్బతినడం వలన ఉపయోగంలో లేకుండా పోయాయని వాటిని అందుబాటులోకి తీసుకొని రావాలని అన్నారు. 3వ వార్డు ప్రధాన కార్యదర్శి గొలగాని నరేంద్రకుమార్, మాజీ కౌన్సిలర్ చురకల రమణ, నాయకులు కాసరపు నాగరాజు, మారోజు సంజీవకుమార్, కనకల అప్పలనాయుడు, కొక్కిరి అప్పన్న, గండిబోయిన పోలిరాజు, రాజగిరి రమణ, జలగడుగుల మురళి, పిల్లా తాతారావు, కందుల సుందర్‌రావు, వాసుపల్లి వంశీ, వియ్యపు పోతురాజు, కందుల సుందర్ రావు, వాడమొదలు రాంబాబు, మట్టా దాసు, లక్ష్మణరావు, దాసరి రామారావు పాల్గొన్నారు.

## ఏజెన్సీలో చలి పులి..



చింతపల్లి జనవరి 9 ప్రభాతవార్త

ఏజెన్సీ ప్రాంతంలో గత కొన్ని రోజుల నుంచి చలి పులి పంజా విసరుతుంది. ఈ ప్రాంతీయులు ఒక ప్రక్క చలికి గజగజ వణుకుతుంటే పర్యాటకులు మాత్రం ఆనందిస్తున్నారు. మబ్బులు కారణంగా డిసెంబర్ నెలలో ఉష్ణోగ్రతలు పెరిగాయి. కురిసిన చిరుజల్లులకు కూడా ఉష్ణోగ్రతలు పెరిగ చలి తీవ్రత తగ్గింది. అయితే గత రెండు రోజుల నుంచి చలి తీవ్రత పెరిగింది. కనిష్ఠ ఉష్ణోగ్రతలు అతి తక్కువగా నమోదు అవుతున్నాయి. ఈనెల 8న 1.5 అతి తక్కువ ఉష్ణోగ్రత నమోదు అవ్వగా 9న 2023 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. అతి తక్కువ ఉష్ణోగ్రత 1.5 డిగ్రీల ఉష్ణోగ్రత 2018లో నమోదైనట్లు వ్యవసాయ పరిశోధన స్థానం శాస్త్రవేత్తలు శాస్త్రవేత్తలు చెప్పారు. అదే విధంగా 2012లో కూడా 1.5 అతి తక్కువ ఉష్ణోగ్రత నమోదైంది. అలాగే 1992 సంవత్సరం లో చింతపల్లిలో 0 ఉష్ణోగ్రత నమోదైనట్లు శాస్త్రవేత్తలు తెలిపారు. మంచు అధికంగా కురవడంతో చలి తీవ్రత పెరిగింది. ఉదయం 10 గంటల వరకు మంచు ఆవరించి ఉండటంతో ప్రయాణీకులు తీవ్ర ఇబ్బందులు పాలవుతున్నారు. చిన్న పిల్లలు వృద్ధులు రోగగ్రస్తులు, ఈ చలికి తట్టుకోలేక ఇబ్బందులు గురవుతున్నారు. లంబసింగి ప్రాంతంలో చలి తీవ్రత పెరగడంతో పర్యాటకులు ఆనందంతో తన్మయం చెందుతున్నారు.

## ఉచిత మెగా వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోండి

### వ్యాధులు వ్యాపించని జీవితం గడపండి :ట్రినిటీ ఆసుపత్రి డైరెక్టర్ రిక్కీ గూటం



చింతపల్లి జనవరి 9 ప్రభాతవార్త

మండలంలోని కొమ్మంగి పంచాయితీ కొలపరి గ్రామంలో 17న నిర్వహించనున్న ఉచిత మెగా వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకొని ప్రజలు ఆరోగ్యవంతమైన జీవితం గడపాలని ట్రినిటీ ఆసుపత్రి డైరెక్టర్ రిక్కీ, గూటం అన్నారు. చింతపల్లి వ్యాప్యులు బీవీ క్యాంప్ బేస్ సహకారం తో తన (రిక్కీ గూటం) ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ ఉచిత మెగా వైద్య శిబిరానికి వివిధ వ్యాధులకు నిష్ణాతులైన వైద్యులు హాజరుకానున్నారని, మన్యప్రాంత వాసులంతా ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ సందర్భంగా రిక్కీ, గూటం మాట్లాడుతూ గిరి గ్రామాల్లో కలుషితమైన నీరు తాగడం, గ్రామాలలో పరిశుభ్రతలేని కారణంగా వ్యాప్తి చెందే రుగ్మతల నుంచి మన్యవాసులు మెరుగైన వైద్యం అందించడమే లక్ష్యంగా ఈ శిబిరాన్ని నిర్వహించడం జరుగుతుందని, సేవా దృక్పథంతో నిర్వహిస్తున్న ఈ మెగా వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.

## పోరాట ఫలితంగా మాతృభాష విద్యా వాలంటీర్లు విధుల్లోకి చేరిక

### రెండు సంవత్సరాల సుదీర్ఘ పోరాటం పోరాటానికి తలొగ్గ ప్రభుత్వం

### -ఉద్యోగ భద్రత కనీస వేతనంకై ఉద్యమం ప్రారంభిస్తాం



పాడేరు, జనవరి9,ప్రభాతవార్త

గిరిజన ప్రాంతంలో ఆదివాసి మాతృభాష విద్యా వాలంటీలను విధుల్లోకి తీసుకోవాలని గత రెండు సంవత్సరాలు కాలం నుండి నిర్వహించిన సుదీర్ఘ పోరాట ఫలితంగా విధులోకి చేరాలని ప్రభుత్వం అనుమతి ఇచ్చిందని గిరిజన సంఘం జాతీయ కార్యవర్గ సభ్యుడు పి అప్పలనరస అన్నారు. గిరిజన సంఘం కార్యాలయంలో నిర్వహించిన ఆదివాసీ మాతృభాష విద్య వాలంటీలను విధుల్లోకి చేరాలని జిల్లా కలెక్టర్ కార్యాలయం నుంచి వచ్చిన మౌళిక ఆదేశాలతో సంబరాలు జరుపుకున్నారు. విలేకరుల సమావేశంలో గిరిజన సంఘం జాతీయ కార్యవర్గ సభ్యుడు పి.అప్పలనర్స మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా సుమారు 39 వేల మంది ఆదివాసీ చిన్నారులకు మాతృభాష విద్యాబోధన అందరికి ద్రాక్షా మారింది 1200 మంది మాతృభాషా విద్య వాలంటీర్లు రాష్ట్ర వ్యాప్తంగా విధులు నిర్వహిస్తున్నారని వారిని 2019లో విధుల నుండి తొలగించారని విధులు లేవంటూ విధుల్లోకి తీసుకోకుండా గత రెండు సంవత్సరాల నుండి ఆదివాసి మాతృభాష దినోత్సవాలు టూ నాన ఇబ్బందులకు గురి చేశారని రాష్ట్ర వ్యాప్త ఉద్యమాల ఫలితంగా అల్లూరి సీతారామరాజు జిల్లాలో ఆదివాసి మాతృభాష విద్యా వాలంటీర్లు విధులకు చేరాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ అల్లూరి జిల్లా విద్యాశాఖ అధికారి వారికి ఆదేశాలు జారీ చేశారు. ఆదేశాలను అనుసరించి మాతృభాష విద్యా వాలంటీర్లు అందరిని విధుల్లోకి చేరాలని విద్యాశాఖ కార్యాలయం నుండి మౌళిక ఆదేశాలు జారీ చేశారు.

**జిల్లా కలెక్టర్‌కు ధన్యవాదాలు**

ఆదివాసి మాతృభాష విద్యా వాలంటీర్ రెన్యూవల్ కోసం విశేషమైన కృషి చేసిన అల్లూరి జిల్లా కలెక్టర్ సుమిత్ వారికి ఉద్యమానికి సహకరించిన గిరిజన సంఘం, ఇతర ప్రజా సంఘాల వారికి ప్రత్యేకమైన ధన్యవాదాలు ఆదివాసి మాతృభాష విద్యా వాలంటీర్ల సంఘం తరుపున రాష్ట్ర జిల్లా అధ్యక్షులు పి.శ్రీను, కేసర్లపాటి వినయ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు చిట్టిబాబు, రాంబాబు, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

## సమన్వయం దెబ్బతింటే సమాజానికి నష్టం

### ఆల్ ఇండియా ఆదివాసి ఎంప్లాయిస్ ఫెడరేషన్

పాడేరు, జనవరి9,ప్రభాతవార్త

అధికారులకు, సంఘాలకు మధ్య సమన్వయం లోపిస్తే దాని ప్రభావం మొత్తం సమాజం మీద పడుతుందని, కొంతకాలంగా పాడేరు ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి రొణంకి గోపాలకృష్ణకు ఇతర సంఘాలకు మధ్య ఏర్పడిన అనిచ్చితిని ఉద్దేశిస్తూ ఆల్ ఇండియా ఆదివాసి ఎంప్లాయిస్ ఫెడరేషన్ ఎపి రాష్ట్ర సమన్వయకర్త చిట్టపులి శ్రీనివాస్ పడాల్, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సోమెలి సింహాచలం, ఎఐఎఇఎఫ్ అల్లూరి జిల్లా అధ్యక్షుడు గదబారి సోంబాబులు పేర్కొన్నారు. ఇటీవలే జరిగిన ఆశ్రమ విద్యార్థుల మరణాలపై పిఓతో పాటు ఉపాధ్యాయులపై తీవ్రమైన ఒత్తిడి పెరిగిందని, ఆశ్రమాల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ హెల్త్ వాలంటీర్లను ప్రభుత్వమే రాష్ట్ర వ్యాప్తంగా తొలగించినప్పటికి దాని ప్రభావం పాడేరు ఐటిడిఏ పిఓపై పడిందని, తక్షణమే హెల్త్ వాలంటీర్లను తిరిగి విధుల్లోకి తీసుకొని ఒత్తిడి నుండి విముక్తి కల్పించాలని వారు కోరారు. అధికారులు చేసిన తప్పులకు తాము వత్తాసు పలకబోమని, చేసిన పొరపాట్లను సరిదిద్దుకొని ముందుకు వెళ్లే విధంగా స్థానిక అధికారులకు ప్రజా సంఘాలకు సమన్వయం ఉండాలని ఆశా భావాన్ని వ్యక్తం చేశారు. పిఓ ఆదివాసి నిరుద్యోగ యువత కొరకు ప్రవేశపెట్టిన ప్రత్యేక సివిల్ సర్వీస్ కోచింగ్ వంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగంగా ఉన్నాయని, వ్యక్తుల కేంద్రంగా సుదీర్ఘ కాలం పాటు ఉద్యమాలు కొనసాగడం అటు అధికారులకు ఇటు ఆదివాసి సమాజానికి ఎంత మాత్రం శ్రేయస్కరం కాదని, ఇరుపక్షాలు కలిసి చర్చించుకోవాలని కోరారు.

## సికిల్ సెల్ ఎనీమియా నివారణకు కృషి : ఐటీడీఏ పీవో



పాడేరు,జనవరి9,ప్రభాతవార్త

ఏజెన్సీలో సికిల్ సెల్ ఎనిమియా నివారణకు కృషి చేయాలని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి రోణంకి గోపాలకృష్ణ అన్నారు. సోమవారం పెరుమాళ్ స్వస్త్య సంస్థ ఆధ్వర్యంలో ఐటీడీఏ డా.బి.ఆర్ అంబేద్కర్ సమావేశ మందిరంలో యూత్ సర్టిఫికెట్ల పంపిణీ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాతా శిశు సంరక్షణపై పెరుమల సంస్థ నిర్వహిస్తున్న అవగాహనపై సంస్థను ఆయన అభినందించారు పిరిమాల్ సంస్థ సేవలను 11 మండలాలకు విస్తరించాలన్నారు. వైద్య ఆరోగ్యశాఖ భాగస్వామ్యంతో పాఠశాల విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించాలని చెప్పారు. సికిల్ సెల్ అనిమియా బాధితులను గుర్తించి ప్రభుత్వం అందిస్తున్న పింఛన్లు అందేలా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

## జేఎన్‌విలలో ఆరవ తరగతి ప్రవేశ పరీక్షకు దరఖాస్తుల ఆహ్వానం : కలెక్టర్

పాడేరు, జనవరి 9,ప్రభాతవార్త

2023 - 24 విద్యా సంవత్సరానికి జవహర్ నవోదయ పాఠశాలల్లో ఆరవ తరగతిలో ప్రవేశానికి ఎంపిక పరీక్ష కోసం దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ తెలిపారు. ఆసక్తి అర్హత గల అభ్యర్థులు ఈనెల 31వ తేదీలోగా డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు.నవోదయ.జిఓవి.ఇన్ అనే వెబ్‌సైట్ ద్వారా ఆన్లైన్లో దరఖాస్తులు చేసుకోవాలని కలెక్టర్ కోరారు. నవోదయలో ఆరవ తరగతిలో ప్రవేశానికి ఎంపిక పరీక్ష ఏప్రిల్ 29న జరుగుతుందని కలెక్టర్ తెలిపారు.

## సేవకు అంకితం .. మాస్టర్ ఇ.కె సదనం



మాధవధార, జనవరి 9 ప్రభాతవార్త

సామాన్యజనులకు సేవలనందించడమే ది వరల్డ్ టీచర్ ట్రస్ట్ (జగద్గురుపీఠం)చే నెలకొల్పబడిన మాస్టర్ ఇ.కె సంస్కృతి సదన్ లక్ష్యమని సంస్థ డైరెక్టర్ చింతలపాటి సత్యదేవ్ అన్నారు. సదన్‌లో ఇంతవరకు 69 బ్యాచీలలో 1600 మంది మహిళలకు వృత్తి విద్యలలో శిక్షణ మివ్వడం జరిగిందని ఆయన చెప్పారు. సోమవారం తాటిచెట్లపాలెంలో సంస్కృతి సదన్‌లో టైలరింగ్‌లో శిక్షణ పొందిన కొంతమందికి ఉచితంగా కుట్టుమిషన్లను పంపిణీ చేశారు. సంస్కృతి సదన్‌ను సందర్శించిన సంస్థ బృంద సోదరీమణులు క్రిస్టినా (స్పెయిన్), మార్కర్ఫ్ (జర్మనీ), డాక్టర్ సెబినా (స్విడ్జర్లాండ్) మహిళలకు కుట్టుమిషన్లను అందజేసి వారిని అభినందించారు. సేవ చేయడం అదృష్టమని, అది తరించడానికి దోహద పడుతుందని వీరు చెప్పారు. మాస్టర్ ఎక్కిరాల కృష్ణమాచార్య, మాస్టర్ కంభంపాటి పార్వతీకుమార్ బోధనలు, రచనలు తమకెంత మార్గదర్శకంగా ఉంటున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ నిర్వాహక సభ్యులు పి.రవిశంకర్, పసుమర్తి కృష్ణమోహన్, మహాత్మా గాంధీ మహిళా కేంద్ర నిర్వాహకురాలు దాట్ల రాధ కూడా పాల్గొన్నారు.

## డి.భీమవరం సచివాలయ పరిధిలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం

### పాల్గొన్న ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి



అడ్డతీగల, జనవరి9, ప్రభాతవార్త

వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి చేపట్టిన ప్రజా సంకల్ప యాత్ర పూర్తి చేసి నేటితో 4సం.లు పూర్తి అయిన సందర్భంగా అడ్డతీగల ఎంపిడిఓ కార్యాలయం వద్ద వైసిపి నాయకులు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి పాల్గొని దివంగత నేత వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు నివా ళులర్పించారు. వైసిపి నాయకులు ఏర్పాటు చేసిన కేక్ కటింగ్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పాదయాత్రలో ప్రజల కష్టాలను తెలుసుకుంటూ ముఖ్య మంత్రిగా అధికారం చేపట్టిన తర్వాత ప్రజా సంకల్ప యాత్రలో ఇచ్చిన హామీలను అర్హులైన ప్రతి ఒక్క కుటుంబానికి సంక్షేమ పథకాలు అందిస్తున్నారన్నారు. ఎంపిపి బొడ్డపాటి రాఘవ, అడ్డ తీగల పంచాయితీ సర్పంచ్ పప్పుల చిట్టెమ్మ, వైస్ సర్పంచ్ ముప్పన శెట్టి శ్రీనివాస్, ఎంపిటీసీ నక్కా ఈశ్వరి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి నక్కా మోహన్, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మండల యువజన విభాగం అధ్యక్షుడు సామిదాల రాజా రమేష్, అడ్డతీగల పంచాయితీ వార్డు మెంబర్లు రాజబాబు, కాసులమ్మ, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు అభిమానులు పాల్గొ న్నారు. డి.భీమవరం సచివాలయం పరిధిలో గడపగడపకు మన ప్రభుత్వం అడ్డతీగల మండ లం డి.భీమవరం సచివాలయం పరిధిలో నిమ్మలపాలెం, మల్లవరం మామిళ్ల గ్రామాలలో గడవ గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ధనలక్ష్మి ప్రతి ఇంటికి వెళ్లి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అందిస్తున్న సంక్షేమ పథకాలు అందుతున్న తీరును లబ్ధిదారులను అడిగి తెలుసుకున్నారు. నిమ్మలపాలెం గ్రామంలో గల పాఠశాలను సం దర్శించి విద్యార్థులతో కొద్దిసేపు ముచ్చటించారు. అడ్డతీగల ఎంపిపి బొడ్డపాటి రాఘవ, డి.భీమ వరం సర్పంచ్ చెక్కా శంకర్‌బాబు, ఎంపిటిసిలు నక్కా ఈశ్వరి, నడింపల్లి లోవరాజు, మాజీ ఎం పీటీసీ, సొసైటీ డైరెక్టర్ యర్రంశెట్టి మూలా స్వామి, కుప్పాల ప్రసాద్, కె.నాగరత్నం, భీమరాజు, అడ్డతీగల మండల ప్రజాప్రతినిధులు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


## హైడ్రోపవర్ ప్రోజెక్టు నిలిపివేయాలి మాజీ మంత్రి శ్రావణ్ కుమార్



అనంతగిరి, జనవరి 9 ప్రభాతవార్త

పెడకోట గరుగుబిల్లి టోకురు పంచాయితీలలో చేపట్టబోతున్న హైడ్రోపవర్ ప్రోజెక్టు వెంటని నిలిపివేయాలని మాజీ మంత్రి అరకులోయ నియోజకవర్గ ఇన్‌చార్జ్ కిడారి శ్రావణ్ కుమార్ సోమవారం మండల కేంద్రంలో ఆయాయ ముప్పు గ్రామాల గిరిజనులు తెలుగుదేశం పార్టీ నాయకులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజన ప్రాంతాల్లో ప్రజకు ఇబ్బంది కల్గించే ప్రాజెక్టు ఎటువంటి అనుమతులు లేకుండా సర్వేలు పేరుతో గిరిజనులను బయభ్రతులకు గురిచేయడం సరికాదన్నారు. గిరిజనులపై ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే విద్య వైద్యం అభివృద్ధికి సహకరించాలి. తప్ప గిరిజనుల సంపద కాజేయడానికి ప్రయత్నం చేయడం చిగ్గుచేటన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే నిలుపుదల చేస్తున్నట్లు ప్రకటన చేయాలని ఆయన డిమెండ్ చేశారు. లేదంటే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామన్నారు. అనంతరం తహాశీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. మాజీ ఎస్టీ కమిషన్ సభ్యులు సివేరి అబ్రహం మాజీ జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ అప్పారావు పార్టీ నాయకులు బుజ్జిబాబు ఆనంద్ జోగులు ధోన్ను రామయ్య నరేంద్ర నిర్మల సుశీల లక్ష్మణరావు బింపోలు శివ వెంకటరమణరాజు పాండురంగస్వామి సత్యనారాయణ సుబ్బారావు దయానిధి శ్యాం కళరాజు పాల్గొన్నారు.

## చిన్ని జయంతి సందర్భంగా సేవా కార్యక్రమాలు



భీమునిపట్నం, జనవరి9, ప్రభాతవార్త

తెలుగుదేశం నాయకులు తగరపువలస వాస్తవ్యులు కీర్తిశేషులు తాటిశెట్టి వెంకట అప్పారావు (చుట్ల చిన్ని) జన్మదిన సందర్భంగా పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. దానిలో భాగంగా టి.నగరపాలెంకు చెందిన కొప్పు రమణ అనే వ్యక్తికి లారీ ప్రమాదానికి గురి కావడంతో కుడి కాలు తీసివేయడం జరిగిందని అతనికి నెలల పాప, భార్య ఉన్నారని తన కష్టం మీదే ఆ కుటుంబం జీవించాల్సిన పరిస్థితి నెలకొందని వైద్యం చేయించుకుంటూ మంచానికే పరిమితమైన అతనికి తాటిచెట్టు చిన్ని యొక్క కుమారుడైన కార్తిక్ ఆర్థిక సాయంతో టిడిపి పార్లమెంటరీ సెక్రటరీ పిట్ట సురేష్ చేతుల మీదుగా ఆ కుటుంబానికి అవసరమైన కిరాణా సరుకులు నెలకు సరిపడే బియ్యం పప్పులు, నూనె, పంచదార, చింతపండు, ఉల్లిపాయలు వగైరాలతో పాటుగా ఒక వీల్ చైర్ కూడా అందించారు. నగరపాలెం మాజీ సర్పంచ్ పల్ల వెంకట్రావు, ఎల్లారమ్మ ఆలయ కమిటీ ప్రెసిడెంట్ రాజగిరి కృష్ణారావు, టిడిపి జిల్లా యూత్ సెక్రటరీ పిల్లా రాజేష్, నగరపాలెం టిడిపి ప్రెసిడెంట్ పొట్నూరు వాసు, రాజగిరి సురేష్, ఉదయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పాండ్రంగిలో సంక్రాంతికి నియోజకవర్గ స్థాయిలో ముగ్గుల పోటీలు



పద్మనాభం జనవరి 9 ప్రభాతవార్త

విశాఖపట్నం జిల్లా పద్మనాభం మండలం పాండ్రంగి పంచాయితీలో సంక్రాంతి పండుగ సందర్భంగా నియోజకవర్గ స్థాయిలో కబడ్డీ ముగ్గుల పోటీలు జరుగుతాయని పాండ్రంగి పిఎసిఎస్ చైర్మన్ అముజూరి అప్పారావు తెలిపారు. ఆయన మాట్లాడుతూ ఈ పోటీలలో పాల్గొనేవారు పేర్లను నమోదు చేసుకోవాలని ప్రథమ ద్వితీయ తృతీయ బహుమతులు ఉంటాయని 14, 15, 16 తేదీలలో ఈ పోటీలు ఉంటాయని తెలిపారు. పోటీలకు సంబంధించిన పోస్టర్ను పాండ్రంగి కో-ఆపరేటర్ సొసైటీ కార్యాలయంలో ప్రదర్శించారు ఈ కార్యక్రమంలో పాండ్రంగి వైఎస్సార్ సిపి నాయకులు పల్లి మహేష్ సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## రాయిపాలెంలో మేకలకు టీకాలు



మాడుగుల జనవరి 9 ప్రభాతవార్త

మాడుగుల మండలం జాలంపల్లి పంచాయితీ రాయిపాలేం గ్రామంలో బొబ్బ వ్యాధి రాకుండా వ్యాధి నిరోధక టీకాలు వేసే కార్యక్రమాన్ని నిర్వహించారు. మాడుగుల ప్రాంతీయ పశువైద్య సహాయ సంచాలకులు డా.వి.చిట్టి నాయుడు ఆధ్వర్యంలో 300 మేకలకి టీకాలు వేసి తగు సూచనలు చేశారు. ఉప సర్పంచ్ బోరా అప్పలనాయుడు, పశు వైద్య సిబ్బంది గజాల శ్రీను వియ్యపు చంద్ర, తదితరులు పాల్గొన్నారు.

## గంజాయికి దూరంగా ఉందాం..

అరకులోయ, జనవరి 9, ప్రభాతవార్త

గంజాయికి దూరంగా ఉందాం మన యువత భవిష్యత్తును కాపాడుకుందామని సినీ హీరో సాయి ధరమ్ తేజ్ పిలుపునిచ్చారు. సోమవారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అల్లూరి సీతారామ రాజు జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ ఆదేశాల మేరకు, ఎస్పీ పర్యవేక్షణలో గైడెన్స్‌లో, పాడేరు ఇన్‌చార్జి ఏఎస్పీ ప్రశాంత్ కుమార్ సూచనలతో, స్థానిక సర్కిల్ ఇన్‌స్పెక్టర్ జిడి బాబు నేతృత్వంలో పరివర్తన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో సినీ హీరో సాయి ధరమ్ తేజ్ ముఖ్య అతిథిగా పాల్గొని పోలీసులు చేపడుతున్న పరివర్తన కార్యక్రమంపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సినీ హీరో సాయి ధరమ్ తేజ్ మాట్లాడుతూ యువత మత్తు పదార్థాలకు, చెడు వ్యసనాలకు, సారాకి, గంజాయికి దూరంగా ఉండాలని, యువత మంచి సన్మార్గంలో పయనించాలని, తల్లిదండ్రుల ఆశలు ఆశయాలను కొనసాగించడానికి నిరంతరం యువతరం శ్రమించాలన్న ఉద్దేశంతో పోలీసులు చేపడుతున్న మెగా ఆపరేషన్ పరివర్తన కార్యక్రమంకు ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. గంజాయి పంటకుకు దూరంగా, మన యువతను భవిష్యత్తును కాపాడుకుందాం అని సినీ హీరో పిలుపునిచ్చారు. గిరిజన యువతి యువకుల గురించి, ఏజెన్సీ ప్రాంత వాసులు గురించి, అల్లూరి సీతారామరాజు జిల్లా పోలీస్ శాఖ చేపడుతున్న స్ఫూర్తి, మీకోసం మీ పోలీస్, పరివర్తన ఎలాంటి మంచి కార్యక్రమాలకు తమవంతు సహకారం నిరంతరం ఉంటుందని సినీ నటుడు సాయి ధరమ్ తేజ్ హీరో తెలిపారు. ఇటువంటి కార్యక్రమంలో పాల్గొనే అవకాశం కల్పించిన జిల్లా ఎస్పీ సతీష్ కుమార్, స్థానిక సిఐ జిడి బాబు, పోలీస్ సిబ్బందికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఎస్ఐలు కె సంతోష్ కుమార్, కె రాము, పోలీస్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## కార్యదర్శులు ఇంజనీరింగ్ అసిస్టెంట్లతో సమావేశం నిర్వహించిన ఎంపీడీవో



గూడెంకొత్తవీధి జనవరి 9 ప్రభాతవార్త

గూడెంకొత్తవీధి మండల కేంద్ర జిల్లా పరిషత్ కార్యాలయంలో మండలంలో అన్ని పంచాయితీల కార్యదర్శులతో ఇంజనీరింగ్ అసిస్టెంట్లతో ఎంపీడీవో ఉమామహేశ్వరరావు సమావేశం నిర్వహించారు. ప్రభుత్వం మంజూరు చేస్తున్న గృహ నిర్మాణాలు బేస్మెంట్ లెవెల్, లింటల్ లెవెల్, పూర్తయిన ఇళ్లను పరిశీలించి అప్లోడ్ చేయాలని అన్నారు. ప్రతివారం ఈ అంశంపై రివ్యూ మీటింగ్ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. పరిశుభ్రత పనులపై కార్య దర్శులతో మాట్లాడుతూ ఎక్కడ కూడా చెత్తాచెదరం లేకుండా అన్ని గ్రామాలలో శానిటేషన్ చేయించే చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో అన్ని పంచాయతీల కార్యదర్శులు పాల్గొన్నారు.

## జగనన్న పాదయాత్రకు నాలుగేళ్లు

### కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్న వైసిపి శ్రేణులు



గూడెంకొత్తవీధి జనవరి 9 ప్రభాతవార్త

గూడెంకొత్తవీధి మండలం రంపుల గ్రామంలో జగనన్న పాదయాత్ర చేసి నాలుగేళ్లయిన సందర్భంగా జీకేవీధి ఎంపీపీ బోయిన కుమారి ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. వైసీపీ నాయకులు మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డికి శుభాకాంక్షలు తెలుపుతూ పాదయాత్రలో ఇచ్చినటువంటి హామీలను నెరవేర్చడంలో జగనన్న ప్రభుత్వం నూటికి నూరు శాతం సక్సెస్ అయిందని చెప్పారు. ఏ రాష్ట్రంలో లేనటువంటి అనేక సంక్షేమ పథకాలు ఏర్పాటు చేసి ప్రతి పేదవాడికి బడుగు బలహీన వర్గాల వారికి నేనున్నాననే భరోసాను ముఖ్య మంత్రి ఇస్తున్నారని రాష్ట్ర ప్రజలు అందరు గమనించి రాబోయే ఎన్నికలలో కూడా జగన్మోహన్ రెడ్డిని అఖండ మెజారిటీతో గెలిపించి మరిన్ని సంక్షేమ ఫలాలు పొందడానికి సిద్ధం కావాలని బొబ్బిలి లక్ష్మణ్ అన్నారు. ఎంపీపీ బోయిన కుమారి, వైసీపీ మండల అధ్యక్షులు బొబ్బిలి లక్ష్మణ్, వైస్ ఎంపీపీ సప్పగడ్డ ఆనంద్, పిఎసిఎస్ చైర్మన్ ప్రసాద్, ఏఎంసి డైరెక్టర్ మూర్తి, ఏఎంసీ వైస్ ప్రెసిడెంట్ ఇర్మియ వైసీపీ శ్రేణులు పాల్గొన్నారు.

## భూమి రీ సర్వే పనులను పరిశీలించిన బొబ్బిలి లక్ష్మణ్



గూడెం కొత్తవీధి జనవరి 9 ప్రభాతవార్త

గూడెంకొత్తవీధి మండలం అసరాడలో జరుగుతున్న భూమి రీ సర్వే పనులను గూడెంకొత్తవీధి వైసిపి మండల అధ్యక్షులు బొబ్బిలి లక్ష్మణ్ పరిశీలించారు. భూమి రీ సర్వే పనులు వేగవంతం చేయాలని ఎటువంటి జాప్యం జరగకుండా అధికారులు చర్యలు చేపట్టాలని కోరారు. ప్రభుత్వం కల్పించినటువంటి ఈ అవకాశాన్ని రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని భవిష్యత్తులో భూ వివాదాలకు తావు లేకుండా రాష్ట్ర ప్రభుత్వం మంచి కార్యక్రమం చేపట్టిందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో వీఆర్వో జోగులమ్మ, సర్వేయర్ కమల, నారాయణమ్మ, వాలంటీర్స్, గ్రామస్తులు పాలు ఉన్నారు.

## పేదలకు చీరలు పంపిణీ చేసిన జీకేవీధి టిఎన్ఎస్ఎఫ్ నాయకులు



గూడెంకొత్తవీధి జనవరి 9 ప్రభాతవార్త

గూడెంకొత్తవీధి మండలంలో దారకొండ దుప్పుల వాడ పంచాయితీ పరిధిలో కుమ్మర పల్లి, ఏనుగు బైలు, దారకొండ కాలనీ, గ్రా మాలను పర్యటించి సంక్రాంతి సందర్భంగా జీకేవీధి మండల అధ్యక్షులు స్వర్గీయ కీర్తిశేషులు మత్యరాస లింగరాజు, బొండ్రంగి కోటేశ్వరరావు, బొర్రా చిట్టిబాబుల జ్ఞాపకార్థంగా పేద మహిళలకు చీరలు పంపిణీ చేయడం జరిగిందని టిఎన్ఎస్ఎఫ్ మండల అధ్యక్షులు గుంట బుజ్జిబాబు తెలిపారు. జీకేవీధి మండల తెలుగు మహిళ అధ్యక్షురాలు మాడుగుల చంద్రిక, జిల్లా టీఎన్ఎస్ఎఫ్ కార్యదర్శి ముక్కలి కళ్యాణి, టిడిపి నాయకులు ఆరుపల్లి మన్మధరావు, సన్యాసిరావు, మాడుగుల శివ పాల్గొన్నారు.


## అక్రమంగా మద్యం సీసాలు తరలిస్తున్న వ్యక్తి అరెస్ట్

యలమంచిలి, జనవరి 9 ప్రభాతవార్త

యలమంచిలి పట్టణంలో బస్టాండ్ సమీపంలో ఎర్రవరం గ్రామానికి చెందిన వ్యక్తి అక్రమంగా 6 మద్యం సీసాలు తరలిస్తుండగా సోమవారం అదుపులోకి తీసుకుని అరెస్టు చేసి 6 మద్యం సీసాలను సీజ్ చేసి, వ్యక్తిని రిమాండ్‌కు తరలించినట్లు టౌన్ ఎస్సై పాపి నాయుడు తెలిపారు. ఆయన ఎస్సై పాపి నాయుడు మాట్లాడుతూ ఎవరైనా చట్ట వ్యతిరేకంగా మద్యం తరలించిన లేదా విక్రయించినా చట్టపరమైన చర్యలు తప్పవన్నారు.

## సుస్థిర అభివృద్ధి కావాలంటే మళ్లీ జగన్ సీఎం అవ్వాల్సిందే

### పాడేరు ఎమ్మెల్యే కొట్టగుళ్ళి భాగ్యలక్ష్మి



జి.మాడుగుల, జనవరి 9 ప్రభాతవార్త

రాష్ట్రంలో సుస్థిరమైన అభివృద్ధి సాధించాలంటే జగన్మోహన్ రెడ్డి మళ్ళీ ముఖ్యమంత్రి కావా ల్సిన అవసరం ఎంతైనా ఉందని కొట్టగుళ్ళి భాగ్యలక్ష్మి స్పష్టం చేశారు. వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్నటువంటి ప్రజా సంక్షేమ పథకాల వల్ల ప్రజలలో ఆర్థిక సామ ర్థ్యం పెరిగిందని ఆ విషయం గడపగడపకు తిరుగుతున్న సందర్భంగా గుర్తించడం జరిగిందని భాగ్యలక్ష్మి స్పష్టం చేశారు. ఇప్పుడు అమలవుతున్నటువంటి సంక్షేమ పథకాలన్నీ భవిష్యత్తులో కూడా ఇంకా మెరుగ్గా కొనసాగాలంటే కచ్చితంగా వైఎస్ జగన్మోహన్‌నే మళ్ళీ ముఖ్యమంత్రిని చేసుకోవాల్సిన బాధ్యత మనందరిపైనా ఉందని ఆమె తెలిపారు. జి.మాడుగుల మండలం గెమ్మెలి గ్రామ సచివాలయం పరిధిలోని నందనపల్లి, పుత్తడి గొంది, సంగం బంద, చేమకూరు పాలెం గ్రామాల్లో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం సోమవారం నిర్వహించారు.

7©©©:Layout 1 1/10/23 12:00 AM Page 1



**తిరువీధుల్లో గోవిందుడు**
హంస వాహనంపై శ్రీవారి దర్శనం
వార్త 10లో

## మన్యంలో చలి పంజా.. తట్టుకోలేకపోతున్న గిరిజనం





8లో



## జనవరి 9 మాకు చాలా ప్రాముఖ్యమైన రోజు

- విశాఖ టీడీపీ ఆఫీస్‌లో విలేకరుల సమావేశం

: టీడిపి రాష్ట్ర పార్టీ పాలిట్ బ్యూరో సభ్యులు అయ్యన్న పాత్రుడు



విశాఖపట్నం, జనవరి 9, ప్రభాతవార్త

విశాఖ టీడీపీ ఆఫీస్‌లో రాష్ట్ర పార్టీ సభ్యులు మాజీ మంత్రి అయ్యన్నపాత్రుడు సోమవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనవరి 9వ తేదీ మాకు చాలా ప్రాముఖ్యమైన రోజు అని ఆయన అన్నారు. తెలుగు వారికి జరుగుతున్న అవమానాన్ని వ్యతిరేకిస్తూ ఎన్టీఆర్ తెలుగుదేశం పార్టీ పెట్టారు. ఎక్కువ యువతకు అవకాశం ఇచ్చిన వారు ఎన్టీఆర్ మునిసిబ్ కరణం, పటేల్ పత్వారి వ్యవస్థలను రద్దు చేశారు. ఆడవారికి ఆస్తిలో వాటా ఇచ్చిన వ్యక్తి ఎన్టీఆర్ వారి స్ఫూర్తి తోనే కే ం ద్రంలో బిల్ తీసుకొచ్చారు. వ్యవసాయంలో మెటార్లకు ఏబై రూపాయలకు విద్యుత్ ఇచ్చారు. నీటి పారుదల ప్రాధాన్యత ఇచ్చారు. తమిళనాడుకు తెలుగు గంగ నీళ్ళు ఇచ్చారు. ఎన్టీఆర్ అంటే ఒక ప్రభంజనం ఇప్పుడు నడుస్తున్న పథకాలు ఇచ్చినవారు తెచ్చినవారు ఎన్టీఆర్ స్వర్ణయుగం చూశాం, ఇప్పుడు సైకో పాలన చూస్తున్నాం, ఎన్టీఆర్ వేసి బాటలో అన్ని పార్టీలు నడవవలసిన అవసరం ఉందన్నారు. ఈ సమావేశంలో విశాఖ పార్లమెంట్ అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు, పాలిట్ బ్యూరో సభ్యులు వంగలపూడి అనిత పాల్గొన్నారు.

## పూర్తిస్థాయి మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేశాం

### డిప్యూటీ సిఎం ముత్యాలనాయుడు



విశాఖపట్నం, జనవరి 9 ప్రభాతవార్త

మండలంలోని గరిసింగి గ్రామ సచివాలయం పరిధి చినగంగవరం, రేగులబంద, సంతపాలెం, వెలంబయలు, చింతలపాలెం గ్రామాల్లో గడపగడపకు పర్యటించిన డిప్యూటీ సిఎం నాయుడు. గిరిశింగి సచివాలయం పరిధిలోని అన్ని గ్రామాలకు హౌసింగ్ ద్వారా 11.90 కోట్ల రూపాయలు సంక్షేమ పథకాల ద్వారా 9.79 కోట్ల రూపాయలు లబ్ధి చేకూర్చామని చినగంగవరం గ్రామానికి 32 లక్షల రూపాయలతోను, రేగుపాలెంకి 18 లక్షల రూపాయలతోను, చింతలపాలెంకు 12 లక్షల రూపాయలతోను, సంతపాలెంకు 20 లక్షల రూపాయలతోను తాగునీటి అవసరం నిమిత్తం మంజూరు చేశామని మంత్రి అన్నారు. అదేవిధంగా వెలంబయలుకు 15 లక్షల రూపాయలతో 10వేల లీటర్ల నీటి సామర్థ్యం కలిగిన శాశ్వత వాటర్ ట్యాంక్ నిర్మాణం చేపట్టాలని ఆర్‌డబ్ల్యుఎస్ అధికారులకు ఆదేశించారు. గిరిశింగి సచివాలయం పరిధిలో 18 మందికి ఇళ్లపట్టాలు అందించామని పేర్కొన్నారు. అనంతరం 151 లక్షల రూపాయలతో చినగంగవరం నుంచి చింతపాలెం వరకు ఏర్పాటు చేసిన తారురోడ్డును ప్రారంభించారు. గ్రామాల్లోని డ్రైనేజ్, సిసి రోడ్లను పరిశీలించి అవసరమైన చోట్ల పనులకు నిధులను మంజూరు చేశారు. ఇళ్ల మధ్య ఉన్న కరెంట్ స్తంభాలను విద్యుత్ తీగలను త్వరితగతిన మార్పు చేయాలని సదరు అధికారులను ఆదేశించారు. గ్రామంలో ఉన్న పాఠశాల భవనాన్ని పరిశీలించి నాడు-నేడు పనులలో నూతన భవన నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని విద్యాశాఖ అధికారులకు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో మండల మాజీ ఎంపిపి భాస్కరరావు, పార్టీ అధ్యక్షులు బాబూరావు పాల్గొన్నారు.





## నాడు నేడు పథకానికి లారస్ ల్యాబ్స్ 4 కోట్లు విరాళం

- అనకాపల్లి ఎన్టీఆర్ ఆసుపత్రిలో బర్నింగ్ వార్డు ఏర్పాటుకు 5 కోట్ల విరాళం -సీఎం జగన్ సమక్షంలో ప్రకటించిన లారస్ సిఇఓ సత్యనారాయణ



పరవాడ, జనవరి 9, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో విద్యామౌళిక సదుపాయాలు కల్పించడానికి నాడు నేడు కార్యక్రమానికి 4 కోట్ల రూపాయలను లారస్ ల్యాబ్స్ నుంచి రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహనరెడ్డికి చెక్కులు అందజేసినట్లు లారస్ పరిశ్రమ హెచ్ఆర్ ఎజిఎం రామకృష్ణ తెలిపారు. లారస్ ల్యాబ్స్ లిమిటెడ్, ప్రముఖ పరిశోధన ఆధారిత ఫార్మా స్యూటికల్ తయారీ, బయొటెక్ కంపెనీ లీడర్స్ ల్యాబ్స్‌లు ఈ విరాళంను అందించాయని తెలిపారు. అలాగే తమ లారస్ పరిశ్రమ ద్వారా అనకాపల్లి ఎన్టీఆర్ ఆసుపత్రిలో కాలిన గాయాలకు సంభందించి చికిత్స కోసం అత్యాధునిక మౌళిక సదుపాయాలతో ప్రత్యేక వార్డు నిర్మాణంకు 5 కోట్ల రూపాయలు అందిస్తామని సిఇఓ సత్యనారాయణ జగన్ సమక్షంలో ప్రకటించారు. సియంను కలిసిన వారిలో కార్పొరేట్ డెవలప్‌మెంట్, సింథసిస్ మరియుఇంగ్రిడియంట్స్ ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ కృష్ణ చైతన్య, మానవ వనరుల సీనియర్ వైస్ ప్రెసిడెంట్ నరిసింహారావు, సియస్ఆర్ హెడ్ సౌమ్య తదితరులు ఉన్నారు.

# గడప గడపకు మన ప్రభుత్వంకు విశేష స్పందన

- జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో పేదలకు ఏ లోటు రాదు - సంక్షేమ పథకాలు నేరుగా లబ్ధిదారులకు అందించేందుకే గడప గడపకు మన ప్రభుత్వం



కశింకోట, జనవరి 9, ప్రభాతవార్త

గడప గడపకు మన ప్రభుత్వంలో కార్యక్రమంలో భాగంగా ఆయన సోమవారం కశింకోటలో పర్యటించారు. స్థానిక పూసర్లవీధి, పందిరి వీధి, కస్పా వీధి ప్రాంతాలలో ఆయన గడప గడపకు వెళ్లి ప్రభుత్వ పథకాలు సక్రమంగా అందుతున్నాయా? లేదా? అని ఆరా తీశారు. గడప గడపకు వెళ్లి లబ్ధిదారులకు లబ్ధిపత్రాలను ఆయన అందజేశారు. ఈ ప్రాంతంలో కాలువలు, రోడ్లు, తాగునీటి సౌకర్యం కల్పించాలని మంత్రి అమర్నాథ్‌ను కోరారు. ప్రజా రంజకంగా పాలన అందిస్తున్న జగన్మోహన్ రెడ్డి ప్రజల సమస్యలను ఎక్కడికక్కడ పరిష్కరించేందుకే గడప గడపకు మన ప్రభుత్వం కార్యరమాన్ని ప్రవేశపెట్టారని, ఇందులో చాలావరకు సమస్యలు పరిష్కారం అవుతున్నాయని, ప్రజల వద్దకే పాలనను తీసుకువచ్చిన జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వాన్ని ప్రజలు మెచ్చుకుంటుంన్నారని చెప్పారు. స్థానిక సమస్యలను గ్రామస్తులు మంత్రి దృష్టికి తీసుకురాగా వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా అమర్నాథ్ మాట్లాడుతూ గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ద్వారా ప్రజా సమస్యలు చాలావరకు పరిష్కారం అన్నారు. గత ప్రభుత్వాలు ఇటువంటి కార్యక్రమాలు చేపట్టలేదని ప్రజా సంక్షేమాన్ని కాంక్షించే ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి సంక్షేమ పథకాలన్ని లబ్ధిదారులకు నేరుగా చేరాలన్న లక్ష్యంతోనే గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం చేపట్టారని అన్నారు. ఈ కార్యమ్రంలో జిల్లా అధికార ప్రతినిధి మళ్ళ బుల్లిబాబు, కశింకోట ఎంపీపీ కలగా లక్ష్మి గున్నయ్య నాయుడు, వైస్ ఎంపీపీ గొర్లి సూరిబాబు, మలసాల కిషోర్, కశింకోట ఉప సర్పంచ్ నడిపిల్లి లక్ష్మి నాయుడు, దాసరి బాబు, సర్పంచులు, ఎంపీటీసీలు, అధికారులు, వార్డు మెంబర్లు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్స్, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరలు పాల్గోన్నారు.

## త్వరలో ఫ్యామిలీ ఫిజీషియన్ కాన్సెప్ట్ ప్రారంభం




వైద్య ఆరోగ్య శాఖలో అన్ని స్థాయిల్లో ఖాళీల భర్తీ

- కెజిహెచ్‌లో చేపట్టిన పలు కార్యక్రమాలకు గాను జిల్లా కలెక్టర్‌కు అభినందించిన మంత్రి విడదల రజని

- వైద్యఆరోగ్య శాఖ ప్రాంతీయ సమీక్షలో పాల్గొన్న రాష్ట్ర వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమం, వైద్య విద్య శాఖ, జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి విడదల రజని

-వార్త 11లో



ఓటరు నమోదు ప్రక్రియలో క్రమశిక్షణ లోపిస్తే సహించనని ఓటరు నమోదు ప్రక్రియ పగడ్బందీ చేయాలని పాడేరు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ అన్నారు. సోమవారం ఆయన కార్యాలయం నుంచి ఐటిడిఏ పిఓలు, సబ్ కలెక్టర్లు, తహశీల్దార్లు సర్వేయర్లతో ఓటరు నమోదు రీ సర్వేపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.

(ప్రభాతవార్త, పాడేరు)




## గంజాయికి దూరంగా ఉందాం

మన యువత భవిష్యత్‌ను కాపాడుకుందాం

: సినీహీరో సాయిధరమ్ తేజ్

-వార్త 6లో

## విశాఖ సీటీ పోలీస్ స్పందనకు 40 ఫిర్యాదులు



11లో

### విశాఖలో ఏడుగురు సీఐల బదిలీ

(విశాఖ క్రైమ్ ప్రభాతవార్త)

విశాఖ నగర పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఏడుగురు సిఐలను బదిలీ చేస్తూ నగర పోలీసు కమిషనర్ సిహెచ్ శ్రీకాంత్ సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. సిటీ విఆర్‌లో ఉన్న ఎస్. రమేష్‌ను సీసీఎస్‌కు అక్కడ ఉన్న ఎన్.స్థాయిని నార్త్ ట్రాఫిక్‌కు అక్కడ ఉన్న టి.వి విజయకుమార్‌ను సిటీ విఆర్‌కు మిగతా11లో

## చోడపల్లి గ్రామాల్లో గడప గడపకు మన ప్రభుత్వం

### యలమంచిలి శాసనసభ్యులు కన్నబాబురాజు

విశాఖపట్నం, జనవరి 9, ప్రభాతవార్త

అచ్చుతాపురం మండలం చోడపల్లి సచివాలయం మాసయ్యపేట గ్రామం చోడపల్లి గ్రామాలలో యలమంచిలి నియోజకవర్గం శాసనసభ్యులు యు వి రమణమూర్తి రాజు (కన్నబాబు), మాజీ డిసీసీబీ చైర్మన్ యు సుకుమార్ (తేజ) సోమవారం గడపగడపకు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గ్రామంలోని ప్రతి ఇంటికి తిరుగుతూ జగనన్న





మూడేళ్ల పాలనలో వారి కుటుంబాలకు పథకాల ద్వారా అందిన లబ్ధి గురించి వివరించారు. గ్రామస్తులను అర్హత ఉండి ఇంకా ఏమైనా పథకులు మీకు అందలేదా అని అడిగి తెలుసుకుని అర్హత ఉన్నవారికి తక్షణమే పథకాలు అందేవిధంగా చర్యలు తీసుకోవాలని సచివాలయం సిబ్బందిని ప్రభుత్వ అధికారులను సిబ్బందని ప్రభుత్వ అధికారులను మిగతా11లో

## ఆడారి తులసీరావు చిత్రపటానికి ఘన నివాళులు అర్పించిన ధర్మాన, మామిడి శ్రీకాంత్

విశాఖపట్నం, జనవరి 9, ప్రభాతవార్త

విశాఖ డెయిరీ చైర్మన్ ఆడారి తులసీరావు మృతి తీరని లోటు అని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి ధర్మాన ప్రసాదరావు, తూర్పు కార్పొరేషన్ చైర్మన్ మామిడి శ్రీకాంత్, మాజీ ఎమ్మెల్యే విజయ్‌కుమార్‌లు నివాళులర్పించారు. ఈ సందర్భంగా సోమవారం యలమంచిలిలో గల ఆయన స్వగృహంలో తులసీరావు సతీమణి జయమ్మ, కుమార్డు విశాఖ పశ్చిమ నియోజకవర్గం





సమన్వయకర్త ఆడారి ఆనంద్‌కుమార్‌లను పరామర్శించారు. యలమంచిలి మున్సిపల్ చైర్‌పర్సన్ పిల్లా రమా కుమారిని కలిసి ధైర్యం చెప్పారు.

## ఉత్తమ రైతు పుల్లేటికి సత్కారం

చోడవరం, జనవరి 9, ప్రభాతవార్త



అనకాపల్లి జిల్లా చోడవరం మండలం అన్నవరం గ్రామానికి ఎందిన పుల్లేటి సత్యనారాయణ కుమారుడు గంగాధర్ తండ్రి నుంచి నేర్చుకున్న గో ఆధారిత సేంద్రీయ వ్యవసాయం మీద ఆధారపడి వ్యవసాయం చేస్తూ ఉత్తమ దిగుబడిని సాధిస్తున్నాడు. రసాయనాలతో భూమాతను కలుషితం చేయకూడదని సేంద్రీయ వ్యవసాయంతో ఉత్తమమైన ఫలితాలు సాధించవచ్చని నిరూపిస్తూ గత కొన్ని సంతత్సరాలు నుంచి ఉత్తమ రైతుగా గుర్తింపు పొంది ప్రభుత్వం నుంచి అనేక పురస్కారాలు పొందారు. ఈ రోజు విశాఖపట్నంలో నిర్వహించిన గో ఆధారిత ప్రకృతి వ్యవసాయం మేళాలో ప్రత్యేకంగా గంగాధర్‌ని గంగాధర్ ప్రకృతి వ్యవసాయంలో చేస్తున్న సేవకి ప్రముఖులు చేత సత్కరించారు. కార్యక్రమంలో జేడీ లక్ష్మీనారాయణ, ఖాదర్ వాలీ, గోవర్ధన్, వ్యవసాయ శాస్త్రవేత్తలు తదితరులు పాల్గొన్నారు. గంగాధర్‌కు లభించిన సత్కారానికి గ్రామస్తులు అభినందించారు.

## పేద మహిళపై పంచాయతీ అధికారుల దౌర్జన్యం నశించాలి

చోడవరం, జనవరి 9, ప్రభాతవార్త




చోడవరం వినాయకుడి గుడి రోడ్డుపై టీకొట్టు పెట్టుకుని వెనుక ముందు ఎవరూ లేకపోవడం వల్ల టీ షాప్ పెట్టుకుని జీవనం సాగిస్తున్న మహిళ తోపుడు బండిని పంచాయతీ అధికారులు సూపర్ పాలకవర్గం కలిసి బండిని పంచాయతీ కార్యాలయానికి దౌర్జన్యంగా తీసుకువెళ్లిపోయి పంచాయతీ కార్యాలయం పెట్టడం అన్యాయమని చెత్త తీసిన దగ్గర నుంచి ఇల్లు నిర్మాణం చేసుకునే వరకు ప్రతి ఒక్కరు లంచం ఇవ్వకపోతే సూపర్‌పాలకవర్గం దౌర్జన్యంగా అధికారులు ఉపయోగించి వాళ్లని ఇబ్బందికి గురి చేస్తామనా న్నరు. దీనిపై సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు అప్పలరాజు ఈ రోజు నుంచి చిన్నతల్లి ఒక బండిని పంచాయతీ కార్యాలయానికి తీసుకురావడాన్ని తప్పుబట్టి పంచాయతీ కార్యాలయం ముందున నిరసన తెలియజేశారు. వెంటనే చింతల్లి బండిని ఆమెకు అప్పజెప్పాలని డిమాండ్ చేస్తూ రోజురోజుకు సూపర్ పాలకవర్గం దౌర్జన్యం పెరిగిపోతా వుందని పంచాయతీకి రావలసిన ఆదాయాన్ని గండికొట్టిస్తున్నారని వెంటనే సూపర్ పాలకవర్గం అగడాలను ఆపకపోతే పాలకవర్గం రద్దుచేయాలని అధికారులకు డిమాండ్ చేస్తున్నారు. జిల్లా కలెక్టర్ మరియు ఎన్నికల కమిషనర్ దృష్టికి సూపర్ పాలకవర్గ సమస్యను తీసుకువెళ్తారని ఈ సందర్భంగా అన్నారు. కార్యక్రమంలో ఎం.రమణ, జనసేన నాయకులు శ్యాంసుందర్, భరద్వాజ్ పాల్గొన్నారు.

## హెచ్‌బి గైనిక్ సమస్యలపై అవగాహన

నక్కపల్లి, జనవరి 9 ప్రభాతవార్త



నక్కపల్లి ప్రభుత్వజూనియర్ కళాశాలలో డాక్టర్‌కిషోర్ కుమార్ సూచనలమేరకు కళాశాల ప్రిని ్సపాల్‌శైలజ అధ్య క్షతన విద్యార్దులకు హెల్తుడిసీస్ అలాగే వారియొక్క హెచ్‌బి గైనిక్ ఇతర శారీరక సమస్యల గురించి విద్యారు లకు వివరించారు. పి త్రినాధరావు, చిన్నమ్ములు, భాషిత, సంధ్యారత్నం, ఘాన్సీ కళాశాలకువిచ్చేసి విద్యార్దుల సమస్యల్ని అడిగి తెలుసుకున్నారు. వారికి పూర్తిగా అవగాహన కలుగచేసారు.దీనిద్వారా విద్యార్దులు ఆరోగ్యాన్ని పరిరక్షించుకుని మరోతరం సృష్టికర్తలుగా మారతారని తెలియచేసారు.ఈకార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ పిఓ విఅప్పారావు, వాలంటీర్ అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

## ఆకేటి గోవిందరావుకు అభినందనలు

నక్కపల్లి, జనవరి 9 ప్రభాతవార్త



అనకాపల్లి జిల్లా నక్కపల్లి మండలంలో సిహెచ్‌బి అగ్రహారం పంచాయితీలో వెదుళ్ళపాలెం గ్రామప్రజలు నక్కపల్లి వెళ్ళేదారిమార్గం చుట్టుప్రక్కల వెదుళ్ళపాలెం పాడిరైతుల 15పశువుల పెంపకందారులపాకలకు నీటిసౌకర్యం లేనందున ఎప్పటినుంచో ఇబ్బందులు పడుతున్న రైతుల ఆవేదనను గమనించికాగిత ఎంపీటీసి ఆకేటిగోవిందరావు, ఎంపిటీసి నిదులనుండి చేతిపంపు ఏర్పాటుచేసారు.దారిమార్గంలో వెళ్ళేప్రజలు చుట్టుప్రక్కల పాడిరైతులు మంచినీటిబోరు ఏర్పాటుచేసినందుకుఎంపీటీసి ఆకేటిగోవిందరావుకు ఈస ంధర్భంగా తమ అభినందనలు తెలియచేసారు.

## అడ్డుకోడ్డు టైక్వాండో క్లబ్‌నకు చెందిన ఆరుగురు

### విద్యార్థులకు రజిత కాంస్య పథకాలు

నక్కపల్లి, జనవరి 9 ప్రభాతవార్త



ఈనెల 6,7,8 తేదీల్లో హైదరాబాద్‌లో జరిగిన సౌత్‌జోన్ నేషనల్ టైక్వాండో ఛాంపియన్‌షిప్‌లో అడ్డుకోడ్డు టైక్వాండో క్లబ్‌నకు చెందిన 6గురు విద్యార్దులు పాల్గొన్నారు.ఇందులో రెండు రజితపథకాలు, మూడు కాంస్య పథకాలు సాదించారు. సీనియర్ విభాగంలో ఎంరాకేష్, రజితపథకం, డివిఎ యశ్వంత్‌కుమార్, జిమోహన్‌గణేష్ కాంస్యపథకాలుజూనియర్ విభాగంలో జిగౌతమ్ రజితపథకం, ఎస్‌పవన్‌కుమార్ కాంస్యపథకం, సాధించారు. ఆరుగురు విద్యార్దులకు గాను 5గురు నేషనల్ స్థాయిలో పథకాలు సాధించడం గర్వకారణంగా ఉందని కోచ్ రాంచరన్ తెలియచేసారు.

## రేపల్లె వేడుకలలో భక్తులు శ్రీకృష్ణ గానామృతం

పాయకరావుపేట, జనవరి 9 ప్రభాతవార్త



శ్రీరాధారుక్మిణీసహిత శ్రీపాండురంగదేవస్థానంవద్ద ధనుర్మాసోత్సవాలలో భాగంగా దేవస్థానం ఈవో నరిశేవెంకటాద్రి ఆదేశాలు పర్యవేక్షణ సూచనలతో ప్రధానార్చకులువుయ్యూరి కృష్ణస్వామి శాస్త్రోక్తంగా అనేక భక్తిప్రపత్తులతో కార్యక్రమాలు విశేషంగా జరుగుతున్న సంగతి తెలిసిందే. ఇందులో భాగంగా సోమవారం 24వరోజు పాశురం కృష్ణావతారరహస్యం వివరాలలో భాగంగా రేపల్లెవేడుకలుభక్తులు వచ్చినటువంటి గాయలలో శ్రీకృష్ణగానామృతంలో గోవిందనామసంకీర్తనతో విష్ణుసహస్రనామపారాయణతో శ్రీకృష్ణునితో శ్రీవారి కోవెలనుండి సూర్యమహల్ సెంటర్ వరకూ కోలాటాలు నిర్వహించారు. అనంతరం స్వామివారి సన్నిధిలో పాడిపంటలు భక్తులు బియ్యం, స్వయంపాకాలు దానాలు అనంతరం పరమాత్మను మంగళాశాసనం మొదటపుష్పం తీర్థగోష్టి ప్రసాదవినియోగం చేసారు. రెండవేచి అరుణ్, వెంకటలక్ష్మి, శైలజ, విశాఖరంజితకృష్ణ అలాగే గోపాలపద్మావతి,అనేక భక్తసమాజాలు వేద జరిగిన సేవాకార్యక్రమంలో పాల్గొన్నారు.

## 103 మంది గర్భిణీలకు వైద్యపరీక్షలు : డా.సుజి

రాజవొమ్మంగి, జనవరి 9, ప్రభాతవార్త



రాజవొమ్మంగి మండలం జెడ్డంగి పిహెచ్‌సి వద్ద సోమవారం ప్రధానమంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్ పథకంలో 103 మంది గర్భిణులకు పిహెచ్‌సి వైద్యులు డా.సుజి, డా.యామిని ప్రియదర్శిని వైద్యపరీక్షలను నిర్వహించి మందులను పంపిణీ చేసారు. ప్రసవానికి ముందే పిహెచ్‌సికి వచ్చి ప్రభుత్వ వైద్యసేవలను పొంది సురక్షిత ప్రసవ సేవలను పొందాలని డా.సుజి తెలిపారు. ఈకార్యక్రమంలో డా.సుజి, డా.యామిని ప్రియదర్శిని, హెచ్‌వి భూమూల రమణ, స్టాఫ్‌నర్స్ నాగలక్ష్మి, హెల్త్‌ఎడ్యుకేటర్ సుధాకర్, కోసూరి లక్ష్మణరావు, డీడిక, రాధ, ఎఎన్‌ఎమ్‌లు, ఆశావర్కర్లు పాల్గొన్నారు.

## ప్రజల కష్టాలను నేరుగా చూసిన నాయకుడు జగన్మోహన్‌రెడ్డి

గాజువాక, జనవరి 9, ప్రభాతవార్త



గతంలో ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ప్రజాసంకల్పయాత్ర పేరిట ప్రజల వద్దకు వెళ్లి నేరుగా ప్రజల కష్టాలను తెలుసుకున్న నాయకుడు వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అని మార్పుపండి పరదేశి అన్నారు. సోమవారం ఆయన ఆధ్వర్యంలో ప్రజాసంకల్పయాత్ర 4ఏళ్ల అయిన సందర్భంగా కేక్ కటింగ్ కార్యక్రమం స్టీల్ ప్లాంట్‌ఆర్చ్‌దియాస్ గదరింగ్ పాయింట్ వద్ద జరిగింది. ముఖ్య అతిథిగా పాల్గొన్న వై.మస్తానప్ప కేక్ కటింగ్ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పేదవారి గుండె చప్పుడును దగ్గరగా సవరించారని పేరిట మినహాయిని పెట్టి ఎన్నికల్లో 151మంది ఎమ్మెల్యేలతో 22మంది ఎంపీలతో గెలిచి నాడు పాదయాత్రలో ప్రజలకు ఏదైతే హామీలు ఇచ్చారో అన్నీ 97శాతం నెరవేర్చారని అన్నారు. కార్యక్రమంలో పెట్టారెడ్డి, ఎస్పెటి రమణ, దాసరి పుల్లారావు, నల్లా శ్రీనివాసరావు, టి.రామకృష్ణ, పి.కోటిప్రకాశ్‌రావు, బి.వి.రామయ్య, కర్రి విజయ్‌కుమార్ పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులకు శంకుస్థాపన

గాజువాక, జనవరి 9, ప్రభాతవార్త



జీవీఎంసీ 67వ వార్డు బొజ్జన్నకొండ, పంతులుగారి మేడ, పాతగాజువాక, కొత్త గాజువాకలో పలు అభివృద్ధి కార్యక్రమాలకి శంకుస్థాపన చేయడం జరిగింది. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గాజువాక శాసన సభ్యులు తిప్పల నాగిరెడ్డి హాజరయ్యారు. ఆయన చేతుల మీదుగా శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ త్వరితగతిన పనులు పూర్తి అయ్యేలా నాయకులు దగ్గరుండి పర్యవేక్షించాలని చెప్పారు. కార్యక్రమంలో డీసీఎంఎస్ చైర్మన్ పల్లా చినతల్లి, కార్పొరేటర్ పల్లా శ్రీనివాసరావు, పల్లా పెంటారావు, చిదాడ అప్పారావు, రాజేశ్, కామినాయుడు, అన్నపూర్ణ, లక్ష్మి, పల్లా సురేష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## వివాదాలు హింసకుమార్గం, విడనాడితే అంతాప్రశాంతం

### ఆత్మహత్యా యత్నాలు జరిగిన గ్రామాల్లో పోలీసుల హితబోధ

కొయ్యూరు, జనవరి 9, ప్రభాతవార్త



వివాదాలు హింసకు దారితీస్తాయని, వాటినివిడనాడి సామరస్యంగా పరిష్కరించుకుంటే గ్రామాలు ప్రశాంతంగా ఉంటాయని కొయ్యూరు సిఐ ఎ.స్వామినాయుడు హితబోధచేసారు. మండలంలోని మంప పోలీసు్ స్టేషన్ పరిధిలోని మంప గ్రామంలో ప్రేమించిన యువకుడు పెళ్లికి నిరాకరించాడని ఓ యువతి మూడురోజుల క్రితం ఆత్మహత్యాయత్నానికి పాల్పడగా, కొయ్యూరుస్టేషన్‌పరిది లోని తోటలూరులో భూవివాదంతో మనస్థాపానికిచెందిన ఓ వ్యక్తి ఉరివేసుకుని ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన సంగతివిధితమే. ఈ రెండుసంఘటనలపై పోలీసులు కేసునమోదుచేసినట్టు, ఎస్పీస్థాయిలో విచారణ సాగనున్నట్టు సిఐ ఎ.స్వామినాయుడు ఆయా మంప,తోటలూరు గ్రామాలకు వెళ్లి వివరించారు. సమస్యపుట్టిన వెంటనే దానిపరిష్కారం కూడా పుట్టేఉంటుందని, అయితే దానికి కనుగొనడమే కొంత ఆలస్యమవుతుందని, ఈ మాత్రం గ్యాప్‌లో క్షణికావేశాలకుపోయి ఆత్మహత్యయత్నాలకు పాల్పడవద్దంటూ సిఐ హితబోధ చేసారు. గ్రామాల్లో అనవసర వివాదాలను పురిగొల్పినా,లేదా సృష్టించినా అటువంటివారిపై కఠినచర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. అనూహ్యంగా వివాదాలురేగినప్పుడు రెండువర్గాలు కూడా సంయమనంపాటించాలని, స్థానికపెద్దల దృష్టికో, లేదా తమదృష్టికో తీసుకొచ్చి ఆ వివాదాన్ని పరిష్కరించుకునేందుకు ప్రయత్నించాలని కోరారు. మరోసారి గ్రామాల్లో అవాంఛిత సంఘటనలు చోటుచేసుకుంటే చట్టంచూస్తూ ఊరుకోదని హెచ్చరించారు. కార్యక్రమంలో కొయ్యూరు ఎస్ఐ రాజారావు, మంప ఎస్ఐ లోకేష్‌కుమార్, పోలీసుసిబ్బంది పాల్గొన్నారు.

## కోడిపందాలు ఆటలో 14మందిపై కేసు నమోదు

పాయకరావుపేట రూరల్, జనవరి 9 ప్రభాతవార్త

పాయకరావుపేట మండలం శ్రీరామపురం గ్రామంలో కోడిపందాలు ఆడుతున్న వారిపైదాడిచేసిన పోలీసులు 14మందిని అదుపులోనికి తీసుకున్నారు. రెండు కోడిపుంజులతోపాటుగా రూ1830నగదు స్వాధీనం చేసుకుని కేసునమోదుచేసినట్లు తెలియచేసారు.

## 9మందిపై బైండోవర్ కేసులు

రాజవొమ్మంగి, జనవరి 9, ప్రభాతవార్త

సోమవారం రాజవొమ్మంగి పోలీస్‌స్టేషన్ పరిధిలో దూసరపాము గ్రామానికి చెందిన ముగ్గురుపై బైండోవర్ కేసును పెట్టినట్లు ఎస్ఐ తొర్లపాటి గోపి నరేంద్రప్రసాద్ తెలిపారు. జెడ్డంగి పోలీస్‌స్టేషన్ పరిధిలో చికిలింత, వాతంగి గ్రామాలకు చెందిన ఆరుగురుపై బైండోవర్ కేసులను పెట్టినట్లు హెడ్‌కానిస్టేబుల్ విశ్వా కిషోర్ అన్నారు. రెండు పోలీస్‌స్టేషన్ల పరిధిలో తొమ్మిదిమందిని మండల మెజిస్ట్రేట్ కోర్టులో హాజరుపర్చామని గోపి నరేంద్రప్రసాద్, కిషోర్‌లు వివరించారు.

## సచివాలయ కన్వీనర్లు పంచాయతీలో కీలకం : సర్పంచ్ సుభలక్ష్మి

రాజవొమ్మంగి, జనవరి 9, ప్రభాతవార్త



సచివాలయ కన్వీనర్లు కీలకమని వాతంగి పంచాయతీ సర్పంచ్ భీమిరెడ్డి సుబ్బలక్ష్మి అన్నారు. సోమవారం వాతంగి సచివాలయం వద్ద సర్పంచ్ సుబ్బలక్ష్మి అద్యక్షతన సచివాలయ కన్వీనర్లు, వలంటీర్లుతో సమావేశం జరిగింది. ఈసందర్భంగా వైస్‌యంపిపి జుర్రా రాజేశ్వరి మాట్లా డుతూ అర్హులైన వారికి సంక్షేమ పథకాలు ఆగకుండా ఐక్యంగా పనిచేస్తూ ప్రభుత్వ అభివృద్ధి పనులను ప్రజల్లోకి తీసుకుని వెళ్ళాలని అన్నారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ బీమిరెడ్డి సుబ్బలక్ష్మి, వైస్ యంపిపి జుర్రా రాజేశ్వరి, ఉపసర్పంచ్ రాళ్ళగడ్డ అర్జున్, సచివాలయ కన్వీనర్లు జుర్రా జాన్‌బాబు, కోవెల నాగనరసింహమూర్తి, మాకాడ రాంబాబు, ముర్ల చిన్నబ్బాయి, చింతల సుజాత, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసరావు, శెట్టిపల్లి సత్యనారాయణ, వలంటీర్లు, సచివాలయ కన్వీనర్లు పాల్గొన్నారు.

## 12 గ్రామాల్లో నిరుపేదలకు వస్త్రాల పంపిణీ

రాజవొమ్మంగి, జనవరి 9, ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండలం వంచంగి పంచాయతీ జి.కొత్తపల్లి గ్రామంలో క్రిస్మస్ వేడుకలు ఏజెన్సీ మిషనరీ డి.డి.యస్.మనోహార్‌రాజు ఆద్వర్యంలో వంచంగి సర్పంచ్ కూంట్రు కాంతం అద్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన తెలంగాణా రాష్ట్ర పాస్టర్స్ యూనియన్ సెక్రటరీ, అద్యక్షులు గోనె సాల్మన్‌రాజు మాట్లాడుతూ రాజవొమ్మంగి మండలానికి చెందిన మనోహార్‌రాజు క్రీస్తు సేవలు, సంఘ సేవాకార్యక్రమాలను ఫేస్ బుక్ ద్వారా చూసి పరిచయం జరిగిందన్నారు. ఆపరిచయంతో 12 గ్రామాలవారికి అద్ధ వేలంగి, దబ్బవారిపైడిపాల, సార్లంక, సిరిపురం, రాజవొమ్మంగి మండలానికి చెందిన బాసలవీధి, తంటికొండ, కొండలింగంపర్తి, మారేడుబాక, వంచంగి, జి.కొత్తపల్లి, అడ్డతీగల మండలం పులిగోగులపాడు గ్రామాలకు చెందిన నిరుపేద వృద్దులు, చిన్నారులకు రూ.లక్ష విలువైన బట్టలను పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఈకార్యక్రమంలో కొర్రాబు సత్యనారాయణరెడ్డి, కొండపల్లి రాజబాబు, వంచంగి వైసిపి నేత కూంట్రు అర్జున్, దూరిపల్లి రత్నరాజు, కూరాకుల జవహర్‌బాబు, దబ్బా మోహన్, నరసయ్య, మాణిక్యం, పాస్టర్ గడుతూరి మోజెస్, జె.బాబు, ఏసుపాల్, చిన్న తంటికొండ పాస్టరమ్మ పాల్గొన్నారు.

## వైన్‌షాపులు తనఖా పెట్టి 8వేల కోట్లు అప్పు తెచ్చిన ప్రభుత్వం

మాకవరపాలెం జనవరి 9 ప్రభాతవార్త



బ్రాంధీషాపులు తనఖా పెట్టి రూ,8వేలకోట్లు అప్పుతెచ్చిన ఘనత ముఖ్యమంత్రి జగన్‌రెడ్డికే చెల్లిందని టిడిపి పొలెట్ బ్యూరో సభ్యులు చింతకాయల అయ్యన్నపాత్రుడు ప్రభుత్వం విమర్శలు చేసారు. ఈమేరకు అదివారం రాత్రి మండలంలోని బీమబోయినపాలెంలో రాష్ట్రానికి ఇదే ఖర్మ కార్యక్రమంలో భాగంగా గ్రామంగా ప్రతీ ఇ ంటికి వెళ్లి ప్రభుత్వ అసమర్ధ పాలనపై ప్రజలకు కరపత్రాలు ద్వారా తెలియజేసారు. ఈసందర్భంగా శెట్టిపాలెం జెడ్.గంగవర ం కలుపుకొని బి,బి,పాలెంలో బహిరంగ సభ నిర్వహించారు. బి.బి.పాలెం సర్పంచ్ రుత్తల నందకిషోర్ పాత్రుడు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు శెట్టిపాలెం సర్పంచ్ అల్లు రామునాయుడు వైసిపి పాలనలో ప్రజలు పడుతున్న అవస్థలు వివరించారు. సర్పంచ్ నందకిషోర్ మాట్లాడుతూ బి.బి,పాలెంలో నిర్మించ తనపెట్టిన మెడికల్ కళాశాల ఇక్కడ శంఖుస్థాపన చేయకుండా భూములు ఇచ్చిన రైతులకు దూరంగా ఎక్కడో కార్యక్రమం చేయడం విడ్డూరమన్నారు.తదనంతరం అయ్యన్నపాత్రుడు సభలో ప్రభుత్వ వైఫల్యంపై తీవ్రస్థాయిలో విరుచుకు పడ్డారు.అనుమతులు లేని మెడి కళ కళాశాలకు స్వయంగా ముఖ్యమ ంత్రే శంఖుస్థాపన చేసి ప్రజలను మోసం చేయడం కాదాని ప్రశ్నించారు. మరో 8నెలల్లో ఎన్నిరావడం ఖాయమని ఎన్నికలు ఎప్పుడు జరిగినా వైసిపికి ఘోరప్రరాభవం తప్పదన్నారు. సుజల స్రవంతి ప్రాజెక్టును నిర్లక్ష్యం చేసారని, దీని నిర్మాణం పూర్తిచేస్తే మాకవరపాలెం మండలంలోనే సుమారు 28వేల ఎకరాల సాగునీరు అందుతుందన్నారు.మన హాయంలో విధ్యాపరంగా నర్సీపట్నం నియోజవర్గంలో ఎంతో వృద్ధిసాధించిన విషయం ఈసందర్భంగా గుర్తిచేసారు. కార ్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు అర్.వై.పాత్రుడు కార్యదర్శి వబ్బలిరెడ్డి వెంటరమణ(గోవింద) టిడిపి నాయకులు రుత్తల శేషుకుమార్ కేతిరెడ్డి చిరంజీవి చినబాబు జోగిపాత్రుడు అధిక సంఖ్యలో మహిళలు టిడపి నాయకులు కార్యకర్తలు పాల్గోన్నారు

## ఫాప్టో అల్లూరి జిల్లా చైర్మన్‌గా ఆర్.జగన్మోహన్‌రావు

### జనరల్ సెక్రటరీగా రామకృష్ణ ఏకగ్రీవంగా ఎన్నిక




పాడేరు,జనవరి 9,ప్రభాతవార్త

అల్లూరిసీతారామరాజు జిల్లా ఫాప్టో నూతనకార్యవర్గం ఎన్నికలు పాడేరు కాఫీ హౌస్‌లో సోమవారం జరిగాయి.ఈ ఎన్నికలకు ఎన్నికల పరిశీలకుల ఎపిటిఎఫ్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి కె.భానుమూర్తి సమక్ష ంలో ఏకగ్రీవంగా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.అల్లూరి జిల్లా ఫాప్టో చైర్మన్‌గా ఆర్. జగన్మోహాన్‌రావు,జనరల్ సెక్రటరీగా ఎం.రామకృష ్ణ,కో చైర్మన్‌గా వి.వెంకటరమణ,డిప్యూటీ సెక్రటరీ జనరల్స్ వి.మహేశ్వరరావు, ఎస్.శేషగిరావు,వై.జానకీరామ్ నాయుడు,కె.కృష్ణమూర్తి, కార్యవర్గ సభ్యులుగా కె.ధనుర ్జయ్,వై. విల్స న్‌బాబు,జి. వరలక్ష్మి,వి.మురళి,సిహెచ్ బాబురావు తదితరులను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

## పియం శ్రీ పథకంలో ఎంపికైన రెండు పాఠశాలను రాష్ట్ర ప్రత్యేకాధికారి పరిశీలన

రాజవొమ్మంగి, జనవరి 9, ప్రభాతవార్త



ప్రధానమంత్రి శ్రీ అనే పథకానికి రాజవొమ్మంగి మండలంలో ఎంపికయిన దూసరపాము, చెరుకుంపాలెం పాఠశాలలను సమగ్ర శిక్ష రాష్ట్ర ప్రత్యేకాధికారి డా.షేక్ సలీమ్ బాషా సోమవారం పరిశీలన చేసారు. పాఠశాలల్లో ఉన్న సౌకర్యాలు, మరుగుదొడ్లు, వంటషెడ్, విద్యాప్రమాణాల స్థితిగతులను చూసారు. పాఠశాలల్లో మౌళిక సౌకర్యాలు, విద్యాప్రమాణాలకు నిధులు మంజూరు అవకాశం ఉందన్నారు. ఈకార్యక్రమంలో దూసరపాము ప్రధానోపాధ్యాయులు దారోణి, కొండలరెడ్డి, ఆశాలత, మంతెన ముసలయ్య, కలవలపల్లి రాంబాబు, సిఆర్పీ డి.శ్రీనివాస్, చెరుకుంపాలెం ప్రధానోపాధ్యాయులు కోసూరి రాంబాబు, మురళీకృష్ణ, ఆదిలక్ష్మి, దేవమణి పాల్గొన్నారు.

## మన్యంలో చలి పంజా.. తట్టుకోలేకపోతున్న గిరి'జన'ం

### ఎముకులు కొరికే చలి.. పడిపోతున్న ఉష్ణోగ్రత





పాడేరు, జనవరి 9, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు మన్యంలో ఎన్నడులేని విధంగా చలి తీవ్రత పెరగడంతో ఒక్కసారిగా కనిష్ట ఉష్ణోగ్రత పడిపోయింది. దీంతో మన్యవాసులు చలి పంజాకు తట్టుకోలేక విలవిలలాడుతున్నారు. పాడేరు మన్యంలో గత వారం రోజులుగా ఉష్ణోగ్రత పూర్తిస్థాయిలో పడిపోవడంతో మన్యంలో వృద్ధులు, చిన్నారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. జిల్లా కేంద్రం పాడేరులో 10 డిగ్రీలకు, లంబసింగి, చింతపల్లి 2 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదు అయిన పూర్తిగా ఉష్ణోగ్రత పడిపోతూ వస్తుంది. ఏజెన్సీలో మధ్యాహ్నం ఎండకాస్తున్న తీవ్రంగా చలిగాలులు వీస్తు ఎముకలు కొరికే చలి వేస్తుంది. దీంతో ఇళ్ల నుంచి బయటకు వచ్చే ప్రజలు స్వెట్టర్లు, జర్కినీలు, మంకీ టోఫీలు, గ్లౌజ్‌లు, శాలువాలు కప్పుకుంటూ వారి దినచర్యలు పాల్గొంటున్నారు. మన్యంలో ఇదే పరిస్థితి మరో వారం రోజులు వరకు ఉంటుందని అధికారులు అంచనా వేస్తున్నారు. మన్యంలో ఒక్కసారిగా ఉష్ణోగ్రత తగ్గటంతో చలిని తట్టుకోలేక మన్యప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారు. దీంతో రోజువారి పనులు సకాలంలో జరగకపోవడంతో పలు సమస్యలు ఎదురవుతున్నాయి. ఏజెన్సీలో ఎన్నడు లేని విధంగా కనీష్ట ఉష్ణోగ్రత 2 డిగ్రీ పడిపోయింది. ఏజెన్సీలో ఉన్న పలు ప్రాంతాల్లో ఉష్ణోగ్రత మైనస్ పాయింట్‌కు చేరుకుంది. ఇదిలాఉండగా సంక్రాంతి పండుగలో కూడా చలితీవ్రత ఉక్కువగా ఉంటుందని శాస్త్రవేత్తలు తెలియజేస్తున్నారు. చలిమంచు ఉదయం 10 గంటల వరకు వీడకపోవడంతో వాహాన చోదకులు రహదారి క్లీయరెన్స్ లేక నానా ఇబ్బందులు పడుతున్నారు. మహిళలు ఉదయాన్నే సమీపంలో ఉన్న గెడ్డల వద్దకు, బావుల వద్దకు స్వెట్టర్లు, శాలువాలు కప్పుకుని నీటికోసం చలిలో వెళ్లి తెచ్చుకుంటున్నారు. మన్యంలో ఎన్నడు లేని విధంగా చలి తీవ్రత ఎక్కువ కావడంతో వృద్ధులు, చిన్నారులు నానా ఇబ్బందులకు గురవుతున్నారు. మన్యంలో ఉన్న నిరుపేదలకు రగ్గులు సౌకర్యాలు లేకపోవడంతో గత్యంతరంలేని పరిస్థితిలో వారికి అందుబాటులో ఉన్న దుప్పట్లను కప్పుకుంటూ చలిమంటలు వేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. చలి తీవ్రత ఎక్కువ కావడంతో ఎముకలు కొరికే చలితో మన్యవాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇదే చలి మన్యంలో కొనసాగితే చలిపంజాకు గిరిజనం బలికాక తప్పదని పలువురు అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు. పాడేరులో 10 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదు కాగా, మినుములూరు 8 డిగ్రీల ఉష్ణోగ్రత, చింతపల్లి, లమ్మసింగి ప్రాంతాల్లో 2 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదు అయింది.

## కస్తూ్రిభా విద్యార్థులకు ట్యాబ్‌ల పంపిణీ

గొలుగొండ జనవరి 9,ప్రభాతవార్త



విధ్యావిధానంలో నూతన భోదనా అంశాలను అందుబాటులోకి తెచ్చేందకు రాష్ట్ర ప్రభుత్వం విధా ర్ధులకు ట్యాబులు అందిస్తుదని జెడ్పిటీసి సుర్ల వెంకటగిరిబాబు,ఎంపిపి గజ్జల మణికుమారి అన్నారు. గొలుగొండ కస్తూరిభా పాఠశాలలో విధ్యార్దులకు ట్యాబులు పింపినీ చేసారు. పాఠశాలలో 8వతరగతి విధ్యార్థులకు అదునిక విధ్యా భోదనలో బాగంగానే ఈ ట్యాబులను మఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహనరెడ్డి అందిస్తున్నారని తెలిపారు. విధ్యార్దులు ప్రస్తుత ం ఉన్న విధ్యా వసతులను అదుపుచ్చుకోవలని నేరుగా బైజ్యూస్ యాప్ ద్వారా అంతర్జాలం ద్వారా అన్‌లైన్ క్లాస్‌లు ఏకకాలంలో నిర్వహిస్తారని అన్నారు. విధ్యకు ఇస్తున్న ప్రాధాన్యతను విధ్యార్ధుల తల్లిదండ్రులు గుర్తించాలని రాబోవు రోజుల్లో మరింత వసతి సౌకర్యాలలు కల్పించేంతకు కృషిచేస్తున్నారని అన్నారు. నాడు నేడు ద్వారా ఇప్పటికే అన్ని వసతులు అదుబాటులోకి తీసుకోచ్చారని తెలిపారు. అలాగే పాఠశాలకు ఇప్పటికే నాడు నేడు కార్యక్రమంలో 40లక్షలతో అదనపు వసతలు,అదనపు భవనాలు,మెరుగైన సౌకర్యాలు అదుబాటులోకి వచ్చాయని అన్నారు. విధ్యకు ఏన్నడు లేనివిదంగా రాష్ట్ర ప్రభుత్వం ఏంతో ప్రాధాన్యతను ఇస్తుదన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు లెక్కల తస్యనారాయణ,సర్పంచ్ కసిపల్లి అప్పారావు,ఉప సర్పంచ్ రమేష్,పాఠశాల ప్రత్యేకాధికారి గుడ్ల సుదా,తల్లిదండ్రుల కమిటీ అధ్యక్షుడు ఉపాధ్యాయులు,పాఠశాల సిబ్బంది విద్యార్దులు పాల్గోన్నారు.

## 12న మండల పరిషత్ సర్వసభ్య సమావేశం

గొలుగొండ జనవరి 9,ప్రభాతవార్త

ఈనెల 12న మద్యాహ్నం 2గంటలకు మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ఏర్పాటు చేస్తున్నట్లు ఎంపిడిఓ ఎస్ డేవిడ్‌రాజు తెలిపారు. ఎంపిపి గజ్జలపు మణికుమారి అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహించేందకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలియజేసారు. ఎంపిటీసిలు,సర్పంచ్‌లు,అన్నిశాఖ మండల అధికారులు, కార్యర్సు లు,సహాయక సిబ్బంది తప్పక తమ శాఖ పూర్తి సమాచారంతో హాజరుకావాలని అన్నారు. అలాగే గత సమావేశంలో చర్చించిన అంశాల పురోగతి,ప్రస్తుతం అమలు చేస్తున్న ప్రభుత్వ ప్రాధాన్యతా అంశాలలపై ప్రదాన ఏజెండగా సమావేశంలో చర్చ ఉంటుందన్నారు. ఇప్పటికే అయా శాఖలు,ప్రజా ప్రతినిదులు హాజరుకావాలని ఈ సందర్భంగా తెలియజేసారు.

## ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో గురుకులంలో విద్యార్థులకు అవగాహన

గొలుగొండ జనవరి 9,ప్రభాతవార్త



మంచి సమాజం విధ్యతోనే సాధ్యమని-చెడు వెసనాలతో భవిష్యత్ అదకారంగా మారుతుందని గొలుగొండ ఎస్ఇబి స్టేషన్ సిఐ రాజారావు అన్నారు. ఎక్సైజ్ శాఖ అధ్వర్యంలో స్థానిక గురుకుల పాఠశాలలో విధ్యార్దులతో మత్తురహిత అంధ్రప్రదేశ్ కార్యక్రమం ద్వారా అవగాహన ఏర్పాటు చేసారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ చిన్న చిన్న ఆనందాలకు అశపడి భవిష్యత్‌ను అందకారంలోకి నెట్టుకోవద్దని అన్నారు. ఈ దశలోనే అన్ని తెలుసుకోవాలనే అలోచన మనసును తోలుచుతుందని మత్తు ఏలా ఉంటుందో అనే తోటి వారి అనందాలను చూసి అకర్షితులు అవుతారని అన్నారు. విధ్యార్ధి స్థాయితో మంచి మార్గంను ఏందచుకోని నడుచుకోవాలన్నారు. మత్తు వల్ల కుటుంబాలు చిన్నాబిన్నమై చీగటిమయంగా మారుతున్నాయని అన్నారు. అలాగే గ్రామాలను మత్తు రహిత గ్రామాలుగా మార్చేందుకు సహకారం అందించాలన్నారు. నాటుసారా అమ్మకాలను అరికట్టేలేలా పెద్దలకు అవగాహన కల్పించాలని ఇందకు విధ్యార్ధులు కృషిచేయాలన్నారు. మత్తు నేడు అనందంగా ఉన్నా అనతరం జీవితం అందకారంగా మార్చతుందన్నారు. మత్తు వ్యసనాలతో ఏన్నో కుటుంబాలు నాశనం అయ్యాయన్నారు. ఇంతటి ప్రమాద కరమైన మత్తు పదార్ధాలు వడకుండా విధ్యార్దులు అవగాహన పెంచుకోని తమ కుంటుంబాలను మంచి మార్గంలో నిడిపించాలని సూచించారు. ఎక్సైజ్ శాఖ టోల్ ఫ్రీ నెంబర్ 14500కు సమాచారం ఇవ్వాలని కోరారు. డ్రగ్సు రహిత సమాజమే లక్ష్యంగా మనమందరం కలిసి పనిచేద్దామని విద్యార్దులతో అన్నారు. ఈకార్యక్రమంలో సిబ్బంది,ఉపాధ్యాయులు,విద్యార్ధులు నాల్గోన్నారు.

## ధాన్యం కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలి

### మండల టిడిపి పార్టీ అధ్యక్షుడు అడిగర్ల అప్పలనాయుడు



గొలుగొండ జనవరి 9,ప్రభాతవార్త

ధాన్యం కోనుగోలు చేసి రైతులను అదుకోవలని మండల టిడిపి పార్టీ అధ్యక్షుడు అడిగర్ల అప్పలనాయుడు ప్రభుత్వాన్ని కోరారు. ఒక్క రైతుగా నేడు ప్రభుత్వాని,అధికారులను డిమాండ్ చేసారు. కోతలు కోసి కళ్లాల్లోనే దాన్యం నూర్పులు చేసి నేటికీ కళ్లాల్లోనే ఉన్నాయని కోనుగోలు ఏప్పుడు అంటూ ప్రశ్నించారు. రైతులను సకాలంలో అదుకోక పోతే రైతుకు దిక్కెవరన్నారు. ఏప్పుడు కోనుగోలు చేస్తారో తెలియక అంధోళనలో ఉన్నారని తక్షణం కోనుగోలు కష్టాలను గట్టెక్కించాలని కోరారు. జిల్లాకు ఇచ్చిన టార్గెట్‌లో ఏంత మేర కోనుగోలు చేసారో అధికారులు తెలపాలని రైతులు ఏమని హామీచ్చారు ఏందకు ఇలా ఇబ్బందులకు గురిచేస్తున్నారని అన్నారు. ఏన్ని రోజులు ఏదుచూడాలి దాన్యం అమ్మకాలతో కూలీలకు డబ్బులు ఇవ్వాలన్నారు. అలాగే ప్రతిపక్షాలపై విమర్సు లు చేయడం మాని జిల్లా మంత్రులు రైతుల కష్టాలను నుండి గట్టెకింకంచేలా కృషచేయాలన్నారు. ఏప్పుడు వస్తారా తెలియక రైతులు రాత్రి అనక పగలు అనక పోలాల్లోనే ఏదురు చూపులు చూస్తుఉన్నారు. నేడో రేపో వస్తారని అశంగా ఉన్న రైతులను నిరాశకు గురిచేస్తున్నారని అన్నారు. ఇప్పటికైనా అధికారులను అదేశించే విదంగా మంత్రులు స్పందించాలని ఈ సందర్భంగా కోరారు.

## ప్రజా సంకల్పయాత్రకు నాలుగేళ్లు పూర్తి

గాజువాక, జనవరి 9, ప్రభాతవార్త



ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రతిపక్ష నాయకుడుగా గతంలో చేసిన ప్రజా సంకల్పయాత్రకు నేటికి నాలుగేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా 58వ వార్డు కార్పొరేటర్ గులవిందల లావణ్య చేతుల మీదుగా కేక్‌కటింగ్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వార్డు అధ్యక్షులు గులివిందల కృష్ణ, శ్రీనివాస్‌రాజు, సుబ్బలక్ష్మి, గోవింద, రామారావు, సత్యవతి, అప్పలరాజు, జగన్నాధం, రాంబాబు, గణేష్, రాము, కుమారి, శ్రీను పాల్గొన్నారు.

## పండుగలకు ఊరువెళ్లితే మాకు సమాచారమివ్వండి : ఏసీపీ త్రినాధ్‌రావు

గాజువాక, జనవరి 9, ప్రభాతవార్త



సంక్రాంతి సందర్భంగా ఎవరైనా తమతమ సొంత ఊర్లుకి వెళ్లితే పోలీసులకు సమాచారమివ్వాలని గాజువాక సౌత్ ఏసీపీ త్రినాధ్‌రావు అన్నారు. ఎవరూ ఇంట్లో లేని సమయాల్లోనే దొంగతనాలు జరుగుతాయని కాబట్టి అటువంటి సంఘటనలు జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పారు. ఇరుగుపొరుగు వారికి అలాగే పోలీసు వారికి తప్పక సమాచారమివ్వాలని కోరారు. అలా సమాచారమిచ్చిన ఇళ్ల పై నిఘా పెట్టి ఉంచుతామని తద్వారా దొంగతనాలు జరగకుండా అరికట్టవచ్చని చెప్పారు.

## పంచాయతీరాజ్ మంత్రిని మర్యాదపూర్వకంగా కలిసిన ఇంజనీరింగ్ చీఫ్ బాబూనాయక్

విశాఖపట్నం, జనవరి 9 ప్రభాతవార్త



తారువలోని డిప్యూటీ సీఎం క్యాంపు కార్యాలయంలో, నూతనంగా నియమితులైన ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ చీఫ్ బాలు నాయక్



పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి బూడి ముత్యాలనాయుడిని మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి నాయక్‌తో మాట్లాడుతూ గ్రామాల్లో జరుగుతున్న పనులను పర్యవేక్షించాలని తద్వారా రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న పనుల వ్యత్యాసం తెలుస్తుందని, శాఖపరంగా ఎంఎన్ఆర్ఇజిఎస్, నాబార్డ్ వంటి నూతన నిర్మాణాలు పనులలో పూర్తి నాణ్యత పరిమాణాలు పాటించాలని, ఎక్కడ రాజీ పడే ఆలోచన చేయకూడదని మంత్రి సూచనలు చేశారు. అవసరం మేరకు ప్రభుత్వ నిర్మాణాలు చేపట్టి ప్రతి పనిలోనూ ప్రభుత్వం తాలుకా ముద్ర కనిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్‌సి రవీంధ్ర, ఇఇలు కె.శ్రీనివాస్, కె.వీరన్ననాయుడు, ప్రసాద్, డిఇ టి.రమణ పాల్గొన్నారు.

## చంద్రబాబు నాయుడును పవన్ కళ్యాణ్ కలిస్తే వైసీపీ నేతలకు భయమా

### ఇటీవల కుప్పంలో చంద్రబాబుకు అవమానానికి సంఘీభావం తెలపడం తప్పా : జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి.శివశంకరరావు

విశాఖపట్నం, జనవరి 9, ప్రభాతవార్త



మాజీ సీఎం నారా చంద్రబాబునాయుడును జనసేన పార్టీ అధినేత పవన్‌కళ్యాణ్ కలిస్తే వైసీపీ నేతలకు భయం పట్టుకుందని, పవన్ కళ్యాణ్ కలిస్తే వైసీపీ మంత్రులు భయపడుతూ అవాకులు చవాకులు మాట్లాడుతూన్నారని జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి శివశంకరరావు తెలిపారు. సోమవారం డాబాగార్డెన్స్ ప్రెస్‌క్లబ్‌లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొన్న విశాఖ జనవాణి కార్యక్రమం జరపనివ్వకుండా నోవోటల్ హోటల్‌లో నిర్భందించారన్నారు. ఇప్పుడూ జోవో నెంబర్ 1 అమలుచేసి ప్రతిపక్ష నాయకుని వాహనాన్ని సీజ్ చేశారని మండిపడ్డారు. ఈ జీవో వలన ప్రజాస్వామ్యం రోడ్డున పడిందని రాజ్యాంగ ఉల్లంఘన జరుగుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వ తీరుపై ప్రతిపక్షాలు ప్రశ్నించే హక్కు అణచివేయాలని చూస్తున్నారని ఎద్దేవా చేశారు. వైసీపీ మంత్రలు మాట్లాడే తీరు దారుణంగా ఉందన్నారు. తమ అధినేత వ్యక్తిగత విషయాలు వదలి, పరిపాలనపై దృష్టి సారించాలని సూచించారు. 2014లో బహిరంగంగా టిడీపీకి మద్దుతు తెలిపామని 2024లో 175 సీట్లుకు పోటీ చేయాలని వైసీపీ మంత్రి సలహా ఇవ్వడానికి వారెవరిని ప్రశ్నించాం ఈ నేపధ్యంలో జనసేన పిఎసి సభ్యులు కోన తాతారావు మాట్లాడుతూ పవన్ దత్త పుత్రుడు కాదని జగన్ సీబీఐకి చంచల్ గూడ జైలుకు దత్తపుత్రుడని విమర్శించారు. అలాగైతే గుడివాడ అమర్నాధ్ చంద్రబాబుకు దత్తపుత్రుడని విమర్శించారు. ఇదివరకు అదే పార్టీలో మీ అమ్మ పోటీ చేశారు కదా అని నిలదీశారు. మైనింగ్ ఫాఫియాకి అడ్రస్‌గా గుడివాడ తయారయ్యారని అన్నారు. ముఖ్యమంత్రి సభలకు సచివాలయం సిబ్బందితో బలవంతంగా డ్వాక్రా మహిళలను తీసుకుపోతున్నారని ఆరోపించారు. జనసేన పర్యావరణ విభాగం అధ్యక్షులు బొలిశెట్టి సత్యనారాయణ మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో వైసీపీ ప్రభుత్వానికి ప్రజలే తగిన బుద్ధి చెపుతారని తెలిపారు.

## విద్యార్థులు పోటీ పరీక్షల్లో విజేతలుగా నిలవాలి

### కానిస్టేబుల్ పోస్టులకు వెళ్తున్న విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందజేత

విశాఖపట్నం, జనవరి 9, ప్రభాతవార్త



విద్యార్థులు పోటీ పరీక్షల్లో విజేతలుగా నిలవాలి అని పెందుర్తిలో గల శ్రీ బాలాజీ విద్యా సంస్థ ప్రాంగణంలో కానిస్టేబుల్ పోస్టులకు వెళుతున్న విద్యార్ధులకు సంబంధిత స్టడీ మెటీరియల్ పబ్లిక్ రిలేషన్స్ సొసైటీ ఆఫ్ ఇండియా



విశాఖపట్నం చాప్టర్ తరపున అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పిఆర్ఎస్ఐ కార్యవర్గ సభ్యులు ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎంవి రాజశేఖర్ విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ ప్రతి విద్యార్థి ఏకాగ్రత పట్టుదల క్రమశిక్షణతో కూడిన శ్రద్ధతో బాగా చదువుకొని పోటీ పరీక్షలలో విజేతలుగా నిలవాలని అన్నారు. కన్నతల్లిదండ్రుల విద్య నేర్పిన గురవుల ఆశయాలను నెరవేర్చే దిశగా ముందుడుగా వేయాలని సూచించారు. పిఆర్ఎస్ఐ విశాఖ చాప్టర్ కార్యదర్శి ఆదపురెడ్డి గోవిందరావు కానిస్టేబుల్ ఉద్యోగాల కోసం పరీక్షలకు వెళ్తున్న విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలకు ఉపయోగపడే విధంగా మరిన్ని మంచి సేవా కార్యక్రమాలు చేపట్టనున్నట్లు వెల్లడించారు. వంద మందికి పైగా విద్యార్థులు పాల్గొన్న ఈ పబ్లిక్ రిలేషన్ సొసైటీ ఆఫ్ ఇండియా విశాఖ చాప్టర్ కార్యదర్శి అదపు రెడ్డి గోవిందరావు అధ్యక్షతన ఈకార్యక్రమం జరుపబడినది. ఈ కార్యక్రమంలో శ్రీ బాలజీ విద్యాసంస్థ అధినేత కె నాగేశ్వరరావు విద్యార్ధులకు శిక్షణ ఇసు_్తన్న మాస్టర్ కె గణేష్ పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## హైకోర్టు తీర్పును వెంటనే అమలు చేయాలని కలెక్టర్‌కు ఎమ్మెల్యే వెలగపూడి వినతి

ఆరిలోవ, జనవరి 9, ప్రభాతవార్త



హైకోర్టు తీర్పును వెంటనే అమలు చేయాలని తూర్పు నియోజకవర్గం శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణబాబు సోమవారం స్పందనలో జిల్లా కలెక్టర్ మల్లికార్జునకు వినతిపత్రం అందజేశారు. మాజీ ముఖ్యమంత్రి చం ద్రబాబు నాయుడు ప్రభుత్వంలో 296 జీవో ద్వారా లబ్ధిదారులకు హక్కు కల్పిస్తూ సుమారు 10వేల చంద్రన్న పట్టాలను మంజూరు చేశామని, మంజూరైన పట్టాలను రెండేళ్ళ తరువాత రిజిస్ట్రేషన్ హక్కును కల్పించాలని జోవోలో పొందిపరిచి ఉందని, కాని ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత పట్టా అందుకున్న ఐదు ఏళ్ళ గడిచిన ఇంత వరకు రిజిస్ట్రేషన్ కల్పించకపోవడంతో హై కోర్టును ఆశ్రయించడం జరిగిందని ఎమ్మెల్యే తెలిపారు. హైకోర్టు ఆదేశాలు మేరకు 4 వారాల్లో లబ్ధిదారులకు రిజిస్ట్రేషన్ కల్పించాలని జిల్లా కలెక్టర్ జిల్లా రిజిస్ట్రారుకు ఆదేశాలు జారీ చేసినట్లు ఎమ్మెల్యే తెలిపారు. హైకోర్టు తీర్పును వెంటనే అమలు చేయాలని స్పందనలో కలెక్టరును కలిసి ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు వినతి పత్రం అందజేశారు. ఎమ్మెల్యేతో పాటు 10వ వార్డు కార్పొరేటర్ మద్దిల రామలక్ష్మి రాజశేఖర్, 18వ వార్డు కార్పొరేటర్ గొలగాని మంగవేణి, తెదేపా నాయకులు ఒమ్మి అప్పలరాజు, బుడుమూరి గోవింద్, గాడి సత్యం, పాత్రికొండ ధర్మరావు, బాదరు బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

## వైకాపా పాలనలో రాష్ట్రంలో అభివృద్ధి చెందింది

### మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ

అనకాపల్లి, జనవరి 9, ప్రభాతవార్త



అనకాపల్లి మండలం ఊడేరు గ్రామంలో జరిగిన ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే పీలా గోవిందసత్యనారాయణ ఊడేరు, అల్లిఖానుదుపాలెం, గ్రామాల టీడీపీ నాయకులు కార్యకర్తలు అభిమానులు మహిళలు, ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి కోట్ని బాలాజీ, రాష్ట్ర బీసీ సాధికార కన్వీనర్ మళ్ళ సరేంద్ర, కర్రి బాబీ సిరసపల్లి రమేష్, సురేష్, ఎంఎస్ఎన్ సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

## ఇచ్చిన హామీలు నెరవేర్చిన ఘనత జగనన్నదే

### అక్కరమాని విజయనిర్మల

ఆరిలోవ, జనవరి 9. ప్రభాతవార్త



ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ప్రజా సంకల్ప పాద యాత్ర నేటితో నాలుగేళ్ళు పూర్తి చేసుకున్న సందర్భంగా విఎంఆర్డీఏ చైర్‌పర్సన్ అక్కరమాని విజయనిర్మల ఆధ్వర్యంలో బీచ్‌రోడ్‌లో ఉన్న వైఎస్సాఆర్ విగ్రహం దగ్గర కేక్‌కట్ చేసి అందరికి పంచిపెట్టి ఆనందంగా గడిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పాధయాత్రలో ఇచ్చిన ప్రతి హామీ నెరవేర్చిన ఘనత జగనన్నదేనని, ఇచ్చిన హామీలు 100శాతం పూర్తి చేసి పేదప్రజలకు అండగా ఉంటున్నారు, గడప గడపకు కార్యక్రమంలో ఏ గడపకు వెళ్ళిన వృద్దుల నుండి మహిళలు వరకు వైకాపా పార్టీకి మంచి ఆదరణ లభిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో 12వ వార్డు కార్పొరేటర్ అక్కరమాని రోహిణిరామన్, 12వ వార్డు అధ్యక్షులు కన్నెటీ సుబ్బారెడ్డి, రాష్ట్ర సేవాధళ్ ప్రధాన కార్యదర్శి సత్తిమందారెడ్డి, శ్రావణి, మోహన్, వెంకటఅప్పారావు, జ్యోతిప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలు, ప్రజల ఇష్టాలను తెలుసుకోవడమే ధ్యేయంగా జననేత

గాజువాక, జనవరి 9, ప్రభాతవార్త



ప్రజా సమస్యలు, ప్రజల ఇష్టాలను తెలుసుకోవడమే ధ్యేయంగా జననేత రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రజాసంకల్పయాత్ర పూర్తి చేసి నేటికి నాలుగేళ్ల పూర్తి చేసుకున్నారని పారిశ్రామిక ప్రాంత వైసీపీ ఇంచార్జి దాడి సత్యనారాయణ(డిపో) అన్నారు. పశ్చిమ నియోజకవర్గ సమన్వయకర్త ఆడారి ఆనంద్‌కుమార్ ఆదేశాల మేరకు తొలుత దివంగత నేత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి అనంతరం కేక్ కటింగ్ చేశారు. కార్యక్రమంలో 61వ వార్డు కార్పొరేటర్ కొణతాల సుధ, 60వ వార్డు కార్పొరేటర్ పీవీ సురేష్, ట్రేడ్ యూనియన్ నాయకులు కలిదిండి బధ్రీనాథ్, వైసీపీ నాయకుల చెట్టి నూకరాజురెడ్డి, స్వప్న, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గంగవరం పోర్టు రోడ్డు వాహనాలు దారి మళ్లింపునకు కృషి చేస్తా: ఎంపీ జీవీఎల్

గాజువాక, జనవరి 9, ప్రభాతవార్త



గాజువాక పాతకర్ణవానిపాలెం వైజంక్షన్ మీదుగా గంగవరం పోర్టు నుండి వస్తున్న భారీ లోడు వాహనాల వల్ల స్వతంత్రనగర్, పాతకర్ణవానిపాలెం, శ్రీకృష్ణదేవరాయనగర్, ఆఫీసర్స్ కాలనీ, చినగంట్యాడ, అఫిషియల్‌కాలనీ వాసులు తీవ్ర ఇబ్బంది పడుతున్న నేపధ్యంలో నిరసనగా బీజెపి ఎంపీ దక్షిణాది రాష్ట్రాల విప్ జీవీఎల్ నరసింహారావు, జిల్లా అధ్యక్షులు మేడపాటి రవీంద్ర, గాజువాక బిజెపి కో-ఆర్డినేటర్ కరణంరెడ్డి నరసింగరావు నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా జీవీఎల్ మాట్లాడుతూ గంగవరం పోర్టు నుండి వస్తున్న భారీ లోడు వాహనాలు వల్ల వచ్చే కాలుష్యం వలన చుట్టూ ప్రక్కన ఉన్న 6గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అనేక మంది రోడ్డు ప్రమాదంలో చనిపోవడం కూడా పెరిగిందని అన్నారు. అలాగే పాతకర్ణవానిపాలెం వెళ్లే మార్గంలో కోర్టు, మున్సిపల్ కార్యాలయం, పోలీస్‌స్టేషన్, ప్రభుత్వ హాస్పటిల్స్ ఉన్నాయని అందువల్ల భారీ వాహనాలను ఈరోడ్డులో కాకుండ వైజంక్షన్ నుండి కూర్మన్నపాలెం మీదుగా దారి మళ్లించాలని అన్నారు. కార్యక్రమంలో నాయకులు గూగూరు శంకర్‌రావు, బాటా శ్రీను, నాగేశ్వరరావు, జిలకర్ర రమణ, ములకలపల్లి ప్రకాశ్, జ్యోతి, రోహిణి, పద్మ, భువనేశ్వరి, మహేష్, వెంకటరావు, సాహితి, చిరు తదితరులు పాల్గొన్నారు.

## సంకల్ప యాత్రకు నాలుగేళ్లు పూర్తి

గాజువాక, జనవరి 9, ప్రభాతవార్త



టీఎన్ఆర్ ఫంక్షన్‌హాల్‌లో వైసీపీ గాజువాక ఇంచార్జి తిప్పల దేవన్‌రెడ్డి ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రజాసంకల్పయాత్ర చేసి నాలుగేళ్ల అయిన సందర్భంగా గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి ముఖ్య అతిధిగా పాల్గొని కేక్ కటింగ్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నాగిరెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్ ప్రతిపక్షనేతగా ఉన్నప్పుడు టీడీపీ ప్రభుత్వం రాష్ట్ర ప్రజలకు ఆచరణ సాధ్యం కానీ 6వందల హామీలతో గెలిసి ఒక్క హామీ కూడా నెరవేర్చకుండా చేస్తున్న మోసాలు, అవినీతి జన్మభూమి కమిటీల ద్వారా చేస్తున్న మోసాలను అసెంబ్లీలో ప్రశ్నించండన్ని ప్రతిపక్షాన్ని గొంతు నొక్కడాన్ని నిరసనగా ప్రజల వద్దే నా గొంతు వినిపిస్తానని తలపెట్టిన యాత్ర ప్రజాసంకల్పయాత్రలో ప్రతీ పేదవాడి కష్టాన్ని గుండె చప్పుడుకు తగ్గట్టుగా నవరత్నాలును ప్రవేశపెట్టారన్నారు. కార్యక్రమంలో మార్టుపూడి పరదేశి, పల్లా చినతల్లి, రాజాన రామారావు, ఇమ్రాన్, మహోశ్వరరెడ్డి, రాజాన వెంకటరావు, మస్తానప్ప, గొందేశి వెంకటరమణారెడ్డి, భారతి, ధర్మాల శ్రీనివాస్, కోమటి శ్రీనివాస్, రమాదేవి, పిట్టారెడ్డి, ఈగలపాటి యువశ్రీ, దొడ్డి రమణ, ఎన్నెటి రమణ, సరట్ల శ్రీనివాస్, సంపంగి ఈశ్వరరావు, పల్లా పెంటారావు, బొడ్డ గోవింద్ తదితరులు పాల్గొన్నారు.

## 67వ వార్డులో గడప గడపకు మన ప్రభుత్వం

గాజువాక, జనవరి 9, ప్రభాతవార్త



ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం సోమవారం 67వ వార్డులో జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా గాజువాక శాసన సభ్యులు తిప్పల నాగిరెడ్డి, గాజువాక వైసీపీ ఇంచార్జి తిప్పల దేవన్‌రెడ్డి



హాజరయ్యారు. ప్రతీ ఇంటికి వెళ్లి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలును వివరించడం జరిగింది. ఏ ఒక్క ఇంటిని ఏ ఒక్క లబ్ధిదారుడుని వదలకుండా అందరినీ కలవాలనే ఆలోచనలకు అనుగుణంగా కలిశామని ఎమ్మెల్యే తెలిపారు. ఎవరికి ఎటువంటి సమస్యలున్న తమను నేరుగా సంప్రదించాలని కోరారు. కార్యక్రమంలో డీసీఎంఎస్ చైర్మన్ పల్లా చినతల్లి, పల్లా పెంటారావు, చిత్రాడ అప్పారావు, అన్నపూర్ణ, లక్ష్మి, మీరా, సూర్యానారాయణ, రాజేష్, లలిత, కామినాయుడు, పల్లా సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా యువశక్తి సభ పోస్టర్ ఆవిష్కరణ

అగనంపూడి, ప్రభాతవార్త



అగనంపూడి సిడబ్ల్యుసిలో గాజువాక నియోజకవర్గం సీనియర్ నాయకులు జీవీఎంసీ 85వ వార్డు ఇంచార్జ్, యువశక్తి మహాసభ ప్రచారకమిటీ సభ్యులు గగవర సోమ శేఖర్‌రావు ఆధ్వర్యంలో ఈనెల 12వ తేదీన జనసేన పార్టీ ఆధ్వర్యంలో శ్రీకాకుళం, జిల్లా రణస్థలం లో ఏర్పాటు చేసిన యువశక్తి భారీ బహిరంగ సభను జయప్రదం చేయాలని ప్రచార పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో పెందుర్తి నియోజకవర్గం వీర మహిళ గొన్నా రమాదేవి, 85వ వార్డు సీనియర్ నాయకురాలు అట్టా అప్పారావు, పి వసంత్, బుద్ధిరెడ్ల అప్పారావు, కొర్రై జగదీష్ నక్క గోవింద్, శీరం శెట్టి వెంకట్‌రావు, బలిరెడ్డి సోమనాయుడు, గొంతిన గోపికృష్ణ తలారి కృష్ణ క్లబంటి సుధాకర్, బలిరెడ్డి కమార్ శ్రీనివాస్, విందుల పాపారావు, జోగారావు, లక్కరాజు సన్నీ, లక్ష్మణ్, అరుణ్‌కుమార్, మోటూరు కిరణ్, దిలీప్ ఇల్లపు రమేష్, దాసరి శివ, జాని, యోగి, శంకర్, జనసైనికులు, జనసేన నాయకులు వీర మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## అనకాపల్లి జిల్లా పోలీసు స్పందనకు 25 ఫిర్యాదులు

అనకాపల్లి, ప్రభాతవార్త



అనకాపల్లి జిల్లా పోలీసు కార్యాలయంలో జనవరి 9న జిల్లా అదనపు ఎస్పీ (పరిపాలన) బి విజయభాస్కర్ స్పందన కార్యక్రమాన్ని నిర్వహించి ప్రజల నుండి ఫిర్యాదులు స్వీకరించి వారి సమస్యలను తెలుసుకొని సంబంధిత పోలీసు అధికారులతో మాట్లాడి వారి సమస్యల పరిష్కారానికి చట్ట పరిధిలో చర్యలు చేపట్టాలని ఫిర్యాదు దారులకు న్యాయం చేయాలని అధికారులను ఆదేశించారు. వీటిలో ముఖ్యంగా ఆస్థి తగాదాలు, చీటింగ్ తదితర ఫిర్యాదులు అందాయి.

## ఎమ్మెల్సీ మాధవ్‌ను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే పీలా

అనకాపల్లి, ప్రభాతవార్త



మాజీ శాసనమండలి సభ్యులు పివి చలపతిరావు చిత్రపటానికి వుడా కాలనీ నివాసంలో నివాళులు అర్పించారు. అనంతరం పెద్దలు చలపతిరావు కుమారుడు ప్రస్తుత శాసనమండలి సభ్యులు మాధవ్‌ని కలిసి గతంలో వారి తండ్రితో వున్న అనుబంధాన్ని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ బీసీ సాధికారత రాష్ట్ర గవర కన్వీనర్ మల్ల సురేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సంకల్ప యాత్ర రాష్ట్ర చరిత్రలో సువర్ణ అధ్యాయం

### డిప్యూటీ సిఎం ముత్యాలనాయుడు

విశాఖపట్నం, జనవరి 9 ప్రభాతవార్త



సిఎం జగన్మోహన్‌రెడ్డి ప్రజా సంకల్ప యాత్ర పూర్తి చేసి నేటికి నాలుగు సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా దేవరాపల్లి ప్రజల మధ్య కేక్‌కట్ చేసిన ఉపముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిఎం జగన్ తన సుదీర్ఘమైన పాదయాత్ర ఎన్నో గ్రామాల మీదుగా



నడిచి గ్రామ స్వరాజ్యం కోసం, సంక్షేమాన్ని అందించాలని సంకల్పించారని, ఇలాంటి నాయకుడు ఉండడం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం చేసుకున్న పుణ్యమని మంత్రి అన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు కిలపర్తి భాస్కరరావు, పార్టీ అధ్యక్షులు బాబూరావు పాల్గొన్నారు.

## మళ్లీ కాంగ్రెస్ రావాలని సామాన్యుడు కోరుకుంటున్నాడు

### - రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి 100 సీట్లు గ్యారంటీ - వైఎస్ వల్ల కాంగ్రెస్‌కు మంచిపేరు రాలేదు : కేంద్ర మాజీ మంత్రి చింతా మోహన్

విశాఖపట్నం, జనవరి 9, ప్రభాతవార్త



ఆంధ్రప్రదేశ్‌లో చీకటి రోజులే నడుస్తున్నాయని, 60ఏళ్ల క్రితం రోజులు గుర్తుకు వస్తున్నాయని కేంద్ర మాజీ మంత్రి చింతా మోహన్ ఆవేదన వ్యక్తం చేశారు. జోవో నెంబర్ 1, జీ-20 సమావేశాలు ఉత్తరాంధ్రాభివృద్ధి సమావేశాలు ఎవరి కోసం అని ప్రశ్నించారు. విశాఖలోని ఓ ఎస్సీ కాలనీలో పరిస్థితుల్ని తాను చూశానని దారుణంగా ఉన్నాయని మండపడ్డారు. ఈ 75ఏళ్లలో సాధించింది ఏమిటని, సబ్బంహరి మేయర్‌గా ఉన్నప్పుడు కట్టించిన కామన్ మరుగుతొడ్లనే ఇప్పటికీ ఉపయోగించుకుంటున్నారన్నారు. జగనన్న విద్యా దీవెన పేరును జవహర్‌లాల్ నెహ్రూ ఇచ్చిన స్కాలర్ షిప్‌లో ఆయన మీడియాతో సోమవారం విలేకరుల సమావేశం నిర్వహించి ఆయన మాట్లాడారు. నిత్యావసర సరుకులు విపరీతంగా పెరిగిపోయాయని చింతపండు, మిరపకాయలు, గ్యాస్ ధరలు భారీగా పెరిగిపోయాయని అప్పులు పెరిగిపోయాయని అధికవడ్డీలతో దోపిడికి గురవుతున్నారని చింతా మోహన్ ఎద్దేవా చేశారు. రూపాయి విలువ పడిపోయినప్పుడు పెట్రోల్ ధర రూ. 100 రూపాయలు అవుతుందని అప్పట్లో మన్మోహన్‌సింగ్ తనతో చెప్పారన్నారు. సంస్కరణలు తమ దేశానికి పనికిరావని తాను ఆనాడే పీవీకి చెప్పానన్నారు. అతికష్టం మీద 1991లో ఆర్థిక సంప్కరణలు చేపట్టారన్నారు. వాటిని అడ్డుపెట్టుకునే ప్రభుత్వ ఆస్తుల్ని ఇప్పటి పాలకులు అమ్మేస్తున్నారనన్నారు. విశాఖ ఉక్కు ఫ్యాక్టరీని ఎప్పుడో అమేశారని సెల్ డీడ్ కూడా అయిపోయిందన్నారు. రెండు నెలల క్రితం వరకు కాంగ్రెస్ పార్టీ పరిస్థితి బాలేదని 2024లో మాత్రం కాంగ్రెస్ పరిస్థితి బాలేదని 2024లో మాత్రమే కాంగ్రెస్ పార్టీ విజయాన్నే కోరుకుంటున్నాడన్నారు. ప్రధానితో ఎవరైనా మాట్లాడగలరా అని ప్రశ్నించారు. ఎవరూ ఆయనతో మాట్లాడే సాహసం చేయలేకపోతున్నారు. ఏపీ కాంగ్రెస్ పార్టీ 100 ఎమ్మెల్యే సీట్లు వస్తాయని ఈ ప్రభుత్వం మబ్బులల్లో వుందని అవన్నీ త్వరలో తొలగిపోతాయన్నారు. వైయస్ వల్ల కాంగ్రెస్‌కు మంచి రోజులు రాలేదని టీడీపీపై వ్యతిరేకత వల్లే వచ్చిందని విమర్శించారు. వైఎస్ వల్ల కాకుండా ఇందిరాగాంధీ వేసిన పునాదుల వల్లే ఆరోగ్య శ్రీ వచ్చిందాన్నారు. అప్పట్లో లెఫ్ట్ పార్టీలతో కలవడం వల్లే టీడీపీ వ్యతిరేకత వచ్చిందన్నారు కాంగ్రెస్‌లో పోటీ చేసే నాయకులు, వారి పేర్లు ఇప్పుడు చెప్పదలచుకోలేదని చింతా మోహన్ అన్నారు.

## ముగ్గుల పోటీల కరపత్రాలు విడుదల

గాజువాక, జనవరి 9, ప్రభాతవార్త



పెదగంట్యాడ రాజీవ్‌గాంధీ ఇండోర్‌స్టేడియం ఆవరణలో సంక్రాంతి ముగ్గుల పోటీల గోడపత్రికను ఆవిష్కరించారు. గాజువాక బిజెపి కో-ఆర్డినేటర్ కరణంరెడ్డి నరసింగరావు మాట్లాడుతూ సంక్రాంతి సందర్భంగా పార్టీ ఆధ్వర్యంలో మహిళలకు ముగ్గుల పోటీలు, మ్యూజికల్ చైర్‌పోటీలు, లెమన్‌స్పూన్ వంటి పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ పోటీలకు ముఖ్య అతిధిగా ఎంపీ జీవీఎల్ నరసింహారావు, గౌరవ అతిధిగా జిల్లా అధ్యక్షులు మేడపాటి రవీంద్ర పాల్గొంటారని అన్నారు. పోటీల్లో పాల్గొనే వారు మంగళవారం ఉదయం తొమ్మిదన్నర గంటలకు పేర్లు నమోదు చేసుకుంటే 10గంటలకు పోటీలు ప్రారంభిస్తామని అన్నారు. కార్యక్రమంలో విశాఖ జిల్లా ఉపాధ్యక్షులు శశిధరన్‌పిళ్లై, నాయకులు పేర్ల అప్పారావు, గూటూరు శంకర్‌రావు, నాగేశ్వరరావు, రంజిత్, రాహుల్‌సా, అనురాగ్‌సింగ్, గిరి, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదానికి గురైన ఫిషింగ్ బోట్ యజమానికి మూడు లక్షల రూపాయలు పరిహారం అందజేత

### రాష్ట్రమరపడవల సంఘం అధ్యక్షుడు వాసుపల్లి జానకిరాం

విశాఖపట్నం, జనవరి 9 ప్రభాతవార్త



గత సంవత్సరం అక్టోబర్ నెలలో ఒడిశా కోణార్క్ చిత్రాంగ్ సూపర్ సైక్లోన్ వలన ప్రమాదానికి గురై కోణార్క్ సముద్రతీరంలో ప్రమాదానికి గురై ఒడ్డుకు కొట్టుకుని పోయిన విశాఖపట్నం ఫిషింగ్ హార్బర్‌కు చెందిన అర్జల్ల హారికు ఫిషింగ్ బోటు ప్రమాదం వలన సుమారు 50లక్షల రూపాయల ఆస్తి నష్టం జరిగిన సందర్భంలో బోటు యజమానికి అన్ని రకాలుగా ఆదుకోవడానికి అసోసియేషన్ ఫిషింగ్ బోట్ యజమానులు, కంచెరు గ్రామం తరపున ఇప్పటికే మూడు లక్షల యాభైవేల రూపాయలు ఇవ్వడం జరిగిందని, ఈ రోజు అసోసియేషన్ తీర్మానం ప్రకారం మూడు లక్షల రూపాయలను నష్టపోయిన బోటు యజమానికి అందజేశామని రాష్ట్ర మరపడవల సంఘం అధ్యక్షుడు వాసుపల్లి జానకిరాం మీడియాకు తెలియజేశారు. వచ్చే నెలలో మరొక రెండు లక్షల రూపాయలను అసోసియేషన్ నిర్ణయం ప్రకారం అందజేయడానికి చర్యలు తీసుకుని వాటిని కూడా బాధితునికి అందజేస్తామని తెలిపారు. నూతన పాలకవర్గం ఎన్నికైన దగ్గరనుంచి బోటు యజమానులు సంక్షేమం కోసం ఫిషింగ్ హార్బర్ అభివృద్ధి కోసం అన్ని రకాల సవాలు ఎదుర్కొని మత్స్యకారులకు బోటు యజమానులకు సహకారం అందించడంలో కృషి చేస్తున్నామని తెలిపారు. రాబోయే కాలంలో 152 కోట్ల రూపాయలతో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విశాఖపట్నం ఫిషింగ్ హార్బర్ ఆధునీకరణకు జరుగుతున ్న అభివృద్ధిలో అసోసియేషన్ కీలకంగా వ్యవహరించి దేశంలోనే అత్యున్నత ఫిషింగ్ హార్బర్‌గా అంతర్జాతీయ ప్రమాణాలతో తయారు చేయడానికి విశాఖపట్నం ఫిషింగ్ హార్బర్‌లో జరిగే మత్స్య ఉత్పత్తుల అమ్మకాలు, ఎగుమతులతో అసోసియేషన్ కీలకపాత్ర వహించి మత్స్యకారుల అభివృద్ధికి, సంక్షేమానికి పని చేస్తుందని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి మైలపల్లి లక్ష్మణరావు, కోశాధికారి మైలపల్లి నరసింహులు, కంచేరు గ్రామసర్పంచ్ అర్జల్ల నర్సి ంగ్, ఫిషింగ్ బోటు యజమానులు అర్జల్ల ఎర్ర అప్పన్న, వాసుపల్లి రాము, గనగళ్ల పోతయ్య, వాసుపల్లి రాము, గనగళ్ల పోతయ్య, వాసుపల్లి దాసు, మూగి నరసింహులు, వాసుపల్లి బ్రహ్మరాజు, బడే ఎల్లాజీ తదితరులు పాల్గొన్నారు.

## పవన్, చంద్రబాబుపై విచక్షణారహితంగా మాట్లాడటం సిగ్గుచేటు

### మాజీ ఎమ్మెల్సీ బుద్ధ నాగజగదీష్

అనకాపల్లి, జవవరి 9, ప్రభాతవార్త



సంక్రాంతి ముందు గంగిరెడ్డుల వాడు హరిదాసులు, అవ్వాకలు చెవ్వాకులు చంద్రబాబు పవన్ కళ్యాణ్ కలయికమీద మాట్లాడటం ఇతను దిగజారుడు తనానికి నిదర్శనమని అనకాపల్లి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మాజీ శాసన మండలి సభ్యులు బుద్ధ నాగజగదీష్ పత్రికా విలేకరుల సమావేశంలో ఘాటుగా మంత్రిపై విరుచుకుపడ్డారు. అనకాపల్లి జిల్లాలో ఈ నాలుగు సంవత్సరాలలో ఒక్క అభివృద్ధి పని కూడా చేయలేని చేతకాని అసమర్ధ మంత్రిగా నిలుస్తాడని ఉన్న పరిశ్రమలు కూడా పక్క రాష్ట్రానిక తరలిపోతున్న నివారించలేని అసమర్ధుడు అమర్నాథ్ అని అన్నారు. కలిస్తేనే ఇంత భయభ్రాంతులను చెందుతున్నారు. రాష్ట్రంలో ప్రజాస్వామ్యన్ని రక్షించుకోవాలని సంయుక్తంగా చంద్రబాబు పవన్ కళ్యాణ్ పిలుపునివ్వడం వైసీపీకి ఇబ్బందిగా ఉందని, అన్నారు. వీరికి మింగుడు పటడం లేదని వీరి, ప్రజా వ్యతిరేకత విధానాలు భవిస్యత్తులో చరవ గీతం పాడుతారని దాన్ని చూసి వీరికి వణుకు పడుతుందన్నారు. పవన్ కళ్యాణ్ ఇప్పటికే కోట్లకు పడగెత్తాడని ఏనాడు అవితీతికి అక్రమాలకు పాల్పడలేదని నీతిమంతుడు మీద జగన్‌రెడ్డి ప్రాపకం కోసం దుర్భసలాడితే చూస్తూ ఊరుకోమని జగదీష్ హితవు పలికారు. ఈ సమావేశంలో సీనియర్ జిల్లా నాయకులు కోటీని రామకృష్ణదోర, అనకాపల్లి జిల్లా కార్యదర్శి మళ్ల గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రజాసంకల్పయాత్ర దినోత్సవం



చోడవరం జనవరి 9 ప్రభాతవార్త

ముఖ్యమంత్రి వైస్ జగన్మోహన్ రెడ్డి చేపట్టిన ప్రజాసంకల్పయాత్ర నిర్వహించి నాలుగేళ్ళు పూర్తయిన సందర్భంగా సోమవారం వైఎస్సార్ శ్రేణులు వాడ వాడల ప్రజాసంకల్ప దినోత్సవం వేడుకలు శాసనసభ్యులు కరణం ధర్మశ్రీ ఆదేశాలు మేరకు ఘనంగా చోడవరం కొత్తూరు జంక్షన్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా చోడవరం కొత్తూరు జంక్షన్‌లో గల దివంగత నేత డా. వైస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గాడి కాసు, వైస్ ఎంపీపీ బైన ఈశ్వరరావు, మార్కెట్ కమిటీ చైర్మన్ ఏడువాక సత్యారావు, మండల టౌన్ పార్టీ అధ్యక్షులు దేవరపల్లి సత్య, మండల పార్టీ అధ్యక్షులు దొడ్డి వెంకటరావు గునూరు సత్తిబాబు, సర్పంచ్ బండి శ్రీను, తదితరులు, వైస్ ఆర్సిపి ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## ఫ్యామిలీ డాక్టర్ని సద్వినియోగ పరుచుకోండి



మాడుగుల జనవరి 9 ప్రభాతవార్త

ప్రతి ఒక్కరికి వైద్యం అందుబాటులో ఉండాలన్న లక్ష్యంతో ప్రారంభించిన వైఎస్సార్ హెల్త్ క్లినిక్ ఫ్యామిలీ డాక్టర్ శిబిరాన్ని అవసరమైన వారందరూ సద్వినియోగపరుచుకోవాలని ఎంపీపీ వీ.రామధర్మజ విజ్ఞప్తి చేశారు. సోమవారం మాడుగుల శతకం పట్టు వద్ద కేజే.పురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా అక్కడికి వచ్చిన రోగులు గర్భిణులతో ముచ్చటిస్తూ క్రమం తప్పకుండా ప్రతి నెల తనిఖీలు నిర్వహించుకోవాలని కోరారు. ఈ శిబిరంలో కేజీపురం వైద్యాధికారి డా.ప్రసాద్ పాత్రుడు 104 వైద్యాధికారి డా.కే సురేష్‌కుమార్ వారి సిబ్బంది రోగులకు గర్భిణులకు బాలింతలకు చికిత్సలు నిర్వహించి కావలసిన మందులను అందజేసి తగు సలహాలు సూచనలు చేశారు. ప్రతి నెల ఈ శిబిరం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. కేజే పురం పిహెచ్‌సిహెచ్ ఎస్‌పి రవికుమార్, ఎంఎల్‌హెచ్‌పిలు ఆరోగ్య, ఆశ కార్యకర్తలతో పాటు వార్డు సభ్యులు ఎస్ సత్తిబాబు, ఎంకే వాల్లాపురం ఉప సర్పంచ్ కే రాము తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి పంట ఈ క్రాప్‌లో నమోదు చేయాలి



మాడుగుల జనవరి 9 ప్రభాతవార్త

తమ భూముల్లో పంట వేసుకున్న ప్రతి రైతు వాటి వివరాలను ఈ క్రాప్‌లో నమోదు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి ఎం.వాసుదేవరావు విజ్ఞప్తి చేశారు. సోమవారం ఆయన పోతనపూడి గ్రామంలో పంట నమోదును పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ రబీ సీజన్లో మండలంలో గల పోతనపూడి భాగవతుల అగ్రహారం గ్రామంలో 150 మంది రైతులు 110 ఎకరాల్లో అపరాల పంట వేశారని వారంతా తప్పకుండా పంట నమోదు చేసుకుని ఈ క్రాఫ్ ప్రయోజనాలు పొందాలని రైతులకు సూచించారు. ఆర్‌బికే సిబ్బంది టీ.గౌరీనాయుడు పాల్గొన్నారు.

## ఉత్తమ రైతు పుల్లేటి గంగాధర్‌కి సత్కారం



చోడవరం జనవరి 9 ప్రభాతవార్త

అనకాపల్లి జిల్లా చోడవరం మండలం అన్నవరం గ్రామానికి చెందిన పుల్లేటి సత్యనారాయణ కుమారుడు గంగాధర్‌కు ఉత్తమ రైతు సత్కారం లభించింది. తన తండ్రి నుండి నేర్చుకున్న గో ఆధారిత సేంద్రియ వ్యవసాయం మీద ఆధారపడి వ్యవసాయం చేస్తూ ఉత్తమ దిగుబడిని సాధిస్తున్నాడు. రసాయనాలతో భూమాతను కలుషితం చేయకూడదని సేంద్రియ వ్యవసాయంతో ఉత్తమమైన ఫలితాలు సాధించవచ్చు అని నిరూపిస్తూ గత కొన్ని సంవత్సరాలు నుంచి ఉత్తమ రైతుగా గుర్తింపు పొంది ప్రభుత్వం నుంచి అనేక పురస్కారాలు పొందారు. దానిలో భాగంగానే విశాఖపట్నంలో నిర్వహించిన గో ఆధారిత ప్రకృతి వ్యవసాయం మేళాలో సోమవారం ప్రత్యేకంగా గంగాధర్‌ని సత్కరించారు. గంగాధర్ ప్రకృతి వ్యవసాయంలో చేస్తున్న సేవకి ప్రముఖులు చేత సత్కరించారు. జేడీ లక్ష్మీనారాయణ ఖాదర్ వాలీ గోవర్ధన్ వ్యవసాయ శాస్త్రవేత్తలు మొదలైన వారు పాల్గొన్నారు. గంగాధర్‌కి లభించిన సత్కారం పట్ల గ్రామస్తులు అభినందనలు తెలిపారు.

## ఉల్లాసంగా ఉత్సాహంగా సీజేఎఫ్ ఆత్మీయ కలయిక



చోడవరం జనవరి 9 ప్రభాతవార్త

ప్రతి ఏడాది వలె ఈ ఏడాది కూడా చోడవరం జర్నలిస్ట్ ఫోరం ఆధ్వర్యంలో నిర్వహించిన ఆత్మీయ కలయిక కుటుంబ సమారాధన కార్యక్రమం ఉత్సాహంగా ఉల్లాసంగా జరిగింది. రావికమతం మండలం కళ్యాణపు లోవ లో పోతురాజుబాబు ఆలయ ప్రాంగణంలో సిజేఎఫ్ అధ్యక్షుడు ప్రగడ శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగింది. ముఖ్యఅతిథిగా చోడవరం వ్యవసాయ మార్కెట్ కమిటీ అధ్యక్షుడు ఏడువాక సత్యారావు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత కొన్నేళ్లుగా చోడవరం పాత్రికేయులతో తనకున్న అనుబంధాన్ని నెమరు వేసుకున్నారు. ఎల్లప్పుడూ అం డగా ఉంటానని చెప్పారు. అనంతరం ముఖ్య అతిథిని సిజేఎఫ్ సభ్యులు శాలువతో సత్కరించి అభినందించారు. సిజేఎఫ్ అధ్యక్షులు ప్రగడ శ్రీనివాసరావు, నవ కుమార్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో సంఘ సభ్యుడైన ఎన్నెస్ రమణ మండలంలో అక్కసరం సర్పంచ్‌గా ఎన్నికైనందుకు, మరో సభ్యుడి టి శ్రీనివాసు వరుసగా ఐదోసారి కూడా చోడవరం వార్తా సభ్యునిగా గెలిచినందుకు అతన్ని కూడా ఘనంగా సత్కరించారు. ఇక ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు డివిఎం నాయుడుని సత్కరించారు. సంఘ సభ్యులు అంతా ఆటలు పాటలతో ఉత్సాహంగా గడిపారు. ఈ సందర్భంగా వివిధ పోటీల్లో గెలుపొందిన వారికి మార్కెట్ కమిటీ చైర్మన్ సత్యా రావు చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. విజేఎఫ్ ప్రతినిధులు ఓరుగంటి రాంబాబు, వేపాడ జోజి, కొప్పాక భాస్కర్, పుట్టా శ్రీవాస్, కోల శ్రీను, సానా సతీష్, పీవీ సత్యనారాయణ, ఎస్వీ రఘు, డి సత్యనారాయణ, వేగి మహాలక్ష్మి నాయుడు, కే రాజగోపాల్ పాల్గొన్నారు.

## పోచమ్మ గండి బోటింగ్ పాయింట్ తనిఖీ చేసి ఎస్సై నాగార్జున



దేవీపట్నం, జనవరి 9 ప్రభాతవార్త

దేవీపట్నం మండలం పోచమ్మ గండి వద్ద పాపి కొండల విహారయాత్రకు ఏర్పాటుచేసిన బోటింగ్ పాయింట్‌ను దేవీపట్నం ఎస్ఐ నాగార్జున ఆకస్మిక తనిఖీ చేశారు. పర్యాటకులు అందరూ తప్పని సరిగా లైఫ్ జాకెట్లు ధరించాలని ఎవరూ మద్యం బాట్లను పట్టికెళ్ల రాదని, తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ సిబ్బంది పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## రిటైర్డ్ ప్రభుత్వ ఉద్యోగస్తులకు పండగ లేనట్టేనా : మాజీ మంత్రి అయ్యన్న



నర్సీపట్నం, జనవరి 9ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నేటి వరకు రిటైర్డ్ ప్రభుత్వ ఉద్యోగస్తులకు పింఛన్ ఇవ్వకపోతే వారు పండుగ ఎలాగ చేసుకుంటారని మీడియా ద్వారా మాజీ మంత్రి అయ్యన్న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని ప్రశ్నించారు. పోలీసులకు నిన్నటి వరకు జీతాలు పడలేదని, ఉద్యోగులకు జీతాలు ఇవ్వలేక, పింఛన్ దారులకు పింఛన్ ఇవ్వలేక రాష్ట్ర ప్రభుత్వం ఏమి చేస్తుందో అర్థం కావట్లేదని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని ప్రశ్నించారు. సలహాదారులను అంతమంది పెట్టుకున్నారని వాళ్ళలో సగం మంది సలహాదారులను తగ్గించుకుంటే వీరికి డబ్బులు ఇవ్వొచ్చని పండుగ చేసుకునే అవకాశాన్ని కల్పించ వచ్చని రైతులకు గత బకాయిలు చెల్లించలేదని ఇప్పుడు ప్రతి ఒక్క గింజ కొంటాను అన్న ముఖ్యమంత్రి ఎక్కడ కనపడట్లేదని రైతులు కళ్ళల్లో ధాన్యం కుప్పలు పోసి ఉన్నాయని కొనే నాధుడు లేడని ప్రభుత్వ వాటిని కొని డబ్బులు ఇస్తే పండుగ చేసుకుంటామని రైతు ఆశగా ఎదురు చూస్తున్నారని కానీ ఎటువంటి చర్యలు తీసుకోవట్లేదన్నారు. ఈ రాష్ట్ర ప్రభుత్వం ఏమి చేస్తుందో అర్థం కాని పరిస్థితి ప్రజల్లో నెలకొందని ఇప్పటికైనా ముఖ్యమంత్రి, రాష్ట్ర మంత్రులు స్పందించి రైతులకు న్యాయం చేసి వారి పంటను కొనాలని పింఛన్ దారులందరికీ వెంటనే పింఛన్ ఇవ్వాలని అయ్యన్నపాత్రుడు డిమాండ్ చేశారు.

## జాతీయ స్థాయి క్రీడలకు భీమిలికి చెందిన భార్యాభర్తలు ఎంపిక



భీమునిపట్నం, జనవరి 9, ప్రభాతవార్త

జాతీయస్థాయి పోటీలకు భీమిలికి చెందిన భార్య భర్తలు ఎంపికయ్యారు. కందుకూరు లావణ్య, కందు కూరు నాగేశ్వరరావు ఫిబ్రవరి 16న హర్యానా రాష్ట్రం కురుక్షేత్రంలో జరిగే జాతీయ స్థాయి పోటీలో పాల్గొన్నారు. కందుకూరు లావణ్య రాష్ట్రస్థాయిలో 55 గ్రూప్‌లో 800మీ., 100మీ., 4.100 రిలేలో బంగారం పతకం సాధించారు. కందుకూరు నాగేశ్వరరావు 65 గ్రూప్‌లో 100 మీ., హర్డిల్స్‌లో బంగారం సాధించారు. వీరు అనేక సార్లు జాతీయస్థాయిలో పతకాలు సాధించారు.

## ప్రజాసంకల్పయాత్రతో సంచలనం సృష్టించిన సీఎం జగన్

### నర్సీపట్నం ఎమ్మెల్యే ఉమాశంకర్గా గణేష్



నర్సీపట్నం జనవరి 9 ప్రభాతవార్త

ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్‌రెడ్డి ప్రజాసంకల్ప యాత్రతో సంచలనం సృష్టించారని నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ అన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి చేపట్టిన ప్రజాసంకల్ప పాదయాత్రకు నాలుగేళ్లు పూర్తవడంతో సోమవారం అబీద్స్ సెంటర్లలో గల దివంగత ముఖ్యమంత్రి వైఎస్. రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళ్లు అర్పించారు. అనంతరం కేక్ కట్ చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ సుదీర్ఘ పాదయాత్రలో నిత్యం ప్రజల్లోనే ఉంటూ ఆంధ్రప్రదేశ్ ప్రజల కష్టాలను తెలుసుకొని వారికి నేను విన్నాను.. నేను ఉన్నానని భరోసాను కల్పించారన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 3,648 కిలోమీటర్లు పాదయాత్ర చేస్తూ ప్రజాసమస్యలను తెలుసుకొని 2019లో అధికారాన్ని చేపట్టి నాలుగేళ్ల కాలంలోనే 98 శాతం హామీలను అమలు చేసిన ఏకైక ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్‌రెడ్డి అని అన్నారు. ఈ మూడున్నరేళ్ల కాలంలో ఎక్కడికి వెళ్లినా తమను ఆదరిస్తున్నారంటే ముఖ్యమంత్రి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలే కారణమని మరో 30 సం.ల పాటు జగన్మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ఉంటారని 2024 ఎన్నికల్లో 175కు 175 సీట్లు సాధిస్తామ న్నారు. మున్సిపల్ చైర్‌పర్సన్ గుడబండి ఆదిలక్ష్మి, వైస్ చైర్మన్లు గొలుసు నరసింహ మూర్తి, తమ రాన అప్పలనాయుడు, వైసిపి మున్సిపాలిటీ అధ్యక్షులు ఏకా శివ, కౌన్సిలర్లు కోనేటి రామకృష్ణ, వీర మాచనేని జగదీశ్వరి, నాయకులు గుడబండి నాగేశ్వరరావు, అరుగొల్లు రాజుబాబు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి టి-20 క్రికెట్ టోర్నమెంట్లో జోన్-1 విజయం



మాధవధార, జనవరి 9 ప్రభాతవార్త

రవాణా శాఖలో నిర్వహించిన రాష్ట్రస్థాయి టి-20 క్రికెట్ టోర్నమెంట్లో జోన్-1 విజయం సాధించింది. ఆంధ్రప్రదేశ్ రవాణాశాఖ గుంటూరు జెకెసి మైదానంలో 7,8 తారీకులలో నిర్వహించిన రాష్ట్రస్థాయి టి-20 క్రికెట్ టోర్నమెంట్లో నాలుగు జోన్ల జట్లు పాల్గొన్నాయి. రసవత్తరంగా సాగిన ఈ టోర్నమెంట్లో ముందుగా జోన్-3 విజయం సాధించి ఫైనల్స్‌కి అర్హత సాధించింది. హెూరాహెూరీగా సాగిన ఫైనల్స్‌లో ముందుగా బ్యాటింగ్ దిగిన జోన్-1 నిర్ణీత 20 ఓవర్లలో 3 వికెట్లు నష్టానికి 153 పరుగులు లక్ష్యాన్ని ఉంచింది ప్రతిగా జోన్-3 ఆఖరి ఓవర్‌లో 147 పరుగుల వద్ద ఆఖరి వికెట్ కోల్పోయి ఆల్ అవుట్ అయింది. విజేతగా నిలిచిన జోన్-1 కెప్టెన్ డిప్యూటీ ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్ జిసి రాజరత్నంకి టోర్నీ రోలింగ్ కప్‌ని అడిషనల్ ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్ ఎస్ ప్రసాద్‌రావు అందించారు. ఈ టోర్నీని వీక్షించడానికి జాయింట్ ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్ ఎస్ వెంకటేశ్వరరావు, వివిధ జిల్లాలకు చెందిన డిప్యూటీ ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్లు హాజరై క్రీడాకారుల్లో స్ఫూర్తిని నింపారు.

## ఘనంగా ప్రవాస భారతీయుల దినోత్సవం



భీమునిపట్నం, జనవరి 9, ప్రభాతవార్త

జీవీఎంసీ ప్రాథమిక పాఠశాల బంగ్లామెట్ట ఒక టవ వార్డు నందు ప్రధానోపాధ్యాయుడు రెడ్డిపల్లి అప్పలరాజు ఆధ్వర్యంలో ప్రవాస భారతీయుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ప్రవాస భారతీయుల దినోత్సవం అనేది భారతదేశ అభి వృద్ధికి విదేశీ భారతీయ వర్గాల సహకారాన్ని గుర్తించడానికి భారతదేశపు రిపబ్లిక్ ద్వారా జనవరి 9న ఏటా జరిగే వేడుక రోజని, జనవరి 9, 1915న దక్షిణా ఫ్రికా నుంచి మహాత్మా గాంధీ తిరిగి ముంబైకి వచ్చిన సందర్భంగా ప్రవాస భారతీయుల దినో త్సవం జరుపుకొనబడుతున్నదని విద్యార్థులకు తెలిపారు. స్వాతంత్రోద్యమంలో మహాత్మా గాంధీ పాత్ర గురించి విద్యార్థులకు వివరించారు. ఉపాధ్యాయులు నరహరిశెట్టి రమేష్, బుగత మల్లిక పాల్గొన్నారు.

## జనాన్ని వంచించిన జగన్మోహన్ రెడ్డికి 2024 ఎన్నికలే చివరి ఎన్నికలు

### జోస్యం చెప్పిన తెదేపా రాష్ట్ర కార్యదర్శి ఎంవివి ప్రసాద్



చింతపల్లి జనవరి 9 ప్రభాతవార్త

జనాన్ని వంచించిన జగన్మోహన్ రెడ్డికి 2024లో జరగబోవు ఎన్నికలే చివరి ఎన్నికలని తెదేపా రాష్ట్ర కార్యదర్శి ఎంవివి ప్రసాద్ అన్నారు. ఆ పార్టీ చింతపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ దుచ్చరి చిట్టిబాబు, తెలుగు రైతు రాష్ట్ర కార్యదర్శి లోతా భీమరాజులతో చింతపల్లి వచ్చిన ఆయన స్థానిక నాయకులతో కలిసి పాత్రికేయ సమా వేశంలో మాట్లాడుతూ ప్రతిపక్షంలో ఉన్నపుడు పాదయాత్ర పేరిట అమలు సాధ్యం కాని హామీ లు గుప్పించిన వైఎస్ జగన్మోహన్ రెడ్డి అధికారం చేపట్టాక ఆ హామీలను విస్మరించారన్నారు. నవరత్నాలు అంటూ ప్రజలను నయవంచన చేశారని, సంక్షేమం ముసుగులో అభివృద్ధిని విస్మ రించారని ఆరోపించారు. బాక్సైట్ జీఓ 97ను రద్దు చేసిన వైకాపా సర్కారు ఆ అనుమతులను రద్దు చేయకుండా గిరిజన ప్రజా ప్రతినిధులను మభ్య పెట్టడమే గాక హైడ్రో ఎలక్ట్రిక్ పవర్ ప్రాజె క్టుకు అనుమతులు మంజూరు చేసి గిరిజనుల మనోభావాలను దెబ్బ తీసిందన్నారు. నిత్యావసర సరుకులు, వంట గ్యాస్, చమురు ధరలు మొదలు అన్ని ధరలను పెంచి ఈ ప్రభుత్వం నిరు పేద, సామాన్య ప్రజలపై ఆర్థిక భారం మోపిందని ఆయన దుయ్యబట్టారు. ఇటువంటి నియం తృత్వ విధానాలు అవలంభిస్తున్న వైకాపా ప్రభుత్వంలో ప్రజలంతా విసుగెత్తి ఉన్నారని రాబోయే ఎన్నికలు ఈ వైకాపా ప్రభుత్వానికి చివరి ఎన్నికలు అని ఆయన జోస్యం చెప్పారు. ఈ కార్యక్ర మంలో వారితో పాటు ఆ పార్టీ చింతపల్లి మండలం మాజీ అధ్యక్షుడు బేరా సత్యనారాయణ, చంద్రరావు, ఏనుగుల సత్యనారాయణ, పాంగిరాజు బాబు, ఎం బాలరాజు పాల్గొన్నారు.

## ఒక ప్రైవేటు సంస్థకు, ఐటీడీఏ సంబంధమేంటి

### 22వ రోజు రిలే నిరాహార దీక్షలు



పాడేరు,జనవరి9,ప్రభాతవార్త

కాఫీ రైతులకు మోసం చేస్తూ, దోపిడి చేస్తున్నా ఐటిడిఏకు అక్కర్లేదని, ప్రజా సంఘాల వేదిక కన్వీనర్ కూడ రాధాకృష్ణ డిమాండ్ చేశారు. వారు మాట్లాడుతూ కాఫీ రైతులకు సంబంధించి గిట్టుబాటు ధర కల్పించడంలో జిసిసిని సపోర్ట్ చేయకుండా, అంతర్జాతీయ మార్కెట్ ధరలు లెక్కచేయకుండా ప్రైవేట్ కంపెనీలకు ఏజెంట్ల వ్యవహరించి కేజీ రూ.36కు కాఫీ కొనుగోలు చేస్తున్న పరిస్థితి ఉందని, ఇది గిరిజనుల రైతులకి మోసం దగా అని, ఐటీడీఏ అధికారి గిరిజనులకు రక్షణ కల్పించవలసిపోయి ఇటువంటి దోపిడీకి పాల్పడుతున్న పీవో మాకు అక్కర్లేదని ఇలాంటి పీవోను తక్షణమే సరెండర్ చేయాలని, ఇప్పటికే గిరిజనుల విశ్వాసం పూర్తి పిఓ కోల్పోయాడని, అటు ప్రజాప్రతినిధులు, గిరిజనులు, ఉద్యోగులు అందరి పట్ల పూర్తిగా విశ్వాసం కోల్పోయాడని, సంఘాలు అన్ని రాజకీయ పార్టీలు వ్యతిరేకిస్తున్నాయి. 22 రోజులకు ఉద్యమాలు చేస్తున్నప్పటికీ అధికారులు ఏకపక్షంగా స్పందించకుండా నిర్లక్ష్యంగా ఉండడం సరైనది కాదని, అధికారులు వెంటనే స్పందించి తక్షణమే సరెండర్ చేయాలని, రాబోయే రోజులలో ఉద్యమం తీవ్రతరం చేస్తామని వారు హెచ్చరించారు. ప్రజా సంఘాల వేదిక నాయకులు చిన్నరావు, బత్తిరి నరేష్, కంబిడి లతకుమారి, స్వరూప, అమర్ తదితరులు పాల్గొన్నారు.

## జగనన్న ఆశయాలు నెరవేర్చడంలో ముందు ఉంటాం

### ప్రజాసంకల్పయాత్ర నాలుగేళ్ల సంబరోత్సవాల్లో ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి



పాడేరు, జనవరి9,ప్రభాతవార్త

ప్రజా సమస్యలు తెలుసుకోవడానికి జగనన్న సంకల్పించిన యాత్రలో భాగంగా రూపొందించిన మేనిఫెస్టోను, ఆయన ఆశయాలను అమలు చేసేందుకు తామంతా వారధులమై ముందుంటామని పాడేరు శాసనసభ్యులు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి అన్నారు. వైఎస్ జగన్మోహన్ రెడ్డి నిర్వహించిన సంకల్ప యాత్ర జనవరి 9 ముగింపు రోజు వేడుకలను పాడేరు శాసనసభ్యులు క్యాంపు కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. నాలుగేళ్ల పూర్తయిన సందర్భంగా కేక్ కట్ చేసి అభిమానులకు శుభాకాంక్షలు తెలియజేశారు. శాసనసభ్యులు భాగ్యలక్ష్మి మాట్లాడుతూ దుర్మార్గమైన తెలుగుదేశం పాలనను ఎదుర్కోవడానికి, ప్రజా సమస్యలను తెలుసుకోవడానికి జగన్మోహన్‌రెడ్డి చేపట్టిన ప్రజాసంకల్పయాత్ర ఓ చరిత్రని చెప్పారు. ప్రజా సంకల్పయాత్రలో ప్రజలు జగనన్నకు వివరిం చిన సమస్యలు ఆధారంగా మానిఫెస్టోను రూపొం దించారని నేడు ఆ మేనిఫెస్టోను ఓ భగవ ద్గీతల భావించి అమలు చేస్తున్న వ్యక్తి జగన్మోహన్ రెడ్డిని అన్నారు. ప్రజా సమస్యలను తెలు సుకోవడానికి గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్ర మంలో భాగంగా తామంతా గడపగడపకు వెళ్ళినప్పుడు అనేక సమస్యలు తెలుసుకోగలుగు తున్నామని వాటి పరిష్కారానికి కృషి చేస్తున్నా మని చెప్పారు. ఆంధ్రప్రదేశ్ మెడికల్ కౌన్సిల్ సభ్యులు డా.తమర్బ నర్సింగరావు, పాడేరు వ్యవ సాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కూతంగి సూరిబాబు, జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ సరస్వతి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సీదరి రాంబాబు, సర్పంచ్ లు వనుగు బసవన్న దొర, వంతల రాంబాబు, వంతల సీతమ్మ, ఎంపీటీసీలు లకే రామకృష్ణ పాత్రుడు, కుంతూరు నరసింహమూర్తి, సీనియర్ నాయ కులు, మాజీ ఎంపీపీలు సీదరి మంగ్లన్నదొర, సొనారి రమణమూర్తి, సీనియర్ నాయకులు సిరిగం దశమూర్తి, గబ్బాడ రాజారావు, పలాసి కోటేశ్వరరావు, డిపి రాంబాబు, బి కొండబాబు, టి.ఎం సత్యనారాయణ, మహిళా నాయకులు లకే సత్యవతి, సమిరెడ్డి ఊర్వశి రాణి, కూడా సుశీల పాల్గొన్నారు.

## తిరు వీధుల్లో గోవిందుడు.. హంస వాహనంపై శ్రీవారి దర్శనం



నక్కపల్లి, జనవరి 9 ప్రభాతవార్త

అనకాపల్లి జిల్లా -నక్కపల్లి మండలం ఉపమాక క్షేత్రంలో సోమవారం ఉదయం హంస వాహనంపై స్వామి వారి తిరువీధి సేవ ఘనంగా జరిగింది. ముందుగా ఆలయంలో అర్చకులు స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. తెల్లవారు జామున కొండపై ఉన్న స్వామివారి మూలవిరాట్‌కు అర్చకులు సంకర్షణపల్లి రాజగోపాల కృష్ణమాచార్యులు పంచామృత అభిషేకం చేసి పుష్పాలంకరణ చేశారు. అనంతరం భక్తులను దర్శనాలకు అనుమతించారు. కింద ఆలయంలో క్షేత్రపాలకుడు వేణుగోపాలస్వామికి ఆలయ ప్రధానార్చకులు గొట్టుముక్కల వర ప్రసాదాచార్యులు, పీసపాటి వెంకట శేషాచార్యులు, భాగవతం గోపాల ఆచార్యులు, నల్లాన్ చక్రవర్తులు శ్రీనివాసాచార్యులు నిత్య పూజలు, హెూమాలు చేసి ధూప దీప నైవేద్య, నీరాజన మంత్రపుష్పాలు సమర్పించారు. అనంతరం హంస వాహనంపై అలివేలు మంగా, పద్మావతి సమేత వెంకటేశ్వర స్వామి ఉత్సవమూర్తులను, చిన్న పల్లకిపై గోదాదేవి అమ్మవారి ఉత్సవ మూర్తిని అలంకరించి తిరువీధి సేవ నేత్రపర్వంగా నిర్వహించారు. అనంతరం గోదాదేవి అమ్మవారి సన్నిధిలో తిరుప్పావై లోని ఒరుత్తు మగనాయ్ పిరన్దు ఓరిరవిల్ 25వ పాశుర విన్నపం చేశారు. అనేకమంది భక్తులు స్వామి వారిని దర్శించుకున్నారు. భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు. ఆలయ సిబ్బంది, సందీప్, గురవయ్య, రమణ, నండూరి వెంకట గోపాలాఆచార్యులు రేజేటి సింగరాచార్యులు, సిద్దాబత్తుల కృష్ణ పలు గ్రామాలకు చెందిన భక్తులు పాల్గొన్నారు.

### నీరాట్టోత్సవాలు ప్రారంభం

ధనుర్మాస ఉత్సవాలలో భాగంగా గోదాదేవి అమ్మవారి పుష్ప తోటలో మంగళవారం నుండి ఐదు రోజులు పాటు నీరాట ఉత్సవాలు నిర్వహించడం జరుగుతుందని ఆలయ అర్చకులు చెప్పారు. దీనిలో భాగంగా 14వ తేదీ శనివారం ఉదయం గోదారంగనాధులు కళ్యాణోత్సవం నిర్వహించడం జరుగుతుందని చెప్పారు. అధ్యయన ఉత్సవాలలో భాగంగా సోమవారం రాత్రి ఎనిమిదవ రోజు స్వామి వారి ఉత్సవమూర్తులను ఇత్తడి సప్పరం వాహనంపై అదిష్ఠింప చేసి అధ్యాపక స్వామి నాలాయిర సేవాకాలం చేస్తుండగా గ్రామ తిరువీధి సేవ నిర్వహించారు. అనంతరం ఆలయంలో ప్రత్యేక ప్రసాద నివేదనలు తీర్థగోష్ఠి ప్రసాద వినియోగం నిర్వహించారు.

## సంక్షేమ పథకాలతో కొత్త ఒరవడి

### గడప గడపకు కార్యక్రమంలో పాయకరావుపేట ఎమ్మెల్యే గొల్ల బాబురావు





ఎస్.రాయవరం, జనవరి 9, ప్రభాతవార్త

అభివృద్ధి, సంక్షేమ పథకాలతో రాష్టంలో ఒక కొత్త ఒరవడిని సృష్టించిన ఘనత వైకాపా ప్రభుత్వానిదని పాయకరావుపేట శాసనసభ్యులు గొల్ల బాబురావు అన్నారు. సోమవారం మండలంలోని వాకపాడు గ్రామంలో జరిగిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ ఎన్నికలలో ఇచ్చిన హామీలను నెరవేర్చి అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి ఎన్ని అడ్డంకులు ఎదురైనా వాటిని అమలు చేస్తున్న ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి దేనని ఆయన అన్నారు. నలభై లక్షల నిధులతో నూతన సచివాలయ భవనానికి శం కుస్థాపన చేశారు. గ్రామంలో గల సమస్యలను అడిగి తెలుసుకుని, వాటి పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. పార్టీ సీనియర్ నాయకులు మాతా గురునాధరావు, చేపల రాజు, అమ్మోరియ్య, బాబ్జి, స్థానిక అధికారులు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## పేద కుటుంబానికి స్పందన పౌండేషన్ చేయూత



ఎస్.రాయవరం, జనవరి 9, ప్రభాతవార్త

ఎస్.రాయవరం మండలంలోని గుడివాడ శివారు కొత్తపోలవరం గ్రామానికి చెందిన నమ్మి రమణమ్మ కుటుంబాన్ని ఆదుకునే దిశగా స్పందన చేయూత పౌండేషన్ అండగా నిలిచింది. సోమవారం ఉదయం కొత్త పోలవరం గ్రామంలో మాజీ సర్పంచ్ నల్లపరాజు వెంకటరాజుచే పౌండేషన్ సభ్యులు లబ్ధిదారుల కుటుంబసభ్యులకు అందచేశారు. అతి పేద కుటుంబమైన వారి జీవనోపాధికి తోపుడు బండి, ఇడ్లీ పాత్ర, గ్రైండర్, టీఫ్లాస్క్‌ను అందించారు. డా.పి.అనిల్ వర్మ, పి. అచ్చుత రామరాజు, పి.సూరపరాజు సిహెచ్ సీతారత్నం, ఎస్.లక్ష్మి, సిహెచ్ రూపాదేవి పాల్గొన్నారు.

## ఆడారి ఆనంద్‌కుమార్ కుటుంబాన్ని పరామర్శించిన మాజీ మంత్రి పసుపులేటి



యలమంచిలి, జనవరి 9 ప్రభాతవార్త

విశాఖ డెయిరీ ఉపాధ్యక్షులు ఆడారి ఆనంద్‌కుమార్ సోదరి పిళ్లా రమా కుమారి కుటుంబాలను మాజీ మంత్రి, భీమిలీ నియోజకవర్గపు వైకాపా ఎన్నికల పరిశీలకులు పసుపులేటి బాలరాజు పరామర్శించారు. ఆనంద్‌కుమార్ రమాకుమారిల తండ్రి విశాఖ డెయిరీ చైర్మన్ ఆడారి తులసీరావు కొద్దిరోజులు క్రితం మృతి చెందిన విషయం పాఠకులకు తెలిసిందే. ఈ మేరకు ఈ విషయాన్ని తెలుసుకున్న బాలరాజు యలమంచిలిలోని ఆనంద్, సోదరి రమాకుమారి ఆ ఇంటికి వెళ్లి తులసీరావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్లు అర్పించింది. విశాఖ ఉమ్మడి జిల్లాల రాజకీయ చరిత్రలో తులసీరావుకు ఒక చరిత్ర ఉందని అటువంటి వ్యక్తి పాడిరైతుల సంక్షేమంతో దేశంలోని పేరు పొందారని, ఆయన ఆశీస్సులతో ఎంతో మంది ఉన్నత స్థానాలకు చేరుకున్నారని, అటువంటి వ్యక్తిని ఈ సమాజం ఎన్నటికీ మరచిపోదన్నారు. పాడిరైతుల కుటుంబాలకు దేవుడయ్యారని, ఆయన ఆశయ సాధనకు ప్రతీ పాడిరైతు ముందడుగు వేయాలని బాలరాజు అన్నారు. కుటుంబ సభ్యులకు ధైర్యం చెబుతూ ఎప్పుడు అండగా ఉంటామన్నారు.

## పివి మాధవ్ కుటుంబాన్ని పరామర్శించిన తోట





విశాఖపట్నం, జనవరి 9 ప్రభాతవార్త

ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ పీవీ మాధవ్ కుటుంబాన్ని మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్, బీజేపీ రాష్ట్ర నాయకులు, తోట నగేష్ సోమవారం పరామర్శించారు. ఇటీవల మాధవ్ తండ్రి పివి చల పతిరావు మృతి చెందిన విషయం తెలిసిందే. విశాఖలోని మాధవ్ ఇంటికి వెళ్లి చలపతిరావు చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. తోటనగేష్‌తోపాటు విజయనగరం జిల్లా పరిషత్ చైర్మన్ చిన్నశ్రీను, మాజీ ఎమ్మెల్యే తైనాల విజయ కుమార్ బీజేపీ ఉత్తరాంధ్ర కిసాన్ మోర్చా కన్వీనర్ రవిరాజులు పరామర్శించిన వారిలో ఉన్నారు.

### పసుపులేటి పరామర్శ ....

ఎమ్మెల్సీ పివి మాధవ్ కుటుంబాన్ని మాజీ మంత్రి భీమిలి వైకాపా ఎన్నికల పరిశీలకులు పసుపులేటి బాలరాజు సోమవారం పరామర్శించారు. ఇటీవల మాధవ్ తండ్రి పివి చలపతిరావు మృతి చెందిన విషయం తెలిసిందే. ఈ మేరకు సోమవారం విశాఖలోని మాధవ్ ఇంటికి వెళ్లి పరామర్శించి పివి చలపతిరావు చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. విశాఖ జిల్లా రాజకీయాలకు పివి ఒక మణిపూసలాంటివారని, అటువంటి సేవాభావాలు కలిగిన వ్యక్తి ఆశయాలను ఈ సమాజం కొనసాగిస్తాదన్నారు. ఆయనతోపాటు పలువురు పరామర్శించిన వారిలో ఉన్నారు.

## మత్స్యకారుల సంక్షేమమే వైకాపా ధ్యేయం : ఎమ్మెల్యే గొల్లబాబూరావు



ఎస్.రాయవరం /నక్కపల్లి, జనవరి 9 ప్రభాతవార్త

ప్రతి ఒక్కరూ ఆర్థికంగా ఎదగాలి, ఏ ఒక్కరూ పస్తులుండకుండా మూడుపూటలు కడుపునిండా అన్నం తినాలనే ఏకైక లక్ష్యంతో వైకాపా ప్రభుత్వం మన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఊహించని సంక్షేమ పథకాలతో ప్రతీ ఒక్కరిని ఆదుకుంటున్నారని ఎస్సీ, ఎస్టీ అసెంబ్లీ వెల్ఫేర్ కమిటీ చైర్మన్, శాసనసభ్యులు గొల్ల బాబూరావు అన్నారు. అడ్డురోడ్డులోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద సోమవారం సాయంత్రం జరిగిన కార్యక్రమంలో మండలంలోని ఉద్దండపురం గ్రామానికి చెందిన మత్స్యకారులకు వివిధ గ్రామాలకు వెళ్లి చేపల వ్యాపారం చేసుకునేందుకు సొసైటీ ద్వారా మంజూరైన మోటారు వాహనాలను లబ్ధిదారులకు ఎమ్మెల్యే చేతుల మీదుగా అందజేశారు. ఈ వాహనాల్లో వ్యాపారం చేసి ప్రతీ ఒక్కరూ ఆర్థికంగా ఎదగాలని కోరారు. మాజీ ఎంపీపీ బొల్లం బాబ్జీ, ఎంపిటీసీ బచ్చల రాజు, సర్పంచ్ పొడగట్ల వెంకటేశ్వరరావు, సీనియర్ వైకాపా నాయకులు శీరం నర్సింహమూర్తి, గొర్లబాబూరావు, సింహాచలం దేవస్థానం ప్రత్యే ఆహ్వానితురాలు జనపరెడ్డి, శేషారత్నం, మత్స్య కార నాయకులు మేరుగు కొర్లయ్య, ఎరిపల్లి నగేష్, ముసలయ్య, పిఎసిఎస్ అధ్యక్షులు యల మంచిలి తాతబాబు, వైకాపా నాయకులు నల్లల రామకృష్ణ, విష్ణు ధోని గోపిలు ఉన్నారు.

## విశాఖలో ఏడుగురు సీఐల బదిలీ

7వపేజీ తరువాయి

అక్కడ ఉన్న పి.శోభన్‌బాబును హార్బర్ శాంతి భద్రతలు విభాగానికి, అరిలోవ లా అండ్ ఆర్డర్‌లో ఉన్న టి.ఇమాన్యూయల్ రాజును సిటీ విఆర్‌కు, ఎమ్మార్ పేట లా అండ్ ఆర్డర్‌లో ఉన్న జి.సోమశేఖర్‌ను ఆరిలోవ లా అండ్ ఆర్డర్‌కు ద్వారకా సబ్ డివిజన్ క్రైమ్‌లో ఉన్న బి.రమణమూర్తిని ఎమ్మార్ పేట లా అండ్ ఆర్డర్‌కు బదిలీ చేశారు.

## చోడపల్లి గ్రామాల్లో గడప గడపకు మన ప్రభుత్వం

7వపేజీ తరువాయి

ఆదేశించారు. మోసయ్యపేట గ్రామానికి చెందిన ఈగల రమణ అనే వ్యక్తి భార్య ఇటీవల చనిపోగా ఇద్దరు పిల్లలతో ఆర్థికంగా ఇబ్బందులు పడుతూ కొడుకుల్ని పోషించకుంటున్న రమణకు ఎమ్మెల్యే తన సొంత నిధుల నుంచి 10వేల రూపాయలు సహాయం అందించారు. అదేవిధంగా నేటికి ప్రజా సంకల్ప యాత్రకు నాలుగు సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా చోడపల్లి సచివాలయం నందు రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసి కేక్ కటింగ్ చేయడమైంది ఈ కార్యక్రమంలో అచ్చుతాపురం రాంబిల్లి మునగపాక ఎలమంచిలి మండలా ప్రజాప్రతినిధులు, నాయకులు, ప్రభుత్వ అధికారులు, కార్యకర్తలు, సచివాలయం సిబ్బంది, గ్రామ వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఆరిలోవ సీఐ ఇమ్మాన్యుయేల్‌రాజు బదిలీ

**ఆరిలోవ, జనవరి 9, ప్రభాతవార్త**

ఆరిలోవ సీఐ ఇమ్మాన్యుయేల్‌రాజు బదిలీ అయ్యారు. ఆరిలోవలో గత రెండున్నర ఏళ్ళగా పనిచేస్తున్న ఈయనను వి.ఆర్‌కు బదిలీ అయినట్లు నగర పోలీసు కమిషనర్ సి.హెచ్ శ్రీకాంత్ సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఆయన స్థానంలో ఎమ్మార్ పేట లా అండ్ ఆర్డర్‌లో విధులు నిర్వహిస్తున్న జి.సోమశేఖర్‌ను ఆరిలోవ సీఐగా నియామకం అయ్యారు.

## అంబేడ్కర్ ఆలోచనా ఫౌండేషన్ 2023-24 క్యాలెండర్ ఆవిష్కరణ

**జగదాంబ, జనవరి 9, ప్రభాతవార్త**

అంబేడ్కర్ ఆలోచనా (అ.ఆ.ఫౌండేషన్) ఫౌండేషన్ 2023-2024 నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం సోమవారం జిల్లా కోర్టు ఎదురుగా గల బిఎకె చాంబర్స్‌లో అ.ఆ ఫౌండేషన్ రాష్ట్ర కన్వీనర్ బైపా అరుణ్‌కుమార్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా క్యాలెండర్‌ను ఆవిష్కరించిన అనంతరం ఆయన మాట్లాడుతూ అంబేడ్కర్ ఆలోచనా ఫౌండేషన్ సభ్యులందరికి 2023 సంవత్సరం అంతా మేలు జరగాలని, అందరు కుటుంబాలు సుఖ సంతోషాలతో ఉండాలని కోరుతు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అ.ఆ ఫౌండేషన్ సభ్యులు,న్యాయవాదులు వి.చిన్నారావు, తిరుగుపల్లి బోసుబాబు,కదిరి రాము,ఎం.ఎస్.మాధవ్,నాగకుమారి, దేవుపల్లి రీనా కుమారి,జి.నిర్మల, కుంచే మధు తదితరులు పాల్గొన్నారు.

## హైవేపై ప్రమాదాల నివారణకు చర్యలు

**కశింకోట జనవరి 9,ప్రభాతవార్త**

హైవే రోడ్డుపై ప్రమాదాలు జరగకుండా పోలీస్ సిబ్బంది కశింకోట మండల పరిధిలో హైవే డివైడర్‌కు అనుసంధానం చేయబడిన అక్కడక్కడ రోడ్డు దాటుటకు అక్రమంగా తొలగించబడిన రైలింగ్ (గ్రిల్స్)న తిరిగి హైవే అథారిటీ సిబ్బందితో అనకాపల్లి రూరల్ సర్కిల్ సిఐ ఎ.రవికుమార్, కశింకోట ఎస్ ఐ ఎ.ఆదినారాయణ రెడ్డి కలిసి రోడ్డు ప్రమాదాల నివారణ నిమిత్తం వేయించారు. ఇకపై వీటిని ఎవరైనా తొలగించినట్లయితే ప్రివెన్షన్ ఆఫ్ పబ్లిక్ ప్రాపర్టీ డ్యామేజ్ యాక్ట్ ప్రకారం జట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## కాలువలు నిర్మించి సమస్యలు పరిష్కరించండి

**జగదాంబ, జనవరి 9, ప్రభాతవార్త**

కంచరపాలెం ఎల్లబిల్లివారి వీధి బౌద్ధాలయం వెనుక ఉన్న కాలువ నిత్యం చెత్తతో నిండిపోయి మురుగుకారణంగా దుర్గంధం వెదజల్లుతుంది. అంతేకాకుండా సమీప వీధుల్లో కూడా ఇదే పరిస్థితినెలకొంది. ఈ మురుగు కారణంగా దోమలు, ఈగలు వాలడం, కరవడంతో ప్రజలు రోగాలబారిన పడుతున్నారు. స్థానిక కార్పొరేటర్,జివిఎంసి అధికారులు ఈ విషయమై దృష్టిసారించి వెంటనే చర్యలు చేపట్టి ఈ ప్రాంతంలో కాలువలు నిర్మించి సమస్యలు పరిష్కరించాలని స్థానికులు కోరుతున్నారు.

## కృష్ణా కాలేజీలో జాతీయ యువజన దినోత్సవం వేడుకలు



**విశాఖపట్నం, జనవరి 9, ప్రభాతవార్త**

కృష్ణా ప్రభుత్వ డిగ్రీ కళాశాల జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో జాతీయ యువజన దినోత్సవం వేడుకలు స్థానిక డాక్టర్ విఎస్ కృష్ణ ప్రభుత్వ డిగ్రీ పీజీ కళాశాల జాతీయ సేవా పథకం, యువజన శాఖ సంయుక్తంగా జాతీయ యువజన దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని కళాశాల ప్రిన్సిపాల్ డా.ఐవిజయ బాబు, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ పి జయ ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రామకృష్ణ మిషన్ నిర్వాహకులు స్వామి దివ్యబోధనానంద, సెట్విస్ యవజన శాఖ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ నాగేశ్వరరావు కళాశాలకు విచ్చేశారు కళాశాల ప్రిన్సిపల్ విజయబాబు మాట్లాడుతూ స్వామి వివేకానందస్వామి వారి ప్రసంగాలను గూర్చి భారతదేశంలో యువతకు స్వామి విద్యార్థులు దేశభక్తి, దిశా నిర్దేశము కలిగి ఉండాలని మానవత్వంతో సమాజానికి ఉపయోగపడే విధంగా అభివృద్ధి చెందాలని సూచించారు. ఈ సందర్భంగా జాతీయ సేవా పథకం అధికారులు డా.రత్నభారతి, డా.పోలా ఉమామహేశ్వరరావు, డా.వి సుధీర్ ప్రసంగించారు. అనంతరం విద్యార్థినీ విద్యార్థులకు వక్తృవం వ్యాసరచన, క్విజ్, జానపద నృత్యం పోటీలలో ప్రథమ, ద్వితీయ తృతీయ స్థానాలను సాధించిన విద్యార్థులకు వ్యాయామ విభాగాధిపతి డా.వి సంధ్యారాణి, ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ వాలీబాల్ కోకో వంటి క్రీడలపోటీలలో గెలుపొందినవిద్యార్థులకు బహుమతులు, సర్టిఫికెట్లులు, సెట్విజ్ సంస్థ వారు సమకూర్చారు ఈ కార్యక్రమంలో డా.సిహెచ్ విష్ణుమూర్తి, డా. పిఆర్ వాణి, డా.జి రాజకుమార్, డా.యన్ శారద, డా.సిహెచ్ యస్ అనురాధ, డా. విసూర్యనారాయణ, అధ్యాపకులు, అనేక సంఖ్యలో విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## 'సైకో' పాలన పోవాలి.. 'సైకిల్' పాలన రావాలి

### 'బాబు'వైపే ప్రజల మొగ్గు - మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి

**కొయ్యూరు, జనవరి 9, ప్రభాతవార్త**



రాష్ట్రంలో అరాచకాలు అక్రమాలు, అవినీతితో పాటు కక్షపూరితపాలనకు తెరతీసిన సైకో పాలనపోవాలని, అభివృద్ధిని, సంక్షేమాన్ని సమపాళ్లలో అందించే సైకిల్ పాలన రావాలని ప్రజలు కోరుకుంటున్నారని మాజీ ఎమ్మెల్యే, పాడేరు నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి గిడ్డి ఈశ్వరి అన్నారు. సోమవారం మండలంలోని రావణాపల్లి, కొండగోకిరి, రత్నంపేట పంచాయితీల్లో టిడిపి నేతలు ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం నిర్వహించారు. దీనికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న గిడ్డిఈశ్వరి మాట్లాడుతూ పెన్షన్లను పెంచుకుంటూ పోతానని ఎన్నికల్లోచెప్పిన జగన్ అటుపై అధికారంలోనికి వచ్చాక లేనిపోని సాకులు చూపిస్తూ తుంచుకుంటూ పోతున్నారని దుయ్యబట్టారు. నిత్యావసరసరుకుల ధరలు సామాన్యుడికి అందనంత ఎత్తులో ఉన్నాయన్నారు. డీజిల్,పెట్రోలు, గ్యాస్ ధరలను, బస్సు, విద్యుత్ ఛార్జీలను విపరీతంగా పెంచి సామాన్యుడి నడ్డివిరిచారన్నారు. రాష్ట్రంలో ఎక్కడా అభివృద్ధిజాడలేదని, ఒక్క పక్కాఇల్లు కట్టిన పాపాన పోలేదని దుయ్యబట్టారు. నూటికి పదిమందికి సంక్షేమంపేరుతో డబ్బులువేస్తూ మిగతా తొంబైమందిపై భారం మోపుతున్నారన్నారు. ఇటువంటి ప్రభుత్వాన్ని గద్దెదించేందుకు ప్రజలు ఎదురుచూస్తున్నారన్నారు. కార్యక్రమంలో టిడిపినేతల చల్లంగి లక్ష్మణరావు, పార్టీ పరిశీలకులు నారాయణరావు, మండల పార్టీనేతలు గొలిసింగి సత్యనారాయణ, తోటదొరబాబు, కొర్రు రామమూర్తి, ఉల్లివెంకటేశ్వర్లు, లేగుల పుష్పలత, పనసలరాము, ఏలూరిరత్నం, బోనంగి సత్యవతి, కాకూరికుమారి, పొత్తూరుదేవుడు, సాంబమూర్తి, కోనసత్తిబాబు, పల్లాలఅబ్బాయిరెడ్డి, సుమర్ల సాంబశివరావు, సాలెబు సన్యాసిరావు, కిలెడాలరాజు తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబు సూచనతోనే గిడ్డి ఈశ్వరికి మద్దతు

### టిడిపి వర్గవిభేదాల నేపథ్యంలో 'చల్లంగి' హాట్‌స్పీచ్



**కొయ్యూరు, జనవరి 9, ప్రభాతవార్త**

పాడేరు నియోజకవర్గ టిడిపిలో వర్గవిభేదాలు రాజ్యమేలుతున్న నేపథ్యంలో పార్టీసీనియర్‌నేత చల్లంగిలక్ష్మణరావు చేసిన హాట్‌స్పీచ్ ఆసక్తిని రేకెత్తిస్తుంది. సోమవారం మండలంలోని రావణాపల్లి, కొండగోకిరి, రత్నంపేట పంచాయితీల్లో టిడిపి నిర్వహించిన ఇదేంఖర్మ మనరాష్ట్రానికి కార్యక్రమంలో పాల్గొన్న చల్లంగి లక్ష్మణరావు కొండగోకిరిలో నిర్వహించిన సమావేశంలో పార్టీపరిశీలకులు నారాయణరావు సమక్షంలో మాట్లాడుతూ పాడేరు నియోజకవర్గంలో గిడ్డిఈశ్వరికి మద్దతుగా నిలవాలని తనకు స్వయంగా పార్టీఅధినేత, మాజీసిఎం చంద్రబాబు సూచించినట్టు తెలిపారు. ఇటీవల పాడేరునియోజకవర్గంలో పార్టీవిభేదాలు తారాస్థాయికి చేరి కొంతమంది సీనియర్లు గిడ్డిఈశ్వరికి వ్యతిరేకంగా వేరుకుంపటిపెట్టి పార్టీకార్యక్రమాలు కూడా వేరుగా నిర్వహిస్తున్న తరుణంలో రానున్న సార్వత్రిక ఎన్నికల్లో పార్టీటికెట్ ఎవరికో తెలియని అయోమయపరిస్తితి ఏర్పడింది. ఇటువంటి సమయంలో సీనియర్ నేత చల్లంగి లక్ష్మణరావు చేసిన ప్రసంగం టిడిపి వర్గాల్లోనేకాక, అన్ని రాజకీయ పార్టీల్లో ఆసక్తిని రేకెత్తించినట్టయింది.

## మరపురాని రోజులు.. ప్రజాసంకల్ప యాత్రకు నాలుగేళ్లు

### సంబరాలు జరుపుకున్న మండల వైసిపిశ్రేణులు

**కొయ్యూరు, జనవరి 9, ప్రభాతవార్త**



ప్రజాసమస్యలను నేరుగా తెలుసుకునేందుకై ఇడుపులపాయ నుంచి ఇచ్ఛాపురం వరకు వైఎస్‌జగన్ ప్రజాసంకల్పయాత్ర చేపట్టి నాలుగేళ్లు పూర్తయిందని, అవన్నీ మరపురాన్ని రోజులంటూ మండలవైసిపిశ్రేణులు సంబరాలు జరుపుకున్నారు. పాడేరు ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి ఆదేశాలతో సోమవారం మండలకేంద్రంలో ఎంపిపి బడుగు రమేష్ నేతృత్వంలో మండల వైసిపి అధ్యక్షుడు జల్లిబాబులు అధ్యక్షతన నిర్వహించిన సంబరాల్లో వైఎస్‌చిత్రపటం ఎదుట కేక్ కట్‌చేసి స్వీట్లు పంచుకున్నారు. జైజగన్, జైజగన్ అంటూ పెద్దఎత్తున నినాదాలుచేస్తూ కేరింతలు కొట్టారు. వైఎస్‌జగన్ పాలన రాష్ట్రచరిత్రలో ఓ సువర్ణ ధ్యాయంలా మిగిలిపోతుందని అభిప్రాయపడ్డారు. కార్యక్రమంలో చింతపల్లి ఎఎంసి ఛైర్మన్ రాజులమ్మ, వైస్‌ఎంపిపి అంబటి నూకాలమ్మ, సీనియర్‌నేత గాడి సత్యనారాయణ, సర్పంచ్‌లఫోరం అధ్యక్షుడు ముసిలినాయుడు, బకులూరు సర్పంచ్ పొట్టిక శ్రీను, పాటిశేఖర్, గంగాధర్, పెయ్యలదేముడు, పలువురు సీనియర్ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బయ్యవరంలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం



**యలమంచిలి, జనవరి 9 ప్రభాతవార్త**

యలమంచిలి నియోజకవర్గ యలమంచిలి మండలంలో సోమవారం పిఎన్ఆర్ పేట, బయ్యవరం గ్రామాలలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో భాగంగా రచ్చబండ కార్యక్రమం నిర్వ హించారు. మాజీ వైస్ ఎంపీపీ గొన్నబతుల నాగేశ్వరరావు (శేషు), మాజీ సర్పంచ్ జి.శ్రీనివాసరావు అధ్యక్షతన ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నియోజక వర్గ ఇన్‌చార్జ్ ప్రగడ నాగేశ్వరరావు విచ్చేసి ప్రజల సమస్యలు తెలుసుకున్నారు. ఈ సైకో జగన్మోహన్ రెడ్డి బ్రిటిష్ పరిపాలనటి జీవో నెంబర్ వన్ తీసుకొచ్చి ఇప్పుడు అమలు చేయడం దుర్మార్గమైన చర్య అని నియోజకవర్గ ఇన్‌చార్జ్ ప్రగడ నాగేశ్వరరావు అన్నారు. ప్రజలలో చంద్ర బాబు నాయుడుకి వస్తున్న ఆదరణ చూసి ఈ జీవోని తెచ్చారని అనకాపల్లి జిల్లా తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు కొలుకులూరి విజయబాబు అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు ఇత్తంశెట్టి రాజు, యూనిట్ ఇన్‌చార్జ్ ఊడి రామకృష్ణ, మాజీ పాల సొసైటీ అధ్యక్షులు మొగ్గ బాబురావు, సుంకర కొండబాబు (ఉప సర్పంచ్), గంజి రాము, రావి శ్రీనివాసరావు, ఎడ్ల చిన్నబాబు, గంజి శంకర్రావు, మోటూరు ఈశ్వరరావు, కంబల శ్రీనివాసరావు (ములకలపల్లి తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు), దేవరపల్లి రామస్వామి, అప్పన్న శేషు కుమార్ (యూనిట్ ఇన్‌చార్జ్) తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కృష్ణా ఐవిఎఫ్ సెంటర్‌ను సందర్శించిన నోడల్ అధికారి

**పీఎం పాలెం, జనవరి 9 ప్రభాతవార్త**



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం, వైద్య ఆరోగ్య శాఖ అదనపు సంచాలకులు రాష్ట్ర పిసిపిఎన్‌డిటి నోడల్ అధికారి, డా.అనిల్ కుమార్, విశాఖపట్నం నగరంలో జిల్లా పరిషత్ ప్రాంతంలో గల కృష్ణ ఐవిఎఫ్ సెంటర్, విజయమెడికల్ సెంటర్ (స్కాన్ సెంటర్) ఆకస్మికంగా సందర్శించి రికార్డులను పరిశీలించి, ఐవిఎఫ్ కేంద్రంలో గల అనువైన పరికరాలు గలవో లేవో అని, డాక్టర్స్ విద్యార్హతలు, సిబ్బంది విద్యార్హతలు పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. విజయ మెడికల్ సెంటర్ యొక్క స్కాన్స్, కలర్ డాప్లర్, ఎం.ఆర్.ఐ స్కాన్‌లను పరిశీలించి రెడియోలజిస్టులతో సంభాషించి, స్కాన్ చేసే గదులలో లింగ నిర్ధారణ చట్టరీత్యా నేరం అని తెలిపే బోర్డులు పెద్దవిగా పెట్టాలన్నారు. ఈ సందర్భనలో విశాఖపట్నం జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.పి.జగదీశ్వరరావు, డెమో సిబ్బంది పాల్గొన్నారు.



## సెల్‌ఫోన్ దొంగలను పట్టుకున్న పోలీసులు

**ఎస్.రాయవరం, జనవరి 9, ప్రభాతవార్త**

మండలంలోని వ్యాపార కేంద్రమైన అడ్డురోడ్డులో ఇద్దరు సెల్ ఫోన్ దొంగలను పట్టుకున్నట్లు స్థానిక ఎస్ఐ ప్రసాదరావు తెలిపారు. విజయనగరం జిల్లాకు కొత్తవలస గ్రామానికి చెందిన ఆవులు చక్రవర్తి(25), గంటా ఏలేసు(27)లు ద్విచక్ర వాహనంపై నుండి పడిపోయినట్టు నటించి సహాయం చేసేవారి నుండి సెల్ ఫోన్లు చోరీ చేస్తారని ఆదివారం సాయంత్రం చోరికి ప్రయత్నిస్తు అడ్డురోడ్డులో పట్టుబడ్డారని వీరిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

## ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి ప్రత్యేక చొరవతోనే..

### రూ.2.20 కోట్లతో నిర్మాణం చేపట్టనున్న కోడి మామిడి వంతెనకు శంకుస్థాపన

### -శిలాఫలకం ఆవిష్కరించిన ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి, ఐటీడీఏ పీవో గోపాలకృష్ణ

**జి.మాడుగుల, జనవరి 9 ప్రభాతవార్త**



జి.మాడుగుల మండలం బోయితిలి గ్రామ సచివాలయం పరిధిలోని కిలంకోట పంచాయితీ కోడుమామిడి వంతెన నిర్మాణానికి ఐటిడిఏ పీవో రోణంకి గోపాలకృష్ణ, పాడేరు శాసనసభ్యులు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి సోమవారం శంకుస్థాపన చేశారు. రూ.2.20 కోట్లతో నిర్మాణం చేపట్టనున్న ఈ వంతెన నిర్మాణానికి శాసనసభ్యులు, పిఓ శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వంతెన నిర్మాణం జరిగే ప్రాంతాన్ని పరిశీలించారు. శాసనసభ్యులు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి మాట్లాడుతూ చిరకాల వాంఛైన కోడిమామిడి వంతున నిర్మాణం త్వరలో సహకారం కాబోతోందని చెబుతూ ఇంతటి అద్భుత కార్యక్రమానికి తనను ఆహ్వానించినందుకు పిఓకి గ్రామ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. తాను గతంలో బొయితిలి ట్రైబల్ వెల్ఫేర్ స్కూల్ వరకు వచ్చానే తప్ప ఈ గ్రామానికి రాలేదని తొలిసారిగా వంతెన నిర్మాణం శంకుస్థాపనకే వచ్చానని చెప్పారు. మన నియోజకవర్గ పరిధిలోని ఎక్కడెక్కడ రహదారులు, వంతెనలు అవసరం ఉన్నాయో వాటి జాబితాను ఇదివరకే ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని అవన్నీ దశలవారీగా పూర్తి చేసేందుకు జగన్మోహన్ రెడ్డి సానుకూలత వ్యక్తం చేశారని చెప్పారు. గిరిజన గ్రామాల్లో ప్రతి గ్రామాన్ని అనుసంధానం చేస్తూ రహదారి నిర్మాణానికి మిషన్ కనెక్ట్ పాడేరు ప్రోగ్రాంని రూపొందించడం జరిగిందని చెప్పారు. ఉమ్మడి విశాఖ జిల్లా కలెక్టర్ మల్లికార్జున ఆధ్వర్యంలో ఎక్కడా లేని విధంగా పాడేరు ఐటిడిఎలో మాత్రమే ప్రత్యేకంగా ప్రతి గ్రామానికి ప్రత్యేకమైన విలేజ్ ప్రొఫైల్ తయారు చేసి అక్కడ చేయాల్సినటువంటి అభివృద్ధి కార్యక్రమాలపై ప్రత్యేక నివేదికను తయారు చేసినటువంటి పరిస్థితులు ఉన్నాయని చెప్పారు. మిషన్ కనెక్ట్ పాడేరు ప్రాజెక్టులో భాగంగా మూడేళ్లలో ఈ ప్రతి గ్రామానికి రహదారి నిర్మించాలని లక్ష్యాలను నిర్దేశించుకున్నట్లుగా చెప్పారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి గిరిజనుల పక్షపాతిగా ప్రతి గిరిజన మారుమూల గ్రామానికి కూడా రహ దారి వంటి మౌళిక సదుపాయాల కల్పన చేయాలనే ప్రథమ లక్ష్యాన్ని నెరవేరుస్తున్నారని చెప్పారు. ఐటిడిఏ పీవో రోణంకి గోపాల కృష్ణ మాట్లాడుతూ ఇక్కడ వంతెన నిర్మాణం చేపట్టాలని పాడేరు శాసనసభ్యులు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి జెడ్పిటిసి డా.మత్స్యరాస వెంకటలక్ష్మి ఎస్టీ కమిషన్ సభ్యులు విశ్వేశ్వర రాజు తనకు పదే పదే విన్నవించారని చెప్పారు. ఈ వంతెన నిర్మాణానికి శాసనసభ్యులు భాగ్యలక్ష్మి ప్రత్యేక చొరవ తీసుకున్నారని ప్రభుత్వంతో పదేపదే మాట్లాడి ఈ బ్రిడ్జి నిర్మాణానికి కృషి చేశారని అన్నారు. సర్పంచ్ ముఠారి ముత్యాలమ్మ, ఎంపిటిసి అప్పల రాజు, ఆంధ్రప్రదేశ్ మెడికల్ కౌన్సిల్ సభ్యులు డా.తమర్బ నర్సింగరావు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు, జి.మాడుగుల జెడ్పిటిసి డా.మత్స్యరాస వెంకటలక్ష్మి, ఎస్టీ కమీషన్ సభ్యులు విశ్వేశ్వర రాజు, జీకే వీధి జెడ్పిటిసి శివరత్నం, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మత్స్యకొండ నాయుడు, సర్పంచులు, ఎంపిటీసీలు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## విశాఖ సిటీ పోలీస్ స్పందనకు 40 ఫిర్యాదులు

**(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)**

విశాఖ నగర పోలీస్ కమిషనర్ సిహెచ్ శ్రీకాంత్ ఆదేశాల మేరకు స్పందన కార్యక్రమాన్ని ఆడ్మిన్ ఏడిసిపి ఏమార్కే రాజు సోమవారం విశాఖ సిటీ పోలీస్ కాన్ఫరెన్స్ హాల్లో నిర్వహించారు. అన్నీ పోలీస్ స్టేషన్లలో జరిగిన స్పందన కార్యక్రమాలను సీపీ సీహెచ్ శ్రీకాంత్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పర్యవేక్షించారు. అందులో భాగంగా ఆడ్మిన్ ఏడిసిపి ఏమార్కే రాజు స్వయంగా స్పందన పిటిషనర్లతో మాట్లాడి ఫిర్యాదులను పరిశీలించారు. తక్షణమే వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సంబం ధిత అధికారులతో మాట్లాడి సమస్యలకు సంబంధించి, చట్టపరంగా తగిన చర్యలు తీసుకోవా లని ఆదేశించారు. స్పందనలో ప్రజలు కుటుంబ కలహాలు, భూ వివాదాలు, భార్య భర్తల గొడ వలు, మోసానికి సంబంధించినవి, సివిల్ కేసుల విషయంకు సంబంధించిన 40 ఫిర్యాదులను అందజేశారు.

## గంజాయి రవాణాపై టాస్క్ ఫోర్స్ నిఘా

### -నిందితుడు అరెస్ట్.. 20 కేజీల గంజాయి స్వాధీనం

**(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)**

విశాఖ నగర పోలీస్ కమిషనర్ సిహెచ్ శ్రీకాంత్, స్పెషల్ బ్రాంచ్ ఎడిసిపి గంగాధర్ ఆదేశాలతో టాస్క్ ఫోర్స్ ఎసిపి త్రినాథ్‌రావు సూచనలు మేరకు ఫోర్త్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధి, రైల్వే స్టేషన్, సులబ్ కాంప్లెక్స్, ఆటో పార్కింగ్ ఏరియాలో టాస్క్ ఫోర్స్ పోలీసులు గంజాయి రవాణాపై నిఘా వేసి దాడి చేశారు. ఈ మేరకు ఛత్తీస్ ఘడ్‌కు చెందిన మహ్మద్ యాసిన్ (38)ను అదుపు లోకి తీసుకుని అతని వద్ద నుంచి 20 కేజీల గంజాయి, సెల్ ఫోన్‌ను స్వాధీనం చేసుకుని తదు పరి చర్య నిమిత్తం ఫోర్త్ టౌన్ పోలీసులకు అప్పగించారు.

## పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన డిఐజి

జి.మాడుగుల, జనవరి 9 ప్రభాతవార్త

జి.మాడుగుల సర్కిల్ పోలీస్ స్టేషన్‌ను సోమవారం డిఐజి హరికృష్ణ తనిఖీ నిర్వహించారు. పోలీస్ స్టేషన్ భద్రతను స్వయంగా పరిశీలించి, వివరాలు వాకబు చేశారు. పోలీస్ స్టేషన్‌లో కేసులు, రికార్డులు ఆయన తనిఖీ చేశారు. ఇక్కడ పోలీస్ సిబ్బంది పరితీరును సమీక్షించారు. ఆయన వెంట ఎఎస్సార్ జిల్లా ఎస్పీ సతీష్ కుమార్, ఎఎస్పీ శివప్రతాప్ కిశోర్ ఉన్నారు. ఈ కార్యక్రమంలో సిఐ సత్యనారాయణ, ఎస్ఐ శ్రీనివాస్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



**విశాఖలోని మెగాస్టార్, మాజీ కేంద్ర మంత్రి చిరంజీవిని మర్యాదపూర్వకంగా కలిసిన ఉత్తరాంధ్ర మెగా ఫ్యామిలీ యువత నాయకులు లంకా శ్రీనివాసరావులు ఉన్న దృశ్యం (ప్రభాతవార్త, నక్కపల్లి)**

## ప్రజలకు అందుబాటులో సేవలు : ఎమ్మెల్యే గొల్ల బాబురావు

### అభివృద్ధి పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే బాబురావు





**నక్కపల్లి, జనవరి 9ప్రభాతవార్త**

వైఎస్సార్ ప్రభుత్వం ప్రజలకు అన్ని సేవలు అందుబాటులో తీసుకురావాలి అనే ఉద్దేశంతో సచివాల వ్యవస్థను తీసుకురావడం జరిగిందని పాయకరావుపేట శాసన సభ్యులు గొల్ల బాబూరావు అన్నారు. మండలంలోని దోసలపాడు గ్రామంలో సుమారు యాభై లక్షలతో నిర్మించిన నూతన సచివాలయ భవనం రైతు భరోసా భవనం లను సోమవారం ఆయన చేతుల మీదుగా ప్రారంభించారు. గ్రామానికి వచ్చిన ఆయనకు వైకాపా నాయకులు పక్కుర్తి రమణ, గండేపల్లి ప్రకాష్ రావు, శ్రీను, కర్రీ చిన్నబ్బాయి లతోపాటు పలువురు నాయకులు స్వాగతం పలికారు. సచివాలయ భవనం వివరాలను ఎండిఓ కందుకూరు సీతారామరాజు, ఈవో పి ఆర్ డి వెంకట్ నారాయణ తదితరులు ఎమ్మెల్యే బాబురావుకు వివరించగా, వ్యవసాయ అధికారి ఉమామహేశ్వరరావు రైతు భరోసా కేంద్రం వివరాలను తెలియజేశారు. సచివాలయ వ్యవస్థ చాలా కీలకమైనదని, మండల కేంద్రాల చుట్టూ ప్రజల తిరగకుండా గుమ్మం వద్దకే పరిపాలన తీసుకొచ్చిన ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అని అన్నారు. రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ వీసం రామకృష్ణ, ఎంపీపీ ఏనుగుపల్లి రత్నం, జడ్పిటిసి గోసలకాసులమ్మ, సింహాచల దేవస్థానం ప్రత్యేక ఆహ్వానితురాలు జనపరెడ్డి శేషారత్నం, మాజీ ఎంపీపీ బలం బాబ్జి, పిఏసిఎస్ అధ్యక్షులు యల మంచిలి తాతబాబు, మండల పరిషత ఉపాధ్యక్షులు నానాజీ, వేలగా ఈశ్వరరావు, వైకాపా నాయకులు సీరం నరసింహమూర్తి, లోడగల చందర్రావు, పొడగట్ల పాపారావు, గొర్ల బాబురావు, గంటా తిరుపతి రావు, కరణం ఈశ్వరరావు, నల్లల రామకృష్ణ, ఎంపిటీసీ బచ్చల రాజు తదితరులు ఉన్నారు.

## అభివృద్ధి పనులు పరిశీలన



**నక్కపల్లి, జనవరి 2 ప్రభాతవార్త**

మండలంలోని దోసలపాడులో నిర్మించిన చెత్త సంపద కేంద్రాన్ని ఎండిఓ దెందుకూరు సీతారామ రాజు, ఈవోపీఆర్డి వెంకట్ నారాయణలు కలిసి పరిశీలించారు. సోమవారం దాసులపాడు గ్రామాన్ని సందర్శించిన వారు పారిశుద్ధి విషయంలో తగు చర్యలు తీసుకోవాలని కార్యదర్శి సూచించారు. కార్యదర్శి అప్పలరాజు ఉన్నారు.

## జి.మాడుగుల మండలంలో పర్యటించిన జనసేన పార్టీ రాష్ట్ర నాయకులు



**జి.మాడుగుల, జనవరి 9 ప్రభాతవార్త**

అల్లూరిసీతారామరాజు జిల్లా జి.మాడుగుల మండలం కర్ణిక లంక, కొక్కిర పల్లి గ్రామాలను పర్యటించిన జనసేన పార్టీ రాష్ట్ర నాయకులు తాటం శెట్టి నాగేంద్ర, పాడేరు అరకు పార్లమెంట్ ఇన్‌చార్జ్ డా.వంపురు గంగులయ్య ముందుగా కర్ణిక లంక చేరుకున్న జనసేనపార్టీ నాయకులు, మండల నాయకులు మసాడి భీమన్న, ఉపాధ్యక్షులు సాగేని ఈశ్వరరావు, గౌరవ అధ్యక్షులు టివి రమణ అక్కడ గ్రామస్తులు కలిసి జనసేన జెండా ఆవిష్కరణ చేసి అనంతరం గ్రామస్తులతో గిరిజన ప్రజలనుద్దేశించి తాటం శెట్టి నాగే ంద్ర మాట్లాడారు. రాష్ట్రంలో నెలకొన్న అనిశ్చిత పరిస్థితులు నలుగురుకి పెన్షన్ కల్పించి 10 మందికి రక రకాల కారణాలు చెప్పి పెన్షన్లు, రేషన్ కార్డ్ తొలగించడం విడ్డురంగా ఉందని అలాగే మన నాయకుడు పవన్ కల్యాణ్ అభివృద్ధి కోసం అడిగితే వాళ్ళు వ్యక్తిగత దూషణలు చేస్తూ కలయాపన చేస్తున్నారని ఇది ఏ రకమైన రాజకీయాలో మీ లాంటి యువత ఆలోచించాలని రాష్ట్రంలో అరాచక రాజకీయాలకు ప్రత్యామ్నాయ శక్తి కేవలం జనసేనపార్టీతోనే సాధ్యమని మార్పు కోసం విద్యావంతులైన యువత ప్రజలను చైతన్య పరిచే విదంగా పని చేయాలని తెలిపారు. పాడేరు, అరకు పార్లమెంట్ ఇన్‌చార్జ్ డా.వంపూరు గంగులయ్య మాట్లాడారు.

## జీఓ నెంబర్ 1 రద్దు చేయాలి

### అంగన్వాడీలకు కనీస వేతనం 26 వేలు చెల్లించాలి

**జి.మాడుగుల, జనవరి 9 ప్రభాతవార్త**



ప్రశ్నించే గొంతుల్ని అణచి వేసేందుకే జీవో నెంబర్ వన్ ఈ రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిందని సిఐటియు అల్లూరి జిల్లా అధ్యక్షులు బోనంగి చిన్నయ్య పడాల్ ఆరోపించారు. సోమవారం జిమాడుగుల మండలం అంగన్వాడి కార్యకర్తల సమావేశంలో మాట్లాడిన ఆయన మండలాల్లో జరిగే సభలు సమావేశాలకి పోలీస్ పర్మిషన్ తీసుకుని చేస్తున్నామని కొత్తగా పర్మిషన్ తీసుకొని చేయాలని ఈ రాష్ట్ర ప్రభుత్వం జీవో నెంబర్ వన్ తీసుకు రావడానికి ప్రజల నుండి వ్యక్తమవుతున్న వ్యతిరేకతే నిదర్శనమని ప్రభుత్వం భయపడే ఉద్యమాలు పోరాటాలను ఉక్కు పాదంతోఅణాచి చేసేందుకు ఈ జీవో దోహదపడుతుందని ప్రజల ఉద్యమంతోనే తిప్పికొడతామని అన్నారు. ప్రశ్నించే ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని కోరారు. అంగన్వాడీల సమస్యల పైన 9 అంశాలతో కూడిన వినతి పత్రాన్ని ఐసిడిఎస్ పిఓకు అందజేశారు. ఈ నెల 10న సమస్యల పరిష్కారం కోసం మండల కేంద్రంలో ర్యాలీలు, 24, 25న ఐసిడిఎస్ ప్రాజెక్ట్ ముందు సామూహిక నిరాహార దీక్షలు, ఫిబ్రవరి 6న పిడిఎఫ్ ముట్టడి చేయనున్నట్లు చెప్పారు, గత సంవత్సరం విధుల్లో చేరిన అంగన్వాడీ కార్యకర్తలు హెల్పర్ మిని కార్యకర్తలకు 9 నెలల బకాయి జీతాలు వెంటనే చెల్లించేల చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి జె. దీనబంధు, ధర్మన్న పడాల్, ప్రాజెక్టు అధ్యక్షులు ఎం.వెంకటలక్ష్మి, రత్నకుమారి, మండల తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు వంతల కొండల రావు అధ్యక్షత వహించిన సమావేశంలో జి.కొండబాబు వంతల సర్పంచ్ సూపర్ ఎంపీపీ వి.కృష్ణ మూర్తి కె.ఈశ్వరావు ఎంపిటీసీ జి మడుగు సెగ్మెంట్ 2 కిడారి బీంబాబు మాజీ సర్పంచ్ మాజీ ఎంపిటీసీ సింహాచలం గెమ్మెలి పార్టీ పంచాయితీ అధ్యక్షులు మాతే లక్ష్మయ్య మాజీ సర్పంచ్ పి.భాస్కర్ మండల సంస్కృతి విభాగం అధ్యక్షులు సమిరెడ్డి నాగబాయి పాల్గొన్నారు.

## సంక్రాంతి ప్రత్యేక రైళ్లు

**విశాఖపట్నం, జనవరి 9 ప్రభాతవార్త**

ప్రజల డిమాండ్‌ను దృష్టిలో ఉంచుకుని, ప్రయాణికుల అదనపు రద్దీని క్లియర్ చేయడానికి, ఈస్ట్ కోస్ట్ రైల్వే దిగువ వివరించిన విధంగా సంక్రాంతి ప్రత్యేక రైలును నడపాలని నిర్ణయించింది. రైలు నెం.08505 విశాఖపట్నం-సికింద్రాబాద్ సంక్రాంతి ప్రత్యేక రైలు విశాఖపట్నం నుండి 11, 13, 16 జనవరి-2023 తేదీలలో 19.50 గంటలకు బయలుదేరుతుంది, ఇది మరుసటి రోజు 07.10 గంటలకు సికింద్రాబాద్ చేరుకుంటుంది. తిరుగు దిశలో నెం. 08506 సికింద్రాబాద్-విశాఖపట్నం సంక్రాంతి ప్రత్యేక రైలు సికింద్రాబాద్‌లో 12,14 తేదీల్లో మరియు జనవరి 17-2023 తేదీల్లో 19.40 గంటలకు బయలుదేరి మరుసటి రోజు 08.20 గంటలకు విశాఖపట్నం చేరుకుంటుంది. విశాఖపట్నం-సికింద్రాబాద్ స్టేషన్ల మధ్య సామర్లకోట, రాజమండ్రి, ఏలూరు, రాయనపాడు, ఖమ్మం, వరంగల్, కాజీపేట స్టేషన్లలో ఆగుతుంది. దీనిలో 2వ ఏసీ-6 కోచ్‌లు, 3వ ఏసీ-12 కోచ్‌లు, సెకండ్ క్లాస్ కమ్ లగేజీ, దివ్యాంగజన్-1, మోటర్ కార్-1 దాని కూర్పులో ఉన్నాయి. ఈ ప్రత్యేక రైళ్ల సేవలను ప్రజలు వినియోగించుకోవాలని ఎ.కె. త్రిపాఠి సీనియర్ డివిజనల్ కమర్షియల్ మేనేజర్ కోరారు.

## త్వరలో ఫ్యామిలీ ఫిజీషియన్ కాన్సెప్ట్ ప్రారంభం

**విశాఖపట్నం, జనవరి 9 ప్రభాతవార్త**

వైద్య ఆరోగ్య రంగాన్ని మరింత పటిష్టం చేస్తున్నామని, ముఖ్యమంత్రి మరో అడుగు ముందుకేసి దేశం గర్వించదగ్గ బృహత్తర కార్యక్రమం, ఫ్యామిలీ ఫిజీషియన్, కాన్సెప్టుకు శ్రీకారం చుట్టారని రాష్ట్ర వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమం, వైద్య విద్య శాఖా, జిల్లా ఇన్‌చార్జి మంత్రి విడదల రజని పేర్కొన్నారు. సోమవారం ఉదయం విశాఖపట్నం విఎమ్ఆర్డీఎ ఎరీనాలో రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ ఎం.టి.కష్ణబాబుతో కలిసి వైద్య ఆరోగ్యశాఖ ఆరు జిల్లాలైన విశాఖపట్నం, అనకాపల్లి, ఎఎస్సార్, విజయనగరం, శ్రీకాకుళం, మన్యం అధికారులతో ప్రాంతీయ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమీక్షలో ఫ్యామిలీ ఫిజీషియన్ కాన్సెప్ట్, విలేజ్ హెల్త్ క్లినిక్స్, అర్బన్ హెల్త్ క్లినిక్స్, వెక్టర్ కంట్రోల్ హైజీన్ మెజర్స్, ఎపిడమిక్ డిసిజ్ సర్వేలన్స్, ఎన్సీడి సర్వే, ముఖ హాజరు విధానం, హై రిస్క్ ప్రెగ్నెంట్ ఉమెన్ ట్రాన్స్ పోర్టెషన్, డ్రగ్స్, సర్జికల్ బడ్జెట్ కేటాయింపు, ఎన్‌యుహెచ్ఎం, ఆర్‌సిహెచ్ నమోదు, ప్రసవాలు, జేఎస్వై చెల్లింపులు, రక్తహీనత తదితర అంశాలపై సుదీర్ఘంగా సమీక్ష చేశారు. ముఖ్య అతిధిగా పాల్గొన్న మంత్రి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత ప్రజలకు స్థానికంగానే వైద్య పరీక్షలు, మెరుగైన వైద్యం అందించాలనే సంకల్పంతో, ఫ్యామిలీ ఫిజీషియన్ కాన్సెప్ట్ ఉద్దేశ్యమని చెప్పారు. రాష్ట్రంలో నాడు నేడు కార్యక్రమం ద్వారా వైద్య ఆరోగ్యశాఖలోఎన్నో సంక్షేమ కార్యక్రమాలను రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిందని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి రాష్ట్రంలో వైద్య శాఖలో వంద శాతం వైద్య సిబ్బందిని నియామకాలు చేసేందుకు ఆదేశాలు జారీ చేశారని అన్నారు. రాష్ట్రంలో ఎక్కడా మందుల కొరత లేదని, వెల్లడించారు. వైద్య,ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ ఎం.టి.కృష్ణబాబు మాట్లాడుతూ ఏ ఒక్క నిరుపేద ప్రాణానికి వైద్యం కొరత రాకూడదన్న సహృద్భావంతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి వైద్య, ఆరోగ్య రంగంలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టారన్నారు. జిల్లా కలెక్టర్ డా.ఎ. మల్లికార్జున మాట్లాడుతూ కేజీహెచ్, ఇతర ఆసుపత్రులలో మెరుగైన వైద్య సేవలు అందించడానికి గాను పలు కార్యక్రమాలను చేపట్టడం జరిగిందన్నారు. జిఎస్ నవీన్ కుమార్, సెక్రటరీ వైద్య ఆరోగ్య శాఖ, ఆరోగ్యశ్రీ ముఖ్య నిర్వహణ అధికారి హరీంద్ర ప్రసాద్ , వినోద్ కుమార్ పాల్గొన్నారు.

## స్పందన సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలి



పార్వతీపురం, జనవరి 9 ప్రభాతవార్త : ప్రజల సమస్యల సత్వర పరిష్కారానికి ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న స్పందన కార్యక్రమంలో వచ్చిన సమస్యలను జిల్లా కలెక్టరు నిశాంత్ కుమార్ అధికారులతో మాట్లాడి వెంటనే పరిష్కరిస్తున్నారు. సోమవారం నిర్వహించిన స్పందన కార్యక్రమంలో 119 అర్జీలు వచ్చాయి. బత్తిలి స్వయం సహాయక సంఘాలకు గ్రామీణ వికాస్‌బ్యాంకు నందుగల అక్కౌంట్లను బ్లాకు చేసారని కలెక్టరుకు అర్జీ అందజేయగా లీడ్‌బ్యాంకు మేనేజరు జె.ఎల్.ఎన్.మూర్తి తో మాట్లాడి బ్యాంకు అధికారులకు ఆదేశాలు జారీచేసి బ్యాంకు అక్కౌంట్లను వెంటనే పునరుద్ధరించారు. స్పందనలో వచ్చిన అర్జీలపై తక్షణమే చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టరు నిశాంత్ కుమార్ అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టరు కార్యాలయ సమావేశమందిరంలో జాయింటు కలెక్టరు ఒ.ఆనంద్, ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి సి.విష్ణు చరణ్‌లతో కలసి స్పందన కార్యక్రమంలో ప్రజలనుండి అర్జీలు స్వీకరించారు. స్పందన కార్యక్రమం అనంతరం జిల్లా కలెక్టరు నిశాంత్ కుమార్ అధికారులతో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ స్పందనలో వచ్చిన ధరఖాస్తులను స్పందన యాప్ లో పరిశీలించగా 31 అర్జీలు పెండింగులో ఉన్నాయని, 68 ఆర్జీలు అధికారులు ఇంకా అధికారులు చూడలేదని, అర్జీలను ఎప్పటికప్పుడు సంబంధిత అధికారులు పరిశీలించి సకాలంలో పరిష్కరించాలని తెలిపారు. అత్యవసరపరిస్థితులలో తప్ప అధికారులు సెలవుపై వెళ్లినపుడు ముందస్తు అనుమతి తీసుకోవాలని, సెలవు సమయంలో ప్రత్యామ్నాయ ఏర్పాట్లు, సమావేశాల వివరాలను తెలియజేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖాధికారి, జిల్లా పశుసంవర్ధక అధికారి, డిఆర్‌డిఏ ప్రాజెక్టు డైరెక్టర్ పి.కిరణ్‌కుమార్, గ్రామ, వార్డు సచివాలయాల సమన్వయ అధికారి తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేయండి



వేపాడ, జనవరి 9 ప్రభాతవార్త : గ్రామపంచాయతీలలో మౌలిక సదుపాయాలు మెరుగుపడినప్పుడే అభివృద్ధి సాధ్యపడుతుందని ఆ దిశగా పాలకులు కృషి చేయాలని వేపాడ ఎంపీడీవో పట్నాయక్ కోరారు. సోమవారం వేపాడ మండలం, చినగుడిపాల గ్రామంలో సర్పంచ్ బోజంకి రామునాయుడు అధ్యక్షతన జరిగిన జిపిడిపి గ్రామ సభకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు . ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామంలో పారిశుద్ధ్యం విద్య వైద్య ఆరోగ్యం సక్రమంగా ఉన్నప్పుడే గ్రామం అభివృద్ధి పథంలో నడుస్తుందని అభిప్రాయపడ్డారు అలాగే స్థానిక సర్పంచ్ బోజంకి రామునాయుడు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పేద బడుగు బలహీన వర్గాల కుటుంబాల్లో ఒక అన్నలా, ఒక తమ్ముడిలా ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అందిస్తూ పేద ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతారన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రిటైర్డ్ డిసిటిఓ జనాదేవ్, ఉప సర్పంచ్ లండ దేముడు, వీఆర్వో గౌరీ శంకర్రావు, పంచాయితీ కార్యదర్శి సిహెచ్ శ్వేత, వార్డు మెంబర్లు బోజంకి మంగు నాయుడు, వేచలపు కృష్ణవేణి, భోజంకి గంగాభవాని, ఆరిపాక వరలక్ష్మి, దోకల వెంకటరావు, సచివాలయ సిబ్బంది, అంగన్వాడి సిబ్బంది, వాలంటీర్లు, ప్రజలు పాల్గొన్నారు.

## జాబ్ మేళాకు యువత నుండి విశేష స్పందన



శృంగవరపుకోట, జనవరి 9 ప్రభాతవార్త : ఎస్.కోట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సోమవారం ఆంధ్రప్రదేశ్ స్టేట్ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ జవహర్‌నాలెడ్జ్ సెంటర్ ఆధ్వర్యంలో నిర్వహించిన జాబ్ మేళాకు అనూహ్య స్పందన లభించింది. ఈ జాబ్‌మేళాకు ఎస్ కోట మండల పరిధిలో సుమారు 300 మందికి పైగా విద్యార్థులు హాజరయ్యారు. ఇందులో 85 మంది విద్యార్థులు ఆర్అండ్ఆర్ ఎక్స్ట్రీమ్ సొల్యూషన్ ప్రయివేటు లిమిటెడ్ కంపెనీకి సెలెక్ట్ అయ్యారని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సిహెచ్ కేశవరావు తెలిపారు. ఈమేరకు సెలెక్ట్ అయిన విద్యార్థులుకు నియమక పత్రాలను అందజేశామన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ రమేష్ కుమార్, జెకెసి కోఆర్డినేటర్ ఈరన్న, జిల్లా ప్లేస్‌మెంట్ అధికారి భాస్కర్, కోఆర్డినేటర్ సివిఎస్ రవీంద్ర నాథ్, లక్ష్మి, శ్రీనువాసరావు, సంధ్యారాణి, విద్యార్థులు పాల్గొన్నారు.

## సీఎం జగన్ పాదయాత్రకు నాలుగేళ్లు పూర్తి



సాలూరు, జనవరి 9 ప్రభాతవార్త : జగన్ పాదయాత్రలో ప్రజల కష్టాలను కన్నీళ్లు చూసి సీఎంగా ఒక్క ఛాన్స్ ఇస్తే మీ కష్టాలు తీరుస్తానని ము ఖ్యమంత్రి అయిన తర్వాత ఇచ్చిన మాట నిలబెట్టుకునే సంక్షేమ పథకాలు అభివృద్ధి కార్యక్రమాలు చేసి దేశంలోనే నెంబర్ వన్ సీఎం అయినందుకు వైఎస్ఆర్ పార్టీ నాయకులు కార్యకర్తలు గర్వంగా ఉందని మున్సిపల్ వైస్ చైర్మన్, పట్టణ అధ్యక్షుడు వంగపండు అప్పలనాయుడు స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పాదయాత్ర చేసి నాలుగేళ్లు పూర్తయిన సందర్భంగా సోమవారం పట్టణ బోసుబొమ్మ సెంటర్‌లో వైస్ చైర్మన్ అప్పలనాయుడు ఆధ్వర్యంలో వైఎస్ఆర్ శ్రేణులు వేడుకలు నిర్వహించారు. ముందుగా రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వైస్ చైర్మన్ చేతులు మీదుగా కేక్ కట్ చేసి, నాయకులు కార్యకర్తలకు తినిపించి ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సీఎం జగన్ కులం, మతం, ఏపార్టీ అని చూడకుండా అందరికీ సమపాలన అందించారన్నారు. టిడిపి అండ్ కో లోకేష్, జన సేన పాదయాత్ర చేస్తామని చెప్పి ప్రజలకు మోసం చేయాలని చూస్తున్నారని, వారి మాటలు జనాలు నమ్మరన్నారు. తిరిగి వారికి బుద్ధి చెప్తారని తెలియజేశారు. రాష్ట్ర బీసీ సెల్ నాయకులు రాపాక మాధవరావు, గిరి రఘు, గొర్లె వెంకటరమణ, మహిళా అధ్యక్షురాలు రాంబాయి తదితరులు పాల్గొన్నారు.


## పాఠశాల అభివృద్ధి ప్రణాళిక తయారీపై సమీక్ష



బాడంగి, జనవరి 9 ప్రభాతవార్త : మండలంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల స్కూల్ కాంప్లెక్స్ హెచ్ఎం సిద్ధాంతం త్రినాథరావు ఆధ్వర్యంలో కాంప్లెక్స్ ఉపాధ్యాయులకు 2022-2023లో సాధించిన అభివృద్ధి 2023-2024 సంవత్సరంలో సాధించాల్సిన పాఠశాల అభివృద్ధికి కావలసిన వనరుల కోసం ప్రణాళిక తయారీలో స్కూల్ మేనేజ్‌మెంట్ కమిటీ, పిల్లల నమోదు, ఫార్మాటివ్ సమ్మేటివ్ గ్రేడింగ్, బడి బయటపిల్లలు, ప్రత్యేక శిక్షణా కేంద్రాల వివరాలు, ఉపాధ్యాయుల వివరాలు, టీచర్ విద్యార్థి నిష్పత్తి, పాఠశాలవ్యయం దివ్యాంగ పిల్లల వివరాలు విద్యార్థుల సగటు హాజరు, విద్యా నాణ్యత, తరగతుల వారి విద్యార్థుల పురోగతి, 202324 కోసం యూనిఫారాలు పొందేందుకు అర్హులైన విద్యార్థుల జాబితా దివ్యాంగ పిల్లల ఉపకరణాలు 2023-2024 విద్యా సంవత్సరానికి బడ్జెట్ ప్రతిపాదనలు మొదలగు విషయాలపై విద్యా ప్రణాళిక తయారు చేయాలనీ రెండురోజుల్లో ప్రణాళిక పూర్తి చేసి ఇవ్వాలని మన ప్రతిపాధనలను బట్టి నిధులు వస్తాయని పాఠశాల హెచ్ఎంలకు తెలిపారు. కార్యక్రమానికి రిసోర్స్ పర్సన్స్‌గా కొల్లి ఈశ్వరరావు, డాకేటి రమేష్, ప్రసాద్ వ్యవహరించారు. కాంప్లెక్స్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## అహంకారం పెంచుకోవద్దని బాబా బోధనలు పాటించండి

### – సత్యసాయిసేవాసమితి కన్వీనర్ సూరినాయుడు



విజయనగరం కొర్పొరేషన్, జనవరి 9 ప్రభాతవార్త : అహంకారం పెంచుకోవద్దని పుట్ట పర్తి సత్యసాయి బాబా ప్రతినిత్యం భక్తులకు బోధించేవారని సత్యసాయి సమితి కన్వీనర్ సబ్బవరపు సూరి నాయుడు అన్నారు. శ్రీసత్యసాయి ప్రేమామృత ప్రసాదం కింద డెంకాడ పిహెచ్‌సిలో 50 మంది గర్భిణీలకు భోజనాలు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సూరినాయుడు మాట్లాడుతూ మనిషి జీవితంలో ఆస్తులు పెంచు కోవడంలో తప్పులేదని, అయితే అహంకారం పెంచుకోకూడదని బాబా నిత్య బోధన చేసేవారని చెప్పారు. ముఖ్యంగా వందమాటలు చెప్పేనాలుక కన్నా, ఒకరికి సాయం చేసే చేతులు మిన్న అనే సూక్తులు ప్రతి నిత్యం చెప్పేవారని, ఇవి భక్తులకు ఉండాల్సిన ముఖ్య లక్షణాలని గుర్తు చేసేవారని తెలిపారు. మారుతున్న కాలమాన పరిస్థితులుబట్టి ప్రతీ ఒక్కరూ ఆధ్యాత్మిక చింతన అలవరుచుకో వాలన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఎం.పావనీ, డాక్టర్ భవానీ, పిహెచ్‌సి సిబ్బంది పాల్గొన్నారు.

## వైసీపీ గెలుపునకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి



గంట్యాడ, జనవరి 9 ప్రభాతవార్త : 2014 జరగబోయే ఎన్నికల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ గెలుపునకు ప్రతి ఒక్క కార్యకర్త సమిష్టిగా కృషి చేయాలని గజపతినగరం శాసన సభ్యులు బొత్స అప్పలనరసయ్య అన్నారు. మండల కేంద్రమైన గంట్యాడలో గల నారాయణ మూర్తి రాజు ఇంటి వద్ద జరిగిన మండల స్థాయి కన్వీనర్ల సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం మన ప్రభుత్వం హయాంలో జరుగుతున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి ఇంకా వారికి ఏమి కావాలో తెలుసుకొని తమ దృష్టికి తీసుకొని వచ్చి ప్రజల్లో మమేకమవాలని అన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేనివిధంగా సంక్షేమ పథకాలు జగనన్న ప్రభుత్వంలో ప్రతి ఇంటికి అందుతున్నాయని వాటిని ప్రజలందరికీ తెలిపి ఓటు అడగాలన్నారు. గ్రామస్థాయిలో నియమించిన కోఆర్డినేటర్లను ఉపయోగించుకొని ప్రజల అవసరాలను తెలుసుకొని వారి అవసరాలను తీర్చే విధంగా ప్రతి ఒక్క గ్రామస్థాయి నాయకుడు కృషి చేయాలని ఎంపీపీ హైమావతి అన్నారు. ప్రతిపక్ష తెలుగుదేశం పార్టీ చెప్పే కల్లబొల్లి కబుర్లు నమ్మవద్దని మనం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలే మనకి శ్రీరామరక్ష అని కష్టపడి పని చేస్తే విజయం తథ్యమని జడ్పిటిసి వర్రి నరసింహమూర్తి అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు జైహింద్ కుమార్, ఏఎంసీ చైర్మన్ ముత్యాల నాయుడు, కార్యకర్తలు కన్వీనర్లు నాయకులుతదితరులు పాల్గొన్నారు.

## అన్నా క్యాంటీన్‌ను ప్రారంభించిన దేశం నేతలు



పాచిపెంట, జనవరి 9 ప్రభాతవార్త : మండల కేంద్రమైన పాచిపెంట పెద్ద బజార్ సెంటర్లో ప్రతి సోమవారం నిర్వహించే అన్నదాన కార్యక్రమం దేశం పార్టీ ఆధ్వర్యంలో జరిగింది. మండలంలో కొద్ది నెలలగా అన్నా క్యాంటీన్ దేశంపార్టీ నాయకులు పాచిపెంట నంద్యాడవలస సంతలో ప్రారంభించారు. ఏజెన్సీ గిరిజన గ్రామాల ముఖద్వారం అయినా కేరంగి పంచాయతీ నంద్యాడవలస ప్రతి బుధవారం గిరిజన వారపు సంతలో నెలరోజుల క్రితం అన్న క్యాంటీన్ తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు నిర్వహించారు. అదేవిధంగా మండల కేంద్రమైన పార్టీలో కొద్ది నెలలుగా దేశం పార్టీ మండల స్థాయి నాయకులు ప్రతి సోమవారం అన్న క్యాంటీన్లో ఉచితంగా అన్నదానము కార్యక్రమం నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా దేశం పార్టీ కార్యకర్తలు ప్రసాద్ పిన్నింటి ప్రసాదు మండల దేశంపార్టీ అధ్యక్షులు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో దేశం పార్టీ నాయకులు దేశం పార్టీ పాచిపెంట ఎంపీటీసీ సభ్యులు పల్లేడా ఉమామహేశ్వరరావు, దేశం పార్టీ కర్రివలస మాజీ సర్పంచ్ సర్పంచ్ రౌతు తిరుపతిరావు, మిర్తివలస సర్పంచ్ ప్రతినిధి టి.పోలినాయుడు. కొత్తవలస దేశం పార్టీ నాయకులు మతల బలరాము, విశ్వనాథపురం దేశం నాయకులు జి.సత్యమనాయుడు పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.

## సీఎం లాంగ్వేజ్ అభ్యాసనతో ఉద్యోగాలు మెండు



గరివిడి, జనవరి 9 ప్రభాతవార్త : మారుతున్న టెక్నాలజీకి అనుగుణంగా ప్రతీ విద్యార్థి కంప్యూటర్ పరిజ్ఞానాన్ని పెంపొందించుకుని ఆధునాతన కోర్సుల్లో నైపుణ్యత సాధించాలని కొన్ని అధునాతన కోర్సుల్లో నైపుణ్యత సాధించాలని స్థానిక అవంతీస్ సెయింట్‌థెరిస్సా ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి.జాషువా జయప్రసాద్ కోరారు. అవంతీస్ సెయింట్‌థెరిస్సా ఇంజనీరింగ్ కళాశాలలో 14 రోజుల పాటు విశాఖపట్నంకి చెందిన నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో సీ ప్రోగ్రామింగ్ లాంగ్వేజ్‌పై విద్యార్థులకు ప్రత్యేక శిక్షణా కార్యక్రమం జరిగింది. శిక్షణ ముగింపు కార్యమంలో ప్రిన్సిపాల్ విద్యార్థులను ఉద్దేశించి ఉపన్యసించారు. టెక్నాలజీలో సీ లాంగ్వేజ్ ప్రధాన పాత్ర పోషిస్తుందని, విద్యార్థులకు ఈ లాంగ్వేజ్ అభ్యసనం ద్వారా ఉద్యోగాలు పొందే అవకాశం ఉంటుందన్నారు. సాఫ్ట్‌వేర్ సంస్థల పురోభివృద్ధికి డేటాబేస్ సాఫ్ట్‌వేర్‌ని ఎంబెడ్డెడ్ సీస్టమ్ అభివృద్ధి సీ లాంగ్వేజ్ ఉపయుక్తంగా నిలుస్తుందని కాగా కార్పొరేట్ కంపెనీల్లో ఉద్యోగాలు పొందేందుకు అవసరమైన మెళకువలు, విజ్ఞాన విషయ పరిజ్ఞానాన్ని కూడా ప్రత్యేకంగా విద్యార్థులకు అందించామన్నారు. వర్క్‌షాప్‌లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఈ సందర్భంగా ప్రశంసా పత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వర్క్‌షాప్ రీసోర్స్‌పర్సన్ కె.రవిశంకర్, వైస్ ప్రిన్సిపాల్ బి.వెంకటరమణ, పరిపాలనాధికారి జి.అనీల్‌కుమార్, సిఎస్.ఇ విభాగాధిపతి ఎం.ఉమామహేశ్వరరావు తదితరులు పాల్గొని పలు అంశాలు వివరించారు. విద్యార్థుల సందేహాలను నివృత్తి చేశారు.

## ఏపీఎంఐపీ ద్వారా రైతులకు సబ్సిడీపై పరికరాలు



మక్కువ, జనవరి 10 ప్రభాతవార్త : బిందు తుంపర పద్ధతి ద్వారా రైతులు వ్యవసాయం చేయడానికి ఏపీఎంఐపీ రైతులకు సబ్సిడీ ద్వారా పరికరాలను అందించడం జరుగుతుందని ఏపీఎంఐపి ప్రాజెక్ట్ డైరెక్టర్ ఎల్.శ్రీనివాసరావు తెలిపారు. ఐదు ఎకరాల కన్నా తక్కువ ఉన్న రైతులుకు 90 శాతం సబ్సిడీ ద్వారా ఐదు ఎకరాలు దాటిన రైతులకు 50 శాతం సబ్సిడీ వస్తుందని ప్రాజెక్ట్ డైరెక్టర్ తెలిపారు. ఈ అవకాశాన్ని రైతులు వినియోగించుకుని తక్కువ నీటి ద్వారా ఎక్కువ వ్యవసాయం చేసుకోవచ్చని రైతులు ఎవరైనా బిందు తుంపర సేద్యాల ద్వారా వ్యవసాయం చేయాలనుకునేవారు ఆర్బికేలను సంప్రదించి రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తి చేసుకోవాలని తెలిపారు. ఇప్పటివరకు మొత్తం 1700 హెక్టార్లు టార్గెట్ ఉండగా 1670 హెక్టార్లు రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తయిందని 280 హెక్టార్లు సాంక్షన్ జరిగిందని ప్రాజెక్ట్ డైరెక్టర్ ఎల్ శ్రీనివాసరావు తెలిపారు. ఇన్స్టలేషన్ ప్రక్రియ పూర్తయిన వ్యవసాయ భూములను సోమవారం నాడు మార్కొండపుట్టి పంచాయతీ పెదఘూసిల గ్రామంలో తనిఖీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మైక్రో ఇరిగేషన్ ఇంజనీర్ ఎన్ కేశవరావు ఫినోలెక్స్ కంపెనీ కోఆర్డినేటర్ తాడ్డి చక్రధర్ రైతులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## వచ్చే ఎన్నికల్లో మేమే నెంబర్‌వన్ : ఎమ్మెల్యే శంబంగి



బొబ్బిలి, జనవరి 9 ప్రభాతవార్త : వచ్చే ఎన్నికల్లో మాపార్టీ మేము నెంబర్‌వన్‌గా ఉంటామని బొబ్బిలి శాసన సభ్యులు శంబంగి వెంకట చినప్పలనాయుడు అన్నారు. వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పాదయాత్ర మొదలు పెట్టి నాలుగుసంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా పార్టీ కార్యాయంలో కేక్ కట్‌చేసి రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలవేసి అంజలి గటించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి మొదటిలో మాటిచ్చినట్లు వందకు 90శాతం సంక్షేమ పథకాలు పూర్తి చేసారు. 175 స్థానాలు పూర్తిచేయడానికి మీరందరు కృషి అవసరమన్నారు. మళ్లీ ఎప్పటిలాగే బొబ్బిలిని వందశాతం అభివృద్ధి చేయాంటే మళ్లి వైఎస్ఆర్ ప్రభుత్వం రావాలని మళ్లీ నన్ను మన పార్టీ గెలవ వలసిన ఆవశ్యకత ఎంతై ఉందని అన్నారు. మళ్లీ మీఅందరి కృషితో శతశాతం నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయాలన్న ఆశయంతో ఉన్నానని అన్నారు. పట్టణంలో నాకు ఎవరితో విభేదంలేదన్నారు. అందరం కలిసి పనిచేయాలని పిలుపు నిచ్చారు. ఈకార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షలు ఇంటి గోపాలరావు, బుడా చైర్మన్ ఇంటి పార్వతి, మున్సిపల్ చైర్మన్ సావు వెంకటమురళీకృష్ణరావు, కౌన్సిలర్లు, నియోజకవర్గ నాయకులు వైఎస్‌చైర్మన్ చెలికాని మురళీకృష్ణ తదితర పెద్దలు పాల్గొన్నారు.

## చదురు గుడిలోకి వచ్చిన పోలమాంబ



మక్కువ (ప్రభాత వార్త) : ఉత్తరాంధ్ర ఆరాధదైవం శంబర పోలమాంబ అమ్మవారిని సోమవారం వనం గుడి నుండి మేళ తాళాలు నడుమ చదురు గుడిలోకి తీసుకొచ్చారు. మంగళవారం నుంచి పోలమాంబ అమ్మవారి జాతర మొదలుకానుంది. ఈనెల 23 నుంచి 25 వరకు జరిగే తోలేలు, సిరిమాను, అంపకవర్షం అనంతరం మళ్లీ పోలమాంబను వనం గుడిలోకి చేర్చనున్నారు. మార్చి 31 వరకు తొమ్మిది వారాలపాటు ఇక్కడే అమ్మవారు భక్తుల పూజలు అందుకోనున్నారు. ఈ కార్యక్రమంలో దేవాదాయశాఖ ఇఒ రాధాకృష్ణ, ఆలయ ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ దాలినాయుడు, ఎంపిటిసి తీళ్ల పోలినాయుడు, సర్పంచ్, గ్రామ పెద్దలు, ప్రజలు పాల్గొన్నారు.

పార్వతీపురం మన్యం
విజయనగరం
వార్త
25 Glorious years
మంగళవారం, 10 జనవరి 2023

## పవన్ కల్యాణ్‌పై పిచ్చిప్రేలాపనలు మానుకోవాలి

### – జనసేన నాయకుడు పితాని బాలకృష్ణ హెచ్చరిక



విజయనగరం (ప్రభాత వార్త) : పవన్ కల్యాణ్ మీద పిచ్చి ప్రేలాపనలను మానుకోకపోతే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని యువశక్తి ప్రచార కర్త, జనసేన నాయకుడు పితాని బాలకృష్ణ హెచ్చరించారు. రాష్ట్రాన్ని అడ్డుగోలుగా దోచుకుంటున్నవారు తమ నాయకుడు గురించి మాట్లాడడం విడ్డూరంగా ఉందన్నారు. విజయనగరంలో మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ పవన్ కల్యాణ్‌కి అంతసీన్ లేదంటున్న నోళ్లే పొద్దున లేచిన దగ్గర నుంచి ఆయన నామాన్నే స్మరించుకుంటున్నారన్నారు. ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం విపక్ష నాయకులుగా చంద్రబాబు, పవన్ కల్యాణ్ భేటీ అయితే వాటి మీద దుమ్మెత్తిపోయడానికి సిద్ధపడడం వారి దిగజారుడు తనానికి నిదర్శనమన్నారు. ఎవరి భాగోతాలు ఏమిటో వారువారు నివశిస్తున్న ఏరియాలలో అడిగితే చెబుతారన్నారు. అధినేత ఆశీస్సుల కోసం ఈ స్థాయికి రాజకీయాలను క్షీణ దశకు చేర్చుతున్నారన్నారు. ఇప్పటికైనా విమర్శలు మానుకోవడం మంచిదన్నారు. రాజకీయాలను శుద్ధి చేస్తానంటూ ప్రగల్భాలు పలికిన వాళ్లు కుల రాజకీయాలు చేయడం ఏమిటని ప్రశ్నించారు. కేవలం అధికారాన్ని అడ్డంపెట్టుకుని ప్రజాసొమ్మును దోచుకునేందుకు పన్నిన పన్నాగమే కుల రాజకీయమన్నారు. అన్ని కులాలు ఓటు వేయకపోతే జగన్మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయ్యేవారా అని ప్రశ్నించారు. అటువంటి కులాల పేరిట కుంపట్లు రాజేయడం ఇంతకన్నా దారుణం మరొకటి ఉండదన్నారు. ప్యాకేజీల కోసం పవన్ కల్యాణ్ చంద్రబాబుతో భేటీ అయ్యారని అనుకున్న వాళ్లు ఆ ప్యాకేజీలను తగిన సాక్షాధారాలతో బయటపెట్టాలని, లేకుంటే బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఎల్లకాలం ఈ దుష్ప్రచారాలు కొనసాగవన్నారు. వాస్తవాలను ప్రజలు గ్రహిస్తున్నారన్నారు. ఎన్నికల నాడు ఏమి చెప్పారు, నేడు ఏమి చేస్తున్నారో అందరూ తెలుసుకుంటున్నారన్నారు. రానున్న కాలంలో బుద్ధి చెప్పడం ఖాయమన్నారు.

**ఆరుసార్లు ఓడిపోయిన 'స్వామి' విమర్శించడమే : గురాన**

విజయనగరంలో ఆరుసార్లు ఓడిపోయిన స్థానిక ఎమ్మెల్యే వీరభద్రస్వామి పవన్ కల్యాన్‌ని విమర్శించడం విచిత్రంగా ఉందని జనసేన నాయకుడు గురాన అయ్యలు ఘాటుగా విమర్శించారు. రెండు చోట్ల ఓడిపోయాడంటూ పవన్‌ని ఆయన ఎద్దేవా చేయడం విస్మయం కలిగించిందన్నారు. ప్రతీ ఎన్నికలలోనూ పోటీ చేయడం, ఓడిపోయిన విషయాన్ని ఈసారి గెలవడం వలన మరిచిపోయినట్లు ఉన్నారన్నారు. పవన్ కల్యాణ్ సినిమా తన మందిని సినిమా హాల్స్ మీదకి పంపి టిక్కెట్లు దక్కించుకుని తన వెనక ఉన్న వాళ్లతో బ్లాక్ టిక్కెట్లు వ్యాపారం చేయించలేదా అని నిలదీశారు. నిన్నటి వరకూ పవన్‌తోనూ, చిరంజీవితోనూ ఫొటోల కోసం వెంపర్లాడిన మంత్రి అమరనాథ్ కూడా విమర్శించినవారు అయిపోవడం విచిత్రంగా ఉందన్నారు. పవన్ కల్యాణ్ అనేవారు రాజకీయాలలో లేకపోతే కాపులకు ఇంత సినిమా ఈ ప్రభుత్వంలో ఉండేదా అని ప్రశ్నించారు. వాస్తవాలను గుర్తెరిగి విమర్శలు చేయడం మంచిదన్నారు. అలాకాకుండా నోటికి ఎదివస్తే అదే మాట్లాడతామంటే జనసైనికులు చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. ఈ సమావేశంలో బొలిశెట్టి శ్రీనివాస్, పాలవలస యశస్వి తదితరులు పాల్గొన్నారు.

## క్యాన్సర్ బాధితునికి జెడ్పీ చైర్మన్ ఆర్థిక సాయం



### రూ. 25 వేల చెక్కు అందజేత

నెల్లిమర్ల, జనవరి 3 (ప్రభాత వార్త) : మండలంలోని సతివాడ గ్రామానికి చెందిన క్యాన్సర్ బాధితుడు లెంక హరి నాయుడుకు జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ మజ్జి శ్రీనివాసరావు 25 వేల రూపాయల ఆర్థిక సాయం చేశారు. హరినాయుడు అనారోగ్య పరిస్థితి గురించి ఆ గ్రామ సర్పంచ్ రేవల శ్రీనివాసరావు, ఎంపీటీసీ రెడ్డి సత్యనారాయణ తదితరులు జెడ్ పి చైర్మన్ శ్రీనివాసరావు దృష్టికి తీసుకువెళ్లడంతో ఆయన వెంటనే స్పందించారు. హరినాయుడు వైద్య ఖర్చుల నిమిత్తం 25 వేల రూపాయిల చెక్కును సర్పంచ్, ఎంపీటీసీలకు సోమవారం విజయనగరంలోని తన కార్యాలయ చాంబర్‌లో అందజేశారు. కార్యక్రమంలో హరినాయుడు తండ్రి లెంక ఆదినారాయణ పాల్గొన్నారు.

## సెంచూరియన్‌ను సందర్శించిన ఎయు డైరెక్టర్ రామకృష్ణ



విజయనగరం, జనవరి 9 ప్రభాతవార్త : ఆంధ్ర విశ్వవిద్యాలయం గాంధియన్ స్టడీస్ సెంటర్ ప్రొఫెసర్ చల్లా రామ కృష్ణ సోమవారం ఇక్కడి సెంచూరియన్ విశ్వవిద్యాలయాన్ని సోమవారం సందర్శించారు. ఈ సందర్భంగా విశ్వ విద్యాలయంలో ఎఆర్ విఆర్, అనాటమీ, రేడియాలజీ విభాగాలకు చెందిన ప్రయోగశాలలను సందర్శించారు. ఈ సందర్భంగా వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ జిఎస్ఎన్ రాజు ఉన్నత విద్యారంగానికి చే స్తున్న కృషిని రామకృష్ణ అభినందించారు. అనంతరం సెంచూరియన్ విసి రాజు దుశ్శాలువతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో రిజిష్టార్ ప్రొఫెసర్ పిఎస్‌వి రమణారావు, డిప్యూటీ రిజిస్ట్రార్ డాక్టర్ ఆర్.ఎస్.వర్మ, డీన్లు ఎంఎల్ఎన్ ఆచార్యులు, సన్నీ డియోల్, ప్రొఫెసర్ కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లండి

### – ఎమ్మెల్యే బొత్స అప్పల నరసయ్య



గజపతినగరం, జనవరి 9 ప్రభాతవార్త : ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని స్థానిక ఎమ్మెల్యే బొత్స అప్పలనరసయ్య అన్నారు. సోమవారం వైకాపా పార్టీ కార్యాలయంలో గజపతి నగరం, దత్తిరాజేరు మండలాల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన అప్పలనరసయ్య మాట్లాడుతూ, గతంలో ఏ ప్రభుత్వాలు చేపట్టని విధంగా మన ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమ పథకాలను అమలు చేస్తుందన్నారు .వీటిని ప్రజల్లోకి తీసుకువెళ్లడం ద్వారా పార్టీ మరింత బలోపేతం అవుతుందన్నారు. మన ఓటు బ్యాంకును సుస్థిరం చేసుకుంటే గెలుపు సులభతరం అవుతుందన్నారు. ఈనెల 13వ తేదీలోపు గృహసారథులు నియామక ప్రక్రియ పూర్తి చేయాలన్నారు. వాలంటీర్లు కుటుంబ సభ్యులు లేనిచోట వార్డు సభ్యుల కుటుంబాలకు ప్రాధాన్యతనివ్వాలన్నారు. గ్రామస్థాయి నాయకులు కలిసికట్టుగా పనిచేయాలని అన్నారు. టిడిపి, జనసేన పొత్తు ఖాయం కావడంతో యువతను మనవైపు ఆకర్షించుకునేందుకు పార్టీ నాయకులు తమవంతు ప్రయత్నం చేయాలని అన్నారు. అనంతరం ఆయన జగన్మోహన్ రెడ్డి పాదయాత్ర నాలుగేళ్లు పూర్తి అయిన సందర్భంగా రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గజపతినగరం, దత్తరాజేరు జడ్పిటిసిలు గార తౌడు, రౌతు రాజేశ్వరి, ఎంపీపీ సింహాద్రి అప్పలనాయుడు, జిల్లా క్రికెట్ సంఘం కార్యదర్శి నారాయణమూర్తి రాజు, మాజీ జెడ్పిటిసిలు మక్కువ శ్రీధర్, మంత్రి అప్పలనాయుడు, మండల పార్టీ అధ్యక్షులు బూడి వెంకటరావు, కడుబండి రమేష్ కుమార్, పిఎసిఎస్ అధ్యక్షులు కరణం ఆదినారాయణ, వ్యవసాయ సలహా మండలి చైర్మన్ సామంతుల పైడిరాజు, రెడ్డి పద్మావతి, మండల సురేష్, పల్లి సంజీవరావు తదితరులు పాల్గొన్నారు.

## స్పందన వినతులపై తక్షణం స్పందించండి

**– పోలీసు అధికారులకు ఎస్పీ దీపిక ఆదేశం**



**విజయనగరం క్రైం (ప్రభాత వార్త) :** స్పందన వినతులపై తక్షణం స్పందించి బాధితులకు న్యాయం చేయాలని ఎస్పీ ఎం.దీపిక పోలీసు అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో ఆమె స్పందన కార్యక్రమం నిర్వహించి ప్రజల సమస్యలపై వినతులు స్వీకరించారు. ఇదే సమయంలో సంబంధిత పోలీస్ అధికారులతో ఫోన్‌లో మాట్లాడారు. 24 ఫిర్యాదులను ఎస్పీ స్వీకరించి వారం రోజుల్లో వాటిని పరిష్కరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో విజయనగరం ఇన్‌ఛార్జ్ డిఎస్పీ, ఎస్సీ, ఎస్టీ సెల్ డిఎస్పీ ఆర్.శ్రీనివాసరావు, డిసిఆర్‌బి సిఐ జె.మురళి, ఎస్‌బి సిఐలు సి.హెచ్.రుద్రశేఖర్, జి.రాంబాబు, ఎస్ఐ వాసుదేవ్, ఇతర పోలీసు అధికారులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యం



**శృంగవరపుకోట, జనవరి 9 ప్రభాతవార్త :** కాంగ్రెస్ పార్టీతోనే రాష్ట్రాభివృద్ధి, ప్రజల సంక్షేమం జరుగుతుందని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, ఉత్తరాంధ్ర కన్వీనర్ పి.రాకేష్ రెడ్డి తెలిపారు. సోమవారం ఎస్.కోటలోని సుబ్బిరామిరెడ్డి కళ్యాణ మండపంలో కాంగ్రెస్ పార్టీ సమావేశం నిర్వహించారు. ఈకార్యక్రమంలో ముఖ్య అతిథిగా వర్కింగ్ ప్రెసిడెంట్ రాకేష్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ రాష్ట్ర పిసిసి అధ్యక్షులు రుద్రరాజు ఆదేశాలు మేరకు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాల్లో పార్టీ సమీక్షా సమావేశాలు నిర్వహిస్తున్నామన్నారు.త్వరలోనే నియోజకవర్గ, మండల స్థాయి కమిటీలను ఏర్పాటు చేస్తామన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ పూర్వ వైభవాన్ని తీసుకోచ్చే విధంగా ప్రతీ కార్యకర్త క్షేత్రస్థాయిలో కృషి చేయాలన్నారు.రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ముందుగా ప్రత్యేక ??దా వస్తోందని, రాష్ట్రాభివృద్ధికి దోహదపడుతుందని తెలిపారు. ప్రస్తుతం వైసీపీ ప్రభుత్వంలో రాష్ట్రం అప్పుల్లో మునిగిపోయిందన్నారు. అన్ని వ్యవస్థలు నాశనమైయ్యాయని, అవినీతి, అరాచకాలుతో వైసీపీ ప్రభుత్వం పరిపాలన సాగిస్తుందన్నారు.చీకటి జీఓలుతో ప్రచారాలుకు అడ్డుతగిలి ప్రతిపక్షాలు గొంతునొక్కుతున్నారన్నారు. గతంలో కాంగ్రెస్ పార్టీఅధికారంలో ఉన్నప్పుడు జగన్ చేపట్టిన ఓదార్పుయాత్రకు అనుమతులు ఇచ్చేమని అలాగే టీడీపీ ప్రభుత్వంలో జగన్ పాదయాత్రకు కూడా ఎటువంటి అవాంతరాలు లేకుండా అనుమతులు ఇచ్చేరని ఇపుడు ప్రతిపక్షాలు నిర్వహిస్తున్న ప్రచారాలకు వైసీపీ ప్రభుత్వం ఆటంకాలు సృష్టించడం, అడ్డదారిన జీఓలు అమలు చేయడం ఎంతవరకు సమంజస మన్నారు. వైసీపీ ప్రభుత్వానికి రోజులు దగ్గర పడ్డాయని రానున్న ఎన్నికల్లో ప్రజలు గట్టిగా బుద్ధి చెబుతారనన్నారు. కాంగ్రెస్ పార్టీ అధినేత రాహుల్ గాంధీ నిర్వహిస్తున్న జోడో యాత్రకు ప్రజల నుంచి మంచి స్పందన వస్తుందని రానున్న ఎన్నికల్లో కేంద్ర, రాష్ట్రాల్లో కాంగ్రెస్ పార్టీ అదికారంలోకి రావడం ఖాయమని ఆయన తెలిపారు.ఈకార్యక్రమంలో బాగంగా నిర్వహించిన సమావేశానికి ముందుగా మాకు ఎటువంటి సమాచారం లేదని అలాంటప్పుడు పార్టీ కార్యక్రమాలకు ఎలా వస్తామని మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు బంగారునాయుడు,చీమల అచ్చిబాబులు అస హనం వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో జిల్లా డిసిసి అధ్యక్షుడు సరగడ రమేష్ కుమార్, ఎస్ కోట కాంగ్రెస్ పార్టీ నాయకులు మణిబాబు, నానాజి, పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఈపిఎఫ్ కనీస పింఛన్ 9 వేలకు పెంచండి



**గరివిడి, జనవరి 9 ప్రభాతవార్త :** ఉద్యోగుల భవిష్యనిధి (ఈపిఎఫ్) పెన్షన్ పెంచేందుకు పార్లమెంటులో ప్రస్తావించి, తగిన చర్యలు చేపట్టాలని విజయనగరం పార్లమెంటు సభ్యులు బెల్లాన చంద్రశేఖర్‌కి ఎపి రిటైర్డ్ ఉద్యోగులు అసోసియేషన్ ప్రతినిధులు విన్నవించారు. ఈ మేరకు వినతి పత్రాన్ని ఆయనకు నివేదించారు. సోమవారం వినతి పత్రం ప్రతిని ఎం.పి సతీమణి చీపురుపల్లి ఉప సర్పంచ్ బెల్లాన శ్రీదేవికి అందజేశారు. వివిధ పరిశ్రమల్లో పనిచేసే శ్రమజీవులు తమ ఉద్యోగ విరమణ అనంతరం కనీస పింఛణ్ వెయ్యి, రెండువేలు పొందుతూ అవస్థలు అనభవించాల్సి వస్తోందని, కేంద్ర ప్రభుత్వం కనీసం పింఛన్ తొమ్మిది వేలుకి పెంచే విధంగా పార్లమెంటు సభ్యులు బెల్లాన కృషి చేయాలని వారు కోరారు. కేంద్ర కార్మిక మంత్రిత్వశాఖ ఈ ప్రతిపాదనను తిరస్కరించిన నేపథ్యంలో శీతకాల సమావేశాలోనైనా తొమ్మిది వేల కనీస పెన్షన్ బిల్లు పాసెయ్యేందుకు కృషి చేయాలని వారు కోరారు. కార్మికుని వేతనం నుంచి 8.33 శాతం పెన్షన్ కోసం మినహాయించుకునే ప్రభుత్వం పింఛన్ పైకం పెంచకపోవడం దారుణమని వారు ఆవేదన వ్యక్తం చేశారు. వినతి పరతం సమర్పించిన వారిలో ఎ.పి.ఆర్‌పి.ఎ కమిటీ ప్రతినిధులు, ఎ.నాగభూషణం, జె.విశ్వనాథరాజు, ఎ.గౌరినాయుడు, షేక్ సలీం, కోడి సత్యనారాయణ, సూపర్‌వైజర్లు తదితరులు ఉన్నారు.

## 998 స్వయం సహాయక సంఘాలకు ఆడిట్ నిర్వహణ



**వంగర, జనవరి 9 ప్రభాతవార్త :** వంగర వెలుగు ఆఫీసులో సోమవారం ఏపిఎం చక్రపాణి ఆధ్వర్యంలో ఎంఎంఈసిలతో మీటింగ్ నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎపిఎం చక్రపాణి మాట్లాడుతూ 998 స్వయం సహాయక సంఘాలకు ఆడిట్ నిర్వహిస్తున్నట్లు, గత 10 రోజులు నుండి 3 సిఆర్‌పి టీములతో వంగర, అరసాడ, కె.కొత్తవలస గ్రామాలలో ఆడిట్ జరుగుతుందని తెలిపారు. ఈ ఏడాదికి గాను స్త్రీ నిధి రుణం 4 కోట్ల 79 లక్షలు, బ్యాంకు లింకేజి 11 కోట్లు సిఐఫ్ 80 లక్షలు ఇంతవరకు రుణాలు ఇవ్వడం జరిగిందని రికవరీ వంద శాతం ఉండాలని వివోఏలకు ఆదేశించారు. ఈ సమావేశానికి మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు కె.భగవతమ్మ, ఎల్‌సి ఏటీఎం ఎన్.అప్పలనాయుడు, సీసీలు పాల్గొన్నారు.

## ప్రతీ ఒక్కరూ శ్రమకార్డు చూడాలి



**సంతకవిటి, జనవరి 9 ప్రభాతవార్త :** మండలంలో కేంద్రంలో ఎంపీడీవో ఆఫీస్‌లో పంచాయతీ సెక్రటరీ సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఎంపీడీవో ఎమ్మార్వో ఏర్పాటు చేశారు. ఇది పంచాయతీ సచివాలయం లోనూ ప్రతి ఒక్కరికి కూడా ఈ శ్రమ కార్డులు అలాగే ఎనర్జీసీ బిల్డింగులు హౌస్ బిల్డింగులు పేమెంట్లు చూడమని చెప్పడం జరిగింది అలాగే ఉపాధి హామీ ద్వారా వర్క్ ఏదైనా పెండింగ్ ఉంటే పెట్టించమని చెప్పడం జరిగింది ఈ కార్యక్రమానికి ఎమ్మార్వో సులోచన రాణి గారు ఎంపీడీవో రఘునాథ చారి గారు సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## బాధిత వర్గాలకు ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా నిలుస్తుంది

**– చెక్కులు, త్రిచక్ర వాహనాల పంపిణీలో డిప్యూటీ స్పీకర్ కోలగట్ల**



**విజయనగరం (ప్రభాత వార్త) :** బాధిత వర్గాలకు రాష్ట్ర ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా నిలుస్తుందని రాష్ట్ర శాసన సభ డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామి పేర్కొన్నారు. ప్రతి ఒక్కరికీ పథకాలు వర్తించేలా, ఆర్థిక సహాయం అందించేలా ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుందని గుర్తు చేశారు. సోమవారం తన ఇంటి వద్ద ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో నగరానికి చెందిన ముగ్గురికి రూ.6.45 లక్షల విలువ గల సీఎం రిలీఫ్ చెక్కులు, విభిన్న ప్రతిభావంతుల శాఖ ఆధ్వర్యంలో మంజూరు చేసిన రూ.2.76 లక్షల విలువ గల మూడు త్రిచక్ర స్కూటీలను విభిన్న ప్రతిభావంతులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూజిల్లాలో సుమారు 70 స్కూటీలను ప్రభుత్వం మంజూరు చేసిందని అందులో విజయనగరం నియోజవర్గానికి చెందిన ముగ్గురికి స్కూటీలను కేటాయించటం హర్షణీయమని పేర్కొన్నారు. అనారోగ్యాల కారణంగా ఇబ్బంది పడిన స్థానికులకు సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి ఆర్థిక సహాయం అందజేసి మెరుగైన చికిత్స అందజేశామని ఆయన గుర్తు చేశారు. ఒక్కొక్క స్కూటీ విలువ రూ.92 వేలు కాగా రూ.2.76 లక్షలు వెచ్చించి నగరానికి చెందిన ముచ్చ లక్ష్మి, దాసిరెడ్డి ఉమామహేశ్వరి, రౌతు ధనలక్ష్మిలకు డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామి చేతుల మీదుగా సంబంధిత తాళాలు అందజేశారు. అశోక్ నగర్‌కు చెందిన సారిక అఖిలకు రూ.2 లక్షలు, చిక్కాల వీధికి చెందిన కిల్లంపూడి సాయి ఈశ్వర్ మోహణ్ కుషాల్‌కు రూ.45 వేలు, కె.ఎల్.పురానికి చెందిన నడింపల్లి వెంకట రామకృష్ణ రాజుకు రూ.4 లక్షల చొప్పున సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ వెంపడాపు విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్ కోలగట్ల శ్రావణి, విభిన్న ప్రతిభావంతుల విభాగం సహాయ సంచాలకులు జగదీష్ పాల్గొన్నారు.

## ప్రజారంజక పాలన సాగిస్తున్న సీఎం జగన్

**– నగర పంచాయితీ వైస్ చైర్మన్ రామారావు**



**నెల్లిమర్ల, జనవరి 9 ప్రభాతవార్త :** సీఎం జగన్మోహనరెడ్డి రాష్ట్రంలో ప్రజారంజక పాలన సాగిస్తున్నారని నగర పంచాయితీ వైస్ చైర్మన్ సవ ముద్రపు రామారావు అన్నారు. రాష్ట్రంలో జగన్మోహనరెడ్డి ప్రజా సంకల్పయాత్ర నిర్వహించి నాలుగు సంవత్సరాలు పూర్తయిన సందర్భాన్ని పురస్కరించుకుని సోమవారం జరజాపుపేటలో వైసిపి నాయకులు సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా తొలుత గ్రామంలో ఉన్న వైఎస్ఆర్ నిలువెత్తు విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వైస్ చైర్మన్ రామారావు మాట్లాడుతూ పాదయాత్రలో వివిధ వర్గాలకు చెందిన ప్రజలను కలిసి వారి కష్టసుఖాలు తెలుసుకుని జగన్మోహనరెడ్డి "పెద్ద మనసు చాటుకున్నారని అన్నారు. పాదయాత్రలో ప్రజల కష్టాలను తెలుసుకుని ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయగానే వారి సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టారని అన్నారు. నవ రత్నాల కార్యక్రమం ద్వారా రాష్ట్రంలోని అన్ని వర్గాలకు ప్రజలకు ఆర్థిక భరోసా కల్పించారని రామారావు వివరించారు. ఈ తరహా నాయకుడు ఈ రాష్ట్రానికి అవసరమని ఆయన ఉద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాగవంశం కార్పొరేషన్ డైరెక్టర్ మద్దిల వాసు, ఎఎంసి డైరెక్టర్ పోలుబోతు నారాయణమూర్తి, వైసిపి నాయకులు నల్లి శ్రీను, తుమ్మ్మ నారా యణమూర్తి, పాండ్రంకి సత్యనారాయణ, ఎం.ఎం. నాయుడు. తుమ్మ్మ వెంకటరమణ, మన్యపురి మోహనరావు, మద్దిల శ్రీను, హైమావతి, మాత సంధ్య, మద్దిల రేణుక తదితరులు పాల్గొన్నారు.

## 40వ సచివాలయం అడ్మిన్ సెక్రటరీ సస్పెన్షన్

**విజయనగరం, కార్పొరేషన్, జనవరి 9 ప్రభాతవార్త :** నగరపాలక సంస్థ పరిధిలోని 40వ సచివాలయం అడ్మినిస్ట్రేటివ్ సెక్రటరీ పొదిలాపు కనకరాజును సస్పెండ్ చేస్తూ జిల్లా కలెక్టర్ ఎ.సూర్యకుమారి ఉత్తర్వులు జారీ చేశారు. బిఎల్ఓ విధి నిర్వహణలో తీవ్ర నిర్లక్ష్యం వహించినందున కనకరాజును విధుల నుంచి తప్పించారు. నగరంలోని సచివాలయాల పనితీరుపై జిల్లా కలెక్టర్ సూర్యకుమారి ఎప్పుడుకప్పుడు అసంతృప్తి వ్యక్తం చేస్తూనే ఉన్నారు. విధి నిర్వహణలో కొంతమంది వార్డు సచివాలయాల కార్యదర్శులు వ్యవహరించడమే కాకుండా రికార్డుల నిర్వహణ పట్ల సరైన దృష్టి సారించడం లేదనే విమర్శలు ఉన్నాయి. అయితే కలెక్టర్ ఏ సచివాలయం తనిఖీకి వెళ్ళినా అక్కడ సచివాలయాల ఉద్యోగులపై అసహనం వ్యక్తం చేస్తూనే ఉన్నారు. దీని ప్రధాన కారణం సచివాలయాల కార్యదర్శులు సక్రమంగా పని చేయకపోవడమేనని తెలుస్తోంది. అయితే విధి నిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన వారిపై ఉపేక్షించబోమని కలెక్టర్ సూర్యకుమారి హెచ్చరించారు. విధి నిర్వహణలో నిర్లక్ష్యం ప్రదర్శించిన వారిపై కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు.

## జనవరి 9వ తేదీ ప్రతీ తెలుగువారు గర్వించదగ్గ రోజు

**– తెలుగుదేశం పార్టీ స్థాపించి 40 ఏళ్ల పూర్తి**

**– శృంగవరపుకోట మాజీ ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి**



**శృంగవరపుకోట, జనవరి 9 ప్రభాతవార్త :** తెలుగుదేశం పార్టీ స్థాపించి 40 ఏళ్లు పూర్తయ్యాయని శృంగవరపుకోట నియోజకవర్గ ఇన్‌ఛార్జి, మాజీ శాసన సభ్యురాలు కోళ్ల లలిత కుమారి అన్నారు.ఈ సందర్భంగా ఆమె విలేకరులతో మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు, తెలుగు ప్రజల ఆరాధ్యదైవం స్వర్గీయ నందమూరి తారక రామారావు రాజకీయ ప్రవేశం చేసి 40 ఏళ్లు నిండాయన్నారు. అన్న గారు స్వప్నం వాస్తవ రూపం దాల్చిన రోజని, బడుగులకు రాజ్యాధికారం దక్కిన రోజుని గుర్తు చేశారు. 1983 జనవరి 9 తెలుగునాట అన్న 'ఎన్టీఆర్' ముఖ్యమంత్రిగా మొదటిసారి ప్రమాణస్వీకారం స్వీకారం చేసిన రోజుని వివరించారు. తెలుగు గడ్డపై కొత్త చరిత్రకు నాంది పలికిన రోజుని, తెలుగు వెలుగులు విరజిమ్మిన రోజుని పేర్కొన్నారు. ప్రతి తెలుగువాడు గర్వించిన రోజు... అదే, 40 ఏళ్ల క్రితం తెలుగుదేశం తొలి ప్రభుత్వం ఏర్పడిన ఈరోజు సరిగ్గా 39 సంవత్సరాల క్రితం ఇదే రోజున అన్నగారు ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారన్నారు. అదేవిధంగా 1983 జనవరి 9 తెలుగు కీర్తి దిగ్దిగంతాలు దాటిన రోజుని, రాజకీయం ఏసీ గదులు దాటి గుడిసెకు చేరిన రోజున్నారు. ఆ రోజుల్లోనే ఇదే రోజు ప్రజాదరణ పొందిన మహామనిషిగా జనవరి 9వ తేదీన లాల్ బహదూర్ స్టేడియం రికార్డు సంఖ్యలో రెండున్నర లక్షల మంది జనంతో కిటకిటలాడిందన్నారు. చాలామంది లోపలికి వెళ్లలేక బయటే ఆగిపోయారన్నారు. ఆ చారిత్రక సన్నివేశాన్ని స్వయంగా చూసేందుకు రాష్ట్రం నలుమూలల నుంచీ లారీల్లో, రైళ్ళలో, బస్సుల్లో జనాలు తరలివచ్చారన్నారు. హైదరాబాద్ నగరమంతా పండుగ..నందమూరి తారకరామారావు మొట్టమొదటిసారి ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేసి నేటికి 40 ఏళ్ళు పూర్తయిందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రెడ్డి వెంకన్న, శృంగవరపుకోట టీడీపీ మండల పార్టీ అధ్యక్షుడు జి.ఎస్.నాయుడు, టిడిపి సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బొబ్బిలిలో వైభవంగా వేణుగోపాలుడి పూలంగి సేవ...!





**బొబ్బిలి (ప్రభాత వార్త) :** విజయనగరం జిల్లా బొబ్బిలిలో వేణుగోపాలుడి పూలంగి సేవ వైభవంగా జరిగింది. ఏటా ధనుర్మాసంలో నిర్వహించే ఈ ఉత్సవాన్ని ఆలయ వంశీకులు మాజీ మంత్రి సుజయ్ కృష్ణ రంగారావు, సోదరుడు బేబినాయన శాస్త్రోకంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని తిలకించేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ వేడుకకు కడియం, బెంగళూరు, పూణే, కోల్‌కతా, ఇతర ప్రాంతాల నుంచి వేలాది రకాల పూలు తీసుకొచ్చి ఆలయాన్ని, దేవతామూర్తుల విగ్రహాలను సుందరంగా తీర్చిదిద్దారు.

## గ్రామ స్వరాజ్యాన్ని తీసుకువచ్చింది సీఎం జగన్మోహన్‌రెడ్డి



**విజయనగరం (ప్రభాత వార్త) :** గ్రామ స్వరాజ్యాన్ని తీసుకువచ్చి, బాపూజీ కలలను సాకారం చేసిన వ్యక్తి ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి అని డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి అన్నారు. ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆనాడు చేపట్టిన ప్రజా సంకల్ప పాదయాత్రకు జనవరి 9వ తేదీ నాటికి నాలుగేళ్ల పూర్తి అయిన సందర్భంగా సోమవారం తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. అన్ని వర్గాల ప్రజల కష్టాలను ప్రజాసంకల్పయాత్ర ద్వారా చూసి నేను విన్నాను, నేను ఉన్నాను అంటూ ప్రజలకు భరోసా, ధైర్యాన్ని కల్పించింది జగన్మోహన్‌రెడ్డి అని అన్నారు. వాలంటరీ వ్యవస్థ ద్వారా అవినీతికి తావులేని విధంగా ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు అందిస్తున్నారని తెలిపారు. ప్రజా సంకల్ప పాదయాత్రలో మూడు లాంతర్ల జంక్షన్ వద్ద ఏర్పాటు చేసిన సభలో జిల్లాకు ప్రభుత్వ వైద్య కళాశాల ఇస్తామని ఇచ్చిన హామీని నిలబెట్టుకున్నారని తెలిపారు. విజయనగరంలో జూనియర్ కళాశాల, డిగ్రీ కళాశాల కూడా తీసుకొచ్చిన ఘనత వైసిపిదేనన్నారు. ఈ సమావేశంలో నగర మేయర్ వెంపడాపు విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్ కోలగట్ల శ్రావణి, నగర పార్టీ అధ్యక్షులు ఆశపు వేణు, జోనల్ ఇన్‌ఛార్జిలు, కార్పొరేటర్లు పాల్గొన్నారు.

## నాణ్యతతో కూడిన భోజనాన్ని అందించాలి : ఎంఈఓ



**వంగర, జనవరి 9 ప్రభాతవార్త :** మండలంలో మద్ది వలస ఎం.పి.పి పాఠశాలను ఎంఈఓ వై.దుర్గారావు సోమవారం పరిశీలించారు ముందుగా స్కూలు యొక్క రికార్డులు పరిశీలించారు. పిల్లలు హాజర్ పట్టికను పరిశీలించి ఆయన హెచ్ఎం మోహన్ రావుతో మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న జగనన్న గోరుముద్ద పిల్లలకు రుచికరంగా వండి పెట్టించే బాధ్యత మనపై ఉందని ఆయన అన్నారు. పిల్లలకి వండిపెట్టిన ఆహారాన్ని ఆయన పరిశీలించి రుచి చూసి సంతృప్తి వ్యక్తం చేశారు.

### జిల్లా సర్వజన ఆసుపత్రిని తనిఖీ చేసిన

## రాష్ట్ర ఆరోగ్యశాఖామంత్రి విడదల రజని

**– రోగులతో మాట్లాడి వైద్య సేవలపై ఆరా**



**విజయనగరం (ప్రభాత వార్త) :** జిల్లా సర్వజన ఆసుపత్రిని, రాష్ట్ర వైద్యారోగ్యశాఖామంత్రి విడదల రజని సోమవారం తనిఖీ చేశారు. నూతనంగా నిర్మించిన ఓపి రిజిస్ట్రేషన్ బ్లాక్, సెమినార్ హాలును ముందుగా సందర్శించారు. అనంతరం ఆసుపత్రిలోని వివిధ విభాగాలను, వార్డులను, ఐసియు విభాగాలను తనిఖీ చేశారు. డాక్టర్ వైఎస్ఆర్ ఆరోగ్య సేవలపై ఆరా తీశారు. రోగుల పేర్లను నమోదు చేసిన రిజిష్టర్లను పరిశీలించారు. ఆసుపత్రిలో జిల్లా కలెక్టర్ ఎ.సూర్యకుమారి చొరవతో ఇటీవలే సిఎస్ఆర్ నిధులతో ఆధునీకరించిన అత్యాధునిక ఆపరేషన్ థియేటర్‌ను చూసి అభినందించారు. మహిళల జనరల్ వార్డును సందర్శించారు. రోగులతో మాట్లాడి వైద్య సేవలు, మందుల సరఫరా తదితర అంశాలపై మంత్రి ఆరా తీశారు. ఈ పర్యటనలో డిప్యుటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి, జిల్లా పరిషత్ ఛైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, ఎమ్మెల్యే బొత్స అప్పలనరసయ్య, వైద్య ఆరోగ్యశాఖ ముఖ్య కార్యదర్శి ఎంటి కృష్ణబాబు, ఎపిఎంఎస్ఐడిసి మేనేజింగ్ డైరెక్టర్ మురళీధరెడ్డి, జిల్లా కలెక్టర్ ఎ.సూర్యకుమారి, డిఎం అండ్‌హెచ్ఓ డాక్టర్ ఎస్.వి.రమణకుమారి, డిసిహెచ్ఎస్ గౌరీశంకర్, వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పద్మలత, ఆసుపత్రి సూపరింటిండెంట్ అప్పలనాయుడు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## యువశక్తితో జనసేన సత్తా చాటుదాం..

**– వైఎస్ఆర్‌సీపీ నాయకులను ఇంటికి పంపుదాం**

**– జనసేన నాయకులు పితాని బాలకృష్ణ**



**విజయనగరం (ప్రభాత వార్త) :** రణస్థలంలో ఈ నెల 12న జనసేన పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించనున్న యువ శక్తి సభను విజయంతం దిశగా ప్రజల్లోకి తీసుకెళ్లాలనే కార్యక్రమంలో భాగంగా జనసేనపార్టీ నాయకులు గురాన అయ్యలు ఆధ్వర్యంలో సోమవారం ఉదయం హోటల్ జి.ఎస్.ఆర్.లోని కార్యాలయంలో యువతతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా యువశక్తి కార్యక్రమానికి జిల్లాకు వచ్చిన యువశక్తి ప్రచారకర్తలు, పార్టీ పెద్దలు పితాని బాలకృష్ణ, బొలిసెట్టి శ్రీనివాస్ హాజరయ్యారు. ఈ సందర్భంగా నాయకులు పితాని బాలకృష్ణ మాట్లాడుతూ ఉత్తరాంధ్ర యువత విద్య, ఉద్యోగ, ఉపాధి అవకాశాల కోసం ఇతర ప్రాంతాలకు కూలీల్లా వలస పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఉత్తరాంధ్రలో ఉపాధి అవకాశాలు ఉన్నా వెనుకబాటుతనం పోగొట్టడానికి, యువతలో చైతన్యం తెచ్చేందుకు జనసేన అధినేత పవన్‌కల్యాణ్ యువశక్తి కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని తెలిపారు. మరో నాయకులు బొలిసెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ ఉత్తరాంధ్రలో ఉన్న వైఎస్ఆర్‌సీపీ మంత్రులు, నాయకులు బాగుపడ్డారే తప్పా ప్రజలను, యువతీ యువకులను గాలికొదిలేసారని వాపోయారు. రాష్ట్ర ప్రధన కార్యదర్శి పాలవలస యశస్వి మాట్లాడుతూ గత, ప్రస్తుత పాలకులు యువతీ యువకులకు ఉపాధిని కల్పించడంలో నిర్లక్ష్యం వహించారని, దేశానికి వెన్నుముక యువత అయినా వారి శక్తిసామర్థ్యాలను నిర్వీర్యం చేస్తున్నారన్నారు. సమావేశం నిర్వాహకులు, జనసేన నాయకులు గురాన అయ్యలు మాట్లాడుతూ యువశక్తికి పార్టీ పెద్దల సలహాలు, సూచనలు మేరకు యువశక్తి ప్రచారంలో భాగంగా కళాశాలలకు వెళ్లి విద్యార్థులతో సమావేశాలు జరిపి, యువశక్తి గోడ పత్రికలను, అంటించే పత్రికలను, కరపత్రాలను పంచి పట్టణ, గ్రామాల్లో అవగాహన కల్పించామని, జనవరి 12న జరుగు యువశక్తి సభకు భారీగా తరలి వెళ్తామని తెలిపారు. యువశక్తి కార్యక్రమానికి భారీ ఎత్తున తరలి రావాలని యువశక్తితో జనసేన పార్టీ సత్తాచాటి, వైఎస్ఆర్‌సీపీ నాయకులను ఇంటికి పంపి బుద్ధి చెప్పాలని జనసేన నాయకులంతా ముక్త కంఠంతో ధ్వజమెత్తారు. జనసేన నాయకులు ఆదాడ మోహనరావు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో నాయుకురాలు లోకం మాధవి, ఉత్తరాంధ్ర వీర మహిళా రీజనల్ కోఆర్డినేటర్ తుమ్మి లక్ష్మిరాజ్, చేనేత విభాగం కార్యదర్శి కాటం అశ్విని, వీర మహిళలు గంట్లాన పుష్పకుమారి, మాతా గాయిత్రి, భారతి, జిల్లా లీగల్ సెల్ అధ్యక్షుడు డోల రాజేంద్రప్రసాద్, జనసేన నాయకులు రౌతు సతీష్, వంక నరిసింగరావు, యర్నాగుల చక్రవర్తి, రవితేజ, పిడుగు సతీష్, లోపింటీ కళ్యాణ్, మేడేపల్లి పవన్, జి.వెంకటేష్, వి.నవీన్ కుమార్, పిళ్లా మణికంఠ, పి.శరత్, జనసైనుకులు పాల్గొన్నారు.

## జీవో నెం.1పై ప్రతిపక్షాలంతా కలిసి పోరాడుతాం



**విజయనగరం (ప్రభాత వార్త) :** రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం ప్రతిపక్షాల, ప్రజాసంఘాల హక్కులను కాలరాస్తోందని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ అన్నారు. ఈ దుర్మార్గమైన జీవోపై ప్రతిపక్షాలన్నీ కలిసి పోరాటం చేస్తామని తెలిపారు. టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యులు పి.అశోక్‌గజపతి రాజును సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ సోమవారం ఆయన బంగ్లాలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఇద్దరూ పలు విషయాలపై చర్చించారు. అనంతరం రామకృష్ణ మీడియాతో మాట్లాడుతూ అశోక్‌తో తనకు ఎప్పటి నుంచో మంచి అనుబంధం ఉందని, అందువల్లే ఆయనను కలుసుకున్నానని తెలిపారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న వైసీపీ ప్రజా సమస్యలను గాలి కొదిలేసిందన్నారు. స్పీకర్ స్థానంలో ఉన్న వ్యక్తి కూడా దారుణంగా వ్యవహరిస్తున్నారన్నారు. మంత్రులు సైతం ఇష్టానుసారం మాట్లాడుతున్నారని, జిఓ నెంబరు-1తో రాష్ట్రంలో గందరగోళం సృష్టిస్తున్నారన్నారు. జీవో నెంబర్ ఒకటి ప్రతిపక్షాలకు అర్థం కావడం లేదంటూ బొత్స సత్య నారాయణ మాట్లాడుతున్నారని, తమకు క్లాసుపెట్టి మంత్రి బొత్స వివరిస్తే బాగుంటుందని హితవు పలికారు. బొత్సకు ఏ విషయంలోనూ సరిగా మాట్లాడడం చేతకాదన్నారు. వైసీపీ దుర్మార్గాలపై పోరాటం ఆగదన్నారు.

## ఎన్‌టిఆర్ ఆశయాలతోనే ముమ్మందుకు..



**విజయనగరం (ప్రభాత వార్త) :** ఎన్‌టిఆర్ ఏ ఆశయంతో పార్టీని స్థాపించారో అదే ఆశయాలతో నేటికీ కొనసాగుతోందని టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యులు పి.అశోక్‌గజపతిరాజు అన్నారు. పార్టీ ఏర్పాటై 40 ఏళ్లయిన సందర్భంగా సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ముందుగా ఎన్‌టిఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సుదీర్ఘ చరిత్రలోనే అనేక సార్లు అధికారంలోకి వచ్చామని, ప్రతి పక్షంలోనూ ఉన్నామని తెలిపారు. వెనుకబడిన వర్గాలకు, మహిళలకు అవకాశాలు ఇచ్చిన పార్టీ తమదని, భాషను, సంస్కృతిని కాపాడడంలో పార్టీ క్రియాశీలకపాత్ర పోషించిందని అన్నారు. ప్రస్తుతం రాష్ట్రం రివర్స్ గేర్‌లో వెళ్తుందని, కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన డబ్బులను కూడా నొక్కేస్తున్నారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం విపరీతమైన పన్నులతో ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తోందన్నారు. బ్రిటీష్ కాలం నాటి నియంత చట్టాలను తీసుకొస్తున్నారన్నారు. జీవో నెంబర్ ఒకటితో ప్రతిపక్షాలను అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నారని దుయ్యబట్టారు. రాజ్యాంగ వ్యతిరేక పనులపై తామెప్పుడూ పోరాటం చేస్తునే ఉంటామన్నారు. ఈ సమావేశంలో టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఐవిపి రాజు, నగర పార్టీ అధ్యక్షులు లక్ష్మీవర ప్రసాద్, కార్యదర్శి బంగారు బాబు, మండల పార్టీ అధ్యక్షులు బొద్దల నర్సింగరావు, నాయకులు కంది మురళీనాయుడు తదితరులు పాల్గొన్నారు.

### కెనైన్ ఫస్ట్ ఎయిడ్ శిక్షణలో

## ప్రథమ స్థానంలో నిలిచిన డాగ్ హ్యాండలర్ భరత్ కుమార్

**విజయనగరం క్రైం (ప్రభాత వార్త) :** ఇటీవల ఇంటిలిజెన్స్ సెక్యూరిటీ వింగ్ ఆధ్వర్యంలో మంగళగిరిలో నిర్వహించిన 'కెనైన్ ఫస్ట్ ఎయిడ్' శిక్షణలో జిల్లా ఆర్మడ్ రిజర్వు విభాగానికి చెందిన వై.భరత్ కుమార్, పోలీసు డాగ్ రూబీ ప్రథమ స్థానంలో నిలిచారు. ప్రథమ స్థానంలో నిలిచిన వై.భరత్ కుమార్, డాగ్ రూబీతో కలిసి జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీ ఎం.దీపికను మర్యాద పూర్వకంగా కలవగా, వారిని జిల్లా ఎస్పీ ఎం.దీపిక ప్రత్యేకంగా అభినందించారు. మంగళగిరిలో డిసెంబర్ 7 నుండి 23 వరకు ఇంటిలిజెన్స్ సెక్యూరిటీ విభాగం ఆధ్వర్యంలో పోలీసు డాగ్స్‌కు అవసరమైన ప్రథమ చికిత్స, వివిధ సేంపిల్స్ కలెక్షన్ గురించి ప్రత్యేక శిక్షణ నిర్వహించారు. ఈ శిక్షణలో డాగ్ హ్యాండలర్ వై.భరత్ కుమార్ మంచి ప్రతిభ కనబర్చారు. అనంతరం శిక్షణ ముగింపు సమయంలో నిర్వహించిన పరీక్షల్లో వై.భరత్ కుమార్, పోలీసు డాగ్ రూబీ ప్రథమ స్థానంలో నిలిచారు.



# 'వీరసింహారెడ్డి' సెన్సార్ కంప్లీట్

**12న ప్రపంచ వ్యాప్తంగా రిలీజ్**

గాడ్ ఆఫ్ మాసెస్ నటసింహ నందమూరి బాలకృష్ణ హీరోగా, బ్లాక్‌బస్టర్ మేకర్ గోపీచంద్ మలినేని దర్శకత్వంలో ప్రతిష్టాత్మకంగా తెరకెక్కుతున్న మోస్ట్ అవైటెడ్ మూవీ వీరసింహారెడ్డి . ఇప్పటికే విడుదలైన వీరసింహారెడ్డి టీజర్, ట్రైలర్ సెన్సేషనల్ హిట్స్ అయ్యాయి.. ప్రేక్షకులు ఎంతగానో ఎదురుచూస్తున్న వీరసింహారెడ్డి తాజాగా సెన్సార్ కార్యక్రమాలను పూర్తిచేసుకుంది.. సెన్సార్ బోర్డు ఈచిత్రానికి యుబైఎ సర్టిఫికెట్ ఇచ్చింది.. బాలకృష్ణ పవర్ ప్యాక్డ్ పెర్ఫామెన్స్, గోపీచంద్ మలినేని టేకింగ్, సాయిమాధవ్ బుర్రా రాసిన ఇంటెన్స్ డైలాగులు, చార్ట్‌బస్టర్ ఆల్బమ్, ఎస్.థమన్ స్కోర్ చేసిన బీజిఎం, హై ఆక్టివ్ యాక్షన్ ఎపిసోడ్స్, సెకండాఫ్‌లో ఎమోషనల్ పార్ట్ సినిమాకు హైలెట్‌గా నిలుస్తాయి. అన్ని హంగులతో పర్ఫెక్ట్ ఫెస్టివల్ మూవీతో వస్తున్నందుకు సెన్సార్ అధికారులు కూడ టీమ్‌ను అభినందించారు. బాలకృష్ణ సరసన శ్రుతిహాసన్ హీరోయిన్ కథానాయికగా నటిస్తున్న ఈచిత్రాన్ని మైత్రీ మూవీస్ మేకర్స్ పతాకంపై నిర్మాతలు నవీన్ యెర్నేని, వై.రవిశంకర్ ఈచిత్రాన్ని భారీగా నిర్మిస్తున్నారు... ఈచిత్రంలో దునియా విజయ్, వరలక్ష్మీశరత్‌కుమార్ కీలకపాత్రలు పోషిస్తున్నారు.. చంద్రిక రవి ప్రత్యేక పాటలో సందడి చేయగా, హనీరోజ్ కీలక పాత్ర పోషించింది. సంక్రాంతి కానుకగా జనవరి 12న వీరసింహారెడ్డి ప్రపంచ వ్యాప్తంగా గ్రాండ్ విడుదలవుతుంది.

# 'హంట్' యాక్షన్ మేకింగ్ వీడియో

నైట్రో స్టార్ సుధీర్‌బాబు కథానాయకుడిగా భవ్య క్రియేషన్స్ పతాకంపై ప్రముఖ నిర్మాత వి.ఆనంద ప్రసాద్ నిర్మించిన సినిమా హంట్.. మహేష్ దర్శకత్వం వహిస్తున్నారు. రిపబ్లిక్ డే కానుకగా జనవరి26న థియేటర్లలో విడుదల కానుంది. హీరో రానా దగ్గుబాటి సోమవారం ఈసినిమా యాక్షన్ మేకింగ్ వీడియోను సోషల్‌మీడియా ద్వారా విడుదల చేశారు హాలీవుడ్ సినిమాల్లో యాక్షన్ సన్నివేశాలకు ఏమాత్రం తీసిపోని విధంగా హంట్ సినిమాలో యాక్షన్ దృశ్యాలను తెరకెక్కించారని ఆ మేకింగ్ వీడియో చూస్తే తెలుస్తోంది. సుధీర్‌బాబు, భరత్, యాక్షన్ టీం పడిన కష్టం ఈవీడియాలో కన్పించింది.. డూప్స్,రోప్స్ లేకుండా ప్రేక్షకులకు రియలిస్టిక్ ఎక్స్‌పీరియన్స్ ఇవ్వటం కోసం చిత్ర బృందం కష్టపడింది.. యాక్షన్ సన్నివేశాల గురించి హీరో సుధీర్‌బాబు మాట్లాడారు హంట్ రెగ్యులర్ ఫార్ములాలో వెళ్లే సినిమా కాదని అన్నారు. కథనం నిజాయతీగా చెప్పే ప్రయత్నం చేశామన్నారు. క్యాంపస్ యూనివర్స్ కాస్‌కేడ్స్ అని ఒక టీం ఉందని, ఫ్రాన్స్‌లో ఉంటారని అన్నారు. వాళ్లను కొన్ని సంవత్సరాలుగా ఇన్‌స్టాగ్రామ్‌లో ఫాలో అవుతున్నానని అన్నారు. చాలా కొత్తగా ఇంటర్నేషనల్ స్టాండర్డ్స్ ఫైట్స్ చేస్తుంటారని తెలిపారు. స్టంట్ పీపుల్ కూడ రోప్స్, బెడ్స్ వాడలేదని, సినిమాలో ఎక్కడా ఒక్క రోప్, బెడ్ వాడలేదని అన్నారు. మా కెమెరామెన్ ఉన్నా. ఫైట్స్ వరకు ఆటీమ్ కెమెరామెన్ వర్క్‌చేశారని అన్నారు. ఆయన కూడ ఫైటర్, స్టంట్‌మన్ అన్నారు. భరత్‌కు కూడ యాక్షన్ సీక్వెన్స్ ఉందని పేర్కొన్నారు. సీజీ వర్క్స్ లేకుండా ఫైట్స్ కూడ రియల్‌గా ఉండాలని అనుకున్నామని తెలిపారు. అందుకే అన్ని కెమెరాలు వాడమని వెల్లడించారు. అన్నియాంగిల్స్‌లో షూట్ చేశామని వివరించారు.. సినిమాలో యాక్షన్ మాత్రమే కాదు.. చాలా కథ ఉందని పేర్కొన్నారు. దర్శకుడు మహేష్ మాట్లాడుతూ, సినిమాలో యాక్షన్ సీక్వెన్సులు ఒక ఈవెంట్‌లా ఉంటాయన్నారు. రియల్, రా, రస్టిక్ యాక్షన్ సీక్వెన్సులన ప్రేక్షకులు చూస్తారన్నారు. సుధీర్‌బాబుగారు చాలా బాగా చేశారని తెలిపారు. కార్యక్రమంలో నిర్మాత వి.ఆనంద ప్రసాద్ మాట్లాడుతూ, అవుట్ అండ్ అవుట్ యాక్షన్ ఎంటర్‌టైన్ అన్నారు. హై ఓల్టేజ్ యాక్షన్ థ్రిల్లర్‌గా తెరకెక్కించినట్టు తెలిపారు. మార్వెల్ స్టూడియోస్ నిర్మించిన పలు చిత్రాలకు వర్క్‌చేసిన రేనాడ్ పవెరో, బ్రయాన్ విజియర్ ఈచిత్రంలో స్టంట్స్ కంపోప్ చేశారని తెలిపారు. జనవరి 26న సినిమాను థియేటర్లలో విడుదల చేస్తున్నామని తెలిపారు.



# 'బుట్టబొమ్మ' ఫస్ట్ సింగిల్



ఫార్చ్యూన్స్ ఫోర్ సినిమాస్‌తో కలిసి ప్రముఖ నిర్మాణ సంస్థ సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ నిర్మిస్తున్న ఫీల్‌గుడ్ రూరల్ డ్రామా బట్టుబొమ్మ.. అనిక సురేంద్రన్, సూర్య వశిష్ట , అర్జున్ దాస్ ప్రధానపాత్రలు పోషిస్తున్న ఈచిత్రానికి నూతన దర్శకుడు శౌరి చంద్రశేఖర్ రమేష్ దర్శకత్వ వహిస్తున్నారు.. స్వీకర్ అగస్తి సంగీతం అందిస్తున్నారు.. ఈచిత్రం నుంచి మోహన భోగరాజు ఆలపించిన పేరు లేని ఊరు లోకి.. అనే మొదటి పాటను సోమవారం విడుదలచేశారు.. ఈ పాట మనకు మొబైల్ సంభాషణల ద్వారా ప్రధాన ఆకర్షణ లుగా నిలిచాయి.. అవి మనల్ని పాత్రల యొక్క చిన్న ప్రపంచంలోకి తీసుకెళ్లనున్నాయి.. అంకె మారి లంకె వేసే కొత్త సంఖ్య వచ్చిందా.. అంటూ సనాపతి భరద్వాజ్ పాత్రుడు అందించిన సాహిత్యం పాట సందర్భానికి తగ్గట్టుగా అర్థవంతంగా ఆకట్టుకునేలా ఉంది..ఈ చిత్రంలో నవ్య స్వామి, నర్రా శ్రీను, పమ్మి సాయి, కార్తీక్ ప్రసాద్, వాసు ఇంటూరి, మిర్చి కిరణ్, కంచరపాలెం కిషోర్, మధుమణి తదితరులు నటిస్తున్నారు. జనవరి 26న థియేటర్లలో ఈచిత్రం విడుదల కానుంది.. ఈచిత్రానికి ఎస్.నాగవంశీ, సాయి సౌజన్య నిర్మాతలు.

## అందుకే తెలుగు సినిమాకు, ప్రేక్షకులకు

# ఎప్పటికీ రుణపడి ఉంటా



టాలీవుడ్ స్టార్ భామ సమంత రూత్ ప్రభు తాజాగా చేస్తున్న గ్రాండియర్ మైథలాజికల్ మూవీ 'శాకుంతలం'.. ప్రముఖ భారీ సినిమాల దర్శకుడు గుణశేఖర్ తెరకెక్కిస్తున్నారు. ఈమూవీలో సమంత శకుంతల పాత్ర చేస్తున్నారు.. దుష్యంతుడిగా మలయాళ నటుడు దేవ్ మోహన్ కన్పించ నున్నారు. మెలొడీ బ్రహ్మ మణిశర్మ సంగీతం అందిస్తున్నారు.. ఈచిత్రాన్ని దిల్ రాజు సమర్పిస్తున్నారు. గుణా టీమ్ వర్క్స్ బ్యానర్‌పై గుణశేఖర్ కుమార్తె నీలిమ గుణ ఎంతో భారీవ్యయంతో ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. ఈ చిత్రం పోస్ట్ ప్రొడ క్షన్ పనులు జరుపు కుంటోంది.. ఈ మూవీని ఫిబ్రవరి 17న విడుదల చేయనున్నారు. తాజాగా సోమవారం ఈ మూవీ అఫీషియల్ ట్రైలర్‌ను విడుదల చేశారు. ఈసందర్భంగా సమంత మాట్లాడారు.. ఈచిత్రానికి గుణశేఖర్‌గారు ప్రాణంపెట్టారని, ప్రతి ఒక్క అంశాన్ని ఎంతో నిశితంగా పరిశీలించి ఎంతో అద్భుతంగా తెరకెక్కించారని అన్నారు. అలాగే తనకుజీవితంలో ఎన్ని సమస్యలు ఎదురైనా తనతో ఎపుడూ సినిమా తోడుగా ఉండటంతో పాటు తన అభిమానులు కూడ అండగా నిలిచారన్నారు. అందుకే ఎప్పటికీ తాను సినిమాలకి అలాగే సినిమా ప్రేక్షకులకు

> 'ఈచిత్రానికి గుణశేఖర్‌గారు ప్రాణంపెట్టారు.. ప్రతి ఒక్క అంశాన్ని ఎంతో నిశితంగా పరిశీలించి ఎంతో అద్భుతంగా తెరకెక్కించారు. . నాకు జీవితంలో ఎన్ని సమస్యలు ఎదురైనా ఎపుడూ సినిమా తోడుగా ఉండటంతో పాటు నా అభిమానులు కూడ నాకు అండగా నిలిచారు.'



ఎప్పటికీ రుణపడి ఉంటానని ఒకింత కన్నీటి పర్యంతమయ్యారు.. ఈసందర్భంగా దర్శకుడు గుణశేఖర్ మాట్లాడుతూ ఎంతో ఎమోషనల్‌కు లోనయ్యారు. శాకుంతలం సినిమాకు ముగ్గురు హీరోలని ఆయన చెప్పారు. సినిమాలో కథకు హీరోగా దేవ్ మోహన్ అయితే, సినిమాలో హీరో సమంత అన్నారు.. ఇక తెరవెనుక ఉండి అంతా నడిపించిన దిల్‌రాజు మరో హీరో అన్నారు.. తనలాంటి మేకర్స్‌కు దిల్ రాజు లాంటి వారు దొరకటం అదృష్టమని సినిమాకు ఎలాంటి కాలిక్యులేషన్స్ లేకుండా ఆయన ఇచ్చిన సపోర్ట్ చాలా గొప్పదని అన్నారు. తన కుమార్తె నీలిమ ఇండియాకు వచ్చిన వెంటనే నిర్మాత అవుతానని చెప్పిందని, నేను ఒక కథ చెబితే అది కాదు.. పురాణ కథ కావాలని అడిగిందన్నారు. అందుకే శాకుంతలం సినిమా చెప్పానని, ఇక ఈసినిమా కథ చెప్పగానే సమంత అయితేనే శకుంతల పాత్రకు పర్ఫెక్ట్ అని నీలిమ అందని గుణశేఖర్ తెలిపారు. ఈసినిమా కోసం సమంత చాలా కష్టపడ్డారని అన్నారు. శకుంతలగా సమంత పూర్తి స్థాయి న్యాయం చేసిందని అన్నారు. ఈసినిమా బాగా వచ్చిందని, మంచి కథలను తెలుగు ప్రేక్ష కులు ఎపుడూ ఆదరిస్తారని అన్నారు. కాబట్టి ఈసినిమాను కూడ వారు తప్పకుండా ఆదరి స్తారని అన్నారు. ఒక దశలో గుణశేఖర్ ఎమోషనల్ అవ్వగా ఆయన్ని చూసి సమంత కూడ కంట తడిపెట్టారు.

# అడివి శేష్ జీ2 ఫస్ట్‌లుక్



హిట్-2తో డబుల్ హ్యాట్రిక్ హిట్‌లను పూర్తిచేసిన ప్రామిసింగ్ యంగ్ హీరో అడివిశేష్ . ఇటీవలే తమ తదుపరి ప్రాజెక్టుగా గూఢచారి సీక్వెల్ అయిన జీ2ను అనౌన్స్‌చేశారు. గూఢా చారి ఇండియాలో సెట్‌చేయగా, జీ2 ఇంటర్నేషనల్‌గా ఉండబోతోంది.. ఈచిత్రానికి కథను శేష్ స్వయంగా అందించారు. మేజర్ ఎడిటర్ వినయ్‌కుమార్ సిరిగినీడి ఈసినిమాతో దర్శకుడిగా పరిచయం కాబోతున్నారు. ది కాశ్మీర్ ఫైల్స్, కార్తికేయ2 , మేజర్ వంటి ఆల్ ఇండియా హిట్‌లను అందించిన ప్రముఖ నిర్మాతలు టీజీ విశ్వప్రసాద్ అభిషేక్ అగర్వాల్, పీపుల్ మీడియా ఫ్యాక్టరీ, అభిషేక్ అగర్వాల్ ఆర్ట్స్, ఏకెఎంటర్‌టైన్‌మెంట్స్ ఇండియా ప్రై.లిమిటెడ్ బ్యానర్లపై సంయుక్తంగా ఈచిత్రాన్ని నిర్మించనున్నారు.. ముంబైలో జరిగిన ప్రెస్‌మీట్‌లో ఫస్ట్‌లుక్ పోస్టర్‌ను విడుదల చేయటంతో పాటు ప్రీవిజన్ వీడియోను కూడ విడుదల చేశారు.. ఫార్మల్ అవుట్ ఫిట్ లో స్లిక్ అండ్ స్టైలిష్‌లుక్‌లో ఉన్నశేష్ బిల్డింగ్‌పైనుంచి దూకుతూ తుపాకీతో ఒకరిని కాల్చటం కన్పిస్తుంది.. ఈసినిమా కోసం అడివిశేష్ మేకోవర్ అయ్యారు.. ప్రీవిజన్ విషయానికొ వస్తే, శేష్ ఇండియా నుంచి ఆల్ప్సు పర్వతాల వరకు వెళ్లే గూఢచారి చివరి విజువల్స్ చూపించారు. ఈ తర్వాత జీ2లో అతని ఫస్ట్‌లుక్‌ను ప్రజెంట్ చేశారు. 2023లో షూటింగ్ ప్రారంభమవుతుందని అనౌన్స్ చేశారు. కథ, మేకింగ్, సాంకేతిక ప్రమాణాలు , ఇంటర్నేషనల్ టీం పరంగా జీ2 అద్భుతంగా ఉంటుంది. పోస్టర్, ప్రీవిజన్‌లో కూడ ఇది స్పష్టంగా కన్పిస్తోంది.

# ఎలాంటి మార్పులేకుండా 14న 'కళ్యాణం కమనీయం' రిలీజ్..

సంతోష్ శోభన్, ప్రియ భవానీ శంకర్ జంటగా నటించిన సినిమా కళ్యాణం కమనీయం.. ఈచిత్రాన్ని యూవీ కాన్సెప్ట్స్ సంస్థ నిర్మించింది.. సకుటుంబంగా చూసే ఆహ్లాదకర కథతో నూతన దర్శకుడు అనిల్ కుమార్ ఆళ్ల రూపొందించిరు. కంప్లీట్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కిన ఈసినిమా సంక్రాంతి కానుకగా ఈనెల 14న ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు సిద్ధమవుతుంది.. ఈసందర్భంగా **దర్శకుడు అనిల్‌కుమార్ ఆళ్ల** మీడియాతో మాట్లాడారు.. ఆయన మాటల్లోనే. నేను పుట్టి పెరిగింది గుంటూరులో చిన్నప్పటి నుంచి సినిమాల మీద ఆసక్తి ఉండేది.. చదువులు పూర్తయ్యాక హైదరాబాద్ వచ్చి ప్రయత్నాలు ప్రారంభించారు.. వారాహి సంస్థలో తుంగభద్ర చిత్రానికి పనిచేశాను.. ఈ లైన్ అనుకున్న తర్వాత నా స్నేహితుడు అజయ్‌కుమార్ రాజు ద్వారా యూవీ క్రియేషన్స్ లో పరిచయం ఏర్పడింది.. అలా ఈసినిమాకు అవకాశం దక్కింది. పెళ్లయ్యాక భర్తకు జాబ్ లేకుంటే భార్య ఎలాంటి పరిస్థితులు ఎదుర్కొంటుంది అనేది ఈచిత్రంలో చూపిస్తున్నాం.. అయితే అదొక్కటే కాదు ట్రైలర్‌లో రివీల్ చేయని చాలా అంశాలు సినిమాలో ఉంటాయి... కళ్యాణం కమనీయం అనేది ఒక కంప్లీట్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్. సకుటుంబంగా చూసేలా సినిమా చేసినందుకు సంతోషంగా ఉన్నాం.. ఇందులో ప్రేమించి పెద్దలను ఒప్పించి పెళ్లి చేసుకున్న యువ జంటగా సంతోష్ శోభన్, ప్రియ భవానీ శంకర్ నటించారు. శివ శృతి పాత్రల్లో వారి నటన మిమ్మల్ని ఆకట్టుకుంటుంది. ఈ ఇద్దరికీ యాప్ట్ క్యారెక్టర్ ఇవి.. శ్రుతి పాత్రలో ఫ్రెష్‌ఫేస్ అయితే బాగుంటుందని ప్రియ భవానీశంకర్‌ను తీసుకున్నాం.. ఎందుకంటే ఈ క్యారెక్టర్ టీనేజ్ హీరోయిన్ బాగుండదు.. కొంత పరిణితి గల అమ్మాయిలా కన్పించాలి.. శ్రుతి క్యారెక్టర్‌ను ప్రియ పర్ఫెక్ట్‌గా పెర్ఫార్మ్ చేసింది. తమ చుట్టూ జరిగే ఈగో గేమ్స్‌ను ఈ యువ జంట ఎలా ఎదుర్కొన్నారనేది ఇంట్రెస్టింగ్‌గా ఉంటుంది.. యూవీ లాంటి పెద్ద సంస్థలో తొలి చిత్రానికి దర్శకత్వం వహించటం అదృష్టంగా భావిస్తున్నాను. సంక్రాంతికి స్టార్స్ సినిమాలు విడుదల అవుతున్నాయి. అయినా మా కంటెంట్ మీద నమ్మకం ఉంది. సినిమాచూసిన సెన్సార్ వారు కూడ మీరు క్లీన్ యూ సర్టిఫికెట్ తీసుకోమని సజెస్ట్ చేశారు.. వాళ్లకూ అంత బాగా నచినంచది..క్లీన్ యు సినిమా చేసినందుకు గర్వపడుతున్నాం.. పెళ్లైన తర్వాత మన జీవితాల్లో జరిగే ప్రతి సందర్భం కొత్తదే.. అలా ఓ యువ జంట తమ వైవాహిక జీవితం ప్రారంభమయ్యాక ఎలాం టి కొత్త పరిస్థితులు ఎదుర్కొన్నారు.. వాటి నుంచే ఏం నేర్చుకున్నారు. మళ్లీ ఆ తప్పులు చేయ కుండా ఎలా సరిదిద్దుకున్నారు అనేది అన్ని ఎమోషన్స్‌తో సినిమాలో చూస్తారు.. మన సొసైటీలో అమ్మాయి ఫీలింగ్స్‌ను మా కథ ప్రతిభింభిస్తుంది.. నా దృష్టిలో సినిమా అంటే మనల్ని మనం పోల్చుకోవాలి. కళ్యాణం కమనీయం అలా రిలేటబుల్ మూవీ.. నా జీవితంలో జరిగిన కొన్ని వాస్తవ ఘటనలు కూడా కథకు స్ఫూర్తినిచ్చాయి.. అలా ఎవరి జీవితంలో నైనా ఇలాంటి సందర్భాలు ఎదురుకావొచ్చు.. మా చిత్రంలోని అన్ని పాటలకు మంచి స్పందన వస్తోంది..



# అందరం బాగుండాలనే ఆలోచిస్తా..

**ఈ సంక్రాంతికి ఫస్ట్ బిగ్గర్‌స్టార్ సినిమాలు., ఆ తర్వాతే నా సినిమా..అందుకే ఈ నిర్ణయం**

**కంప్లీట్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా 'వారసుడు' 14న రానుంది: నిర్మాత దిల్‌రాజు**

దళపతి విజయ్, సక్సెస్‌ఫుల్ డైరెక్టర్ వంశీ పైడిపల్లి భారీ అంచనాల చిత్రం వారసుడు.. తెలుగు, తమిళ భాషల్లో సంక్రాంతికి విడుదల కానుంది.. విజయ్ సరసన రష్మిక మందన్న హీరో యిన్‌గా నటిస్తోంది.. ఈచిత్రాన్ని శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్, పివిపి సినిమా పతాకాలపై ప్రముఖ నిర్మాతలు దిల్‌రాజు, శిరీష్, పరమ్.వి.పొట్లూరి, పెరల్.వి.పొట్లూరి ప్రతిష్టా త్మకంగా నిర్మిస్తున్నారు. సోమవారం వారసుడు తెలుగు విడుదల తేదీని ప్రకటించారు. ఈసందర్భంగా దిల్‌రాజు మీడియాతో మాట్లాడారు. ఈచిత్రాన్ని సంక్రాంతి వారసుడిగా జనవరి 14న విడుదల చేస్తున్నామని తెలిపారు. తమిళంలో ప్రపంచ వ్యాప్తంగా జనవరి 11న విడుదల అవుతుందన్నారు.. తన నిర్ణయం వెనుక ఉన్న కారణం. జనవరి 12న బాలకృష్ణగారి సినిమా వీరిసిం హారెడ్డి, జనవరి 13న చిరంజీవిగారి సినిమా వాల్తేరు వీరయ్య సినిమాలు విడుదల అవుతున్నాయని అన్నారు ప్రతి థియేటర్‌లో ముందు మన తెలుగు బిగ్గర్ స్టార్స్ సినిమాలు పడాలి.. అన్ని చోట్లా వారికి థియేటర్లు దొరకాలి తర్వాత నా సినిమా ఉండాలనే ఉద్దేశ్యంతో ఈ నిర్ణయం తీసుకున్నానని అన్నారు.సంక్రాంతి సినిమా లకు మా వారసుడు పోటీ కాదని మొదటి నుంచి చెబుతున్నానని అన్నారు. మాది కంప్లీట్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ అని అన్నారు. ప్రేక్షకులకు సంక్రాంతి వారసుడు చేయాలనేదే నా ప్రయత్నం అన్నారు. బాలకృష్ణ, చిరంజీవిగార్ల సినిమాలు రెండు తెలుగు రాష్ట్రాల్లో పెద్ద రిలీజ్ కావాలని, తర్వాత నా సినిమా రావాలని పాజిటివ్‌గానే ఈనిర్ణ యం తీసుకున్నానని అన్నారు. ఈ నిర్ణయం పట్ల ఇండస్ట్రీ పెద్దలు చాలా ఆనందం వ్యక్తం చేశారన్నారు. అందరం బావుం డాలనే నేను ఎపుడూ ఆలోచిస్తుంటానని తెలిపారు. 11న తమిళంలో విడుదల అవుతున్న ఈసినిమా అక్కడ పెద్ద హిట్ కాబోతోందని అన్నారు. ఒక చోట విజయం సాధిస్తే ఆచిత్రాన్ని ఆదరించటానికి ప్రేక్షకులు ఎపుడూ సిద్ధంగా ఉంటారని అన్నారు కాంతార, లవ్ టుడే చిత్రాలు ఇది నిరూపించాయన్నారు.. ఈచిత్రంలో అన్ని ఎలిమెంట్స్ ఉంటాయని, శరత్‌కుమార్, జయసుధ గార్లు తల్లిదండ్రులుగా నటించారన్నారు. విజయ్, శ్రీకాంత్ బ్రదర్స్‌గా కన్పిస్తారన్నారు. ఇది పక్కా ఫ్యామిలీ స్టోరీ అని, ఇందులో ఫ్యామిలీ కోణంలో ఒక కొత్త పాయింట్ చెబుతున్నామన్నారు.. సినిమా చూసి వచ్చేటపుడు ఆ పాయింట్ ప్రేక్షకులకు గుర్తుండిపోతుందన్నారు. ప్రతి ఒక్కరూ ఎమోషనల్‌గా ఫీలవుతారని అన్నారు. ఒక మంచి సినిమా చూశామనే ఫీలింగ్‌తో ప్రేక్షకులు బయటకు వస్తారన్నారు. మా సంక్రాంతి వారసుడు మళ్లీ సంక్రాంతికి తెలుగులో కూడ ఒక మంచి హిట్ కాబోతోందన్నారు. కార్యక్రమంలో శ్రీకాంత్ మాట్లాడుతూ, వారసుడు యూనివర్సల్ సినిమా అన్నారు. ఫ్యామిలీ ఎమోషన్స్ అందరికీ కనెక్ట్ అవుతాయన్నారు. మన తెలుగు స్టార్స్‌కు గౌరవం ఇస్తూ, ఇన్ని కోట్లు ఖర్చుచేసి తీసిన సినిమాను 14కు వాయిదా వేయటం నిజంగా గ్రేట్ అన్నారు. దిల్‌రాజుగారికి హ్యాట్సాఫ్ అన్నారు. ఇంత సాహసం ఏ నిర్మాత చేయరని, వారసుడు నా తొలి తమిళ సినిమా అన్నారు. అలాగే దిల్‌రాజుగారి బ్యానర్‌లో చేయటం కూడ ఇదే తొలిసారి అన్నారు. విజయ్‌తో సినిమా చేయటం చాలా ఆనందాన్ని ఇచ్చిందన్నారు.. ఈచిత్రం సూపర్‌డూపర్ హిట్ అవుతుందని అన్నారు.



# 'భూతద్ధం భాస్కర నారాయణ'

పురుషోత్తం రాజ్‌ను దర్శకుడిగా పరిచయం చేస్తూ స్నేహా జంగాల, శశిధర్ కాశీ, కార్తీక్ ముడుం బై సంయుక్తగా మిలియన్ డ్రీమ్స్ క్రియేషన్స్ , విజయ సరాగ ప్రొడక్షన్స్ బ్యానర్లపై నిర్మించిన చిత్రం 'భూతద్ధం భాస్కర్ నారాయణ'.. డిఫరెంట్ కాన్సెప్ట్ బేస్డ్ సినిమాలను చేస్తున్న యంగ్ హీరో శివ కందుకూరి ఈసినిమాలో మెయిన్ లీడ్‌గా కన్పించబో తున్నారు. రీసెంట్‌గా ఈచిత్రానికి సంబంధించిన మోషన్ పోస్టర్‌కు మంచి స్పందన వచ్చింది.. ఓం నమశ్శివాయ అనే అద్భుతమైన బ్యాగ్రౌండ్ మ్యూజిక్‌తోస్టార్ట్ అయిన ఈ మోషన్ పోస్టర్ ఆసక్తినిపెంచేసింద.. ఒక కుర్చీలో ఒక మహిళను కట్టివేయటం, ఆమెకు తల లేకుండా కేవలం మొండెం మాత్రమే చూపించటం ఈసినిమాపై క్యూరియాసిటీని పెంటచటమే కాకుండా ఇది ఒక



వైవిధ్యమైన చిత్రంగా ఆకట్టుకుంటుంది.. ఈచిత్రం షూటింగ్ పూర్తి చేసుకుని ప్రస్తుతం ఎడిటింగ్ పనులు జరుపుకుం టోంది.. ఈచిత్రా నికి శ్రీచరణ్ పాకాల, విజయ్ బుల్గా నిన్ సంగీ తం అందిస్తున్నారు. ప్రస్తుతం పోస్ట్‌ప్రొడక్షన్ పనులు శర వేగంగా జరుగుతున్నాయి.. ప్రపంచ వ్యాప్తంగా ఈచిత్రం రిలీజ్ డేట్‌ను యూనిట్ లాక్ చేసింది. జనవరి 11న విడుదల చేస్తున్నట్టు మేకర్స్ వెల్లడించారు.

# జగనన్నతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యం

## జెడ్‌పి చైర్మన్ విజయసాయిరాజు



కవిటి, జనవరి9ప్రభాతవార్త: జగనన్నతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యం అంటూ జెడ్‌పి చైర్మన్ విజయసాయిరాజు అన్నారు. ఈమేరకు సోమవారంనాడు మండలం కవిటిపంచాయితీ గొండ్యాలపుట్టుగ గ్రామములో గడపగడపుకు కార్యక్రమములో బాగంగా జెడ్‌పి చైర్మన్ విజయసాయిరాజు, గ్రీన్ అండ్ భ్యూటీషియన్ చైర్మన్ నర్తు రామారావు, సిడాఫ్ చైర్మన్ సాడి శ్యాంప్రసాద్‌రెడ్డిలతోపాటు ఎంపిపిలు, జెడ్‌పిటిసి అలానే పలువురు వైసిపి నేతలు పాల్గొన్నారు. ఈ సందర్భముగా జెడ్‌పి చైర్మన్ విజయ సాయిరాజు గడగడపకు వెల్లి అక్కడ ప్రభుత్వ పథకాలు అందుతున్న తీరు ఇంకనూ అర్హులుగా ఉండి పథకాలు అందనివారు వివరాలు అలానే రాజకీయాలకతీతంగా పథకాలు అందుతున్నాయా లేదా అన్న వివరాలును ఆయాయా కుటుంబాలకు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భముగా జెడ్‌ఫి చైర్మన్ విజయమ్మ అలానే మాజీ ఎమ్మెల్యే ఇచ్చాపురం నియోజకవర్గ సమన్వయకర్త పలుచోట్ల మాట్లాడుతూ ఈ రాష్ట్రాభివృద్ధికి ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అకుంఠత దీక్షత ప్రయత్నాలు చేస్తున్నారని ప్రతి పేదవాడికి రాజకీయాలకతీతంగా అర్హతే కొలమానంగా ప్రభుత్వ పథకాలు అందాలని ఇందులో ఎటువంటి రాజీలేదని ఘంటాపథంగా చెపుతున్న మహోన్నత వ్యక్తి ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అంటూ కొనియాడారు. మీరంతా జగనన్నను ఆశ్వీరదించి రానున్న ఎన్నికల్లో మరలా విజయం చేకూరేలా చేయాలని కోరారు. ఈ కార్యక్రమములో ఎంపిపి ప్రతినిధి కడియాల పద్మప్రకాష్, కంచిలి, సోంపేట ఎంపిపిలు నిమ్మాన దాసు, పైల దేవదాస్‌రెడ్డి అలానే జెడ్‌ఫిటిసిలు ఉప్పాడ నారాయణమ్మ, మున్సిపల్ వైస్‌చైర్మన్ ఉలాల దివ్యభారతి, కవిటి బి గొనపపుట్టుగ, కపాస్కుధి సర్పంచ్‌లు పూడి లక్ష్మణరావు, బద్రి ప్రకాష్, కాయి భీమషేను, కవిటి మండలపరిషత్ ఉపాధ్యక్షులు పూడి నేతాజి, ఎంపిటిసిలు దుద్ది హేమలత ధర్మారావు, పూడి నీలాచలం, శంకర్‌ప్రధాన్, ఉపసర్పంచ్ కుమారి దుర్యోధన, మండలకోప్సన్ పాండవ చంద్రశేఖర్, ఎఎంసి ఉపాధ్యక్షులు ఎలమంచి నీలయ్య, పిఎసిఎస్ అధ్యక్షులు దేవరాజుసాహు, ఆర్‌బికె చైర్మన్ దువ్వు క్రిష్టారెడ్డి, రాష్ట్రరెడ్డికసంఘం కార్యదర్శి బర్ల నాగభూషణ్, బెందాళాం రమణ మూర్తి, మెగులిపురి సీతారామమూర్తి, పిన్నింటి జైరామ్‌లతోపాటు పలువురు వైసిపి నేతలు, కార్యకర్తలు అభిమానులు, మహిళాసంఘాల ప్రతినిధులు అదిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కోడిపందెలపై పోలీసుల దాడులు



కంచిలి, జనవరి 9 ప్రభాతవార్త

సంక్రాంతికి తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల్లో కోడిపందెలు జరుగుతుంటాయని ఈ ప్రాంత వాసులకు తెలుసు. ఈ పందెలు ఎట్టకేలకు కంచిలి మండలానికి కూడా చేరుకున్నాయి. కంచిలి పోలీసులు మెరుపు దాడులు చేసి పట్టుకోవడంతో ఒక్కసారిగా వెలుగులోకి వచ్చింది. మండలం ఆదివారం సంత దగ్గరలో జాతీయ రహదారికి ఆనుకుని ఉన్న వైష్ణవి దాబా హోటల్‌కు ఎదురుగా ఉన్న ఖాళీ స్థలంలో కోడిపందెలు ఆడుతున్న విషయాన్ని తెలుసుకున్న పోలీసులు దాడులు చేసి 17 మందిపై కేసులు నమోదు చేసినట్లు కంచిలి ఎస్సై చిరంజీవి తెలిపారు. కోడిపందెలు ఆడుతున్న పందెం రాయుళ్లనుంచి 25వేల 20 రూపాయల నగదుతోపాటు ఏడు కోడిపుంజులు స్వాధీనం చేసుకుని కోళ్లను పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. సంక్రాంతి పండుగ దగ్గర పడుతున్న తరుణంలో కంచిలి మండలంకు ఆనుకుని ఉన్న గ్రామాల్లో గుట్టుచప్పుడుకాకుండా కోడిపందెలు జరుగుతున్నాయి. అయితే విషయాన్ని తెలుసుకున్న ఎస్సై, సిబ్బంది పందెం రాయుళ్లను స్టేషన్‌కు తరలించారు. చట్ట వ్యతిరేక కార్యక్రమాలు ఎవరైనాచేపడితే ఎటువంటి వారినైనా ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. గ్రామీణ ప్రాంతాల్లో కోడిపందెలు, పేకాట నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకోవడమేకాకుండా శిక్షలు పడతాయని చెప్పారు. గ్రామీణ ప్రాంత ప్రజలు ఇటువంటి సంఘటనలు జరిగితే పోలీసులకు తెలియజేయాలని కోరారు.

# జోగిపాడులో మణికంఠ శాశ్వత సన్నిధానం ప్రారంభించిన ఎంజీఆర్



కొత్తూరు, జనవరి 9 ప్రభాతవార్త

పాతపట్నం నియోజకవర్గం కొత్తూరు మండలం జోగిపాడు గ్రామంలో ఇటీవల మణికంఠ శాశ్వత సన్నిధానం కోసం తెలుగుదేశం సీనియర్ నాయకులు మామిడి గోవిందరావు రూ.50వేల రూపాయలు విరాళంగా ఇచ్చిన సంగతి పాఠకులకు విధితమే. ఇటీవల నిర్మాణ పనులు పూర్తికావడంతో గ్రామస్తుల ఆహ్వానం మేరకు ఆయన సోమవారం గ్రామానికి విచ్చేసి తన చేతుల మీదుగా మణికంఠ శాశ్వత సన్నిదానాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దైవచింతనతోనే సంతృప్తి లభిస్తుందని దైవ కార్యక్రమంలో పాల్గొనడం నాకు చాలా ఆనందంగా ఉందని తెలిపారు. నియోజకవర్గ ప్రజలకు ఎటువంటి సహాయం కావాలన్నా నా వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని ఈసందర్భంగా తెలియజేశారు. కార్యక్రమంలో ఎల్.ఎన్.పేట తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు యలమల గోవిందరావు, కొయిలాపు కృష్ణమాచార్య, ఆరుబోలు దశరథరావు, వాలిపల్లి వెంకటరమణ, పిండి రామారావు, వంబరవిల్లి ప్రతాప్, కోడూరు రామారావు, బిల్లింగి జీవరత్నం, మఠం రంగారావు, కాగితాపల్లి నంబిల్లా, లుకలాపు త్రినాథ్, మిరపబిల్లి తవిటినాయుడు, బంటు రాములు, కరణం రమణమూర్తి, కుంచాల బాలకృష్ణ, మక్కా రమణ, తదితరులు పాల్గొన్నారు.

# త్వరితగతిన పూర్తి అవుతున్న రోడ్డు పనులు



సోంపేట, జనవరి 9 ప్రభాతవార్త

సోంపేట, మందస మండలాల పరిధిలో సుమారు 20 గ్రామాల ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను తొలగించేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రధానమంత్రి గ్రామీణ సడక్ యోజన పథకం, నాబార్డ్ నిధులతో మంజూరైన రట్టి నుంచి మర్రిపాడు, గెద్దవూరు, ఎర్రముక్కాం, రాజాం, గొల్లవూరు, మూలపొలం మీదుగా బారువ వరకు తారురోడ్డు నిర్మాణానికి సుమారుగా 10కోట్ల రూపాయల నిధులు మంజూరు చేసింది. దీనిలో భాగంగా మూలపొలం నుంచి రట్టి వరకు గత రెండు రోజుల నుండి తారురోడ్డు వేయడం జరుగుతుంది. ఈ తరుణంలో ఎప్పటి నుంచో ఎదురు చూస్తున్న ప్రజలు తమ కల నిజం అవుతుందని ఆనందం వ్యక్తం చేశారు. ఈ రహదారి వలన చుట్టుప్రక్కల ఉన్న గ్రామాల ప్రజలకు బారువ మీదుగా సోంపేట వెళ్లడానికి దూరంతో పాటు సమయం కూడా తక్కువ అవుతుందని తెలిపారు.

# ధాన్యం కొనుగోలు ఏజెన్సీలు ఎక్కడ?

ఆమదాలవలస, జనవరి 9 ప్రభాతవార్త

రైతుల వద్ద నుంచి ధాన్యం కొనుగోలు చేసే ప్రక్రియలో ఏజెన్సీల పాత్ర ఎంతో కీలకం. వీరి వలనే దళారీ వ్యవస్థ నిర్మూలించడానికి అవకాశం కలుగుతుందని భావించి ప్రభుత్వం గ్రామాల్లో గల రైతు భరోసా కేంద్రాల వద్ద ఏజెన్సీలను ఏర్పాటు చేసుకుంది. ఆమదాలవలస మండలంలో 19 రైతు భరోసా కేంద్రాలు ఉండగా 12 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశారు. కొనుగోలు కేంద్రాలు ధాన్యం అమ్మకాలు కొనుగోలుపై విస్తృత ప్రచారం చేసి రైతులకు ఎటువంటి సమస్యలు ఉన్నా తీర్చే విధంగా ఉండటానికి నియమించింది. మండలంలో ఏ ఒక్క కొనుగోలు కేంద్రం వద్ద ఏజెన్సీ పాత్ర కనిపించడం లేదు. అసలు ఏజెన్సీలు ఉన్నట్లు రైతులకు తెలియదు. రైతు పండించిన వరి పంటను రైతు భరోసా కేంద్రం వద్ద తేమశాతం చూపించి వాటిని మిల్లుకు తరలిస్తున్నారు. ఇదే అదునుగా భావించిన ఏజెన్సీలు ఎటువంటి పని చేయకుండానే అప్పనంగా సొమ్ములను దోచుకుంటున్నారు. ధాన్యం కొనుగోలు నుంచి రైతులకు గోనెలు, లోడింగ్, బిల్లులు చెల్లంపు వరకు ఏజెన్సీలు తమ పాత్రను కొనసాగించాలి. ఇలా చేసినందుకు ఏజెన్సీ వారికి ప్రభుత్వం నుంచి ఒక క్వింటా బస్తాకు 33 రూపాయలు వరకు మంజూరు చేస్తుంది. మండలంలో 12 ఏజెన్సీలు ఉన్నట్టు రికార్డుల్లో కాకిలెక్కలు చూపుతున్నారు తప్పా వారి పాత్ర ఎక్కడా మచ్చుకైనా కనిపించడం లేదు. ఎటువంటి పని చేయకుండానే మిల్లర్ల నుంచి వివరాలు కంప్యూటర్‌లో నమోదు చేసుకుని బిల్లులు పొందుతున్నారు. ధాన్యం కొనుగోలులో ఏజెన్సీల పాత్ర కీలకంగా ఉండాల్సి ఉన్నా అవేవీ లేకుండా సొంతంగా ఏజెన్సీలు ఏర్పాటు చేసుకుని ల్యాప్‌టాప్‌లో ధాన్యం బస్తాల వివరాలు అప్‌డేట్ చేసుకుని బస్తాకు 33 రూపాయల లాభం పొందుతున్నారు. మండలంలో ఆమదాలవలసకు పిఎసిఎస్, బెలమాంకు స్వీప్, దూసికు పిఎసిఎస్, కట్టాచార్యులపేటకు జీస్, కొర్లకోటకు ఆర్ట్స్ మన్యం, కృష్ణాపురంకు పిఎసిఎస్, నెల్లిపర్తికు ఆర్ట్స్ మన్యం, నిమ్మతొర్లాడకు పిఎసిఎస్, సైలాడకు డిసిఎంఎస్, జొన్నవలసకు పిఎసిఎస్, వంజంగికు ఎఎంసి మొత్తం 12 ఏజెన్సీలు ఏర్పాటు చేశారు. ఈ ఏజెన్సీలు స్థానికంగా మిల్లర్లకు చెందిన వారే సొంతంగా ఏర్పాటు చేసి కొనుగోలు కేంద్రాలపై గ్రామాల్లో ప్రచారం చేసినట్లు రికార్డుల్లో నమోదు చేసి ప్రభుత్వాన్ని మోసం చేస్తూ రైతుల వద్దనుంచి సొమ్ములను దోచుకుంటున్నారు. ప్రతి ఏడాది ఏజెన్సీలకు కొన్ని కోట్లు రూపాయలు ప్రభుత్వం చెల్లిస్తుంది తప్ప వీరు చేసే పని ఏమీ ఉండడం లేదు. అసలు ఏజెన్సీలు ఉన్నట్టు రైతులకే తెలియదు. మిల్లర్లు, ఏజెన్సీలు కలిసి రైతుల శ్రమను దోచుకుంటున్నారు. దీంతోపాటు ధాన్యం విక్రయించే రైతులు మిల్లుకు ట్రాక్టర్లు ద్వారా ధాన్యం బస్తాలు తెస్తే బస్తాకు 8 కిలోలు అదనంగా తేమశాతం పేరుతో దోచుకుంటున్నారు. సరుబుజ్జిలి మండలం కొండవలస గ్రామం సమీపంలో ఉన్న సోమాలమ్మ మిల్లులో రైతుల నుంచి అధికంగా తేమశాతం పేరుతో ధాన్యం దోపిడీ జరుగుతున్నట్టు రైతులు చెబుతున్నారు. ఈ మిల్లుపై ఇప్పటికే రైతులు కలక్టరేట్‌లో ఫిర్యాదు చేశారు. అయినా తనకు రాజకీయ పలుకుబడి ఉందని రైతులను తప్పుదోవ పట్టిస్తూ రైతుల నుంచి ధాన్యం దోపిడీ చేస్తున్నారు.

# నేడు మంత్రి రజిని రాక

మందస, జనవరి 9 ప్రభాతవార్త

మండలంలో ఆరోగ్య శాఖ మంత్రి విడదల రజిని దయాలసిస్ కేంద్రాన్ని మరియు లోహరిబంద గ్రామంలో కిడ్నీ వ్యాధిగ్రస్తులను పరామర్శిస్తారు. మంత్రితో పాటు జిల్లా మంత్రి అప్పలరాజు, పలాస నియోజకవర్గం జెడ్పీటిసి, ఎంపీపీలు కూడా పెద్ద ఎత్తున పాల్గొంటారు.

# నౌపడలో ఘనంగా ప్రజా సంకల్పయాత్ర దినోత్సవం



సంతబొమ్మాళి, జనవరి 9 ప్రభాతవార్త

ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ప్రజా సంకల్పయాత్ర నిర్వహించి నాలుగేళ్లు పూర్తయిన సందర్భంగా సంతబొమ్మాళి మండలం నౌపడలో సోమవారం వైకాపా శ్రేణులు ప్రజాసంకల్ప దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ముందుగా దివంగత నేత వైఎస్ రాజ శేఖర్‌రెడ్డి విగ్రహానికి ఎంపీపీ మేరుగు రాజేశ్వరి అప్పారావు ఆధ్వర్యంలో పాలాభిషేకం చేశారు. అలాగే పూలమాలలు వేసి అంజలి ఘటించి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ నాడు జగనన్న చేపట్టిన సుదీర్ఘ పాదయాత్రలో ప్రజల సమస్యలు తెలుసుకోవడంతో సంక్షేమ పాలన అందిస్తున్నారన్నారు. ఇటువంటి నాయకుడు ఉండడం ఆంధ్రప్రదేశ్ ప్రజలు అదృష్టమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ అధ్యక్షులు కెల్లి జగన్నాయకులు (గోవింద్), వైసిపి మండల కన్వీనర్ కోత సతీష్, వైస్ ఎంపిపి ప్రతినిధులు నక్క భీమారావు, పొందల రామకృష్ణ, నౌపడ సర్పంచ్ ప్రతినిధి పిలక రవికుమార్‌రెడ్డి, ఎంపిటిసిలు బచ్చల సుధాకర్, లోపింటి రాములు,, శిమ్మ సోమేష్, బుద్దా మోహన్‌రెడ్డి, జీరు బాబూరావు, అంగ అప్పా రావు, అప్పలరాజురెడ్డి, రిక్క బాబ్జి, వైఎస్సార్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# 2500 మందికి ఉపాధి పనులు కల్పించండి



మెళియాపుట్టి, జనవరి 9 ప్రభాతవార్త

ఉపాధిహామీ వేతనదారుల అకౌంట్లకు తప్పనిసరిగా ఆధార్ అనుసంధానం చేయించాలని మెళియాపుట్టి ఎంపిడిఓ పడాల చంద్రకుమారి తెలిపారు. సోమవారం స్థానిక ఉపాధి కార్యాలయంలో సిబ్బందితో సమీక్షించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతిరోజూ మండలంలో సుమారు 2500 మంది ఉపాధిహామీ పనులలో పాల్గొనాలని అన్నాఉ. ఎన్ఎంఎంఎస్ యాప్ ద్వారా మస్టర్లను అప్‌లోడ్ చేయాలని అన్నారు. ఉపాధిహామీ క్షేత్ర సహాయకులకు పూర్తిస్థాయి వేతనం వచ్చే విధంగా కొలతలను ఇచ్చి, వాటిపై అవగాహన కల్పించాలని అన్నారు. క్షేత్రస్థాయిలో ఫీల్డ్ టెక్నికల్ అసిస్టెంట్లు తప్పనిసరిగా కీలక బాధ్యతలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఏపీఓ రవి, ఈసీ ఆదినారాయణరెడ్డి, క్షేత్ర సహాయకులు, సాంకేతిక సహాయకులు తదితర సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజలు మెచ్చే నచ్చే యాత్ర ప్రజాసంకల్పయాత్ర



పాతపట్నం, జనవరి 9 ప్రభాతవార్త

ఆంధ్ర రాష్ట్ర ప్రజలు మెచ్చే నచ్చే మహాయాత్ర ప్రజాసంకల్పయాత్ర అని పాతపట్నం ఎమ్మెల్యే రెడ్డి శాంతి అన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ప్రజల కోసం చేపట్టిన ప్రజా సంకల్పయాత్రకు 4ఏళ్లు పూర్తి అయిన సందర్భంగా పాతపట్నం వైఎస్సార్ కూడలి వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ముందుగా వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం కేకును కత్తిరించి పార్టీ శ్రేణులకు, కార్యకర్తలకు స్వీట్స్ పంచి పెట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తీర్చేందుకు గాను ఈ మహా సంకల్ప యాత్రను ప్రారంభించి ప్రజల హృదయాలను గెలుచుకున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో పాతపట్నం వైసిపి మండల పార్టీ అధ్యక్షుడు సవిరిగాన ప్రదీప్, ఎంపీపీ దొరసావిత్రమ్మ, ఎజిపి గేదెల సూర్యం, ఏనుగుతల సూర్యం, నీలమ్మదుర్గ ఆలయ కమిటీ చైర్మన్ సూలు ఈశ్వరరావు, బొచ్చ నారాయణమూర్తి, కోదురు సర్పంచ్ నానుకు మోహనరావు, ఎక్స్ ఎంపిటిసి మజ్జి జోగారావు, చీకటి పద్మరాజు, తాతయ్య మాస్టర్, అందవరపు రాజు, హిరమండలం నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# గుజరాత్ సిఎంను మర్యాదపూర్వకంగా కలిసిన 'సిరిపురం'



కొత్తూరు, జనవరి 9 ప్రభాతవార్త

పాతపట్నం నియోజకవర్గం సరాళి గ్రామానికి చెందిన ప్రముఖ పారిశ్రామికతేత్త విద్యావేత్త, మృదుభాషి, స్నేహశీలి రానున ్న ఎన్నికల్లో పాతపట్నం నియోజకవర్గం నుంచి పోటీ చేసే కీలక నేత సిరిపురం తేజేశ్వరరావు సోమవారం గుజరాత్‌లోని గాంధీనగర్ సిఎంఓ ఆఫీస్‌లో గుజరాత్ ముఖ్యమంత్రి భూపేంద్ర రజనీకాంత్ పటేల్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఇదిలా ఉండగా ఎన్నికలకు ముందే తనకున్న పరిచయాల పట్ల నియోజకవర్గంలోని పలువురు రాజకీయ చర్చలు ప్రారంభమయ్యాయి. గుజరాత్ ముఖ్యమంత్రిని కలిసిన వారిలో ఆయనతో పాటు జికెసి ప్రాజెక్ట్స్ సీఈఓ కె.వి.రాజశేఖర్, ఎమ్మెల్యే జేడి సోలంకిలు ఉన్నారు.

# మాట తప్పని ముఖ్యమంత్రి



కోటబొమ్మాళి, జనవరి 9 ప్రభాతవార్త

తన సుదూర పాదయాత్రలో ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చిన వ్యక్తి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అని కోటబొమ్మాళి సర్పంచ్ కాళ్ల సంజీవరావు, మండల ఉపాధ్యక్షుడు దుక్క రోజారామకృష్ణారెడ్డి, మండల పార్టీ కన్వీనర్ నూక సత్యరాజులు అన్నారు. జగన్మోహన్‌రెడ్డి పాదయాత్రకు నాలుగు సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా తహశీల్దార్ కార్యాలయం ఎదురుగా ఉన్న దివంగత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా సంక్షేమ పథకాలు ఆంధ్ర రాష్ట్రంలో అమలవుతున్నాయని అన్నారు. ఇచ్చిన హామీల ప్రకారం పింఛన్ల మొత్తాన్ని పెంచుకుంటూ వెళ్తున్నారని అన్నారు. కేక్‌ను కోసి అందరికీ పంచిపెట్టారు. అనంతరం పేదలకు పండ్లు, రొట్టెలు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో సీనియర్ వైసిపి నాయకులు గడ్డవలస నాగభూషణరావు, మండల కోఆప్షన్ సభ్యులు షేక్‌రంజాన్ రాజుభాయ్, అక్కయ్యవలస సర్పంచ్ ప్రతినిధి ఎస్.జనార్ధనరావు, చిట్టివలస సర్పంచ్ ఎస్.వెంకటరమణమూర్తి, దండాసి సింహాచలం, అక్కురాడ సురేష్, గొద్దు చిరంజీవి, ఎం.శ్రీనివాస్, తదితరులు ఉన్నారు

# శ్రీపురం కూరగాయల మార్కెట్ ఉదయం 5 గంటల నుంచి



కోటబొమ్మాళి, జనవరి 9 ప్రభాతవార్త

మండలం చీపుర్లుపాడు జాతీయ రహదారి వద్ద నిర్వహిస్తున్న శ్రీపురం కాయగూరల మార్కెట్ వద్ద రాత్రి 2.30 గంటల నుంచి నిర్వహించడం వల్ల నిద్రమత్తులో రోడ్డు దాటడం వల్ల తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని దాని వలన రైతులు, వ్యాపారులు మృతి చెందడం జరుగుతుందని చీపుర్లపాడు ఎంపిటిసి బొడ్డు అప్పన్న అన్నారు. సోమవారం స్థానిక విలేకర్లతో ఆయన మాట్లాడుతూ దీన్ని దృష్టిలో ఉంచుకుని రహదారికి ఆనుకుని ఉన్న సర్వీసురోడ్డుకు వంతెన కిందకి ఉదయం 5 గంటలకి పెట్టడం జరుగుతుందని దీనిని గమనించాలని రైతులను, వ్యాపారులను ఆయన కోరారు. గతంలో కూడా ఈ కాయగూరల మార్కెట్ ఉదయం 5 గంటలకే జరిగేదని, ఎలాంటి ప్రమాదాలు జరిగేవి కావని గత రెండు సంవత్సరాలుగా ఈ మార్కెట్ రాత్రి 3 గంటలకు పెడుతున్నారని తరచూ ప్రమాదాలు జరుగుతున్న కారణంగా ఉదయం 5 గంటలకు పెట్టడం జరుగుతుందని వ్యాపారులు ఈ సమయాలను పాటించాలని లేని పక్షాన పోలీసుల జోక్యం ఉంటుందని ఆయన హెచ్చరించారు.

# మృతుని కుటుంబ సభ్యులకు పరామర్శ



కోటబొమ్మాళి, జనవరి 9 ప్రభాతవార్త

మండలం హరిశ్చంద్రపురం గ్రామానికి చెందిన సీనియర్ వైసిపి కార్యకర్త చింతాడ ధర్మారావు ఇటీవల మృతి చెందిన నేపథ్యంలో మాజీ కేంద్రమంత్రి డాక్టర్‌కిల్లి కృపారాణి మృతుని కుటుంబ సభ్యులనుపరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. కుటుంబానికి ధైర్యాన్ని చెప్పారు. ఈ పరామర్శలో డాక్టర్ కిల్లి రామ్మోహనరావు, ఎంపిపి రోణంకి ఉమామల్లేశ్వరరావు, సర్పంచ్ గురువెల్లి కేశవరావు, ఎంపిటిసి సత్యం, ఎంపిటిసి ప్రతినిధి బగాది దివాకర్, మాసాహెబ్‌పేట, లకందిడ్డి సర్పంచ్ ప్రతినిధులు ఎస్.హేమసుందరరాజు, బమ్మిడి గణపతిస్వామి, చలం, తదితరులు ఉన్నారు.

# శ్రీవెంకటేశ్వరుని సేవలో శ్రీచిన్నజీయార్‌స్వామి

సారవకోట, జనవరి 9 ప్రభాతవార్త

చీడిపూడి శ్రీవెంకటేశ్వరుని ఆలయంలో ధనుర్మాసం సందర్భంగా సోమవారం ఆహోబిలం మద్రాసు నుంచి శ్రీ చిన్నజీయారు స్వామి దరి ్శంచారు. అందరూ సేవ మార్గము అలవర్చుకోవాలని తెలిపారు. సమాజంలో మనుషులు ఎలా నడుచుకోవాలో తెలిపారు. ఈయనతో ఉన్న భక్తులతో పాటు ఆలయ ధర్మకర్త వంశీయులు జి.బాలకృష్ణంనాయుడు, అర్చకులు పి.రామానుజాచార్యులు, జేబిటి పాఠశాల యాజమాన్యం గాంధీ, తదితరులు పాల్గొన్నారు.

శ్రీకాకుళం వార్త

# పారిశుధ్యం నివారణకు రాష్ట్రష ప్రభుత్వం ప్రత్యేక చర్యలు



ఆమదాలవలస, జనవరి 9 ప్రభాతవార్త

మానవ సముదాయం నివాసం ఉండే ప్రదేశాలల్లో చెత్త, చెదారం వేయడానికి ప్రత్యేకమైన ఏర్పాట్లు ఆవశ్యకతను గుర్తించి పారిశుధ్య నివారణకు వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో వైసిపి సర్కార్ చర్యలు చేపట్టిందని ఎపి శాసనసభాపతి తమ్మినేని సీతారాం అన్నారు. సోమవారం మున్సిపాలిటీ 15వ వార్డు మొనంగి వారివీధిలో చెత్త సేకరణకు సంబంధించిన ఎలక్ట్రికల్ వాహన పార్కింగ్ ఏర్పాటుకు సంబంధించి రూ.37.20 లక్షల అంచనాలతో పనుల ప్రారంభోత్సవ కార్యక్రమానికి సంబంధించి ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎవరింటి ముందు వారే ఖాళీ స్థలాల్లో చెత్త వేయడం ఇన్నాళ్లు జరిగిందన్నారు. దీని వలన నివాస ప్రాంతాల్లో పలు చోట్ల చెత్త చెదారంతో నిండి ఉండేదన్నారు. ఈ చెత్త ఎండకు ఎండి పొడిగా తయారై గాలిలో కలిసిపోయి ఊరంతా విస్తరిస్తుందన్నారు. పారిశుధ్య నిర్వహణ చర్యల వల్ల ఈగల ఉత్పత్తి జరగదని, ఈగలు పెరగవన్నారు. వాడుక నీరు ప్రవహించడానికి సరైన సదుపాయాలు లేక ఇంటి ముందు నిల్వ ఉంటే ఈగలు, దోమలు పెరిగి అంటువ్యాధులను కలిగించడమే కాక అసౌకర్యాన్ని కూడా కలిగిస్తాయన్నారు. ఈ నీరు గ్రామానికి దూరంగా వెళ్లిపోయే విధంగా కాలువలు తీసుకుని ఎప్పటికప్పుడు శుభ్రం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఫ్లోర్‌లీడర్ రమేష్‌కుమార్, వైస్‌ఫ్లోర్ లీడర్ అల్లంశెట్టి ఉమామహేశ్వరరావు, మార్కెట్ కమిటీ మాజీ అధ్యక్షులు బోర చిన్నంనాయుడు, దుంపల శ్యామలరావు, బొడ్డేపల్లి రాజు, పొన్నాడ చిన్నారావు, సంపత్‌రావు రామారావు, బొడ్డేపల్లి రమణమూర్తి, తదితర వైఎస్సార్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వీల్‌చైర్ బాస్కెట్‌బాల్ టోర్నమెంట్‌లో ఇచ్ఛాపురం దివ్యాంగుని ప్రతిభ



ఇచ్ఛాపురం, జనవరి 9 ప్రభాతవార్త

ఇండియా ఫస్ట్ వీల్‌చైర్ బాస్కెట్‌బాల్ టోర్నమెంట్‌లో మండలం తులసిగాం గ్రామానికి చెందిన పందూరు తులసయ్య అనే దివ్యాంగుడు విజేతగా నిలిచాడు. పూణెలో ఈ నెల 8న జరిగిన టోర్నమెంట్‌లో 8 జట్లు పాల్గొనగా జీ9 హైదరాబాద్ జట్టు పాల్గొంది. ఈ బృందంలో ఆడిన తులసయ్య సిల్వర్ మెడల్‌ను సాధించారు. అనంతరం జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో పూణెతో తలపడిన జి9 జట్టు రన్నర్‌గా నిలిచింది. హైదరాబాద్ కెవిబిఆర్ ఇండోర్ స్టేడియంలో శిక్షణ పొందిన తులసయ్య తన కోచ్ సోదిన్‌ఖాన్‌కు అభినందనలు తెలియజేశారు.

# విభజన హామీలు సాధనకై సమరయాత్ర



ఇచ్ఛాపురం, జనవరి 9 ప్రభాతవార్త

ప్రత్యేక హోదా విభజన హామీల సాధనకై సమరయాత్ర నిర్వహిస్తు న్నట్లు సాధన సమితి అధ్యక్షులు తలసాని శ్రీనివాస్ చెప్పారు. ఈ మేరకురోటరీ హాలులో సమావేశం ఏర్పాటు చేశారు. విద్యార్థి విభజన సంఘాల ఆధ్వర్యంలో ఈ నెల 20 నుంచి ఫిబ్రవరి 4వరకు హిందుపురం నుంచి ఇచ్ఛాపురం వరకు యాత్ర చేపడుతున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు నర్సునాయుడు, కార్యదర్శి చాపర వెంకటరమణ, సిపిఐ జిల్లా నాయకులు సి.హెచ్.వేణుగోపాల్, ఎం.యుగంధర్, నారాయణస్వామి, కె.శ్రీనివాసరావు, తెలుగుదేశం పార్టీనాయకులు పాల్గొన్నారు.

# ముందస్తు సంక్రాంతి సంబరాలు



ఇచ్ఛాపురం, జనవరి 9 ప్రభాతవార్త

బెల్లుపడ మున్సిపల్ ప్రాథమిక పాఠశాల ఆవరణలో ముందస్తు సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. సంక్రాంతి సెలవుల నేపథ్యంలో ముందస్తుగా ముగ్గుల పోటీ, భోగిమంటలు నిర్వహించారు. విద్యార్థులు వేషధారణలతో ఆకట్టుకున్నారు. గొబ్బెమ్మలతో భోగిమంట, సంక్రాంతి నృత్యాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం నీలాచలం, ఉపాధ్యాయులు ప్రత్యూష, సత్యానంద్, దేవి, పుష్పలత, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాసంకల్ప పాదయాత్రకు నాలుగేళ్లు పూర్తి



ఇచ్ఛాపురం, జనవరి 9 ప్రభాతవార్త

ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి నాటి ప్రతిపక్ష నాయకుని హోదాలో చేపట్టిన ప్రజా సంకల్ప పాదయాత్రకు నాలుగేళ్లు పూర్తయ్యింది. ఈ మేరకు లొద్దపుట్టి విజయస్థూపం వద్ద పాదయాత్ర ముగింపు దినోత్సవం వేడుకలు నిర్వహించారు. జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ పిరియా విజయ, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్యే పిరియా సాయిరాజ్‌లు కేక్ కట్ చేసి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రీనింగ్ కార్పొరేషన్ చైర్మన్ నర్తు రామారావు, సీడ్ ఏపీ చైర్మన్ సాడి శ్యాంప్రసాద్‌రెడ్డి, రెడ్డిక కార్పొరేషన్ మాజీ చైర్మన్ దుక్క లోకేశ్వరరెడ్డి, డిసిఎంఎస్ చైర్‌పర్సన్ చల్ల సుగుణ, ఎంపిపి బోర పుష్ప, జెడ్పీటిసి ఉప్పాడ నారాయణమ్మ, మున్సిపల్ చైర్‌పర్సన్ పిలక రాజ్యలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

10-1Pg10:Layout 1 1/10/23 12:56 AM Page 1



ఆట

# బుమ్రా ఎంపికపై బిసిసిఐ యుటర్న్!



**న్యూఢిల్లీ:** భారత పేసర్ జస్‌ప్రీత్‌బుమ్రా విషయంలో బిసిసిఐ మరోసారి యూటర్న్ తీసుకుంది. శ్రీలంకతో వన్డేసిరీస్‌నుంచి బుమ్రాను తప్పిస్తూ బోర్డు నిర్ణయించింది. వాస్తవానికి ఇంతకు ముందు శ్రీలంకతో వన్డేసిరీస్‌కు బుమ్రా లేకుండానే బిసిసిఐ జట్టును ప్రకటించింది కానీ టి20 సిరీస్‌ప్రారంభానికి కొద్దిసేపటిముందు బుమ్రాను జట్టులోకి తీసుకుంది. కానీ అనూహ్యంగా వన్డేసిరీస్‌ప్రారంభానికిముందురోజు జట్టునుంచి తప్పిస్తున్నట్లు ప్రకటించింది. నేషనల్‌క్రికెట్ అకాడమీ సూచనలతోనే బోర్డు ఈనిర్ణయం తీసుకుంది. శ్రీలంకతోమూడు వన్డేలసిరీస్‌నుంచి బుమ్రా వైదొలిగాడు. గువాహతి వన్డేకోసం జట్టుతో చేరాల్సిన బుమ్రా బౌలింగ్‌చేయడానికి మరికొంత సమయం కావాలి. ముందు జాగ్రత్తచర్యగా ఈనిర్ణయం తీసుకున్నామని, బుమ్రాకు రీప్లేస్ మెంట్‌గా సెలక్షన్ కమిటీ ఎవరినీ ఎంపిక చేయలేదని బిసిసిఐ వెల్లడించింది.

శ్రీలంకతో సిరీస్‌కు బుమ్రాను ఎంపికచేసినట్టేచేసి తిరిగ ఇపక్కనబెట్టడం అభిమానులను నిరుత్సాహానికి గురిచేసింది. బోర్డర్ గవాస్కర్‌ట్రోఫీకి ముందు లంకతో సిరీస్ బుమ్రాకు ప్రాక్టీస్‌లా ఉపయోగపడుతుందని భావించారు. కానీ స్టార్‌పేసర్ నేరుగా ఆస్ట్రేలియాతో టెస్టు సిరీస్‌లోనే బరిలో దిగనున్నాడు. గవాస్కర్‌ట్రోఫీ ముగియగానే ఐపిఎల్ ప్రారంభం అవుతుంది. ప్రీమియర్‌లీగ్ ముగిసినవెంటనే వరల్డ్‌టెస్ట్ ఛాంపియన్‌షిప్ ఫైనల్ ఉంటుంది. నాలుగునెలలపాటు విరామంలేకుండా క్రికెట్ ఆడాల్సి ఉంటుంది. ఈ ఏడాది సెప్టెంబరులో ఆసియాకప్, అక్టోబరులో వన్డే వరల్డ్‌కప్‌సైతం ఉంటుంది. బుమ్రా విషయంలో అనవసరమైన రిస్క్ తీసుకోవద్దనే ఉద్దేశ్యంతోనే బోర్డు లంకతో సిరీస్‌నుంచి తప్పించిందని అంచనా. సిరీస్ ప్రారంభానికి ముందు వెనక్కితగ్గడంచూస్తే సమన్వయ లోపం ఉందని తెలుస్తోంది. గాయం తిరగబడి టి20 వరల్డ్‌కప్ ఆడలేదు. ఈభయంతోనే ఇపుడు బోర్డు వెనక్కితగ్గిందని సమాచారం. బుమ్రాను చాలాకాలంగా గాయాలు వెంటాడుతున్నాయి.

2018లో ఎడమ బొటనవేలికి ఫ్రాక్చర్‌కావడంతో ఇంగ్లండ్‌తో వన్డే, టి20 సిరీస్‌కు బుమ్రాదూరం అయ్యాడు. 2019 వరల్డ్‌కప్ తర్వాత వెన్నుగాయం కారణంగా సొంత గడ్డమీద దక్షిణాఫ్రికాతో టెస్టు సిరీస్‌కు దూరం అయిన బుమ్రా యుకెలో చికిత్స పొందాడు. ఆసీస్‌పర్యటనలో అబ్డోమినల్ స్ట్రెయిన్‌కారణంగా గబ్బాటెస్టుకు దూరం అయ్యాడు. ఇంగ్లండ్‌కప్‌లో గాయపడిన బుమ్రా ఆసియాకప్‌కు దూరం అయ్యాడు సొంతగడ్డపై ఆసీస్‌తో రెండు టి20ల సిరీస్‌లో ఆడి గాయం తిరగబడటంతో వరల్డ్‌కప్ మిస్సయ్యాడు.



## శ్రీనాథ్‌ను తలపిస్తున్న పేసర్ ఉమ్రాన్

**ముంబయి:** టీమిండియా ఎక్స్‌ప్రెస్ పేసర్ ఉమ్రాన్‌మాలిక్‌తన బౌలింగ్ స్కిల్స్‌తో అందరినీ ఆకట్టుకుంటున్నాడు. స్వదేశంలో శ్రీలంకతోజరిగిన టి20 సిరీస్‌లో ఉమ్రాన్ అదరగొట్టాడు. ఈ సిరీస్‌లో ఏడు వికెట్లతో ఉమ్రాన్ సత్తాచాటాడు. అంతేకాకుండా ఈ సిరీస్‌లో అత్యధిక వికెట్లు పడేసిన భారత బౌలర్ కూడా మాలిక్‌కావడం విశేషం. లంకసిరీస్‌లో అదరగొట్టిన ఉమ్రాన్‌పై భారత మాజీ అటగాడు అజయ్ జడేజా ప్రశంసల వర్షంకురిపించాడు. భారత దిగ్గజబౌలర్ జవగళ్ శ్రీనాథ్‌తో ఉమ్రాన్‌ను పోల్చాడు. ఉమ్రాన్ మాలిక్ వంటి బౌలర్లు చాలా అరుదుగా ఉంటారు. భారత్‌లో మాత్రం చాలా కాలం తర్వాత ఉమ్రాన్ వంటి స్పీడ్‌స్టార్‌ను చూసాను. గతంలో శ్రీనాథ్‌కూడా ఇదేవిధంగా స్పీడ్‌తో బౌలింగ్‌చేసాడు. ప్రస్తుతం మాలిక్‌నుచూస్తే శ్రీనాథ్ గుర్తుకొస్తున్నాడు. ఉమ్రాన్‌లో ఏదో ఒక ప్రత్యేకత ఉంది. అతడిలాంటి ఆణిముత్యాన్ని సరిగ్గా ఉపయోగించాలి. డెత్‌ఓవర్లలో కూడా బౌలింగ్‌చేసే సత్తా ఆతడికి ఉంది. టెయిలెండర్లు క్రీజులో ఉన్నపుడు ఆతడిని బౌలింగ్‌కు తీసుకురండి. ఉమ్రాన్‌స్పీడ్‌కు వాళ్లు తట్టుకోలేరు. ఆతడిని పదిసార్లు తీసుకువస్తే ఎనిమిదిసార్లు వికెట్ తీస్తాడని జడేజా పేర్కొన్నాడు. ఉమ్రాన్‌మాలిక్ లంకతో వన్డేసిరీస్‌కు కూడా ఎంపికయ్యాడు.

## పంత్‌కు బిసిసిఐ రూ.21కోట్లు చెల్లింపు



**న్యూఢిల్లీ:** రోడ్డుప్రమాదంలో గాయపడి చికిత్సపొందుతున్న వికెట్‌కీపర్‌బ్యాటర్ రిషభ్‌పంత్‌కు బిసిసిఐ వరాలు కురిపించింది. ఈ ఏడాది ఐపిఎల్‌లో ఆడకపోయినా ఆతడి ఏడాది వేతనం రూ.16 కోట్లు చెల్లించనున్నది. అంతేకాకుండా ఐదుకోట్లతో సెంట్రల్‌కాంట్రాక్ట్ ఉన్న పంత్‌కు బోర్డు మొత్తం వేతనం చెల్లించాలనినిర్ణయించింది. బిసిసిఐ నిబంధనలప్రకారం ఐపిఎల్ ఆడే ఆటగాళ్లు గాయం కారణంగా టోర్నీకి దూరం అయితే ఆమొత్తం ఫ్రాంచైజీలు చెల్లించవు. బోర్డే ఆమొత్తం చెల్లిస్తుంది. అనంతరం బీమా కంపెనీ ఆడబ్బుని బిసిసిఐకి చెల్లిస్తుంది. చికిత్సకు అయ్యే ఖర్చు బోర్డుభరిస్తుందని గతంలోనే ప్రకటించినబోర్డు వార్షికవేతనం మొత్తం ఇస్తామని ప్రకటించింది. ఐపిఎల్‌వేతనం, ఇటు బోర్డు వార్షికవేతనాలు మొత్తంచెల్లించాలనినిర్ణయించింది. అయినా బిసిసిఐ ఖజానానుంచి ఒక్కపైసా తీయాల్సిన పనిలేదు. సెంట్రల్‌కాంట్రాక్టులో ఉన్న ఆటగాళ్లకు బీమా ఉంటుంది. అందువల్ల ముందు బిసిసిఐ చెల్లించినా బీమాకంపెనీలు ఆమొత్తం బిసిసిఐకి చెల్లిస్తాయి.

## యోయో టెస్ట్‌కంటే ఫిట్‌నెస్ ముఖ్యం



న్యూఢిల్లీ: బిసిసిఐ కొత్తప్యానెల్ వచ్చాక టీమిండియా సెలక్షన్‌పై కీలక నిర్ణయాలు చేపట్టారు. జట్టుకు ఎంపిక వ్వాలంటే యోయోటెస్టు క్లియర్ చేయకతప్పదని తేల్చారు. దీనితోపాటు డెక్సాటెస్టుకూడా చేస్తామని ఈ ఫలితా లతోనే ఎంపికచేస్తామన్నారు. అయితే ఈ నిర్ణయంపై మాజీ లెజెండ్ సునీల్‌గవస్కర్ అభ్యంతరం చెప్పాడు. ఆటగాళ్లకు కావాల్సింది యోయో టెస్టుకాదని ఆటగాళ్లు మ్యాచ్ ఫిట్‌నెస్‌సాధించారా లేదా అనేది మాత్రమే చూడాలన్నాడు. ఫాస్ట్ బౌలర్లకు అవసరమైన ఫిట్‌నెస్ వేరే ఉంటుంది. వికెట్‌కీపర్లకు మరింత ఫిట్‌నెస్ అవసరం అన్నాడు. బ్యాటర్లు అంత ఫిట్‌నెస్ లెవెల్ మెయింటెన్ చేయాల్సిన అవసరం లేదు. అందరినీ ఒకే గాటన కట్టేస్తే ఎలా అని గవాస్కర్ ప్రశ్నించాడు. ఒక్కొక్కరి స్పెషాలిటీతో సంబంధంలేకుండా అందరికీ ఒకేస్థాయి నిర్దేశిస్తే ఇబ్బందులు తలెత్తుతాయని గవాస్కర్ అన్నాడు. ఆటగాళ్లక్రికెట్ ఫిట్‌నెస్ అన్నింటికన్నా ముఖ్యమని చెప్పిన ఈమాజీ లెజెండ్ ఇందుకు సంబంధించిన టెస్టుఫలితాలను పబ్లిక్ డొమైన్‌లో ఉంచాలని అప్పుడు ఆటగాళ్లయోయోనా లేక నోనోనా అనేది అందరికీ తెలుస్తుందని చెప్పాడు. సెలక్షన్‌కమిటీ ఎంపికపైనా అసంతృప్తి తెలిపాడు.

## 'స్వర్ణా'ల విజేత అక్షత

**బెళగావి:** మారుమూలగ్రామంనుంచి వచ్చిన బెళగావి యువతి బసత్వంత్‌కామటి ఇపుడు వెయిట్‌లిఫ్టింగ్‌లో సత్తా చాటుతోంది. నాగర్‌కోయిల్‌లో జరిగిన జాతీయ వెయిట్‌లిఫ్టింగ్‌పోటీల్లో 87 కిలోల విభాగంలో పోటీపడిన అక్షత క్లీన్ అండ్ జర్క్ విభాగంతోపాటు స్నాచ్‌విభాగంలోను స్వర్ణపతకం సాధించింది. పూణెవేదికగా జరిగిన ఖేలో ఇండియా పోటీల్లోకూడా అక్షత 76 కిలోల విభాగంలో 176 కిలోలు ఎత్తి రికార్డుసాధించింది. బీహార్‌లోని బోధ్‌గయలో 32వ మహిళల జాతీయ నేషనల్ ఛాంపియన్‌షిప్‌లోకూడా 81 కిలోల విభాగంలో స్వర్ణపతకం సాధించింది. పదోతరగతినుంచే అక్షత జాతీయపోటీల్లో స్వర్ణపతకం సాధించింది. ప్రస్తుతం అక్షత శిక్షణ ఆహారం తదితర అవసరాలన్నీ ప్రభుత్వమే చూస్తున్నప్పటికీ ప్రత్యేక డైట్‌ప్రొటీన్లు వంటి ఇతర ఖర్చులే ఆకుటుంబానికి నెలకు 25 వేల వరకూ ఖర్చవుతున్నాయి.

## బిసిసిఐకి స్టార్‌స్పోర్ట్స్ ఝలక్!


**ముంబయి:** బిసిసిఐకి స్టార్‌స్పోర్ట్స్ ఝలక్ ఇచ్చింది. ప్రస్తుతం భారత్‌శ్రీలంకమధ్యజరిగే ద్వైపాక్షిక సిరీస్‌లతో స్టార్‌స్పోర్ట్స్‌కు కోట్లలో నష్టం వచ్చినట్లు సమాచారం. ద్వైపాక్షిక సిరీస్‌లకు సంబంధించిన యాడ్ ఇన్వెంటరీ అమ్ముడుకాలేదదని, కేవలం మూడునాలుగు బ్రాండ్స్ మాత్రమే వచ్చాయని ఒక క్రీడా వార్తా సంస్థప్రకటించింది. స్టార్‌స్పోర్ట్స్ అధికారే భారత శ్రీలంక ద్వైపాక్షిక సిరీస్‌లద్వారా 200 కోట్లనష్టం వాటిల్లినట్లు చెప్పాడని ఆకథనంలో ఉంది. స్టార్‌నెట్‌వర్క్ ఓటిటి ప్లాట్‌ఫామ్ డిస్నీ హాట్‌స్టార్‌కు ఒక్కయాడ్ కూడా రాలేదు. దాంతో స్టార్‌స్పోర్ట్స్ తమపూర్తి డీల్‌లో రూ.130 కోట్లు డిస్కౌంట్ అడిగినట్లు బిసిసిఐ వర్గాలుతెలిపాయి. మరోవైపు జెర్సీ స్పాన్సర్ ఎడ్యుటెక్ బైజూస్‌కూడా తమ ఒప్పందాన్ని రద్దుచేసుకుంటామని బిసిసిఐకి సమాచారం ఇచ్చింది. మార్చి 2023వరకూ కొనసాగాలని బైజూస్‌ను బిసిసిఐ కోరినట్లు తేలింది. ఒప్పొస్థానంలో రూ.300 కోట్లకు బైజూస్ టీమిండియా జెర్సీ స్పాన్సర్‌షిప్‌తీసుకుంది. నవంబరు 2023వరకూ కొనసాగాలి. కానీ మార్కెట్‌లోని ప్రతికూల పరిస్థితులతో 2500 మంది ఉద్యోగులను తొలగించిన బైజూస్ ఖర్చులు తగ్గిస్తోంది. జెర్సీ స్పాన్సర్‌షిప్‌ను వదులుకోవాలని భావిస్తోంది. ఈ డీల్‌బ్యాంక్ గ్యారంటీకింద రూ.140 కోట్లు బిసిసిఐకి చెల్లించిన బైజూస్ మిగిలిన 160 కోట్లు వాయిదాల్లో చెల్లిస్తుంది. ఐదేళ్లకాలానికిగాను స్టార్‌గ్రూప్‌సంస్థ 6138.1కోట్లకు ఒప్పందంచేసుకుంది. ఈమొత్తం డీల్‌నుంచి తమకు 130 కోట్లు డిస్కౌంట్ ఇవ్వాలని స్టార్ నెట్‌వర్క్ డిమాండ్‌చేస్తున్నట్లు సమాచారం. మీడియారైట్స్‌ద్వారా బిసిసిఐ 48,390 కోట్లు రాబడులు సాధించింది. ఈసారి ఐపిఎల్‌కు కూడా అంతకుమించిన రాబడులుసాధించేలక్ష్యంతో ఉంది.

## చందా కొచ్చర్‌కు బెయిల్




**ముంబై, జనవరి 9:** వీడియోకాన్ ఫ్రాడ్ కేసులో ఐసిఐసిఐబ్యాంకు మాజీ సిఇఒ చందా కొచ్చర్‌కు భారీ ఊరట లభించింది. చందాతో పాటు ఆమె భర్త దీపక్ కొచ్చర్‌ను కూడా రిలీజ్ చేయాలని బాంబే హైకోర్టు ఆదేశించింది. ఈ మేరకు సోమవారం బెయిల్ మంజూరు చేసింది. అరెస్టచట్టానికి లోబడి జరగలేదని చందా కొచ్చర్ తరపు న్యాయవాదులు వాదనతో ధర్మాసనం ఏకీభవించింది. వీడియోకాన్ సంస్థకు అక్రమరీతిలో రుణాలు మంజూరు చేసిన కేసులో చందా కొచ్చర్‌ను అరెస్టు చేసిన విషయం విదితమే. చందా కొచ్చర్‌తో పాటు ఆమె భర్త దీపక్ కొచ్చర్‌ను డిసెంబర్ 23వ తేదీన సిబిఐ అరెస్టు చేసింది. విడియోకాన్ గ్రూప్‌సంస్థకు 2012లో సుమారు రూ.3,250 కోట్ల మొత్తాన్ని అక్రమరీతిలో లోన్ ఇప్పించినట్లు ఆరోపణలు ఉన్నాయి. కుటుంబ లబ్ధి కోసం కొచ్చర్ ఫ్యామిలీ చీటింగ్‌కు పాల్పడినట్లు ఆరోపణలు ఉన్నాయి. విడియోకాన్ రుణాన్ని ఎన్‌పిఎగా భావించి, దాన్ని బ్యాంకు ఫ్రాడ్‌గా ప్రకటించారు. బాంబే హైకోర్టులో జస్టిస్ రేవతి మోహితే దేరే, జస్టిస్ పికె చావన్‌లతో కూడిన ధర్మాసనం తాజా తీర్పును ఇచ్చింది. క్రిమినల్ కోడ్‌లోని 41ఏ సెక్షన్‌ను ఉల్లంఘించి ఆ ఇద్దరిని అరెస్టు చేసినట్లు కోర్టు తెలిపింది. జ్యుడీషియల్ కస్టడీలో ఉన్న ఇద్దరినీ లక్ష రూపాయల బెయిల్ బాండ్‌పై విడిచిపెట్టనున్నారు. కొచ్చర్ల పేరుతో పాటు విడియోకాన్ గ్రూప్ ఛైర్మన్ వేణుగోపాల్ దూత్ పేరును కూడా సిబిఐ ఇందులో చేర్చింది. క్విడ్ ప్రోకోలో భాగంగా ఇదంతా జరిగిందని అభియోగాలు నమోదు చేసింది.

# లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు



**ముంబై, జనవరి 9:** దేశీయ స్టాక్ మార్కెట్లు సోమవారం భారీ లాభాల్లో ముగిసాయి. ఉదయమే సానుకూలంగా ప్రారంభమైన సూచీలు రోజంతా అదే ధోరణిలో కొనసాగాయి. గత వారపు భారీ నష్టాల నుంచి తేరుకున్న మార్కెట్లు ఇన్వెస్టర్లకు లాభాలను తెచ్చిపెట్టాయి. అమెరికా ఉద్యోగ గణాంకాలు, అంతర్జాతీయమార్కెట్ల ర్యాలీ, చైనా ఆంక్షల సడలింపు, రూపాయి బలం అందుకు దోహదం చేశాయి. ఇన్వెస్టర్ల సంపదగా భావించే బిఎస్ఇలోని నమోదిత సంస్థల మార్కెట్ విలువ సోమవారం ఒక్కరోజే రూ.3 లక్షల కోట్లకుపైగా పెరిగింది. ఉదయం సెన్సెక్స్ 60,147.07 పాయింట్ల వద్ద లాభాల్లో ప్రారంభమై ఇంట్రాడేలో 60,889.41 పాయింట్ల వద్ద గరిష్టానికిచేరింది. చివరికి సెన్సెక్స్ 846.94 పాయింట్లు పెరిగి 60,747.31 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 17,952.55 పాయింట్ల వద్ద ప్రారంభమై చివరికి 241.75 పాయింట్లు పెరిగి 18,101.20 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.82.33 వద్ద స్థిరపడింది. మహీంద్రా అండ్ మహీంద్రా, హెచ్‌సిఎల్ టెక్నాలజీస్, ఇండస్ ఇండ్ బ్యాంకు, టిసిఎస్, భారతీ ఎయిర్‌టెల్, టెక్‌మహీంద్రా, విప్రో,ఇన్ఫోసిస్, రిలయన్స్ ఇండస్ట్రీస్, యాక్సిస్ బ్యాంకు వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. బజాజ్ ఫిన్‌సర్వ్, టైటాన్‌కంపెనీ, మారుతి సుజుకి వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. అమెరికాలో డిసెంబరులో కొత్తగా 2.23లక్షల ఉద్యోగాలు వచ్చాయి. గత రెండేళ్లలో అత్యల్ప నెలవారీ వృద్ధి గతనెలలోనే నమోదైంది. దీంతో మొత్తం మీద సెంటిమెంటు బలహీనంగానే కొనసాగనుందని భావిస్తున్నారు. ఫలితంగా ఫిబ్రవరి ద్రవ్యవిధాన సమీక్షలో వడ్డీరేట్లను ఫెడ్ 25 పాయింట్లు మాత్రమే పెంచే అవకాశం ఉందని ఇన్వెస్టర్లు బలంగా విశ్వసిస్తున్నారు. సాధారణ బడ్జెట్ సమీపిస్తున్న తరుణంలో బడ్జెట్ ఆధారిత రంగాలపై ఇన్వెస్టర్లు దృష్టిసారించారు. ఐటి దిగ్గజం టిసిఎస్ ఫలితాలతో మూడోత్రైమాసిక ఫలితాల సీజన్ ప్రారంభం కానుంది. కంపెనీలపై విదేశాల్లోని మాంద్యం ప్రభావం, యాజమాన్య వ్యాఖ్యలపై ఇన్వెస్టర్లు దృషిపెట్టారు. టిసిఎస్ షేర్లు ఈ రోజు 3శాతానికిపైగా లాభపడ్డాయి. మరోవైపు ఐటి సూచి కూడా 2.53శాతం పెరిగింది. కెనరా బ్యాంకులో ఝున్‌ఝున్‌వాలాలు తమ వాటాను డిసెంబరుతో ముగిసిన త్రైమాసికంలో 2.07శాతానికి పెంచుకున్నాయి. దీంతో బ్యాంకు స్టాక్ 2.01 శాతం పెరిగి రూ.326.90 వద్ద నిలిచింది. రూ.510 కోట్లతో యుపిలో ఉక్కు తయారీ కేంద్రాన్ని ఏర్పాటు చేయనున్నట్లు హైటెక్ పైప్స్ తెలిపింది. ఈ మేరకు ఆ రాష్ట్ర ప్రభుత్వంతో అవగాహనా ఒప్పందం కుదుర్చుకుంది. దీంతో కంపెనీ స్టాక్ సోమవారం 0.88 శాతం మేర పెరిగి రూ.859వద్ద నిలిచింది.

## మార్కెట్‌కు మహీంద్రా ఐకానిక్ 'థార్'



**న్యూఢిల్లీ, జనవరి 9:** దేశీయ వాహన పరిశ్రమలో అత్యంత ఆదరణ కలిగిన ఆఫ్‌రోడ్ మోడల్‌గా ఉన్న మహీంద్రా థార్ కొత్త వెర్షన్‌ను మార్కెట్లో విడుదల చేసింది. మహీంద్రా థార్ ఆర్‌డబ్ల్యుడి పేరుతో తెచ్చిన ఈ సరి కొత్త వెర్షన్ ప్రారంభ ధరను రూ.9,99 లక్షలుగా నిర్ణయించినట్లు సంస్థ వెల్లడించింది. అయితే ఈ ధర కేవలం మొదటి 10 వేల యూనిట్లకు మాత్రమే వర్తిస్తుందని కంపెనీపేర్కొంది. ఈ నెల 14వ తేదీ నుంచి కంపెనీ ఈ కిత్త వెర్షన్ వాహనాలను వినియోగదారులకు డెలివరీ చేయనున్నట్లు వెల్లడించింది. ఈ మోడల్ మూడు వేరియంట్లలో అందుబాటులోఉంటుంది. హార్డ్ టాప్ రూఫ్‌తో వచ్చే ఈ వాహనం డీజిల్, పెట్రోల్ ఇంజిన్ ఆప్షన్స్‌లలో లభిస్తుంది. కంపెనీ వివరాల ప్రకారం, ఎక్స్(ఒ) ఆర్‌డబ్ల్యుడి డీజిల్ మాన్యువల్ రూ.9.99 లక్షలు కాగా, ఎల్ఎక్స్ ఆర్‌డబ్ల్యుడి డీజిల్ రూ.10.99 లక్షలు, ఎల్ఎక్స్ ఆర్‌డబ్ల్యుడి పెట్రోల్ వేరియంట్ రూ.13.49 లక్షల ధరలో అందుబాటులో ఉన్నాయి. ఈ వాహనం అధునాతన ఎలక్ట్రానిక్ బ్రేక్ లాకింగ్ ఫీచర్‌తో వస్తుంది. ఆఫ్‌రోడ్ ప్రయాణాన్ని ఇష్టపడే వారికి ఈ ఫీచర్ ఎంతో ఉపయోగపడుతుంది. కొత్త థార్ బ్లేజింగ్ బ్రాంజ్, ఎవరెస్ట్ వైట్ రంగుల్లో లభిస్తుందని కంపెనీ పేర్కొంది.

## బెంగళూరు-చెన్నై ఎక్స్‌ప్రెస్‌వేకు గ్రీన్ సిగ్నల్



**న్యూఢిల్లీ, జనవరి 9:** కేంద్ర బడ్జెట్ 2023 మరికొద్ది రోజుల్లో పార్లమెంట్‌లో ప్రవేశపెట్టనున్నారు. అయితే సాధారణ బడ్జెట్‌పై దేశ ప్రజలు భారీ అంచనాలతో ఉన్నారు. అలాగే 2024 లోక్‌సభ ఎన్నికలకు ముందు ఇదే చివరి పూర్తి బడ్జెట్. అదే సమయంలో 2024 లోక్‌సభ ఎన్నికలకు సంబంధించి ఈ సారి బడ్జెట్ చాలా ప్రత్యేకంగా ఉంటుంది. అయితే బడ్జెట్‌కు ముందు కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ ఒక ముఖ్యమైన ప్రకటన చేశారు. 2024 లోక్‌సభ ఎన్నికలకు ముందు ప్రజలు దాని బహుమతిగా అందుకోబోతున్నారు. వచ్చే యేడాది నాటికి బెంగళూరు-చెన్నై ఎక్స్‌ప్రెస్‌వే నిర్మాణం కానుంది. బెంగళూరు-చెన్నై మధ్య దాదాపు 300 కిలోమీటర్ల దూరాన్ని ప్రయాణికులు తక్కువ సమయంలో చేరుకోగలుగుతారు. బెంగళూరు-చెన్నై ఎక్స్‌ప్రెస్‌వే నగరాల మధ్య ప్రయాణ సమయాన్ని 2-3గంటలు తగ్గిస్తుందని, వచ్చే యేడాది నాటికి ఇది సిద్ధం అవుతుందని కేంద్ర రోడ్డు రవాణా, రహదారుల మంత్రి నితిన్ గడ్కరీ తెలిపారు. ఇది ప్రజలకు చాలా ఉపశమనం కలిగించనుంది. దీని నిర్మాణం కారణంగా సుదీర్ఘ ప్రయాణాన్ని తక్కువ సమయంలో కవర్ చేయవచ్చు. బెంగళూరు-చెన్నై ఎక్స్‌ప్రెస్‌వే నిర్మాణంలో ఉన్న 262 కిలోమీటర్ల కర్ణాటక సెక్షన్‌ను బెంగళూరు- చెన్నై గడ్కరీ పరిశీలించారు. రూ.9వేల కోట్ల ప్రాజెక్ట్‌లో 52 కిలోమీటర్ల గ్రీన్‌ఫీల్డ్ అలైన్‌మెంట్ కూడా భాగం. 16,730 కోట్ల రూపాయలతో కొత్త గ్రీన్‌ఫీల్డ్ ప్రాజెక్ట్-బెంగళూరు నుంచి చెన్నై ఎక్స్‌ప్రెస్‌వే మార్చి 2024 నాటికి సిద్ధం అవుతుందని గడ్కరీ చెప్పారు. ఫిబ్రవరి 2023 నాటికి బెంగళూరు-మైసూరు హైవే ప్రాజెక్టును పూర్తిచేస్తామని పేర్కొన్నారు.

## మెటా ఇండియా హెడ్‌గా పురోహిత్



**ముంబై, జనవరి 9:** ప్రముఖ సోషల్ మీడియా దిగ్గజం మెటా ఇండియాలోని ఓ విభాగానికి హెడ్‌గా వికాస్ పురోహిత్‌ను నియమించింది. మెటా ఇండియా గ్లోబల్ బిజినెస్ గ్రూప్ డైరెక్టర్‌గా వికాస్‌ను ఎంపిక చేసినట్లు అధికారికంగా ప్రకటించింది. ఆయన స్ట్రాటజీ, డెలివరీ విభాగాలకు నాయకత్వం వహిస్తూ అడ్వటైజింగ్, ఏజెన్సీ పార్ట్‌నర్స్‌పై దృష్టిసారించనున్నారు. భారత్‌లోని దిగ్గజ కంపెనీల్లోని ఏజెన్సీ ఎకోసిస్టంపై వికాస్ పనిచేస్తారు. తద్వారా సంస్థ వ్యూహాల్ని అమలు చేస్తూ ఆయా కంపెనీల ఎదుగుదలకు దోహదపడుతూనే, మెటాకు చెందిన అన్నీ ఛానల్స్ ద్వారా ఆదాయం పెంచనున్నారు. ఈ సందర్భంగా మెటా ప్రతినిధులు మాట్లాడుతూ వికాస్ మెటాలో జాయిన్ అవ్వడం సంతోషంగా ఉంది. మెటా ప్లాట్ ఫామ్ సాయంతో వ్యాపారాలు ప్రారంభించడం, ఇండియా ఎకానమీ వృద్ధికి పాటుపడతారనే అభిప్రాయం వ్యక్తం చేశారు. వికాస్ పురోహిత్ బెంగళూరు అలుమినస్‌లో ఐఐటి పూర్తి చేశారు. టాటా క్లిక్, అమెజాన్, రిలయన్స్ బ్రాండ్స్, ఆదిత్య బిర్లా గ్రూప్, టమ్మీ హిల్ ఫైగర్ వంటి సంస్థల్లో 20యేళ్లకుపైగా సీనియర్ బిజినెస్, సేల్స్ అండ్ మార్కెటింగ్ విభాగాల్లో కీలకంగా వ్యవహరించారు.

# వాణిజ్యం

## ఈ నెల 11 నుంచి ఆటో ఎక్స్‌పో

**న్యూఢిల్లీ, జనవరి 9:** ఆటోమొబైల్ ఎక్స్‌పో దాదాపు మూడేళ్ల విరామం తర్వాత ఈ యేడాది మళ్లీ కనువిందు చేయనుంది. జనవరి 11న ప్రారంభం కానుంది. 11-12 తేదీల్లో మీడియాకు, 13-18 వరకు సందర్భకులకు అనుమతి ఉంటుంది. రెండేళ్లకోసారి జరిగే ఆటో ఎక్స్‌పో వాస్తవానికి 2022లో నిర్వహించాల్సి ఉన్నప్పటికీ కరోనా మహమ్మారి పరిస్థితుల కారణంగా నిర్వహించలేదు ఈ సారి షోలో మారుతి సుజుకీ, హ్యుండాయ్, టాటా మోటార్స్, కియా ఇండియా, టయోటా కిర్లోస్కర్, ఎంజీ మోటార్స్ తదితర సంస్థలు పాల్గొననున్నాయి. అలాగే కొత్త అంకుర సంస్థలు, ప్రధానంగా ఎలక్ట్రిక్ వాహనాల సంస్థలు కూడా వీటిలో ఉండబోతున్నాయి. అందుకు అంతర్జాతీయ లాంచింగ్‌లతో పాటు 75 పైచిలుకు కొత్త ఉత్పత్తులను ఇందులో ఆవిష్కరించనున్నారు. 2020 ఎడిషన్‌తో పోలిస్తే ఈ సారి అత్యధికంగా 46




వాహన తయారీ కంపెనీలతో పాటు 80కిపైగా సంస్థలు పాల్గొంటున్నట్లు ఆటోమోబైల్ తయారీ సంస్థల సమాఖ్య సియామ్ తెలిపింది. ఈ సారి ఆటో షోలో కొన్ని సంస్థలు పాల్గొనడం లేదు. మహీంద్రా అండ్ మహీంద్రా, స్కోడా, ఫోక్స్‌వ్యాగన్, నిస్సాన్, లగ్జరీ కార్ల తయారీసంస్థలు మెర్సిడెస్-బెంజ్, బిఎండబ్ల్యు, ఆడి మొదలైనవి వీటిలో ఉన్నాయి. అటు హీరో మోటోకార్స్, బజాజ్ ఆటో, టివిఎస్ మోటార్ వంటి ప్రధాన ద్విచక్ర వాహనాల తయారీసంస్థలు కూడా కేవలం ఫ్లెక్స్ ఫ్యుయల్ ప్రొటోటైప్ వాహనాలకే పరిమితం కానున్నాయి. తమలాంటి లగ్జరీ బ్రాండ్స్‌పై ఆసక్తి ఉండే కస్టమర్లు ఈ తరహా ఆటో ఎక్స్‌పోలకు వచ్చే అవకాశాలు తక్కువగా ఉంటున్నాయని గమనించిన నేపథ్యంలో ఈ సారా షోలో పాల్గొనరాదని నిర్ణయించుకున్నట్లు మెర్సిడెస్ బెంజ్ ఇండియా ఎండి సంతోష్ అయ్యర్ తెలిపారు. దానికి బదులుగా కస్టమర్లకు మరింత మెరుగైన అనుభూతిని అందించడంపై దృష్టిపెడుతున్నట్లు ఆయన వివరించారు. అటు స్కోడా ఆటో ఇండియా బ్రాండ్ డైరెక్టర్ పీటర్ సోల్స్ కూడా భారత్‌లో కొత్త ఆవిష్కరణలను ప్రవేశపెట్టడంపైనే ప్రాధాన్యం ఇస్తున్నామని వివరించారు. వేదిక చాలా దూరంగా ఉండడం, వ్యయాలు తడిసి మోపెడవుతుండడం వంటి అంశాలు ఆటో షోలో పాల్గొనడానికి ప్రతికూలాంశాలుగా ఉంటున్నాయి.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.